ఖురణా(స్స్యా)త్ఖురణసః ప్రజ్ఞుః ప్రగతజానుకః,	ఖురణాః॥స్॥ ఖురణసః॥ ౨-బుఱ్ఱముక్కుగల ప్రజ్ఞుః (పా) ప్రజ్ఞః-ప్రగతజానుకః॥౨-ఒకటికొకటెగయెడముగల మోఁకాళ్లుగలవాని పేళ్లు.
ఊర్ధ్వజ్ఞు రూర్ధ్వజానుః	ఊర్ధ్వజ్ఞుః[పా]ఊర్ధ్వజ్ఞః - ఊర్ధ్వజానుః॥౨.

(స్యాత్)

పొడుగుమోఁకాళ్లు గలవాని పేళ్లు.

సంజ్ఞు స్సంహతజాను కే. ౩౦౭

సంజ్ఞుః[పా]సంజ్ఞః-సంహతజానుకః॥౨-ముట్టి మోఁకాళ్లుగలవాని పేళ్లు.

స్యా దేడే బధిరః

ఏడః-బధిరః॥౨-చెవిటివాని పేళ్లు. Deaf.

కుబ్జే గడులః

కుబ్జః-గడులః॥౨-మఱుగుజ్జువాని పేళ్లు. ఱొమ్మునఁగానివీఁపునఁగాని కణితిగలపొట్టివాఁడు.

కుకరే కుణిః,

కుకరః - కుణిః(ప)కూణిః॥౨ - ఈచఁబోయిన చేతులు గలవాని పేళ్లు,

పృశ్ని రల్పతనౌ

పృశ్నిః-అల్పతనుః॥ ౨-అల్పదేహముగలవాని పేళ్లు. కుఱుమట్టపు అలిపిరివాఁడు. Cripple.

శ్రోణః పఙ్గౌ

శ్రోణః-పఙ్గుః॥౨ - పిచ్చుకుంటువాని పేళ్లు.

ముణ్డస్తు ముణ్డితే.

ముణ్డః-ముణ్డితః॥౨-బోడివాని పేళ్లు. Bald.

వలిరః కేకరే

వలిరః- కేకరః॥౨- మెల్లకంటివాని పేళ్లు. Squint.

ఖోడే ఖఞ్జ

ఖోడః-ఖఞ్జః॥౨-కాలుకుంటివాని పేళ్లు. Lame.

(స్త్రిషు జరావరాః),

జరావరాః త్రిషు=జరాశబ్దమునకు వెనుకఁ జెప్పినశబ్దములన్నియు ఖఞ్జశబ్దమువఱకు॥త్రి॥.

జటులః కాలకః పిప్లు స్తిలక స్తిలకాలకః. ౩౦౯

జటులః [పా] జడులః-కాలకః-పిప్లుః-తిలకః-తిలకాలకః ॥పు॥ ౫-తిలకాకారములగు నల్లమచ్చల పేళ్లు. పుట్టుమచ్చలు. Mole.

అనామయం (స్యా)దారోగ్యం

అనామయమ్-ఆరోగ్యమ్ ॥న॥౨-రోగములేక యుండుట పేళ్లు. Health.

చికిత్సా (రుక్ప్రతిక్రియా),

చికిత్సా॥సీ॥౧-రుక్ప్రతిక్రియా = రోగమునకుఁ బ్రతిక్రియ చేయుట పేరు. Remedy.

భేష జౌషధ భైషజ్యా న్యగదో జాయు(రిత్యపి).

భేషజమ్-ఔషధమ్-భైషజ్యమ్ ॥న॥-అగదః ॥పు॥-జాయుః ॥సీ॥౫-మందు పేళ్లు. Recipe.

(స్త్రీ)రు గ్రుజా చోపతాపరోగ వ్యాధి గదామయాః, (పుమాన్)

రుక్ ॥జ॥-రుజా ॥సీ॥-ఉపతాపః-రోగః-వ్యాధిః-గదః-ఆమయః॥పు॥ ౭-రోగము పేళ్లు. A disease.

యక్ష్మా క్షయ శ్శోషః

[గము పేళ్లు.

యక్ష్మా॥న॥-క్షయః-శోషః॥పు॥ ౩ - క్షయరో

ప్రతిశ్యాయ స్తు పీనసః.

ప్రతిశ్యాయః-పీనసః॥పు॥౨-పీనసపడిసెము పేళ్లు.

(స్త్రీ) క్షు త్క్షుతం క్షవః (పుంసి)

క్షుత్ ॥ధ॥సీ॥ - క్షుతమ్॥న॥-క్షవః ॥పు॥ ౩-తుమ్ము పేళ్లు. Sneezing.

కాసస్తు క్షవథుః(పుమాన్),

కాసః-క్షవథుః॥పు॥౨-దగ్గు పేళ్లు. Cough.

శోఫస్తు శ్వయథుశ్శోథః

శోఫః-శ్వయథుః - శోథః [పా] శోషః॥పు॥ ౩-వాఁపు పేళ్లు. Swelling.

పాదస్ఫోటో విపాదికా. ౩౧౨

పాదస్ఫోటః॥పు॥విపాదికా ॥సీ॥౨-కాళ్లుపగులు కుష్ఠభేదము పేళ్లు. Kibe.

కిలాసం సిధ్మ

[ము పేళ్లు.

కిలాసమ్-సిధ్మ॥న॥(పా)సిధ్మమ్ ॥న॥ ౨-సిబ్బె

కచ్చ్వాం తు పామ పామే విచర్చికా,

కచ్చూః - పామ ॥న॥ - పామా॥ఆ॥ - విచర్చికా॥సీ॥౪-గజ్జి పేళ్లు. Itches.

కణ్డూః ఖర్జూశ్చ కణ్డూయా

కణ్డూః-ఖర్జూః-కణ్డూయా ॥సీ॥ ౩-తీఁట పేళ్లు.

విస్ఫోటః పిటక (స్త్రిషు). ౩౧౩

విస్ఫోటః॥పు॥పిటకః॥త్రి॥౨-పొక్కుల పేళ్లు. బొబ్బలు. Boil.

వ్రణో (ఽస్త్రియా) మీర్మ మరుః (క్లీబే)

వ్రణః॥పు॥ - ఈర్మమ్-అరుః॥స్-న॥౩-పుంటి పేళ్లు. Wound.

నాడీవ్రణః (పుమాన్),

నాడీవ్రణః ॥పు॥ ౧-సెలవేసినపుంటిపేరు.

కోఠో మణ్డలకం

కోఠః ॥పు॥-మణ్డలకమ్॥న॥౨-మండలాకారమయినకుష్ఠు పేళ్లు. ఎఱ్ఱపులుము. [పులుము.

కుష్ఠ శ్విత్రే

కుష్ఠమ్-శ్విత్రమ్॥న॥౨- తెల్లకుష్ఠు పేళ్లు. తెల్ల

దుర్నామ కార్శసీ.

దుర్నామకం-అర్శః॥స్-న॥౨మూలవ్యాధి పేళ్లు.

ఆనాహ స్తు విబన్ధ (స్స్యాత్)

ఆనాహః-విబన్ధః(పా)నిబన్ధః ॥పు॥౨-ఇరువాయిగట్టురోగము పేళ్లు. మలమూత్రములుగట్టుట.

గ్రహణీరు క్ప్రవాహికా,

గ్రహణీరుక్ ॥జ॥- ప్రవాహికా॥సీ॥౨-గ్రహణి పేళ్లు. Diarrhœa.

ప్రచ్ఛర్దికా వమి శ్చ (స్త్రీ పుమాంస్తు) వమథుః

ప్రచ్ఛర్దికా-వమిః॥ (పా)వమీ ॥సీ॥-వమథుః ॥పు॥ ౩-వాంతి పేళ్లు.కక్కు-వ్యాధి. Vomitting.

ఘు (స్సమాః). ౩౧౫

(వ్యాధిభేదా) విద్రధిః (స్త్రీ) జ్వర మేహ భగన్దరాః,

విద్రధిః॥స్త్రీ॥ కడుపులోఁ బుట్టుగడ్డ. జ్వరః॥పు॥ జ్వరము. మేహః॥పు॥ ప్రమేహము. భగన్దరః॥పు॥ చూడరానితావునబుట్టుభగందరమనువ్రణము ఈరను, వ్యాధిభేదాః=వ్యాధిభేదముల పేళ్లు.

అశ్మరీ మూత్రకృచ్ఛ్రం (స్యాత్) (పూర్వే శుక్రావధేస్త్రిషు). ౩౧౬

అశ్మరీ॥స్త్రీ॥ మూత్రకృచ్ఛ్రమ్॥న॥౨- మూత్రకృచ్ఛ్రము పేళ్లు. నీరు విడువఁగూడని తెవులు. ఇది మొదలుకొని శుక్రావధేః = 'శుక్రం తేజో రేతసీ చ' అనుశుక్రశబ్దమువఱకు, పూర్వే =ముందుఁజెప్పఁగల శబ్దములన్నియు ॥త్రి॥

రోగహా ర్యగదఙ్కారో భిషగ్వైద్యశ్చికిత్సకే,

రోగహారీ॥న్॥ అగదఙ్కారః-భిషక్॥జ్॥-వైద్యః-చికిత్సకః॥౫-వైద్యుని పేళ్లు. **Physician.**

వార్తో నిరామయః కల్య ఉల్లాఘో (నిర్గతో గదాత్). ౩౧౭

వార్తః-నిరామయః-కల్యః-ఉల్లాఘః॥౪-గదాత్ నిర్గతః=రోగముతీఱినవాని పేళ్లు. ఇందులో మొదటి 3-శబ్దములు రోగములేనివాని పేళ్లందురు.

గ్లాన గ్లాస్నూ ఆమయావీ వికృతో వ్యాధితోఽపటుః, ఆతురోఽభ్యమితోఽభ్యాన్తః (సమౌ) పామనకచ్ఛురౌ. ౩౧౮

గ్లానః-గ్లాస్నుః - ఆమయావీ॥న్॥-వికృతః-వ్యాధితః-అపటుః-ఆతురః - అభ్యమితః-అభ్యాన్తః॥పు॥ ౯- తెవులుగలవాని పేళ్లు. గ్లానగ్లాస్నుశబ్దములు ౨-చిక్కినవాని పేళ్లని కొందఱు.

పామనః-కచ్ఛురః॥ ౨-గజ్జిగలవాని పేళ్లు.

దద్రుణో దద్రురోగీ (స్యా) దర్శోరోగయుతోఽర్శసః,

దద్రుణః-దద్రురోగీ॥న్॥ ౨-దద్రువనుకుష్ఠభేదముగలవాని పేళ్లు.

అర్శోరోగయుతః-అర్శసః॥౨ - మూలరోగముగలవాని పేళ్లు.

వాతకీ వాతరోగీ (స్యా) త్సాతిసారోఽతిసారకీ. ౩౧౯

వాతకీ॥న్॥-వాతరోగీ॥న్॥౨- వాతరోగము [గలవాని పేళ్లు.

సాతిసారః-అతిసారకీ॥న్॥ ౨-అతిసారరోగముగలవాని పేళ్లు. **Diarrhœa.**

(స్యుః క్లిన్నాక్షే) చుల్ల చిల్ల పిల్లాః (క్లిన్నేఽక్ష్ణి చాప్యమీ),

చుల్లః-చిల్లః-పిల్లః॥3 - క్లిన్నాక్షే = తడిసిన

కన్నులుగలవానియందు, స్యుః = వర్తించును. అమీ=ఈశబ్దములు, క్లిన్నే అక్ష్ణి = తడిసినకంటియందును వర్తించును.

ఉన్మత్త ఉన్మాదవతి

ఉన్మత్తః-ఉన్మాదవాన్॥త్॥ ౨-వెఱ్ఱియెత్తిన [వాని పేళ్లు.

శ్లేష్మలః శ్లేష్మణః కఫీ. ౩౨౦

శ్లేష్మలః-శ్లేష్మణః-కఫీ॥న్॥ 3 - శ్లేష్మవ్యాధిగలవాని పేళ్లు. తెమడ తెవులు. [మయినవాని పేరు.

న్యుబ్జో (భుగ్నే రుజా)

న్యుబ్జః॥౧-రుజా=రోగముచేత, భుగ్నే =వక్ర

వృద్ధనాభౌ తుణ్డిల తుణ్డిభౌ,

వృద్ధనాభిః-తుణ్డిలః - తుణ్డిభః॥3-పొడవైన బొడ్డుగలవాని పేళ్లు.

కిలాసీ సిధ్మలో

కిలాసీ॥న్॥-సిధ్మలః॥౨-సిబ్బెముగలవాని పేళ్లు.

ఽన్ధోఽదృ

అన్ధః-అదృక్॥శ్॥౨-గ్రుడ్డివాని పేళ్లు. **Blind.**

ఙ్మూర్ఛాలే మూర్తమూర్ఛితౌ. ౩౨౧

మూర్ఛాలః-మూర్తః-మూర్ఛితః 3 - మూర్ఛరోగముగలవాని పేళ్లు. రోగహారిశబ్దము మొదలిదివఱకు నైనశబ్దములకు లింగము 'పూర్వే శుక్రావధేః' అనుచోఁ వ్రాయఁబడెను.

శుక్రం తేజో రేతసీ చ బీజ వీర్యేన్ద్రియాణి చ,

శుక్రమ్(పా)శుక్లమ్- తేజః॥స్॥- రేతః॥స్॥- బీజమ్-వీర్యమ్-ఇన్ద్రియమ్॥న॥౬- రేతస్సు పేళ్లు.

మాయుః పిత్తం

మాయుః॥పు॥ పిత్తమ్॥న॥౨-పైత్త్యము పేళ్లు.

కఫః శ్లేష్మా

కఫః-శ్లేష్మా॥న్-॥పు॥ ౨-కఫము పేళ్లు.

(స్త్రియాం తు) త్వగసృగ్ధరా. ౩౨౨

త్వక్॥చ్॥-అసృగ్ధరా (పా) అసృగ్ధరా॥స్త్రీ॥ ౨-చర్మము పేళ్లు. **Skin.**

పిశితం తరసం మాంసం పలలం క్రవ్య మామిషమ్,

పిశితమ్-తరసమ్ - మాంసమ్ - పలలమ్-క్రవ్యమ్-ఆమిషమ్॥న॥ ౬-మాంసము పేళ్లు. మాంసామిషశబ్దములు౨ను ॥పు॥ అని కొందఱు.

ఉత్తప్తం శుష్కమాంసం (స్యాత్త) ద్వల్లూరం (త్రిలిఙ్గకమ్). ౩౨౩

ఉత్తప్తమ్-శుష్కమాంసమ్॥న॥-వల్లూరమ్॥త్రి॥3-ఎండినమాంసము పేళ్లు. **Dry Flesh.**

రుధిరేఽసృగ్లోహితాస్ర రక్త క్షతజ శోణితమ్,

రుధిరమ్-అసృక్॥జ్॥-లోహితమ్- అస్రమ్-రక్తమ్-క్షతజమ్-శోణితమ్॥న॥౭-నెత్తురు పేళ్లు.

వృక్కాఽగ్రమాంసం	వృక్కా- (పా) వృక్యా॥సీ॥ [పా] వృక్యః - బుక్కః॥పు॥[ప] వృక్కా॥న్॥ - వృక్యా॥న్॥ బుక్కా॥న్॥ అగ్రమాంసమ్॥న॥ ౨ -శ్రౌతమునందు వృక్యమని ప్రసిద్ధమైన మంచిమాంసము పేళ్లు.
హృదయం హృ	హృదయమ్॥హృత్ ॥ద్-న॥ గుండెకాయ పేళ్లు, హృదయకమలము. వృక్కాదులు రను గుండెకాయ పేళ్లని కొందఱందురు. **Heart.**
న్మేదస్తు వపా వసా. 3౨౪	మేదః ॥స్-న॥ ౧-హృదయమున నస్థులయందుండు మెదడు.వపా॥సీ॥౧-బొడ్డుక్రిందకొవ్వలెనుండుపొరమాంసము. వసా॥సీ॥౧-అన్నిమాంసములలో మేలైనక్రొవ్వు.-ఈ 3నుపర్యాయములనికొందఱందురు. [నుండుబోలునరము పేరు.
(పశ్చాద్గ్రీవాసిరా) మన్యా నాడీ తు ధమని స్సిరా,	మన్యా ॥సీ॥౧-పశ్చాద్గ్రీవాసిరా = పెడతల నాడీ-ధమనిః [పా] ధమనీ-సిరా (పా) శిరా ॥సీ॥ 3-సామాన్యముగా బోలునరముల పేళ్లు.
తిలకం క్లోమ	తిలకమ్-క్లోమ॥న్॥ (ప) కోమమ్॥న॥౨-కడుపులోనొకప్రక్క నెఱ్ఱనైయుండుమాంసవిశేషము పేళ్లు. నీరుతిత్తి యని కొందఱు.**Bladder.**
మస్తిష్కం గోర్దం	మస్తిష్కమ్-గోర్దమ్॥న॥౨- మెదడు పేళ్లు.
కిట్టం మలో (ఽస్త్రియామ్). 3౨౫	కిట్టమ్ ॥న॥-మలః॥ప్న॥౨-క్రొవ్వు, రేతస్సు, నెత్తురు, మెదడు,మూత్రము,విష్ఠ,గులిమి,చీమిడి, తెమడ, కన్నీరు, కంటిపుసి, చెమట - అను పండ్రెండుమలముల పేళ్లు.
అన్త్రం పురీత	అన్త్రమ్ (పా) ఆన్త్రమ్-పురీతత్ ॥న॥౨- పేగుల పేళ్లు. పురీతచ్ఛబ్దము స్త్రీలింగమును.
ద్గుల్మ స్తు ప్లీహా పుంస్య	గుల్మః-ప్లీహా॥న్-పు॥ ౨-ఱొమ్మున నెడమదిక్కున పచ్చనైయుండు మాంసవిశేషము పేళ్లు.
థ వస్నసా, స్నాయుః (స్త్రియాం)	వస్నసా (ప) స్నసా-స్నాయుః ॥సీ॥ ౨-సన్నపునరముల పేళ్లు. **Tendon.**

కాలఖణ్డయకృతీ(తు సమే ఇమే). 3౨౬	కాలఖణ్డమ్-యకృత్ ॥న॥౨-కడుపునఁ గుడిప్రక్కనున్న నల్లనిమాంసవిశేషము పేళ్లు.
సృణికా స్యన్దినీ లాలా	సృణికా (పా) సృణీకా-స్యన్దినీ - లాలా॥సీ॥ 3-నోటిజొల్లు పేళ్లు. **Saliva.**
దూషికా (నేత్రయోర్మలమ్),	దూషికా (పా)దూషీకా॥సీ॥౧-నేత్రయోః మలమ్=కంటిపుసి పేరు. [ము పేళ్లు.
మూత్రం ప్రస్రావ ఉచ్చారావస్కరౌ శమలం శకృత్. పురీష గూథే వర్చస్క (మస్త్రీ) విష్ఠా విషా (స్త్రియాం),	మూత్రమ్॥న॥-ప్రస్రావః॥పు॥ ౨ - మూత్ర ఉచ్చారః-అవస్కరః ॥పు॥ - శమలమ్-శకృత్ - పురీషమ్-గూథమ్॥న॥-వర్చస్కమ్॥ప్న॥-విష్ఠా-విట్ ॥ష॥(పా)విట్ ॥శ్-సీ॥౯-అమేధ్యము పేళ్లు. **Refuse.**
(స్యా) త్కర్పరః కపాలో(ఽస్త్రీ)	కర్పరః॥పు॥-కపాలః ॥ప్న॥ ౨ - తలయెముకతునుక పేళ్లు. **Skull-bone.**
కీకసం కుల్య మస్థి చ.	కీకసమ్-కుల్యమ్-అస్థి॥న॥ 3-ఎముక పేళ్లు.
(స్యాచ్ఛరీరాస్థ్ని) కఙ్కాళః	కఙ్కాళః ॥పు॥ ౧ - (చర్మమాంసరహితమై ఒకటితోనొకటికూడుకొనియున్న) శరీరాస్థ్ని= ఒడలియెముకలసమూహము పేరు. **Skeleton.**
(పృష్ఠాస్థ్ని తు) కశేరుకా,	కశేరుకా ॥సీ॥ ౧-పృష్ఠాస్థ్ని = వెన్నెముక పేరు.
(శిరోస్థ్ని తు) కరోటిః (స్త్రీ)	కరోటిః॥సీ॥౧-శిరోస్థ్ని=తలపుఱ్ఱె పేరు. **Skull.**
(పార్శ్వాస్థని తు) పర్శుకా. 3౨౯	పర్శుకా॥సీ॥ ౧-పార్శ్వాస్థని=ప్రక్కయెముక పేరు. **Rib.**
అఙ్గం ప్రతీకోఽవయవోఽపఘనో	అఙ్గమ్॥న॥-ప్రతీకః-అవయవః-అపఘనః ॥పు॥ ౪-కరచరణాద్యవయవముల పేళ్లు. **Limb.**
థ కళేబరమ్, గాత్రం వపు స్సంహననం శరీరం వర్ష్మ విగ్రహః. 330 కాయో దేహః (క్లీబ	కళేబరమ్-గాత్రమ్-వపుః॥స్॥-సంహననమ్-శరీరమ్-వర్ష్మ ॥న్-న॥ విగ్రహః - కాయః ॥పు॥-దేహః॥ప్న॥-మూర్తిః-తనుః-తనూః ॥సీ॥ ౧౨-ఒడలి పేళ్లుతనుశబ్దముసాంతనపుంసకమునుకలదు.

పుంసోః) (స్త్రియాం) మూర్తి స్తను స్తనూః,	
పాదాగ్రం ప్రపదం	పాదాగ్రమ్-ప్రపదమ్॥న॥ ౨-పాదముయొక్క కొనపేళ్లు. మీఁగాళ్లు. **Toes.**
పాదః పద ఙ్ఘ్రి శ్చరణో (౽స్త్రియామ్)	పాదః-పత్॥ద్॥-అఙ్ఘ్రిః॥పు॥ - చరణః॥పు॥ ౪-పాదము పేళ్లు. **Foot.**
(తద్గ్రన్థీ) ఘుటికే గుల్ఫౌ	ఘుటికా॥స్త్రీ॥-గుల్ఫః॥పు॥౨ - ఆపాదముయొక్క పార్శ్వములయందుండుబుడిపి పేళ్లు. చీలమండ.
(పుమా) న్పార్ష్ణి (స్తయో రధః),	పార్ష్ణిః॥పు॥[ప]పార్ష్ణి॥స్త్రీ॥ ౧ - తయోరధః= ఆచీలమండ క్రింది ప్రదేశము పేరు, మడమ.
జఙ్ఘా తు ప్రసృతా	జఙ్ఘా-ప్రసృతా॥స్త్రీ॥౨-పిక్క పేళ్లు. **Shank.**
జా నూరుప ర్వాష్ఠీవ (దస్త్రియామ్). ౩౩౨	జాను॥న॥[ప]జానుః॥పు॥-ఊరుపర్వ॥న్-న॥-అష్ఠీవత్॥పు॥ ౩-మోఁకాలి పేళ్లు. **Knee.**
సక్థి(క్లీబే పుమా) నూరు	సక్థి॥న॥-ఊరుః॥పు॥ ౨-తొడ పేళ్లు. **Thigh.**
(స్తత్సన్ధిః పుంసి) వఙ్క్షణః, గుదం త్వపానం పాయు ర్నా)	వఙ్క్షణః॥పు॥౧-తత్సన్ధిః=ఆతొడలకునుపిఱుఁదులకునుసంధి పేరు.గజ్జలనుట.గుదమ్.అపానమ్॥న॥-పాయుః॥పు॥ ౩-గుదస్థానము పేళ్లు.
వస్తి(ర్నాభే రధో ద్వయోః). ౩౩౩	వస్తిః॥పు॥౧-నాభేరధః=బొడ్డుక్రింది పొత్తి కడుపు పేరు. **Abdomen.**
కటో (నా) శ్రోణిఫలకం	కటః॥పు॥ శ్రోణిఫలకమ్॥న॥౨- మొలపేళ్లు.
కటిః శ్రోణిః కకుద్మతీ,	కటిః (పా) కటీ - శ్రోణిః (పా) శ్రోణీ-కకుద్మతీ॥స్త్రీ॥౨-పిఱుఁదుల పేళ్లు.-ఈ౩ను మొల పేళ్లని కొందఱు. **Loins.**
(పశ్చా) న్నితమ్బః (స్త్రీకట్యాః)	నితమ్బః॥పు॥౧ - స్త్రీకట్యాః = స్త్రీలయొక్క మొలకు, పశ్చాత్ =వెనుకదిక్కుననున్న ప్రదేశమునకు పేరు. పిఱుఁదు. **Loins.**
(క్లీబేతు)జఘనం(పురః).	జఘనమ్॥న॥ ౧-పురః = స్త్రీల మొలముందరి ప్రదేశము పేరు. మడికట్టు.
కూపకౌతు నితమ్బస్థౌ	కుకున్దరమ్ ॥న॥ ౧-నితమ్బస్థౌ = ఆఁడుదాని

ద్వయహీనే) కుకున్దరే,	పిఱుఁదులమీఁదనుండు,కూపకౌ=గుంతల పేళ్లు
(స్త్రియాం) స్ఫిచౌ కటిప్రోథా	స్ఫిక్॥చ్॥(పా) స్ఫిక్॥జ్-స్త్రీ॥-కటిప్రోథః॥పు॥ ౨-పిఱుఁదులపైని యున్నతప్రదేశముల పేళ్లు.
వుపస్థో (వక్ష్యమాణయోః). ౩౩౫	ఉపస్థః॥పు॥ [ప] న॥౧-వక్ష్యమాణయోః = ముందుఁజెప్పఁగల యోనిశిశ్నముల పేళ్లు.
భగో యోని (ర్ద్వయోః) శిశ్నో మేఢ్రో మేహన శేఫసీ,	భగః॥పు[ప]న॥యోనిః॥పు ౨-యోని పేళ్లు. శిశ్నః- మేఢ్రః॥పు॥[ప] మేఢ్రమ్॥న॥ - మేహనమ్- శేఫః॥స్॥[ప] శేఫమ్॥న॥ ౪-శిశ్నము పేళ్లు.
ముష్కో ఽణ్డకోశో వృషణః	ముష్కః-అణ్డకోశః [ప]అణ్డః - కోశః-వృషణః॥పు॥ ౩-వృషణముల పేళ్లు. **Scrotum.**
(పృష్ఠవంశాధరే) త్రికమ్. ౩౩౬	త్రికమ్॥న॥౧-పృష్ఠవంశాధరే = వెన్నెముకకు దిగువనున్న ప్రదేశము పేరు.
పిచణ్డ కుక్షీ జఠ రోదర తున్దం	పిచణ్డః - కుక్షిః ॥పు॥ - జఠరమ్ - ఉదరమ్- తున్దమ్॥న॥ ౫-కడుపు పేళ్లు. **Belly.**
స్తనౌ కుచౌ,	స్తనః-కుచః॥పు॥౨-చన్నుల పేళ్లు.
చూచుకం తు కుచాగ్రం (స్యా)	చూచుకమ్॥న॥[ప]॥ పు॥-కుచాగ్రమ్॥న॥౨- చను మొనల పేళ్లు. **Nipple.**
(న్ననా) క్రోడం భుజాన్తరమ్. ౩౩౭.	క్రోడమ్॥పు॥ - భుజాన్తరమ్॥న॥ ౨-చేతుల నడుము పేళ్లు.
ఉరో వత్సం చ వక్ష శ్చ	ఉరః॥స్॥-వత్సమ్-వక్షః॥స్-న॥ ౩-ఱొమ్ము పేళ్లు. ఈ౩ను ఱొమ్ము పేళ్లనికొందఱు.
పృష్ఠం (తు చరమం తనోః),	పృష్ఠమ్॥న॥౧-తనోః=శరీరముయొక్క, చరమమ్=వెనుకటిపార్శ్వము పేరు. **Back.**
స్కన్ధో భుజశిరోఽంసో ఽస్త్రీ	స్కన్ధః ॥పు॥-భుజశిరః॥స్ - న॥-అంసః॥ పు॥ ౩-మూఁపు పేళ్లు. **Shoulder.**
(సన్ధీ తస్యైవ) జత్రుణీ. ౩౩౮	జత్రు ॥న॥౧-తస్యైవ = ఆమూఁపుయొక్క, సన్ధీ=సంధుల పేరు, ఆమూఁపుయొక్క ఱొమ్ముయొక్క సంధులని కొందఱందురు.
బాహుమూలే(ఉభౌ) కక్షౌ	బాహుమూలమ్॥న॥ - కక్షః॥పు॥౨-చంకల పేళ్లు. **Arm-pit.**

పార్శ్వ (మస్త్రీ తయో రధః),	పార్శ్వమ్॥న్న॥ ౧-తయోరధః=ఆచంకలకు దిగువనున్న ప్రదేశముపేరు. ప్రక్క. **side.**
మధ్యమం చావలగ్నం చ మధ్యో(ఽస్త్రీ) (ద్వౌ పరౌ ద్వయోః). ౩౩౯	మధ్యమమ్-అవలగ్నమ్॥న॥ మధ్యః॥న్న॥౩-నడుము పేళ్లు. **Waist.** పరౌద్వౌ=ముందుఁజెప్పఁబడు భుజబాహు శబ్దములు-౨ను, ద్వయోః = పుంస్త్రీలింగము లందు వర్తించును.
భుజ బాహూ ప్రవేష్టో దోః	భుజః-బాహుః-ప్రవేష్టః-దోః ॥౪-పు॥ [ప] దోః॥౫-న॥[ప]దోషా॥స్త్రీ॥౭-చేతుల పేళ్లు.
(స్యా) త్కఫోణి స్తు కూర్పరః,	కఫోణిః॥పు [ప] స్త్రీ॥-కూర్పరః (పా) కుర్పరః॥పు॥౨-మోఁచేతి పేళ్లు. **Elbow.**
(అస్యోపరి) ప్రగణ్డ (స్స్యాత్)	ప్రగణ్డః ॥పు॥ ౧-అస్యోపరి = చంకవఱకున్న మోఁచేతిమీఁది చేతి పేరు. **Humerus.**
ప్రకోష్ఠ (స్తస్య చాప్యధః), ౩౪౦	ప్రకోష్ఠః॥పు॥౧ - తస్యఅధః=మణికట్టువఱకు నున్న మోఁచేతిక్రిందటి ముంజేతి పేరు
(మణిబన్ధా దాకనిష్ఠం కరస్య) కరభో (బహిః),	కరభః॥పు॥౧-మణిబన్ధాత్ = మణికట్టు మొదలు, ఆకనిష్ఠమ్ = చిటికెనవ్రేలివఱకు, కరస్య = చేతియొక్క, బహిః=వెలుపలి పేరు.
పఞ్చశాఖ శ్శయః పాణి	పఞ్చశాఖః - శయః-పాణిః ॥పు॥ ౩ - మణికట్టునుండి వ్రేళ్లతోఁగూడిన చేతి పేళ్లు.
స్తర్జనీ (స్యాత్ప్ర)దేశినీ).	తర్జనీ-ప్రదేశినీ॥స్త్రీ॥౨-జుట్టనవ్రేలి పేళ్లు.
అఙ్గుళ్యః కరశాఖా (స్స్యుః)	అఙ్గులీ[ప]అఙ్గులిః-కరశాఖా॥స్త్రీ॥ ౨-సామాన్యముగా వ్రేళ్ల పేళ్లు. **Fingers.**
(పుంస్య)ఙ్గుష్ఠః ప్రదేశినీ, మధ్యమాఽనామి(కా చాపి) కనిష్ఠా (చేతి తాః క్రమాత్.) ౩౪౨	అఙ్గుష్ఠః॥పు॥ పెనువ్రేలు. ప్రదేశినీ॥స్త్రీ॥జుట్టనవ్రేలు. మధ్యమా ॥స్త్రీ॥ నడిమివ్రేలు. అనామికా ॥స్త్రీ॥ దర్భవ్రేలు. కనిష్ఠా ॥స్త్రీ॥ చిటికెనవ్రేలు. తాః=ఆయఙ్గుష్ఠాదులయందును, ఇతిక్రమాత్ =ఈమీఁదఁజెప్పినక్రమమున పెనువ్రేలు మొదలైన ౫-వ్రేళ్ల పేళ్లు.

పునర్భవః కరరుహో నఖో (ఽస్త్రీ) నఖరో(ఽస్త్రియామ్),	పునర్భవః-కరరుహః॥పు॥-నఖః॥న్న॥ - నఖరః ॥న్న [ప]త్రి॥౪-గోళ్ల పేళ్లు. **Nails.**
ప్రాదేశ తాల గోకర్ణా (స్తర్జన్యాదియుతే తతే. ౩౪౩. అఙ్గుష్ఠే)	ప్రాదేశః॥పు॥-తాలః॥పు॥-గోకర్ణః॥పు॥-ఈ ౩ను, తర్జన్యాదియుతే = వరుసగా, జుట్టనవ్రేలు, నడిమివ్రేలు, దర్భవ్రేళ్లతోఁగూడి, తతే=పఱుపఁబడిన, అఙ్గుష్ఠే = పెనువ్రేలిచేతఁ గొలిచిన, ౩-కొలఁతలకు పేళ్లు. ఇవే దుత్తెళ్లు.
(సకనిష్ఠేస్యా) ద్వితస్తి ర్ద్వాదశాఙ్గుళః,	వితస్తిః॥పు[ప]స్త్రీ॥ - ద్వాదశాఙ్గుళః॥పు॥ ౨-సకనిష్ఠేస్యాత్ =చిటికెనవ్రేలితోఁ గూడిపఱుపఁబడిన పెనువ్రేలిచేఁగొలిచినకొలఁత పేళ్లు.జానెఁడు.
(పాణౌ)చపేటప్రతలప్రహస్తా (విస్తృతాఙ్గుళౌ)	చపేటః-ప్రతలః-ప్రహస్తః॥పు॥౩-విస్తృతాఙ్గుళౌ = చాఁచినవ్రేళ్లుగల యఱచేతి పేళ్లు.
ద్వౌ సంహతౌ) సంహతలః (ప్రతలౌ వామదక్షిణౌ),	సంహతలః(పా)సింహతలః॥పు॥౧-సంహతౌ= చాఁచినవ్రేళ్లుగలిగి కూడియున్న, ద్వౌవామదక్షిణౌ ప్రతలౌ=ఎడమకుడిచేతులు రెంటికిని పేరు. అనఁగా మ్రొక్కెడు చేతుల పేరు.
పాణి ర్నికుబ్జః) ప్రసృతి	ప్రసృతిః॥స్త్రీ[ప]పు॥౧-నికుబ్జః = వంచఁబడిన, పాణిః=అఱచేతి పేరు, చేర, పుడిసిలియు.
(స్తౌ యుతౌ) వఞ్జలిః (పుమాన్) ౩౪౫	అఞ్జలిః॥పు॥౧-యుతౌ = వంచికూర్చఁబడిన, తౌ=ఆరెండు చేతుల పేరు, దోసిలి.
(ప్రకోష్ఠే విస్తృతకరే) హస్తో	హస్తః॥పు॥౧-విస్తృతకరే=చాఁపంబడినయఱచేయిగల, ప్రకోష్ఠే=ముంజేతి పేరు, మూర.
(ముష్ట్యా తు బద్ధయా,) సరత్ని (స్స్యాత్)	సరత్నిః॥పు॥[ప]స్త్రీ॥౧ముడువఁబడినయఱచేతితోఁగూడినమూర పేరు. పిడిమూర.
దరత్ని (స్తు నిష్కనిష్ఠేన ముష్టినా). ౩౪౬	అరత్నిః॥పు[ప]స్త్రీ॥౧-నిష్కనిష్ఠేన = దాఁచిన చిటికెనవ్రేలుగల, ముష్టినా = పిడికిలితోఁగూడిన యామూర పేరు.
వ్యామో (బాహ్వో	వ్యామః॥పు॥౧-సకరయోః=అఱచేతులతోఁ

స్సకరయో స్తతయో స్తిర్య గన్తరమ్),

గూడుకొని, తిర్యక్=అడ్డముగా, తతయోః= చాఁపఁబడిన, బాహ్వోః=భుజములయొక్క, అన్తరమ్=నడుముపేరు. బార. **Fathom.**

(ఊర్ధ్వ విస్తృతదోః పాణినృమానే) పౌరుషం (త్రిషు) ౩౮౭

పౌరుషమ్॥త్రి॥౧-ఊర్ధ్వవిస్తృతదోః పాణినృమానే=మీఁదికిఁ జాఁపఁబడిన బాహువులతోఁగూడిన యఱచేతులుగల పురుషుని ప్రమాణమునకును పేరు. మానిసి చేయెత్తుపొడవు.

కణ్ఠో గళో௨థ గ్రీవాయాం శిరోధిః కన్ధరే (త్యపి), కమ్బుగ్రీవా (త్రిరేఖాసా) ఉవటు ర్ఘాటా కృకాటికా. ౩౮౮

కణ్ఠః-గళః॥పు॥౨-కుత్తుక పేళ్లు. **Throat.**
గ్రీవా-శిరోధిః-కన్ధరా॥సీ॥ ౩-మెడపేళ్లు. **Neck.**
కమ్బుగ్రీవా ॥సీ॥౧-త్రిరేఖా సా=మూఁడు రేఖలుగల యామెడ పేరు.
అవటుః॥పు॥-ఘాటా-కృకాటికా॥సీ॥ ౩-పెడతల పేళ్లు.

వక్త్రాస్యే వదనం తుణ్డ మాననం లపనం ముఖమ్, (క్లీబే) ఘ్రాణం గన్ధవహా ఘోణా నాసా చ నాసికా. ౩౮౯

వక్త్రమ్-ఆస్యమ్-వదనమ్-తుణ్డమ్-ఆననమ్-లపనమ్-ముఖమ్॥న॥౭-నోటిపేళ్లు. మోము. **Face; Mouth.**
ఘ్రాణమ్॥న॥-గన్ధవహా-ఘోణా-నాసా-నాసికా॥సీ॥౫-ముక్కుపేళ్లు. **Nose.**

ఓష్ఠాధరౌ తు రదనచ్ఛదౌ దశనవాససీ, (అధస్తా) చ్చిబుకం గణ్డౌ కపోలౌ (తత్పరో) హనుః. ౩౯౦

ఓష్ఠః-అధరః-రదనచ్ఛదః॥పు॥ - దశనవాసః-॥స్-న॥౪-పెదవిపేళ్లు. [న్నగడ్డముపేరు.
చిబుకమ్॥న॥౧-అధస్తాత్ = పెదవిదిగువను
గణ్డః-కపోలః॥పు॥౨-చెక్కిళ్ల పేళ్లు. **Cheeks.**
హనుః॥సీ(ప) పు॥ ౧-తత్పరా = ఆ చెక్కిళ్ల మీఁదిభాగమునకుఁగాని వెనుకటిభాగమునకుఁగాని పేరు, వెలిదౌడలును.

రదనా దశనా దన్తా రదా

రదనాః-దశనాః-దన్తాః-రదాః ॥పు-బ॥౪-పండ్లపేళ్లు. **Teeth.**

స్తాలు తు కాకుదమ్,

తాలు ॥ఉ(ప)న్ - కాకుదమ్॥న॥౨-దౌడల పేళ్లు. తాలువులు. **Palate**

రసజ్ఞా రసనా జిహ్వా (ప్రాన్తా వోష్ఠస్య) సృక్వణీ. ౩౯౧

రసజ్ఞా-రసనా-జిహ్వా ॥సీ॥ ౩-నాలుకపేళ్లు.
సృక్వ॥న్॥ (పా) ॥సృక్వీ॥౧-ఓష్ఠస్య = పెదవియొక్క, ప్రాన్తౌ=కడపటిభాగముల పేరు. సెలవులు. [॥పు॥ ౩-నుదురుపేళ్లు.

లలాట మలికం గోధి (రూర్ధ్వే దృగ్భ్యాం) భ్రువౌ (స్త్రియామ్), కూర్చ (మస్త్రీ భ్రువో ర్మధ్యం) తారకా (ఉక్ష్ణః) కనీనికా. ౩౯౨

లలాటమ్-అలికమ్ (ప) అలీకమ్ ॥న॥-గోధిః
భ్రూః॥సీ॥౧-దృగ్భ్యామూర్ధ్వే=కంటిమీఁది భాగముల పేరు, కనుబొమలు.
కూర్చమ్ ॥న్న॥౧ - భ్రువోర్మధ్యమ్ - కనుబొమల నడుము పేరు.
తారకా-కనీనికా॥సీ॥౨-కంటినల్లగ్రుడ్డు పేళ్లు. **Pupils.**

లోచనం నయనం నేత్ర మీక్షణం చక్షు రక్షిణీ, దృ గ్దృష్టి

లోచనమ్-నయనమ్-నేత్రమ్ - ఈక్షణమ్-చక్షుః ॥స్॥-అక్షి ॥న॥ దృక్ ॥శ్॥-దృష్టిః ॥సీ॥౮-కన్నులపేళ్లు. **Eyes.**

శ్చాశ్రు నేత్రామ్బురోదనం చాస్ర మస్రు చ. అపాఙ్గౌ (నేత్రయో రన్తౌ) కటాక్షో (௨పాఙ్గదర్శనే) కర్ణ శ్శబ్దగ్రహః శ్రోత్రం శ్రుతిః (స్త్రీ) శ్రవణం శ్రవః.

అశ్రు-నేత్రామ్బు-రోదనమ్ - అస్రమ్ (ప) అశ్రమ్-అస్రు॥ ౫-కన్నీళ్ల పేళ్లు. **Tears.**
అపాఙ్గః॥పు॥ ౧-నేత్రయోః=నేత్రములయొక్క, అన్తౌ=కడలపేరు, కడగన్ను. [పు పేరు.
కటాక్షః॥పు॥౧-అపాఙ్గదర్శనే=కడగంటిచూ
కర్ణః-శబ్దగ్రహః ॥పు॥-శ్రోత్రమ్॥న॥-శ్రుతిః-॥సీ॥శ్రవణమ్-శ్రవః॥స్-న॥ ౬-చెవుల పేళ్లు. **Ears.**

ఉత్తమాఙ్గం శిర శ్శీర్షం మూర్ధా (నా)మస్తకో(௨స్త్రియామ్), చికురః కున్తలో వాలః కచః కేశశ్శిరోరుహః.

ఉత్తమాఙ్గమ్-శిరః ॥స్॥- శీర్షమ్॥న॥-మూర్ధా ॥న్-పు॥ మస్తకః ॥న్న॥ ౫-తలపేళ్లు శిరః-అని అకారాంతపుల్లింగమును కలదు. **Head.**
చికురః-కున్తలః - వాలః - కచః-కేశః - శిరోరుహః॥పు॥౬-తలవెండ్రుకలపేళ్లు. **Hairs.**

(తద్బృన్దే) కైశికం కైశ్య
మలకా శ్చూర్ణకున్తలాః,
(తే లలాటే) భ్రమరకాః
కాకపక్ష శ్శిఖణ్డకః. 3౪౬
కబరీ కేశవేశో౽థ ధమ్మిల్ల స్సంయతాః కచాః,
శిఖా చూడా కేశపాశీ
(వ్రతినాం తు) జటా సటా. 3౪౭
వేణీ ప్రవేణీ
శీర్షణ్య శిరస్యౌ (విశదే కచే),

కైశికమ్-కైశ్యమ్॥న॥౨-తద్బృన్దే = ఆవెండ్రుకలయొక్క సమూహాము పేళ్లు.
అలకః॥పు(ప) న॥ - చూర్ణకున్తలః ॥పు॥ ౨-కుఱులపేళ్లు, ముంగురులు. **Curls.**
భ్రమరకః ॥పు॥ ౧-లలాటే = నొసటిమీఁద వ్రాలెడి, తే=ఆముంగురులపేరు, నెఱికురులు.
కాకపక్షః-శిఖణ్డకః॥పు॥౨-కూఁకటిపేళ్లు. చిప్పకూఁకటినెఱులు. [కొప్పు.
కబరీ॥సీ॥- కేశవేశః ॥పు॥ ౨-తుఱుముపేళ్లు,
ధమ్మిల్లః॥పు॥ ౧-సంయతాః = కట్టఁబడిన, కచాః=వెండ్రుకలపేరు, కీలుగంటు.
శిఖా-చూడా- కేశపాశీ॥సీ॥ 3-సిగపేళ్లు.
జటా-సటా॥సీ॥ ౨-వ్రతినామ్ = వ్రతులయొక్కజడపేళ్లు. [౨-అల్లినజడపేళ్లు.
వేణీ (పా) వేణిః-ప్రవేణీ(పా)ప్రవేణిః॥సీ॥
శీర్షణ్యః-శిరస్యః ॥పు॥౨-విశదే = ఒకటినొకటి కలియని, కచే=వెండ్రుకలపేళ్లు.

పాశః పక్ష శ్చ హస్త శ్చ (కలాపార్థాః కచాత్పరే) 3౪౮
తనూరుహం రోమ లోమ
(తద్వృద్ధౌ) శ్మశ్రు (పుమ్ముఖే),
ఆకల్ప వేషౌ నేపథ్యం ప్రతికర్మ ప్రసాధనమ్. 3౪౯

పాశః-పక్షః-హస్తః॥పు॥-ఈ 3ను,కచాత్పరే= కేశపర్యాయములపైఁ బ్రయోగింపఁబడి, కలాపార్థా= కేశసమూహవాచకము లౌను.
తనూరుహమ్-రోమ॥న్॥-లోమ॥న్ - న॥ 3-శరీరమునందుఁబుట్టిన వెండ్రుకలపేళ్లు.
శ్మశ్రు॥న॥౨-పుమ్ముఖే = పురుషునిముఖమందు,తద్వృద్ధౌ=ఆవెండ్రుకలవృద్ధియందు వర్తించును, అనఁగా గడ్డమును మీసమును
ఆకల్పః-వేషః (ప) వేశః ॥పు॥ - నేపథ్యమ్-ప్రతికర్మ॥న్॥-ప్రసాధనమ్ ॥న॥ ౫ - సువర్ణవస్త్రమాల్యాదులచేతనయినయొప్పిదముపేళ్లు. ప్రతికర్మ ప్రసాధనశబ్దములు తిలకపత్త్రరచనాదులకు పేళ్లని కొందఱందురు. **Dress.**

(దశైతేత్రి) ష్వలంకర్తాఽలంకరిష్ణుశ్చ మణ్డితః, ప్రసాధితోఽలంకృతశ్చ భూషితశ్చ పరిష్కృతః. 3౫౦
విభ్రాడ్భ్రాజిష్ణు రోచిష్ణూ
భూషణం (స్యా) దలంక్రియా,
అలంకార స్త్వాభరణం పరిష్కారో విభూషణమ్. మణ్డనం చాథ
మకుటం కిరీటం (పున్నపుంసకమ్),
చూడామణి శ్శిరోరత్నం
తరలో హారమధ్యగః. 3౫౨

అలంకర్తా ॥ఋ॥-అలంకరిష్ణుః॥౨ - అలంకరించువానిపేళ్లు. మణ్డితః-ప్రసాధితః - అలంకృతః-భూషితః - పరిష్కృతః ॥౫ - అలంకరింపఁబడినవానిపేళ్లు. విభ్రాట్ ॥జ్॥ భ్రాజిష్ణుః - రోచిష్ణుః॥ 3-భూషణాదులచేతఁ బ్రకాశించుచున్నవానిపేళ్లు. ఏతే దశ=ఈ ౧౦ యుత్రి॥
భూషణమ్॥న॥-అలంక్రియా॥సీ॥౨ - అలంకరించుట పేళ్లు.
అలంకారః॥పు॥-ఆభరణమ్ ॥న॥-పరిష్కారః ॥పు॥-విభూషణమ్ - మణ్డనమ్॥న॥౫ - సొమ్ములపేళ్లు. **Jewels.**
మకుటమ్(పా)ముకుటమ్॥న॥-కిరీటమ్ ॥పు న॥ ౨-కిరీటముపేళ్లు **Crown.**
చూడామణిః ॥పు॥ శిరోరత్నమ్॥న॥ ౨-తలమానికముపేళ్లు.
తరలః॥పు॥౧-హారమధ్యగః = హారముయొక్క నడిమినాయకమణిపేరు.

వాలపాశ్యా పారితథ్యా
పత్త్రపాశ్యా లలాటికా,
కర్ణికా తాళపత్త్రం (స్యా) త్కుణ్డలం కర్ణవేష్టనమ్. 3౫౩
గ్రైవేయకం కణ్ఠభూషా
లమ్బనం స్యా ల్లలన్తికా,

వాలపాశ్యా-పారితథ్యా॥సీ॥౨ - కొప్పునలంకారార్థమైపెట్టుసువర్ణాదిరచితవలయముపేళ్లు.
పత్త్రపాశ్యా-లలాటికా॥సీ॥౨-నొసటఁగట్టుబాసికముపేళ్లు. పాపటబొట్టును. |పేళ్లు.
కర్ణికా॥సీ॥తాళపత్త్రమ్ ॥న॥౨- చెవులకమ్మలకుణ్డలమ్-కర్ణవేష్టనమ్॥న॥౨- పోఁగులపేళ్లు.
గ్రైవేయకమ్ (పా) గ్రైవేయమ్॥న॥- కణ్ఠభూషా॥సీ॥ ౨- మెడనంటుకొన్న సొమ్ములపేళ్లు.
లమ్బనమ్ (పా) లమ్బమానమ్॥న॥-లలన్తికా ॥సీ॥౨- మెడయందువ్రేలుచున్న పేరులపేళ్లు.

(స్వర్ణైః) ప్రాలమ్బికాఽథోరసూత్రికా (ముక్తైః కృతా. ౩౬౪ హారో ముక్తావళీ

ప్రాలమ్బికా ॥సీ॥౧ - స్వర్ణైః=బంగారుచేతఁ జేయఁబడిన పేరులపేరు.

ఉరసూత్రికా॥సీ॥౧-ముక్తైః = ముత్యములచేత, కృతా=చేయఁబడినపేరులపేరు.

హారః ॥పు॥ [ప] సీ॥ - ముక్తావళీ [ప] ముక్తావళిః ॥సీ॥ ౨-ముత్యములదండ పేళ్లు.

దేవచ్ఛన్దోఽ (సౌ శతయష్టికః),

దేవచ్ఛన్దః॥పు॥౧ - శతయష్టికః = నూఱు సరములుగల, అసౌ=ఈముత్యములదండ పేరు. ౧౦౮ సరములదండయని కొందఱందురు.

(హారభేదా యష్టిభేదా) ద్గుత్స గుత్సార్ధగోస్తనాః. ౩౬౫. అర్ధహారో మాణవక

గుత్సః - గుత్సార్ధః-గోస్తనః - అర్ధహారః- మాణవకః॥పు॥ ఈ౫ను,యష్టిభేదాత్ =సరముల భేదమువలన, హారభేదాః=వేర్వేఱుహారముల పేళ్లు. ఆసరముల భేదములు:—గుత్సః - ౩౨, గుత్సార్ధః-౧౬, గోస్తనః-౪౦,అర్ధహారః - ౫౪, మాణవకః-౨౦.

ఏకావ (ళ్యేకయష్టికా), (సైవ) నక్షత్రమాలా (స్యా త్సప్తవింశతిముక్తికా). ౩౬౬

ఏకావళీ॥సీ॥౧-ఒంటిసరముగలహారము పేరు.

నక్షత్రమాలా॥సీ॥౧-సప్తవింశతిముక్తికా= ౨౭ ముత్యములుగల, సైవ=ఆహారము పేరు.

ఆవాపకః పారిహార్యః కటకం వలయో (ఽస్త్రియామ్),

ఆవాపకః(పా)ఆవాయకః-పారిహార్యః ॥పు॥ ౨-సూడిగము పేళ్లు. కటకమ్॥న॥[ప]॥పు॥ - వలయః ॥పు॥ ౨-కడియము పేళ్లు. ఈరను - కడియము పేళ్లని కొందఱందురు. Bracelet.

కేయూర మఙ్గదం (తుల్యే)

కేయూరమ్-అఙ్గదమ్॥న॥౨- బాహుపురి పేళ్లు.

అఙ్గులీయక మూర్మికా. ౩౬౭

అఙ్గులీయకమ్ ॥న॥ [ప] పు॥ - ఊర్మికా॥సీ॥ ౨-ఉంగరము పేళ్లు. Ring.

(సాక్షరా) ఽఙ్గులిముద్రా (సా)

అఙ్గులిముద్రా ॥సీ॥ ౧-సాక్షరా=అక్షరములతోఁగూడిన, సా=ఆయుంగరము పేరు, ముద్దు

టుంగరము.

కఙ్కణం కరభూషణమ్;

కఙ్కణమ్-కరభూషణమ్॥న॥ ౨-మౌక్తికాదులతోఁగూడిన కడియము పేళ్లు.

(స్త్రీకట్యాం) మేఖలా కాఞ్చీ సప్తకీ రశనా(తథా). ౩౬౮ (క్లీబే) సారసనం చాథ

మేఖలా - కాఞ్చీ - సప్తకీ - రశనా(పా)రసనా ॥సీ॥-సారసనమ్॥న॥ - ఈయయిదును, స్త్రీకట్యామ్=స్త్రీలయొక్క ౫ విధములయిన మొలనూళ్ల పేళ్లు. మేఖలకు ౮, కాంచికి ౧,సప్తకికి-౭, రశనకు-౧౬, సారసనమునకు-౩సరములుండును

(పుంస్కట్యాం) శృఙ్ఖలం (త్రిషు),

శృఙ్ఖలమ్॥త్రి॥ ౧ పుంస్కట్యామ్=పురుషుని మొలనూలు పేరు. Belt.

పాదాఙ్గదం తులాకోటి ర్మఞ్జీరో నూపురోఽ(స్త్రియామ్). ౩౬౯. హంసకః పాదకటకః

పాదాఙ్గదమ్-॥న॥-తులాకోటిః-మఞ్జీరః - ॥పు॥- నూపురః-హంసకః-పాదకటకః ॥పు॥ ౬ - అందె పేళ్లు. ఇచట కొందఱు పాదాంగదతులాకోటి శబ్దములు పెండెరము పేళ్లనియు, హంసకపాదకటకశబ్దములు కాలిసొమ్ము పేళ్లనియుఁ బలికిరి.

కిఙ్కిణీ క్షుద్రఘణ్టికా,

కిఙ్కిణీ-క్షుద్రఘణ్టికా ॥సీ॥ ౨-చిఱుగంటల పేళ్లు, గజ్జెలును Bells.

(త్వక్ఫల క్రిమిరోమాణి) వస్త్రయోని

త్వక్ ॥చ॥=నార, ఫలమ్=కాయ,క్రిమిః=పురుగు, రోమ॥న॥=వెండ్రుకలు - ఈ ౪ను వస్త్రయోనిః=వస్త్రమునకుఁ గారణములు.

(ర్దశ త్రిషు) ౩౭౦

ముందుఁజెప్పఁగలవాల్కాదిశబ్దములు౧౦॥త్రి॥

వాల్కం క్షౌమాది

వాల్కమ్-క్షౌమమ్॥౨-నారచీర పేళ్లు.

ఫాలం తు కార్పాసం బాదరం (చ తత్),

ఫాలమ్-కార్పాసమ్ - బాదరమ్॥౩॥నూలుచీర పేళ్లు.

కౌశేయం క్రిమికోశోత్థం)

కౌశేయమ్॥౧-క్రిమికోశోత్థమ్=పురుగులచేతనైన బుఱ్ఱలనూలుచేతఁ జేయఁబడిన పట్టుచీర మొదలగువాని పేరు.

రాఙ్కవం (మృగరోమజమ్). ౩౭౧

రాఙ్కవమ్॥౧-మృగరోమజమ్=మృగరోమములచేఁజేయబడినసాలువలు మొదలగువాని పేరు

అనాహతం నిష్ప్రవాణి తన్త్రకం (చ నవామ్బరే) (తత్స్యా) దుద్గమనీయం (యద్ధౌతయోర్వస్త్రయో ర్యుగమ్).
పత్త్రోర్ణం ధౌతకౌశేయం
(బహుమూల్యం) మహాధనమ్,
క్షౌమం దుకూలం (స్యా)
(ద్వేతు) నివీతం ప్రావృతం (త్రిషు) ౩౨౩
(స్త్రియాం బహుత్వే వస్త్రస్య) దశా స్స్యు ర్వస్త్రయోః ద్వయోః,
దైర్ఘ్య మాయామ ఆరోహః
పరిణాహో విశాలతా. ౩౨౪
పటచ్చరం జీర్ణవస్త్రం (సమౌ) నక్తక కర్పటౌ,
వస్త్ర మాచ్ఛాదనం వాస శ్చేలం వసన మంశుకమ్ ౩౨౫
సుచేలకః పటో (స్త్రీ స్యా) ద్వరాశిః స్థూ

అనాహతమ్-నిష్ప్రవాణి - తన్త్రకమ్॥ ౩ - నవామ్బరే=క్రొత్తచీర పేళ్లు.
ఉద్గమనీయమ్ ॥న॥ ౧-ధౌతయోః=ఉదుకఁబడిన, వస్త్రయోః = వస్త్రములయొక్క, యుగంతత్ =జంట పేరు.
పత్త్రోర్ణమ్॥ ౧ = ధౌతకౌశేయమ్ = కడిగిన పట్టుచీర మొదలయినవాని పేరు.
మహాధనమ్॥న॥ ౧-బహుమూల్యమ్=గొప్ప వెలగలచీర పేరు, దొడ్డవెలగలవస్తువుల కన్నిటికిని పేళ్లని కొందఱందురు.
క్షౌమమ్[పా]క్షోమమ్-దుకూలమ్ ॥న॥ ౨-వెలిపట్టుచీర పేళ్లు, తెల్లనివలువయును.
నివీతమ్-ప్రావృతమ్ ॥త్రి॥ ౨ - కప్పుకొను కోక పేళ్లు.
దశాః ॥స్త్రీ (ప) పు - బ॥ వస్తిః ॥ప్స॥ ౨-వస్త్రస్య=వస్త్రముయొక్క కొంగ పేళ్లు, బద్దె.
దైర్ఘ్యమ్॥న॥-ఆయామః - ఆరోహః [పా] ఆనాహః ॥పు॥ ౩-నిడుపు పేళ్లు. **Length.**
పరిణాహః ॥పు॥-విశాలతా ॥స్త్రీ॥ ౨-వెడల్పు పేళ్లు. **Width.**
[ము పేళ్లు.
పటచ్చరమ్-జీర్ణవస్త్రమ్ ॥న॥ ౨ - పాతవస్త్ర
నక్తకః-కర్పటః॥పు॥౨-చినిఁగినవస్త్రము పేళ్లు. మాసినకోకయని కొందఱు. వస్త్రమ్, ఆచ్ఛాదనమ్-వాసః ॥స॥ - చేలమ్-వసనమ్-అంశుకమ్ ॥న॥౬-కోక పేళ్లు. నక్తకశబ్దము మొదలు రాయు కోక పేళ్లనికొందఱు.
సుచేలకః॥పు॥-పటః॥ప్స॥౨ - మంచికోక పేళ్లు.
వరాశిః [పా] వరాసిః-స్థూలశాటకః॥పు॥౨-

లశాటకః;
నిచోళః ప్రచ్ఛదపట (స్సమౌ) రల్లకకమ్బళౌ
అన్తరీ యోపసంవ్యాన పరిధానా న్యధోంశుకే,
(ద్వౌ) ప్రావారో త్తరాసఙ్గౌ (సమౌ) బృహతికా (తథా,) ౩౨౬. సంవ్యాన ముత్తరీయంచ
చోళః కూర్పాసకో (స్త్రియామ్),
నిశార (స్తు ప్రావరణే హిమానిలనివారణే)
(అర్ధోరుకం వరస్త్రీణాం స్యా) చ్చణ్డాతక (మంశుకమ్),
(స్యాత్త్రి) ష్వాప్రపదీనం (తత్ప్రాప్నోత్యా ప్రపదం హి యత్) ౩౨౭
(అస్త్రీ) వితాన ముల్లోచో
దూష్యాద్యం వస్త్రవేశ్మని,
ప్రతిసీరా యవనికా స్యాత్తిరస్కరిణీ (చ సా)
పరికర్మాఙ్గసంస్కార (స్స్యా)
న్మార్ష్టి ర్మార్జనా మృ

ముదుగుకోక పేళ్లు. [ఉచుకోక పేళ్లు.
నిచోళః-ప్రచ్ఛదపటః॥పు॥ ౨-పలుపుపైఁబ
రల్లకః-కమ్బళః॥పు॥ ౨-కంబళి పేళ్లు.
అన్తరీయమ్ - ఉపసంవ్యానమ్-పరిధానమ్-అధోంశుకమ్॥న॥౪-కట్టువస్త్రము పేళ్లు.
ప్రావారః-ఉత్తరాసఙ్గః ॥పు॥-బృహతికా॥స్త్రీ॥-సంవ్యానమ్-ఉత్తరీయమ్ ॥న॥ ౫-ఉత్తరీయము పేళ్లు. పైనివేసికొను సంగవస్త్రము
చోళః॥పు॥-కూర్పాసకః ॥ప్స॥౨ స్త్రీపురుషుల కుబుసము పేళ్లు. అవిక పేళ్లని కొందఱు.
నిశారః॥పు॥ ౧-హిమానిలనివారణే=మంచు నుగాలినిపోఁగొట్టు, ప్రావరణే=పచ్చడము పేరు.
చణ్డాతకమ్॥న॥[ప]॥పు॥-వరస్త్రీణామ్=వారస్త్రీలయొక్క, అర్ధోరుకమ్=తొడలనుసగముగప్పుచున్న, అంశుకం=వస్త్రము పేరు. చల్లాడము.
ఆప్రపదీనమ్॥త్రి॥౧-యత్ =ఏవస్త్రము, ఆప్రపదమ్=మీఁగాలువఱకు, ప్రాప్నోతి=వ్యాపించునో, తత్ =ఆవస్త్రము పేరు. అంగీపావడ మొదలైనది.
వితానమ్॥ప్స॥ ఉల్లోచః [పా] ఉల్లాభః ॥పు॥ ౨-మేల్కట్టు పేళ్లు చందువ.
దూష్యమ్-వస్త్రవేశ్మ॥న-న॥-ఈ౨ను ఆద్యపదముచేఁ బటకుటీరాదిశబ్దములును గుడారము పేళ్లు.
ప్రతిసీరా-యవనికా (పా)జవనికా-తిరస్కరిణీ ॥స్త్రీ॥౩-తెరబట్ట పేళ్లు. **Screen.**
పరికర్మ॥న-న॥అఙ్గసంస్కారః॥పు॥ ౨ - దేహమునందలిచుఱికిపోఁగొట్టుట పేళ్లు.
మార్ష్టిః-మార్జనా-మృజా॥స్త్రీ॥ ౩-చన్దనకుంకుమా

జా,
ఉద్వ_ర్త నోత్సాదనే
(ద్వే సమే)
ఆప్లావః ఆప్లవః స్నానం
చర్చా తు చర్చిక్యం
స్థాసకో
అథ ప్రబోధనమ్, అను
బోధః
పత్త్రలేఖా పత్త్రాఙ్గులి
(రిమే సమే). ౩౮౨
తమాలపత్త్ర తిలక
చిత్రకాణి విశేషకమ్,
(ద్వితీయం చ తురీయం
చ న స్త్రియాం)
(మథ) కుఙ్కుమమ్
౩౮౩. కాశ్మీరజ న్మాగ్ని
శిఖం పరం బాహ్లీక పీత
నే, ర_క్త సంకోచపిశున
ధీర లోహిత చన్దనమ్
లాక్షా రాక్షా జతు (క్లీ
బే) యావో ఽలక్తో
ద్రుమామయః,
లవఙ్గం దేవకుసుమం
శ్రీసంజ్ఞ
(మథ) జా ప క మ్.
కాలేయకం చ కాలాను
సార్యం చా

దులచేత దేహమునందలిముఱికిపోఁగొట్టుటపేళ్లు
ఉద్వ_ర్తనమ్-ఉత్సాదనమ్॥న॥ ౨-నలుఁగు పేళ్లు.
[నము పేళ్లు.
ఆప్లావః-ఆప్లవః ॥పు॥ స్నానమ్ ॥న॥ ౩-స్నా
చర్చా॥స్త్రీ॥-చర్చిక్యమ్(పా) చార్చిక్యమ్॥న॥ స్థాస
కః ॥పు॥ ౩ - కుంకుమము మొదలైనవానిపూత
పేళ్లు.
ప్రబోధనమ్॥న॥-అనుబోధః॥పు॥ ౨-సుగంధ
ద్రవ్యములయందు నణఁగియున్న పరిమళమును
ప్రకాశింపఁజేయు తైలాదులపేళ్లు.
పత్త్రలేఖా(పా) పత్త్రరేఖా పత్త్రాఙ్గులిః ॥స్త్రీ॥
౨ - స్త్రీల_స్తనాదులయందు కస్తూరికాదులచే
వ్రాయఁబడుమకరికాపత్త్రాదులపేళ్లు.
తమాలపత్త్రమ్-తిలకమ్-చిత్రకమ్ - విశేష
కమ్॥౪-నొసటిబొట్టుపేళ్లు, వీనిలో ద్వితీయం
చ-రెండవదియు, తురీయం చ = నాలవదియు,
న స్త్రియామ్॥ప్న॥ కడమ ౨ను॥న॥
కుఙ్కుమమ్-కాశ్మీరజన్మ ॥న॥ అగ్నిశిఖమ్-
వరమ్॥బాహ్లీకమ్ (పా) బాహ్లికమ్-పీతనమ్-
ర_క్తమ్-సంకోచపిశునమ్ (ప) సంకోచమ్-పిశు
నమ్-ధీరమ్(పా)వీరమ్-లోహితమ్-చన్దనమ్(ప)
లోహితచన్దనమ్॥ న॥౧౧-కుంకుమపువ్వుపేళ్లు.
లాక్షా - రాక్షా (పా) రక్షా ॥స్త్రీ॥-జతు॥న॥-
యావః-అల_క్తః-ద్రుమామయః॥పు॥౬ - లక్క
పేళ్లు. **Lac; wax.**
లవఙ్గమ్ - దేవకుసుమమ్-శ్రీసంజ్ఞమ్॥ ౩-
కరాపువుపేళ్లు, లవంగము. **Clove.**
జాపకమ్(పా)జాషకమ్-కాలేయకమ్ - కా
లానుసార్యమ్ ॥న॥ ౩-పచ్చవంటిగంధముపేళ్లు,
నల్లనిగంధద్రవ్యమని కొందఱు.

(థ సమార్థకమ్), వంశి
కాగురు రాజార్హ లో
హ క్రిమిజ జోఙ్గకమ్.
కాలాగు ర్వగురుః
(స్యాత్తు)మఙ్గళ్యం(మల్లి
గన్ధియత్),
యక్షధూప స్సర్జరసో
ఽరాళ స్సర్వరసా వపి.
౩౮౭. బహురూపోఽ
ప్యథ వృకధూపకృత్రి
మధూపకౌ,
తురుష్కః పిణ్డక స్సి
ల్హో యావనోఽప్యథ
పాయసః. ౩౮౮. శ్రీ
వాసో వృక్షధూపోఽపి
శ్రీవేష్ట సరళద్రవౌ,
మృగనాభి ర్మృగమ
దః కస్తూరీ చాథ
కోలకమ్. ౩౮౯. త
క్కోలకం కోశఫల
(మథ)కర్పూర (మస్త్రి
యామ్), ఘనసార శ్చ
న్ద్రసంజ్ఞ స్సితాభ్రో హి
మవాలుకా. గన్ధసారో
మలయజో భద్రశ్రీశ్చ
న్దనో (ఽస్త్రియామ్).
తైలపర్ణిక గోశీర్షే హ
రిచన్దన (మస్త్రియామ్).

వంశికమ్(పా)వంశికమ్-అగురు-రాజార్హమ్-
లోహమ్-క్రిమిజమ్ - జోఙ్గకమ్॥న॥ ౬-అగురు
పేళ్లు. [వు.
కాలాగురు॥న॥ - అగురుః॥పు॥౨-కృష్ణాగురు
మఙ్గళ్యమ్ ॥న॥ ౧-మల్లిగన్ధి యత్ = మల్లె
పువ్వులవాసనగల కృష్ణాగురు పేరు.
యక్షధూపః - సర్జరసః-అరాళః (ప) రాళః-
సర్వరసః-బహురూపః॥పు॥౫-సజ్జరసము పేళ్లు.
Resin.
వృకధూపః-కృత్రిమధూపకః॥పు॥౨ - అనేక
పరిమళవస్తువులచేఁ జేయఁబడినధూపము పేళ్లు.
తురుష్కః-పిణ్డకః - సిల్హః-యావనః॥పు॥౪-
తురుష్క_దేశమునందుఁ బుట్టు అందుగు బంక
పేళ్లు.
పాయసః-శ్రీవాసః - వృక్షధూపః-శ్రీవేష్టః-
సరళద్రవః॥పు॥౫-సరళదేవదారువులబంక పేళ్లు.
Turpentine.
మృగనాభిః ॥ప్న॥ - మృగమదః॥పు॥-కస్తూరీ
॥స్త్రీ॥ ౩-కస్తూరిపేళ్లు. **Musk.**
కోలకమ్-తక్కోలకమ్ (పా) కక్కోలకమ్
(పా)కక్కోలకమ్ - కోశఫలమ్॥న॥౩-తక్కోల
పుచెట్టుపేళ్లు. దానియొక్క_ఫలమని కొందఱు.
కర్పూరమ్ ॥ప్న॥ఘనసారః - చన్ద్రసంజ్ఞః-సి
తాభ్రః (పా) సితాభః ॥పు॥ - హిమవాలుకా
॥స్త్రీ॥ ౫-కర్పూరము పేళ్లు. **Camphor.**
గన్ధసారః-మలయజః - భద్రశ్రీః॥పు॥-చన్దనః
॥ప్న॥౪-చందనము పేళ్లు. **Sandal.**
తైలపర్ణికమ్॥న॥౧-మిక్కిలిచల్లనైన తెల్లచం
దనము గోశీర్షమ్॥న॥౧-మిక్కిలి వాసనగలచంద

నము. హరిచన్దనమ్ ॥న॥ ౧-మామిడిపండువాసనగలపసుపువన్నె చందనము. ఈ 3 ను పసుపువన్నె చందనము పేళ్లని కొందఱు.

తిలపర్ణీ తు పత్త్రాఙ్గం
రఞ్జనం రక్తచందనమ్, కుచన్దనం చాథ జాతికోశ
జాతిఫలే (సమే). 3౯౨

తిలపర్ణీ॥స్త్రీ॥ [ప] తిలవర్ణీ॥న్-పు॥-పత్త్రాఙ్గమ్ - రఞ్జనం - రక్తచన్దనమ్ - కుచన్దనమ్॥న॥౫-ఎఱ్ఱని చందనము పేళ్లు. Red Sandal. [పేళ్లు.

జాతికోశమ్ - జాతిఫలమ్॥న॥౨-జాజికాయ

(కర్పూరాగరుకస్తూరీ
తక్కోలై) ర్యక్షకర్దమః,

యక్షకర్దమః॥పు॥ ౧ - కర్పూరాగరుకస్తూరీతక్కోలములతోఁగూడిన గంధము పేరు.

గాత్రానులేపనీ వర్తి
ర్వర్ణకం (స్యా) ద్విలేపనమ్. 3౯౩

గాత్రానులేపనీ-వర్తిః ॥స్త్రీ॥౨-సుగంధద్రవ్యములను జేర్చి మెదిపినముద్ద పేళ్లు. వర్ణకమ్-విలేపనమ్॥న॥౨ - మైపూఁతకై మెదిపినగంధాదుల పేళ్లు. కొందఱీనాలుగును మైపూఁత పేళ్లనిరి.

చూర్ణాని వాసయోగా స్స్యు

చూర్ణమ్॥న॥-వాసయోగః॥పు॥ ౨-గంధపుఁబొడి పేళ్లు. Perfume. [పేళ్లు.

ర్భావితం వాసితం (త్రిషు), (సంస్కారో గన్ధమాల్యాద్యై ర్యస్స్యా త్త) దధివాసనమ్. 3౯౪

భావితమ్-వాసితమ్॥త్రి॥ ౨-వాసనవస్తువు

అధివాసనమ్ ॥న॥౧-గన్ధమాల్యాద్యైః=గంధమాల్యాదులచే వస్త్రాదులకు, యః సంస్కారః స్యాత్ = ఏసంస్కారముగలదో, తత్ = దాని పేరు.

మాల్యం మాలా స్రజౌ (మూర్ధ్ని)

మాల్యమ్॥న॥-మాలా-స్రక్ ॥జ్-స్త్రీ॥ 3 మూర్ధ్ని=శిరస్సునందలి పువ్వులదండ పేళ్లు.

(కేశమధ్యే తు) గర్భకమ్,

గర్భకమ్॥న॥[ప]॥పు॥౧- కేశమధ్యే=వెండ్రుకలలో బయటికి తెలియునట్లుముడిచినపూదండ పేరు

ప్రభ్రష్టకం శిఖాలమ్బి)

ప్రభ్రష్టకమ్ ॥న॥ ౧ - శిఖాలమ్బి = సిగను వ్రేలెడు పూదండ పేరు.

(పురోన్యస్తం) లలామకమ్. 3౯౫

లలామకమ్॥న॥ ౧-పురోన్యస్తమ్ = నొసటిమీఁదఁబడునట్లు ముందుగట్టినపూదండ పేరు.

ప్రాలమ్బ (మృజులమ్బి స్యా త్కణ్ఠా

ప్రాలమ్బమ్॥న॥౧ కణ్ఠాత్ = మెడనుండి, ఋజులమ్బి=చక్కఁగా ఱొమ్మునవ్రేలుపూదండ పేరు.

ద్వైకక్షకం (తు తత్, య త్తిర్యక్ క్షిప్త మురసి)

వైకక్షకమ్[పా] వైకక్ష్యకమ్॥న॥౧-ఉరసి=ఱొమ్మున, తిర్యక్ =జందెమువలెనడ్డముగా, క్షిప్తమ్=వైచికొన్న, తత్ =ఆపూదండ పేరు.

(శిఖా) స్వాపీడ శేఖరౌ. 3౯౬

ఆపీడః- శేఖరః॥పు॥ ౨-శిఖాసు = శిఖమీఁదఁజుట్టఁబడిన పూదండ పేరు.

రచనా స్యా త్పరిస్పన్ద

రచనా॥స్త్రీ॥-పరిస్పన్దః॥పు॥ ౨-మాల్యాదులచేనైన శృంగారవిశేషమును బుట్టించుట పేళ్లు.

ఆభోగః (పరిపూర్ణతా),

ఆభోగః॥పు॥౧(వస్తువులకు గానిగుణాదులకుఁగాని)పరిపూర్ణతా=నిండియుండుట పేరు. [డు

ఉపధానం తూపబర్హః

ఉపధానమ్ ॥న॥ఉపబర్హః-॥పు॥౨-తలగడదిండు

శయ్యాయాం శయనీయవత్. 3౯౭. శయనం

శయ్యా॥స్త్రీ॥-శయనీయమ్-శయనమ్॥న॥ 3-పఱుపు పేళ్లు. పానుపు. Bed.

మఞ్చ పర్యఙ్క పల్యఙ్కాః ఖట్వయా (సమాః),

మఞ్చః-పర్యఙ్కః - పల్యఙ్కః ॥పు॥ - ఖట్వా ॥స్త్రీ॥ ౪-మంచము పేళ్లు. Cot. [ళ్లు, బంతి.

గేన్దుకః కన్దుకో

గేన్దుకః-కన్దుకః (పా)కణ్డుకః॥పు॥౨-చెండు పే

దీపః ప్రదీపః

దీపః-ప్రదీపః॥పు॥౨-దీపము పేళ్లు. Lamp.

పీఠ మాసనమ్. 3౯౮

పీఠమ్-ఆసనమ్-॥న॥౨-పీఁట పేళ్లు. [సంపుటము.

సముద్గక స్సంపుటకః

సముద్గకః-సంపుటకః॥పు॥ ౨-కరాటము పేళ్లు.

ప్రతిగ్రాహః పతద్గ్రహః,

ప్రతిగ్రాహః-పతద్గ్రహః॥పు॥౨-తమ్మపడిగము పేళ్లు. [చిక్కంటెయు.

ప్రసాధనీ కఙ్కతికా

ప్రసాధనీ-కఙ్కతికా ॥స్త్రీ॥ ౨-దువ్వెన పేళ్లు,

పిష్టాతః పటవాసకః. 3౯౯

పిష్టాతః-పటవాసకః ॥పు॥ ౨ - చీరలువాసనకట్టు ద్రవ్యము పేళ్లు. [॥పు॥ 3-అద్దము పేళ్లు.

దర్పణే ముకురాదర్శౌ

దర్పణః - ముకురః (పా) మకురః-ఆదర్శః-

వ్యజనం తాళవృన్తకమ్,

వ్యజనమ్-తాళవృన్తకమ్॥న॥౨ - విసనకఱ్ఱ పేళ్లు.

ఇతి మనుష్యవర్గః.

మనుష్యులతోఁజేరినపదసమూహాముముగిసెను

సన్తతి ర్గోత్ర జనన కులా న్యభిజ నాన్వయౌ. ౪౦౦. వంశో ఽన్వవా

సంతతిః॥స్త్రీ॥గోత్రమ్-జననమ్-కులమ్ ॥న॥-అభిజనః-అన్వయః-వంశః-అన్వవాయః - సంతానః ॥పు॥ ౯-వంశము పేళ్లు. Race.

య స్సన్తానో	
వర్ణా (స్స్యుర్బ్రాహ్మ ణాదయః), [విప్రక్షత్త్రియ విట్ఛూద్రాశ్చాతు ర్వర్ణ్యమితి స్మృతమ్]	వర్ణః ॥పు॥౧-బ్రాహ్మణాదయః=బ్రాహ్మణులు క్షత్త్రియులు వైశ్యులు శూద్రులు అనునాలుగు జాతులపేరు. **Tribe.**
	[మునందుఁ బుట్టినవాని పేళ్లు.
రాజబీజీ రాజవంశ్యో బీజ్యస్తు కులసమ్భవః. ౪౦౧	రాజబీజీ॥న్॥రాజవంశ్యః॥పు॥ ౨-రాజవంశ బీజ్యః-కులసంభవః ॥పు॥ ౨-ఏదైననొకవంశ మునందుఁ బుట్టినవాని పేళ్లు.
మహాకుల కులీ నార్య సభ్య సజ్జన సాధవః,	మహాకులః-కులీనః-ఆర్యః-సభ్యః - సజ్జనః - సాధుః॥పు॥౬-మంచికులమునఁబుట్టినవాని పేళ్లు.
బ్రహ్మచారి గృహీ వాన ప్రస్థో భిక్షు	బ్రహ్మచారి॥న్॥-గృహీ ॥న్॥-వానప్రస్థః - భిక్షుః॥పు॥-ఈరను వరుసగా బ్రహ్మచారికిని గృహస్థునకును తపస్వికిని సన్న్యాసికిని పేళ్లు. **Ascetic.**
(శ్చతుష్టయే). ౪౦౨ ఆశ్రమోఽ(స్త్రీ	ఆశ్రమః ॥పు॥౧-ఇది,చతుష్టయే = బ్రహ్మచర్యము మొదలగునాల్గింటియందును వర్తించును.
ద్విజా త్యగ్రజన్మభూదేవ బాడబాః, విప్రశ్చ బ్రాహ్మణో	ద్విజాతి॥-అగ్రజన్మా॥న్॥-భూదేవః - బాడబః-విప్రః-బ్రాహ్మణః॥పు॥౬-బ్రాహ్మణుని పేళ్లు. **Brahmin.**
(ఽసౌ)షట్కర్మా(యాగాదిభి ర్యుతః). ౪౦౩	షట్కర్మా॥న్-పు॥ ౧-యాగాదిభిః = యజన యాజనాధ్యయనాధ్యాపనదానప్రతిగ్రహము లతో, యుతః=కూడిన,అసౌ=బ్రాహ్మణుని పేరు.
విద్వా న్విపశ్చి ద్దోషజ్ఞ స్సన్ సుధీః కోవిదో బుధః, ధీరో మనీషీ జ్ఞః ప్రాజ్ఞః సంఖ్యావా న్పణ్డితః కవిః ౪౦౪. ధీమాన్ సూరిః కృతీ కృష్టి ర్లబ్ధవర్ణో విచక్షణః, దూరదర్శీ దీర్ఘదర్శీ	విద్వాన్॥స్॥విపశ్చిత్ ॥త్॥-దోషజ్ఞః-సన్॥త్॥-సుధీః-కోవిదః-బుధః - ధీరః - మనీషీ ॥న్॥ - జ్ఞః-ప్రాజ్ఞః-సంఖ్యావాన్ ॥త్॥ పణ్డితః-కవిః-ధీమాన్ ॥త్॥ సూరిః [ప] సూరీ ॥న్॥-కృతీ॥న్॥-కృష్టిః - లబ్ధవర్ణః-విచక్షణః ॥పు॥ ౨౦-విద్వాంసుని పేళ్లు. దూరదర్శీ॥న్॥-దీర్ఘదర్శీ ॥న్ - పు॥ ౨-దూరపు ఆలోచనగలవాని పేళ్లు. ఈ౨౨ను విద్వాంసుని పేళ్లని కొందఱు. **Learned man.**

శ్రోత్రియ శ్ఛాన్దసౌ (సమౌ) ౪౦౫	శ్రోత్రియః-ఛాన్దసః ॥పు॥౨-వేదముఁజదివిన వాని పేళ్లు. **Spiritualist.**
ఉపాధ్యాయోఽధ్యాపకో.	ఉపాధ్యాయః-అధ్యాపకః॥పు॥ ౨-వేదముఁ జదివించువాని పేళ్లు. **Teacher.**
(ఽథ స్యాన్నిషేకాదికృ ద్గురుః,	గురుః ॥పు॥ ౧-నిషేకాదికృత్ =గర్భాధాన ము మొదలయినకర్మములను చేయుతండ్రి పేరు.
(మన్త్ర వ్యాఖ్యాకృ) దాచార్య	ఆచార్యః॥పు॥౧ - మన్త్రవ్యాఖ్యాకృత్ = కల్పసూత్రసహితముగా వేదముఁ జదివించి దానియర్థమును దెలియఁ జెప్పువాని పేరు.
ఆదేష్టా(త్వధ్వరే) ప్రతీ. ౪౦౬.యష్టా చ యజమానశ్చ	ఆదేష్టా॥ఋ-పు॥౧-అధ్వరే = యజ్ఞవిషయమ యినయుపదేశముఁ జేయువాని పేరు ప్రతీ॥న్॥-యష్టా॥ఋ॥-యజమానః॥పు॥ ౩-యజ్ఞము జేయు వాని పేళ్లు. [మునందు కర్తయైన,సః=వాని పేరు.
(స సోమవతి) దీక్షితః.	దీక్షితః॥పు॥ ౧-సోమవతి=సోమముగలయజ్ఞ
(ఇజ్యాశీలో) యాయజూకో	యాయజూకః॥పు॥౧ - ఇజ్యాశీలః=పలుమారు యజ్ఞముఁజేయుస్వభావముగలవాని పేరు.
యజ్వా తు (విధి నేష్టవాన్.) ౪౦౭	యజ్వా॥న్-పు॥ ౧-విధినా = యథాశాస్త్ర ముగా, ఇష్టవాన్=యజ్ఞము చేసినవాని పేరు.
[స గీష్పతీష్ట్యా) స్థపతిః	స్థపతిః ॥పు॥౧-గీష్పతీష్ట్యా = బృహస్పతి పేరు గల ఇష్టిచేత యజ్ఞము చేసినవాని పేరు.
సోమపీథీ తు సోమపాః,	సోమపీథీ॥న్॥[పా]సోమపీతీ ॥న్॥-సోమపాః ॥పు॥ ౨-యజ్ఞము జేసిసోమపానముం జేసినవాని పేళ్లు.
సర్వవేదా (స్స యేనేష్టో యాగ స్సర్వస్వదక్షిణః). ౪౦౮	సర్వవేదాః ॥స్-పు॥ ౧-సర్వస్వదక్షిణః=తన సొమ్మంతయు దక్షిణగాఁగల విశ్వజిత్తు మొదలైన, యాగః=జన్నము, యేన=ఎవనిచేత, ఇష్టః= చేయఁబడినదో వాని పేరు.
అనూచానః (ప్రవచనే సాఙ్గేఽధీతీ గురో స్తు యః).	అనూచానః॥పు॥౧-గురోః=ఒకగురువువలన, సాఙ్గే ప్రవచనే=షడంగములతోఁ గూడినవేద మును జెప్పఁగా, అధీతీయః=చదివినవాని పేరు.

(లబ్ధానుజ్ఞ) స్సమావృత్తః

సమావృత్తః॥పు॥౧ - లబ్ధానుజ్ఞః=వేదాధ్యయనముచేసినవెనుక గురువుచేత గృహస్థాశ్రమముకొఱకు ననుమతిఁబొందినవాని పేరు.

సుత్వా (త్వభిషవే కృతీ). ౨౦౯

సుత్వా॥న్-పు॥ ౧ - అభిషవేకృతీ=జన్నమునందలి సోమలతను కొట్టిపిడిచినవాని పేరు.

ఛాత్రాన్తేవాసినౌ శిష్యే

ఛాత్రః - అన్తేవాసీ ॥న్॥-శిష్యః॥పు॥3-శిష్యుని పేళ్లు. Pupil.

శైక్షాః ప్రాథమకల్పికాః,

శైక్షః - ప్రాథమకల్పికః ॥పు॥ ౨ - అపుడు చదువనారంభించినశిష్యుని పేళ్లు.

(ఏకబ్రహ్మవ్రతాచారా మిథ) స్సబ్రహ్మచారిణః ౨౧౦

సబ్రహ్మచారీ॥న్-పు॥ ౧-ఏకబ్రహ్మవ్రతాచారః=ఒకగురువునొద్దనొకవేదముచదువనొకవ్రతము నాచరించువారికి, మిథః=తమలోఁదమకు పేరు.

సతీర్థ్యా స్త్వేకగురవ

సతీర్థ్యః-ఏకగురుః ॥పు॥ ౨-ఒకగురువునొద్దవేదముగానీమఱియొకటిగానీచదువువారి పేళ్లు.

(శ్చితవానగ్ని) మగ్నిచిత్,

అగ్నిచిత్ ॥పు॥ ౧-అగ్నించితవాన్ = అగ్నిచయనము చేసినవాని పేరు, ఆహితాగ్ని.

(పారంప ర్యోపదేశే స్యా) దైతిహ్య మితిహా౽(వ్యయమ్) ౨౧౧

ఐతిహ్యమ్ ॥న॥-ఇతిహ॥అవ్య॥ ౨-పారంపర్యోపదేశే=పారంపర్యము చేతవచ్చిన యుపదేశము పేరు. ఇట్లనికదాపారంపర్యముగలదుఅనియనుట.

ఉపజ్ఞా (జ్ఞానమాద్యం స్యాత్)

ఉపజ్ఞా॥స్త్రీ॥ ౧-ఆద్యంజ్ఞానమ్ = ఉపదేశము లేక తనంతటనే మొదటఁబుట్టిన జ్ఞానము పేరు.

(జ్ఞాత్వా౽రమ్భ) ఉపక్రమః,

ఉపక్రమః ॥పు॥౧-జ్ఞాత్వా=ఇదియీలాగున సిద్ధించుననియుపాయముదెలిసీ, ఆరమ్భః=ఆరంభించుటకు పేళ్లు Beginning.

యజ్ఞ స్సవో౽ధ్వరో యాగ స్సప్తతన్తు ర్మఖః క్రతుః. ౨౧౨

యజ్ఞః-సవః-అధ్వరః - యాగః - సప్తతన్తుః మఘః (పా) మఖః-క్రతుః ॥పు॥ ౭ - యజ్ఞము పేళ్లు. A sacrifice.

పాఠో హోమ శ్చాతిథీనాం సపర్యా తర్పణం బలిః, ఏతే పఞ్చమహాయజ్ఞా బ్రహ్మయజ్ఞాదినామకాః. ౨౧౩

పాఠః = వేదపాఠము, హోమః = వైశ్వదేవాదిహోమము, అతిథీనాం సపర్యా=అతిథిపూజ, తర్పణమ్=పితృతర్పణము, బలిః=భూతబలి, ఏతే = ఈనుసీలను, పఞ్చమహాయజ్ఞాః=పంచమహాయజ్ఞములనఁబడును. ఇవే వరుసగా, బ్రహ్మయజ్ఞాదినామకాః=బ్రహ్మయజ్ఞము దేవయజ్ఞము మనుష్యయజ్ఞము పితృయజ్ఞము భూతయజ్ఞమను పేళ్లు గలవి.

సమజ్యా పరిష ద్గోష్ఠీ సభా సమితి సంసదః, ఆస్థానీ (క్లీబ) మాస్థానం (స్త్రీనపుంసకయో) స్సదః ౨౧౪

సమజ్యా-పరిషత్ ॥ద్॥ - గోష్ఠీ-సభా - సమితిః-సంసత్ ॥ద్॥-ఆస్థానీ॥స్త్రీ॥-ఆస్థానమ్ ॥న॥-సదః ॥స్॥-న్న ॥౯-సామాన్యముగా సభ పేళ్లు.ఆస్థానీ శబ్దము మొదలు 3ను దొరలున్నసభ పేళ్లని కొందఱందురు. Assembly.

ప్రాగ్వంశః (ప్రాగ్ఘవిర్గేహాత్)

ప్రాగ్వంశః ॥పు॥ ౧-హవిర్గేహాత్ = హవిస్సులను బెట్టియున్న గృహముకంటె,ప్రాక్ =పూర్వభాగమునందు యజమానుఁడు మొదలైనవారుండుకొఱకు నిర్మింపఁబడిన గృహము పేరు.

సదస్యా విధిదర్శినః,

సదస్యః-విధిదర్శీ॥న్-పు॥ ౨-యజ్ఞమునందు హెచ్చుతక్కువలు రాకుండ కనిపెట్టియున్న ఋత్విక్కుల పేళ్లు.

సభాసద స్సభాస్తారా స్సభ్యా స్సామాజికా (శ్చతే) ౨౧౫

సభాసత్ ॥త్॥ సభాస్తారః-సభ్యః - సామాజికః ॥పు॥ ౪-సభయందుండువాని పేళ్లు. Member.

అధ్వర్యూద్గాతృహోతారో (యజుస్సామర్గ్విదః క్రమాత్),

అధ్వర్యుః - ఉద్గాతా॥ఋ॥ - హోతా॥ ఋ-పు॥ ఈ3ను, క్రమాత్=వరుసగా, యజుస్సామర్గ్విదః = యజుర్వేదమును సామవేదమును ఋగ్వేదమును నెఱిఁగిన ఋత్విక్కుల పేళ్లు.

(ఆగ్నీధ్రాద్యా ధనై ర్వార్యా) ఋత్విజో యాజకాశ్చతే. ౨౧౬

ఋత్విక్ ॥జ్॥యాజకః॥పు॥ ౨ - ధనైః=యజ్ఞకర్తధనము చేత,వార్యాః=వరింపఁదగిన,ఆగ్నీధ్రాద్యాః=ఆగ్నీధ్రుఁడు మొదలయిన పదునార్వురకును పేళ్లు. Priest.

వేదిః పరిష్కృతా భూమిః	వేదిః(పా) వేదీ॥స్త్రీ॥౧-పరిష్కృతా=యజ్ఞముకొఱకు నలుచదరముగాఁ దీర్చిన, భూమిః=భూమి పేరు.
(సమే) స్థణ్డిల చత్వరే,	స్థణ్డిలమ్-చత్వరమ్ ॥న॥ ౨-అగ్నిహోత్రము నుంచుకొఱకు సంస్కారము చేయఁబడినస్థానము పేళ్లు. **Sacrificial Place.**
చషాలో యూపకటకః	చషాలః-యూపకటకః॥పు॥౨- యూపస్తంభమునందలి కొయ్యతోఁజేసిన కడియము పేళ్లు.
కుమ్బా (సుగహనా వృతిః). ౪౧౭	కుమ్బా ॥స్త్రీ॥ ౧-యజ్ఞశాలచుట్టును బెట్టిన మిక్కిలిగహనమయిన వెలుగు పేరు.
(యూపాగ్రం) తర్మ	తర్మ॥న్-న॥౧-యూపముకొన పేరు.
(నిర్మథ్యదారుణి) త్వరణి (ర్ద్వయోః),	అరణిః॥స్త్రీ॥ ౧ - నిర్మథ్యదారుణి = అగ్నిని బుట్టించుటకై మథింపఁదగిన మ్రాని పేరు.
దక్షిణాగ్ని ర్గార్హపత్యాఽఽహవనీయౌ (త్రయోఽగ్నయః) ౪౧౮	దక్షిణాగ్నిః-గార్హపత్యః-ఆహవనీయః ॥పు॥ ఈ3ను ప్రత్యేకముగాఁ దమతమపేళ్లచేతఁ బ్రసిద్ధములయిన మూఁడగ్నుల పేళ్లు.
(అగ్నిత్రయ మిదం) త్రేతా	త్రేతా॥స్త్రీ॥౧-ఇదమ్ = ఇది,అగ్నిత్రయమ్=ఒకమాటచేత మూఁడగ్నులకును పేరు.
ప్రణీత (స్సంస్కృతోఽనలః),	ప్రణీతః॥పు॥ ౧-సంస్కృతః=మంత్రముచేత సంస్కరింపఁబడిన, అనలః = అగ్ని పేరు.
సమూహ్య పరిచాయ్యోపచాయ్యా (అగ్నౌ ప్రయోగిణః).	సమూహ్యః-పరిచాయ్యః-ఉపచాయ్యః ॥పు॥ 3-అగ్నౌ = యజ్ఞాగ్నియందు, ప్రయోగిణః= ప్రయోగింపఁదగిన నామముల పేళ్లు.
(యో గార్హపత్యా దానీయ దక్షిణాగ్నౌ ప్రణీయతే, తస్మి) న్నానాయ్యోఽ	ఆనాయ్యః॥పు॥౧-గార్హపత్యాత్ =గార్హపత్యాగ్నినుండి, ఆనీయ= తెచ్చి, యః=ఏయగ్ని, దక్షిణాగ్నౌ=దక్షిణాగ్నియందు, ప్రణీయతే= ప్రణయింపఁబడునో,తస్మిన్=దాని పేరు.
థాగ్నాయీ స్వాహా చ హుతభుక్ప్రియా	అగ్నాయీ-స్వాహా-హుతభుక్ప్రియా ॥స్త్రీ॥ 3-అగ్నిహోత్రుని పెండ్లాము పేళ్లు.
(ఋక్)సామిధేనీ ధా	సామిధేనీ-ధాయ్యా ॥స్త్రీ॥౨-అగ్నిసమిన్ధనీ =

య్యా చ (యాస్యా దగ్నిసమిన్ధనీ),	అగ్నిని మొదట ప్రజ్వలింపఁజేయు, ఋక్=వేదఋక్కు పేళ్లు.
(గాయత్రీ ప్రముఖం) ఛన్దో	ఛన్దః॥స్-న॥౧-గాయత్రి మొదలయిన యిరువదియాఱు ఛందస్సుల పేరు. **Meter.**
(హవ్యపాకే) చరుః (పుమాన్). ౪౨౧	చరుః॥పు॥౧-హవ్యపాకే = అగ్నియందు వేల్వఁదగిన పక్వాన్నము పేరు. **Oblation.**
ఆమిక్షా (సా శృతోష్ణే యా క్షీరే స్యా ద్దధియోగతః),	ఆమిక్షా ॥స్త్రీ॥ ౧-శృతోష్ణే=కాచఁబడి వేడియైన, క్షీరే = పాలయందు, దధియోగతః= పెరుఁగుకూర్చుటవలననైన వికారము పేరు.
ధవిత్రం (వ్యజనం తద్య ద్రచితం మృగచర్మణా). ౪౨౨	ధవిత్రమ్ (పా) ధువిత్రమ్॥న॥౧-యజ్ఞమునందగ్ని ప్రజ్వలనముకొఱకు, మృగచర్మణా=ఇఱ్ఱితోలుచేత,రచితమ్=చేయఁబడిన, వ్యజనమ్=విసనకఱ్ఱ పేరు.
పృషదాజ్యం (సదధ్యాజ్యే)	పృషదాజ్యమ్ ॥న॥౧-సదధ్యాజ్యే=పెరుఁగుతోఁగూడిన నేతి పేరు.
పరమాన్నం తు పాయసమ్,	పరమాన్నమ్ ॥న॥ పాయసమ్ ॥న॥ (ప)॥పు॥ ౨-పాలుపోసివండిన యన్నము పేళ్లు.
హవ్య కవ్యే (దైవపైత్రే అన్నే)	హవ్యమ్-కవ్యమ్ ॥న॥ ౨-దైవపైత్రే = దేవతలకును పితృదేవతలకును యోగ్యమయిన, అన్నే=అన్నము పేళ్లు.
పాత్రం (స్రువాదికమ్). ౪౨౩	పాత్రమ్॥న॥౧-స్రువాదికమ్=స్రువము మొదలయిన యజ్ఞపాత్రల కన్నిటికిని పేరు.
ధ్రువోపభృ జ్జుహూ (ర్నాతు) స్రువో(భేదాః స్రుచః స్త్రియః),	ధ్రువా-ఉపభృత్-జుహూః ॥స్త్రీ॥ స్రువః॥పు॥ ౪-స్రుచః భేదాః=స్రుక్కు భేదముల పేళ్లు.
ఉపాకృతః (పశు రసౌ యోఽభిమన్త్ర్య క్రతౌ హతః). ౪౨౪	ఉపాకృతః॥పు॥౧-క్రతౌ=యజ్ఞమునందు,యః=ఏపశువు, అభిమన్త్ర్య=అభిమంత్రించి, హతః=హింసింపఁబడినదో, అసౌపశుః=ఈపశువు పేరు.
పరమ్పరాకం శసనం	పరమ్పరాకమ్-శసనమ్ (పా)శమనమ్-ప్రోక్ష

ప్రోక్షణం చ (వధార్థకమ్), (వాచ్యలిఙ్గాః) ప్రమీతో ఉపసమ్పన్న ప్రోక్షితా (హతే). ౪౨౫

ణమ్॥న॥ ౩-వధార్థకమ్ = యజ్ఞమునందలి పశువధ పేళ్ళు.

ప్రమీతః-ఉపసమ్పన్నః॥ప్రోక్షితః॥ ౩ - హతే= యజ్ఞమునహింసింపఁబడినపశువు మొదలైన దాని పేళ్లు. ఈ ౩ ను-విశేష్యలింగముగలవి.

సాన్నాయ్యం హవి

సాన్నాయ్యమ్॥ హవిః॥స్-న॥ ౨-అగ్నియందు వేల్వఁదగినహవిస్సు పేళ్లు. సాన్నాయ్యశబ్దము దధిపయోరూపమైన హవిస్సు పేళ్లనికొందఱు.

(రగ్నౌ తు హుతం త్రిషు) వషట్కృతమ్,

వషట్కృతమ్॥త్రి॥ ౧-అగ్నౌ=అగ్నియందు, హుతమ్= వేల్వఁబడిన హవిస్సు పేరు.

దీక్షాన్తో ఽవభృథో (యజ్ఞే)

దీక్షాన్తః-అవభృథః॥పు॥ ౨-యజ్ఞే = యజ్ఞాంతమునందలి న్యూనాతిరిక్తదోషపరిహారముకొఱకుఁ జేయునిష్టి పేళ్ళు.

(తత్కర్మార్హంతు) యజ్ఞియమ్. ౪౨౬. (త్రిష్వథ క్రతుక) ర్మేష్టం

యజ్ఞియమ్॥త్రి॥ ౧-తత్కర్మార్హమ్=ఆయజ్ఞకర్మమునకుఁ దగినవస్తువు పేరు.

ఇష్టమ్ (న) ౧-క్రతుకర్మ = క్రతువునందలి హోమదానాదిక్రియ పేరు.

పూర్తం (ఖాతాదికర్మయత్),

పూర్తమ్(న)౧-ఖాతాదికర్మయత్ =గుంటలు గుళ్లుతోఁటలు మొదలైనవానినిర్మించుట పేరు.

అమృతం విఘసో (యజ్ఞశేషభోజనశేషయోః). ౪౨౭

అమృతమ్(న)-విఘసః (పు) ఈ౨-వరుసగా, యజ్ఞశేషభోజనశేషయోః=జన్నముసు జేయఁగా మిగిలినయాజ్యాదులకును దేవబ్రాహ్మణులు భుజింపఁగా మిగిలిన యన్నాదులకును పేళ్లు.

త్యాగో విహాపితందానముత్సర్జన విసర్జనే, విశ్రాణనం వితరణం స్పర్శనం ప్రతిపాదనమ్. ౪౨౮. ప్రాదేశనం నిర్వపనమపవర్జన మంహతిః,

త్యాగః(పు)-విహాపితమ్(పా)విహాయితమ్-దానమ్-ఉత్సర్జనమ్ - విసర్జనమ్-విశ్రాణనమ్ - వితరణమ్-స్పర్శనమ్ - ప్రతిపాదనమ్ - ప్రాదేశనమ్-నిర్వపనమ్-అపవర్జనమ్ (పా) అపసర్జనమ్ ॥న॥అంహతిః॥స్త్రీ॥౧౩-ఈవి పేళ్లు. **Gift.**

(మృతార్థం తదహర్దానం త్రిషుస్యా) దౌర్ధ్వదైహికమ్. ౪౨౯

ఔర్ధ్వదైహికమ్(పా)ఔర్ధ్వదేహికమ్॥త్రి॥ ౧-మృతార్థమ్=మృతులయినవారినిగుఱించి, తదహర్దానమ్ = ఆమృతదినములయందు చేయఁబడుదానము పేరు, నెలమాసికములకును పేరు.

(పితృదానం) నివాప (స్స్యాత్)

నివాపః॥పు॥ ౧-పితృదానమ్=పితృత్వమును బొందినవారిని గుఱించి చేయఁబడు జలాంజల్యాదిదానము పేరు.

శ్రాద్ధం (తత్కర్మశాస్త్రతః),

శ్రాద్ధమ్॥న॥ ౧-శాస్త్రతః = శాస్త్రోక్తమయిన దేశకాలపాత్రాదినియమము చేత, తత్కర్మ=ఆపితృదేవతలనుగూర్చి చేయఁబడు బ్రాహ్మణభోజనము మొదలయినదాని పేరు, తద్దినము.

అన్వాహార్యం మాసికే

అన్వాహార్యమ్-మాసికమ్॥న॥ ౨-నెలనెలకుం జేయంబడు పిండపితృయజ్ఞము పేరు.అమావాస్యశ్రాద్ధము. **Obsquies.**

(ఽంశో ఽష్టమోఽహ్నః) కుతపో (ఽస్త్రియామ్). ౪౩౦

కుతపః॥పు॥ ౧-అహ్నః = పగటియొక్క, అష్టమోఽంశః = ఎనిమిదవపాలికి పేరు. అనఁగాపగలు౧౫-పాళ్లలో ౭-పాళ్లుపోగాఁదవపాలనుట.

పర్యేషణా పరీష్టిశ్చాన్వేషణా చ గవేషణా, సని స్త్వధ్యేషణా

పర్యేషణా-పరీష్టిః-అన్వేషణా-గవేషణా॥స్త్రీ॥ ౪-శ్రాద్ధాదులయందు బ్రాహ్మణుని వెదుకుట పేళ్లు.

సనిః - అధ్యేషణా ॥స్త్రీ॥ ౨-పూజ్యుల నొకప్రయోజనమునందు సత్కారపూర్వకముగా నియోగించుట పేళ్లు. **Request.**

యాచ్ఞాఽభిశస్తిర్యాచనాఽర్థనా. ౪౩౧ (షట్సుత్రి)

యాచ్ఞా-అభిశస్తిః - యాచనా-అర్థనా ॥స్త్రీ॥ ౪-అడుగుట పేళ్లు. ముందు చెప్పఁగలఅర్ఘ్యశబ్దము మొదలు ఆగంతుశబ్దమువఱకు నాఱుశబ్దములును ॥త్రి॥. **Begging.**

ష్వర్ఘ్య (మర్ఘార్థే)

అర్ఘ్యమ్॥త్రి॥ ౧-అర్ఘార్థే = పూజకొఱకైన జలాదుల పేరు. అర్ఘ్యోదకము.

పాద్యం (పాదాయ

పాద్యమ్॥త్రి॥ ౧-పాదాయ=పాదముకొఱ

వారిణి),
(క్రమా)దాతి థ్యాతి
థేయే (అతిథ్యర్థేఽ త్ర
సాధుని). ౪౩౨

కైన, వారిణి=ఉదకము పేరు, పాదోదకము.
ఆతిథ్యమ్-ఆతిథేయమ్॥త్రి॥ ౨-క్రమాత్ = వరుసగా, అతిథ్యర్థే=అతిథులకొఱకైన యన్నాదులకును, అత్రసాధుని=అతిథులయందు మంచిదైన భక్ష్యాదులకును పేళ్లు.

స్యా దావేశిక ఆగన్తు
రతిథి(ర్నా గృహాగతే),
పూజా నమస్యాఽ ప
చితి స్సపర్యాఽ ర్చాఽ
ర్హణా (స్సమాః).౪౩౩

ఆవేశికః-ఆగన్తుః॥త్రి॥-అతిథిః ॥పు॥ ౩-గృహాగతే=ఇంటికివచ్చిన యతిథిపేళ్లు. Guest.
పూజా-నమస్యా-అపచితిః - సపర్యా-అర్చా-అర్హణా॥స్త్రీ॥౬-పూజించుట పేళ్లు. Worship.

వరివస్యా తు శుశ్రూ
షా పరిచర్యా ప్యుపాస
నమ్,
వ్రజ్యాఽటాట్యా ప
ర్యటనం
చర్యా (త్వీర్యాపథస్థి
తిః). ౪౩౪

వరివస్యా-శుశ్రూషా-పరిచర్యా॥స్త్రీ॥ - ఉపాసనమ్॥న॥ ౪-శుశ్రూష పేళ్లు. చెప్పినట్లుచేయ నిచ్చయించుట. Service.
వ్రజ్యా-అటాట్యా॥స్త్రీ॥-పర్యటనమ్॥న॥ ౩-భిక్షాద్యర్థమై పలుమాఱు తిరుగుట పేళ్లు.
చర్యా॥స్త్రీ॥ ౧-ఈర్యాపథస్థితిః=యతులయొక్క నడచుట నిలుచుట కూర్చుండుట శయనించుట మొదలైనయార్యులమార్గమునందుండుట పేళ్లు

ఉపస్పర్శ స్త్వాచమన
(మథ) మౌన (మభా
షణమ్),
ఆనుపూర్వీ (స్త్రియాం
వా) ఽఽవృత్పరిపాటిర
నుక్రమః. పర్యాయశ్చా
తిపాత స్తు (స్యా) త్ప
ర్యయ ఉపాత్యయః,
(నియమో) వ్రత (మ
స్త్రీ) (తచ్చోపవాసా

ఉపస్పర్శః ॥పు॥-ఆచమనమ్ ॥న॥ ౨-శుద్ధాచమనము పేళ్లు.
మౌనమ్ ॥న॥ ౧-అభాషణమ్ = మాట్లాడకుండుట పేరు. Silence.
ఆనుపూర్వీ॥స్త్ర॥ - ఆవృత్ - పరిపాటిః ॥స్త్రీ॥-అనుక్రమః-పర్యాయః ॥పు॥ ౫-స్వాధ్యాయక్రమము పేళ్లు. Method; Order.
అతిపాతః- పర్యయః - ఉపాత్యయః ॥పు॥ ౩-క్రమముదప్పుట పేళ్లు.
వ్రతమ్॥స్త్ర॥ ౧-నియమః = శాస్త్రోక్త నియమము పేరు. పుణ్యకమ్ ॥న॥ ౧-ఉపవాసాది=ఉప

ది) పుణ్యకమ్. ౪౩౬
ఉపవస్తం తూపవా
సో

వాసాదిరూపమైన, తత్=ఆవ్రతము పేరు.
ఉపవస్తమ్ [పా] ఔపవస్తమ్॥న॥-ఉపవాసః ॥పు॥ ౨-యజ్ఞకర్త యగ్నిసమీపమందుండుసుప వాసము పేళ్లు. ఉపవాసమాత్రమును.

వివేకః (పృథగాత్మ
తా),
(స్యా) ద్బ్రహ్మవర్చ
సం (వృత్తాధ్యయనర్ధి)
(రథాఞ్జలిః). ౪౩౭
(పాఠే) బ్రహ్మాఞ్జలిః

వివేకః ॥పు॥ ౧-పృథగాత్మతా=ప్రకృతిపురుషులు వేఱనియెఱుంగుట పేరు. Knowledge
బ్రహ్మవర్చసమ్ ॥న॥ ౧-వృత్తాధ్యయనర్ధిః = మంచినడత వేదపాఠములయు సమృద్ధి పేరు.
బ్రహ్మాఞ్జలిః ॥పు॥ ౧-పాఠే=వేదపాఠసమయమునందలి, అఞ్జలిః = మ్రొక్కుటకు మోడ్చిన యంజలి పేరు.

(పాఠే విప్రుషో) బ్ర
హ్మబిన్దవః,
(ధ్యానయోగాసనే)
బ్రహ్మాసనం
కల్పో విధి క్రమౌ
౪౩౮

బ్రహ్మబిన్దుః ॥పు॥ ౧-పాఠే=వేదపాఠసమయమునందలి, విప్రుషః=నోటవెడలుతుంపగల పేళ్లు.
బ్రహ్మాసనమ్ ॥న॥ ౧-ధ్యానయోగాసనే = ధ్యానముచేయుటకొఱకు యోగమందలిస్వస్తికము పద్మము మొదలయిన యాసనము పేరు.
కల్పః-విధిః-క్రమః ॥పు॥ ౩-ఇది యిటుచేయవలెననెడి వేదోక్తమయినవిధానము పేరు.

ముఖ్య (స్స్యా త్ప్రథ
మః కల్పో)
ఽనుకల్ప (స్తు తతో
ఽధమః),
(సం స్కార పూర్వం
గ్రహణం స్యా) దుపాక
రణం (శ్రుతేః). ౪౩౯
(సమేతు)పాదగ్రహణ
మభివాదన (మిత్యుభే,)
భిక్షుః పరివ్రాట్క
ర్మన్దీ పారాశ ర్యపి మ

ముఖ్యః॥పు॥ ౧-ప్రథమః = మొదటచేయు, కల్పః=వేదవిధానము పేరు.
అనుకల్పః ॥పు॥ ౧-తతః = దానికంటె, అధమః=వెనుకఁజెప్పెడి వేదవిధానము పేరు.
ఉపాకరణమ్ ॥న॥ ౧-సంస్కారపూర్వమ్ = ఉపనయనసంస్కారము మొదలుగా, శ్రుతేఃగ్రహణమ్=వేదమును చదువఁదొరఁకొనుట పేరు.
పాదగ్రహణమ్-అభివాదనమ్॥న॥ ౨-గోత్రనామములు చెప్పి మ్రొక్కుట పేళ్లు.
భిక్షుః-పరివ్రాట్ ॥జ॥-కర్మన్దీ ॥న॥ - పారాశరి ॥న॥-మస్కరి ॥న-పు॥ ౫-సన్న్యాసి పేళ్లు.

స్కరీ. ౪౪౦. తపస్వీ తాపసః పారికాఙ్క్షీ వాచంయమో మునిః,

తపస్వీ॥న్॥తాపసః-పారికాఙ్క్షీ॥న్-పు॥ ౩తపస్సుగలవాని పేళ్ళు. వాచంయమః-మునిః॥పు॥౨-మౌనవ్రతి పేళ్లు. ఈ౧౦-సన్న్యాసి పేళ్లని కొందఱు.

(తపః క్లేశసహో) దాన్తో

దాన్తః॥పు॥ ౧-తపః క్లేశసహః=తపస్సువలనఁ గలుగుశ్రమనోర్చువాని పేరు.

వర్ణినో బ్రహ్మచారిణః. ౪౪౧

వర్ణీ॥న్॥-బ్రహ్మచారీ॥ న్-పు॥ ౨-బ్రహ్మచారి పేళ్ళు.

ఋషుల పేళ్ళు.

ఋషయ స్సత్యవచసః

ఋషిః [పా] రుషిః-సత్యవచాః ॥స్-పు॥ ౨-

స్నాతక స్త్వాప్లుతో (వ్రతీ),

స్నాతకః-ఆప్లుతః॥పు॥౨-వ్రతీ=వేదముసుచదివిన మీఁదనాశ్రమాంతరముసుబొందక వ్రతముగలవాఁడైతీర్థస్నానశీలుఁడై యున్న బ్రహ్మచారి పేళ్లు.

(యే నిర్జితేంద్రియగ్రామా) యతినో యతయ (శ్చతే). ౪౪౨

యతీ ॥న్॥-యతిః ॥పు॥ ౨-నిర్జితేంద్రియగ్రామాః=జయింపఁబడిన యింద్రియసమూహము గలవాని పేళ్లు. **Saint.**

(యః స్థణ్డిలే వ్రతవశాచ్ఛేతే) స్థణ్డిలశాయ్య(సౌ), స్థాణ్డిల శ్చాథ

స్థణ్డిలశాయీ ॥న్॥ - స్థాణ్డిలః ॥పు॥౨-వ్రతవశాత్ = వ్రతాధీనత్వమువలన, స్థణ్డిలే= నేలను, యః=ఎవఁడు, శేతే=శయనించునో వాని పేళ్ళు.

విరజ స్తమస(స్స్యు)ర్ద్వయాతిగాః. ౪౪౩

విరజస్తమాః॥న్॥-ద్వయాతిగః॥పు॥ ౨-రజస్తమోగుణములనువిడిచియున్న సాత్త్వికుల పేళ్లు.

పవిత్రః ప్రయతః పూతః

పవిత్రః-ప్రయతః - పూతః ॥పు॥ ౩-పవిత్రుఁడయినవాని పేళ్లు. **Holy.**

పాషణ్డా స్సర్వలిఙ్గినః,

పాషణ్డాః - సర్వలిఙ్గీ ॥న్-పు॥ ౨-వేదబాహ్యులయినబౌద్ధకాపాలికక్షపణకాదుల పేళ్లు.

(పాలాశో దణ్డ (ఆషాఢో)

ఆషాఢః ॥పు॥ ౧-పాలాశః దణ్డః=వ్రతమునందుఁబట్టు మోదుగుకోల పేరు.

(వ్రతే) రామ్భస్తు(వైణవః). ౪౪౪

రామ్భః ॥పు॥ ౧ - వ్రతే=వ్రతమునందుఁబట్టు, వైణవః = వెదురుకోల పేరు.

[పేళ్ళు.

(అస్త్రీ) కమణ్డలుః కుణ్డీ

కమణ్డలుః॥పు॥ - కుణ్డీ॥స్త్రీ॥ ౨-కమండలువు

(వ్రతినా మాసనం) బృసీ,

బృసీ [ప] బృషీ ॥స్త్రీ॥ ౧ - వ్రతినామ్ = వ్రతస్థులయొక్క, ఆసనమ్ = దర్భాదులచేతఁ జేయఁబడిన యాసనము పేళ్ళు. [పేళ్లు.

అజినంచర్మకృత్తిః (స్త్రీ)

అజినమ్-చర్మ ॥న్-న॥ - కృత్తిః॥స్త్రీ॥ ౩-చర్మము

భైక్షం భిక్షా కదమ్బకమ్. ౪౪౫

భైక్షమ్-భిక్షాకదమ్బకమ్॥న॥ ౨-బిచ్చమెత్తిన పదార్థములయొక్క గుంపు పేళ్ళు. **Alms.**

స్వాధ్యాయ (స్స్యా)జ్జప

త్రిగుణాకృతం తృతీయాకృతం త్రిహల్యం త్రిసీత్య (మపి తస్మిన్).

త్రిగుణాకృతమ్-తృతీయాకృతమ్-త్రిహల్యమ్-త్రిసీత్యమ్॥ ర-మూఁడుచాళ్లు. దున్నిన క్షేత్రము పేళ్లు.

ద్విగుణాకృతే (తు సర్వం పూర్వాం) శమ్బాకృత (మపీహ),

ద్విగుణాకృతమ్-ద్వితీయాకృతమ్ - ద్విహల్యమ్-ద్విసీత్యమ్॥అనువట్టి, పూర్వంసర్వమ్ = ఈరను-శమ్బాకృతమ్ (పా)సమ్బాకృతమ్ అనునదిగాయు, ఈ౫ను - ద్విగుణాకృతే = రెండు చాళ్లు దున్నినభూమియందు వర్తించును.

(ద్రోణాఢకాదివాపాదౌ) ద్రౌణికాఢకికాదయః. ౫౦౬

ద్రౌణికమ్-ఆఢకికమ్॥ఈరను, ఆదిపదముచేత ప్రాస్థికాదిశబ్దములునువరుసగానిద్దుమువిత్తెడుభూమికిని,తూముమువిత్తెడుభూమికిని, ఆదిపదము చేతకుంచెడువిత్తుభూమి మొదలైనవానికిని పేళ్లు

(ఖారీవాపస్తు) ఖారీక

ఖారీకః॥ ౧-ఖారీవాపః=పుట్టెడువిత్తులువిత్తు క్షేత్రమునకు పేరు. [జెప్పినశబ్దములు॥త్రి॥.

ఉత్తమర్ణాదయస్త్రిషు,

ఉత్తమర్ణశబ్దము మొదలుఖారీకశబ్దమువఱకుఁ

(పున్నపుంసకయో) ర్వప్రం కేదారః క్షేత్ర (మస్య తు). కైదారకం (స్యాత్) కైదార్యం క్షైత్రం కైదారికం(గణే),

వప్రమ్॥పు॥-కేదారః ॥పు॥-క్షేత్రమ్॥న॥3-క్షేత్రము పేళ్లు, వరిపండు నేల. Field.

కైదారకమ్-కైదార్యమ్-క్షైత్రమ్-కైదారికమ్॥న॥-ఈరను, అస్య = ఈ క్షేత్రముయొక్క, గణే=సమూహము పేళ్లు. వరిపండు నేలలగుంపు.

లోష్టాని లోష్టవః (పుంసి) కోటిశో లోష్టభేదనః ౫౦౭

లోష్టమ్॥న॥-లోష్టుః॥పు॥౨-మంటిగడ్డల పేళ్లు.

కోటిశః (పా) గోటీశః-లోష్టభేదనః॥పు॥౨-మంటిగడ్డలుకొట్టుకొయ్య పేళ్లు. Harrow.

ప్రాజనం తోదనం తోత్త్రం

ప్రాజనమ్-తోదనమ్-తోత్త్రమ్ ॥న॥3-ముఁనికోల పేళ్లు. ములుకఱ్ఱ. Goad, Whip.

ఖనిత్ర మవదారణమ్,

ఖనిత్రమ్-అవదారణమ్ ॥న॥౨-గుద్దలి పేళ్లు.

దాత్రం లవిత్ర

దాత్రమ్-లవిత్రమ్ ॥న॥౨-కొడవలి పేళ్లు.

మాబన్ధో యోక్త్రం యోత్త్ర

ఆబన్ధః॥పు॥యోక్త్రమ్ - యోత్త్రమ్ ॥న॥3-పశువుల మెడను గట్టుమోకు పేళ్లు.

(మథో౽ఫలమ్. నిరీషం) కూటకం

కూటకమ్॥న॥౧-అఫలమ్=కఱ్ఱు లేనిదియు, నిరీషమ్=ఏఁడికోల లేనిదియునైననాఁగేటి పేరు.అఫలమ్-నిరీషమ్-కూటకమ్॥న॥ఈ3ను-దీనికే పేళ్లని కొందఱు. అధోహలమనియుఁ బాఠముగలదు.

ఫాలః కృషకో లాఙ్గలం హలమ్, గో

ఫాలః-కృషకః(పా)కృషికః॥పు॥౨-కఱ్ఱు పేళ్లు

లాఙ్గలమ్ - హలమ్-గోదారణమ్ ॥న॥-సీరః

దారణం చ సీరో౽
థ శమ్యా(స్త్రీ)యుగ
కీలకమ్. ౹౯౦
ఈషా లాఙ్గలదణ్డ
(స్స్యాత్)
సీతా లాఙ్గలపద్ధతిః,
(పుంసి) మేధిః (ఖలేదా
రు న్యస్తం యత్పశుబ
న్ధనే). ౹౯౧
ఆశు వ్రీహిః పాటల
(స్స్యాత్) శితశూకయ
వౌ (సమౌ), తోక్మ
(స్తు తత్ర హరితే)
కలాయస్తు సతీనకః.
౹౯౨. హరేణు ఖణ్డికా
(చాస్మిన్)
కోరదూషస్తు కోద్రవః,
మఙ్గల్యకో మసూ
రో౽
థ మకుష్టక మయష్ట
కౌ. ౹౯౩. వనముద్గే
సర్షపే(తు ద్వౌ)తుస్తు
భ కదమ్బకౌ,
సిద్ధార్థ (స్త్వేషధవళో
గోధూమ స్సుమన
(స్సమౌ). ౹౯౪
(స్యా) ద్యావకస్తు కు
ల్మాష

॥పు॥ ౪-నాఁగేటి పేళ్లు. **Plough.**
శమ్యా॥సీ॥ - యుగకీలకమ్ ॥న॥ [ప] ॥పు॥
౨-కాఁడిచీల పేళ్లు.
ఈషా (పా) ఈశా॥సీ॥ - లాఙ్గలదణ్డః ॥పు॥
౨-ఏఁడికోల పేళ్లు. [చాలు పేళ్లు.
సీతా(పా)శీతా-లాఙ్గలపద్ధతిః॥సీ॥౨-నాఁగేటి
మేధిః॥పు॥౧ - ఇది, ఖలే = కళ్లమున, పశు
బన్ధనే=పసులఁగట్టునిమిత్తము, న్యస్తమ్=పాతి
పెట్టిన, యత్ దారు=కొయ్య పేరు. [పేళ్లు.
ఆశు ॥న॥-వ్రీహిః-పాటలః॥పు॥ ౩-ఎఱ్ఱనివడ్ల
శితశూకః-యవః॥పు॥ ౨-యవల పేళ్లు.
తోక్మః॥పు॥౧-హరితే తత్ర = పచ్చయవల
పేరు.
కలాయః-సతీనకః (పా)సతీలకః - హరేణుః-
ఖణ్డికః॥పు॥౪-లంకల పేళ్లు.
కోరదూషః-కోద్రవః॥పు॥ ౨-ఆళ్ల పేళ్లు.
మఙ్గల్యకః - మసూరః (పా) మసురః॥పు॥౩-
చిఱుసెనగల పేళ్లు.
మకుష్టకః(పా)ముకుష్టకః - మయష్టకః(పా)
మయస్త్రకః (పా) మపుష్టకః - వనముద్గః॥పు॥౩-
అడవిపెసల పేళ్లు.
సర్షపః-తుస్తుభః (పా) తస్తుభః - కదమ్బకః
॥పు॥ ౩-ఆవాల పేళ్లు. **Mustard.** [పేరు.
సిద్ధార్థః॥పు॥౧-ధవళఃఏషః= తెల్లనియావాల
గోధూమః - సుమనః ॥పు॥ ౨ - గోదుమల
పేళ్లు. **Wheat.**
యావకః (పా) యవకః-కుల్మాషః(పా) కుల్మా
సః॥పు॥ ౨-అలసందల పేళ్లు. కారుమినుములును.

శ్చణకో హరిమన్థకః,
ద్వౌతిలే) తిలపిఞ్జశ్చ
తిలపేజశ్చ (నిష్ఫలే).
క్షవః క్షుతాభిజననో
రాజికా కృష్ణికా౽సురీ,
(స్త్రియాం) కఙ్గుప్రియ
ఙ్గూ (ద్వే)
అతసీ (స్యా) దుమా
క్షుమా. ౹౯౬
మాతులానీ తు భఙ్గా
యాం
(వ్రీహిభేద) స్త్వణుః
(పుమాన్),
కింశారు స్సస్యశూకం
స్యా
త్కణిశం సస్యమఞ్జరీ.
ధాన్యం వ్రీహిః స్త
మ్బకరిః.
స్తమ్బో గుత్స (స్తృ
ణాదినః),
నాళీ నాళం చ(కాణ్డో
౽స్య)
పలాలో (౽స్త్రీ స ని
ష్ఫలః). ౹౯౮
కడఙ్గరో బుసం (క్లీబే)
ధాన్యత్వచి) తుషః
(పుమాన్),
శూకో (౽స్త్రీ శ్లక్ష్ణ
తీక్ష్ణాగ్రే)

చణకః-హరిమన్థకః ॥పు॥౨-సెనగల పేళ్లు.
తిలపిఞ్జః - తిలపేజః ॥పు॥ ద్వౌ = ఈ౨ను,
నిష్ఫలేతిలే=పొల్లునువ్వుల పేళ్లు.
క్షవః-క్షుతాభిజననః(పా)క్షుధాభిజననః॥పు॥
రాజికా - కృష్టికా-ఆసురీ॥సీ॥ ౫-నల్లయావాల
కఙ్గుః-ప్రియఙ్గుః॥సీ॥౨-కొఱ్ఱల పేళ్లు. [పేళ్లు.
అతసీ-ఉమా-క్షుమా॥సీ॥ ౩-నల్లయగిసె పేళ్లు
Linseed.
మాతులానీ-భఙ్గా ॥సీ॥౨-జనుము పేళ్లు.
Hemp.
అణుః॥పు॥౧-వ్రీహిభేదః=చిఱువడ్ల పేరు.
కింశారుః॥పు॥-సస్యశూకమ్॥న॥౨-ధాన్యము
యొక్క ముల్లుపేళ్లు.
కణిశమ్॥న॥-సస్యమఞ్జరీ॥సీ॥౨-ఎన్ను పేళ్లు.
ధాన్యమ్॥న॥-వ్రీహిః - స్తమ్బకరిః ॥పు॥౩-
ధాన్యము పేళ్లు. **Corn; Grain.**
స్తమ్బః - గుత్సః ॥పు॥ ౨-తృణాదినః=కసవు
పైరు మొదలయినవాని గుంట్ల పేళ్లు.
నాళీ॥సీ॥-నాళమ్॥న॥౨-అస్య=ఈతృణాదుల
యొక్క, కాణ్డః=కాఁడ పేళ్లు. ఊఁచలు. **Stalk.**
పలాలః॥పు॥౧-నిష్ఫలః = ధాన్యముపోయిన
స, సః=ఆపూరికట్ట పేరు. [పొల్లు పేళ్లు. కసవును.
కడఙ్గరః ॥పు॥-బుసమ్ (పా) బుషమ్ ॥న॥౨-
తుషః ॥పు॥ ౧-ధాన్యత్వచి = ఊక పేరు.
Husk.
శూకః ॥పు॥౧-ఇది, శ్లక్ష్ణతీక్ష్ణాగ్రే = సూక్ష్మ
మైవాఁడియైనయిన వరిముల్లు పేరు. తేలుముల్లు

మొదలయినవాని పేరు. **Bristle.**

శమీ శిమ్బా
(త్రిషూత్తరే). ౪౯౯

శమీ - శిమ్బ (పా) సిమ్బా ॥సీ॥-కాయధాన్యములు నురిచినపొట్టు పేళ్లు.

ఉత్తరే = ముందు చెప్పఁగల బుద్ధ-ఆవసిత-పూత-బహూళీకృతశబ్దములు ౪-ను॥త్రి॥.

బుద్ధ మావసితం (ధా
న్యం

బుద్ధమ్-ఆవసితమ్ [ప] అవసితమ్॥ ౨-ధాన్యమ్=నురిచిన ధాన్యము పేళ్లు.

పూతం తు బహూళీ
కృతమ్,

పూతమ్ - బహూళీకృతమ్॥ ౨-తూర్పెత్తిన ధాన్యము పేళ్లు.

(మాషాదయ)శ్శమీ
ధాన్యే శూక ధాన్యే
(యవాదయః) ౫౦౦
శాలయః (కలమాద్యా
శ్చ) షష్టి కాద్యా (శ్చ
పుంస్యమీ),

మినుములు పెసలు మొదలయినవి శమీధాన్యములనంబడును. యవలు గోదుమలు మొదలైనవి శూకధాన్యములనంబడును. రాజనాలు ఎఱ్ఱరాజనాలు దొడ్డరాజనాలు మొదలయినవియు అఱువదిదివసములకు పండు ధాన్యములు మొదలైనవియు శాలిధాన్యము లనంబడును. ఈ మాష యవ శాలి కలమ షష్టిక శబ్దములు ॥పు॥.

(తృణధాన్యాని)నీవా
రాః

నీవారః ॥పు॥౧-తృణధాన్యాని=ఒకరువిత్తకయే పడి మొలచి పండు గునుకు వరి డూసర్లు మొదలయిన ధాన్యముల పేరు.

(స్త్రీ)గవేధుర్గవేధుకా.

[పేళ్లు.
గవేధుః - గవేధుకా॥సీ॥౨-అడవిగోదుమల

అయోగ్రం ముసలో
ఽ(స్త్రీ స్యా)

అయోగ్రమ్॥న॥ ముసలః॥పు॥౨ - రోఁకలి పేళ్లు. **Pestle.**

దుదూఖల ములూఖ
లమ్,

ఉదూఖలమ్-ఉలూఖలమ్॥న॥౨-ఱోఁటి పేళ్లు **Mortar.**

(ప్రస్ఫోటనం) శూర్ప
(మస్త్రీ)

ప్రస్ఫోటనమ్ ॥న॥-శూర్పమ్ ॥పు॥ ౨-చేట పేళ్లు.

చాలనీ తితఉః (పు
మాన్). ౫౦౨

చాలనీ॥సీ॥-తితఉః॥పు॥౨-జల్లెడ పేళ్లు. **Sieve.**

స్యూత ప్రసేవౌ

[పేళ్లు.
స్యూతః [పా] స్యోనః-ప్రసేవః॥పు॥ ౨.పల్లిక

కణ్డోల పిటౌ
కట కిలిఞ్జకౌ,(సమానౌ)

కణ్డోలః-పిటః॥పు॥౨-గంపపేళ్లు **Basket.**

కటః-కిలిఞ్జకః॥పు॥౨-చాఁపపేళ్లు. **Mat.**

రసవత్యాం తు పాకస్థా
నం మహానసమ్. ౫౦౩

రసవతీ॥సీ॥-పాకస్థానమ్-మహానసమ్॥న॥ ౩ - వంటసాలపేళ్లు. **Kitchen.**

పౌరోగవ(స్తదధ్యక్షః)
సూపకారా స్తు వల్ల
వాః,ఆరాళికా ఆన్ధసికా
సూదా ఔదనికా గు
ణాః. ౫౦౪. ఆపూపికః
కాన్దవికో భక్షకార (ఇ
మే త్రిషు),

పౌరోగవః॥౧-తదధ్యక్షః = ఆవంటసాలయధికారి పేరు. సూపకారః - వల్లవః-ఆరాళికః-ఆన్ధసికః-సూదః-ఔదనికః-గుణః॥ ౭-వంటవాని పేళ్లు. ఆపూపికః - కాన్దవికః - భక్షకారః॥ ౩ - పిండివంటలు వండువానికిఁగాని అమ్మువానికిఁగాని పేళ్లు. పౌరోగవశబ్దము మొదలుకొని-ఈ౧౧ శబ్దములును ॥త్రి॥. **Baker.**

అశ్మన్తముద్ధాన మధి
శ్రయణీ చుల్లి రన్తికా.
౫౦౫

అశ్మన్తమ్-ఉద్ధానమ్ (పా) ఉద్మానమ్॥న॥-అధిశ్రయణీ-చుల్లిః[ప]చుల్లీ - అన్తికా॥సీ॥ ౫-పొయ్యి పేళ్లు. **Furnace.**

అఙ్గారధానికాఽఙ్గా
రశకట్యపి హసన్త్య
పి, హసన్య ప్య

అఙ్గారధానికా-అఙ్గారశకటీ - హసన్తీ-హసనీ॥సీ॥౪-అగ్నిష్ఠ పేళ్లు, కుంపటియు.

(థ న స్త్రీ స్యా) దఙ్గా
రోఽలాత ముల్ముకమ్.
౫౦౬

అఙ్గారః॥పు॥౧-ఇది నిప్పుల పేరు. బొగ్గుల పేరని కొందఱు. అలాతమ్-ఉల్ముకమ్॥న॥ ౨-కొఱవి పేళ్లు. ఈ౩-ను కొఱవి పేళ్లని కొందఱు.

(క్లీబే) ఽమ్బరీషం భ్రా
ష్ట్రో

అమ్బరీషమ్॥న॥-భ్రాష్ట్రః ॥పు॥ ౨ - మంగలము పేళ్లు. **Frying Pan.**

(నా) కన్దు (ర్వా) స్వే
దనీ (స్త్రియామ్),

కన్దుః॥పు॥-స్వేదనీ॥సీ॥౨- పెనము పేళ్లు. **Pan.**

అలఞ్జర(స్స్యా) న్మణికః
కర్కర్యాళూ ర్గళన్తి
కా. ౫౦౭

[కాఁగు పేళ్లు.
అలఞ్జరః-మణికః॥పు॥ [ప] మణికమ్॥న॥ ౨ - కర్కరీ-ఆళూః(పా)ఆళుః-గళన్తికా ॥సీ॥౩-గఱిగ పేళ్లు, గిండివంటికుండ.

పిఠరః స్థాల్యుఖా కుణ్డం
కలశ (స్తు త్రిషు ద్వ

[కుండ పేళ్లు.
పిఠరః॥పు॥ స్థాలీ-ఉఖా॥సీ॥ - కుణ్డమ్॥న॥ ౪-కలశః॥త్రి॥-ఘటః॥పు॥-కుటః - నిపః॥పు॥ ౪-

యోః),ఘటః కుట నిపా (వస్త్రీ) శరావో వర్ధమానకః. ౬౦౮	కడవపేళ్లు. శరావః॥పు॥ - వర్ధమానకః ౨-మూఁకుడుపేళ్లు. Lid. [కుడుపేళ్లు.
ఋజీషం పిష్టపచనం	ఋజీషమ్-పిష్టపచనమ్ ॥న॥౨-బూరెలమూఁ
కంసోఽ (స్త్రీ) పాన భాజనమ్,	కంసః ॥పు॥ పానభాజనమ్॥న॥౨-గిన్నె పేళ్లు. కంచము. Goblet.
కుతూః (కృత్తిస్నేహ పాత్రే	కుతూః ॥స్త్రీ॥౧-కృత్తిస్నేహపాత్రే = చర్మముతోఁజేసిన తైలపాత్రమునకు పేరు, పెద్దసిద్దె.
సైవాల్పా) కుతుపః (పుమాన్). ౬౦౯	కుతుపః॥పు॥౧-అల్పాసైవ=చిన్నసిద్దె పేరు.
(సర్వ మావపనం) భాణ్డం పాత్రా మత్రే చ భాజనమ్,	భాణ్డమ్-పాత్రమ్-అమత్రమ్-భాజనమ్ ॥న॥ ౪-సర్వమ్=సమస్తమయిన, ఆవపనమ్=ఒకవస్తువునుంచుగోనెకడవ మొదలయినవస్తువుల పేళ్లు.
దర్వీః కమ్బిః ఖజాకా చ (స్యా) త్తర్దూ ర్దారుహస్తకః. ౬౧౦	దర్వీః-కమ్బిః-ఖజాకా॥స్త్రీ॥3-తెడ్డు పేళ్లు, గరిటె. తర్దూః॥స్త్రీ॥-దారుహస్తకః ॥పు॥ ౨-చట్టువము పేళ్లు, కొయ్యతెడ్డు. Ladle.
(అస్త్రీ) శాకం హరితకం శిగ్రు	శాకమ్॥పు॥-హరితకమ్॥న॥-శిగ్రుః ॥పు॥ 3-కూర పేళ్లు. Pot-herb.
(రస్య తు నాడికా), కడమ్బ శ్చ కలమ్బ శ్చ	కడమ్బః-కలమ్బః ॥పు॥ ౨-అస్యనాడికా=ఈ కూరకాఁడ పేళ్లు.
వేశవార ఉపస్కరః. ౬౧౧	వేశవారః(పా) వేసవారః-ఉపస్కరః॥పు॥౨-ఇంగువజీలకఱ్ఱ మొదలయినసంబారాల పేళ్లు.
తిన్త్రిడీకం చ చుక్రం చ వృక్షామ్లం	తిన్త్రిడీకమ్(పా)తిన్తిడీకమ్(పా)తిన్త్రిణీకమ్-చుక్రమ్-వృక్షామ్లమ్॥న॥3-చింతపండు పేళ్లు.
(మథ) వేల్లజమ్, మరీచం కోలకం కృష్ణ మూషణం ధార్మపత్తనమ్.	వేల్లజమ్-మరీచమ్(పా) మరిచమ్-కోలకమ్-కృష్ణమ్-ఊషణమ్ (పా) ఉషణమ్ - ధార్మపత్తనమ్॥న॥౬-మిరియాల పేళ్లు. Pepper.
జీరకో జీరణో ఽజాజీ కణా.	జీరకః-జీరణః॥పు॥ - అజాజీ-కణా॥స్త్రీ॥ ౪-జీలకఱ్ఱ పేళ్లు. Cumin.

(కృష్ణేతు జీరకే), సుషవీ కారవీ పృథ్వీ పృథుః కా లోపకుఞ్చికా.	సుషవీ (పా) సుశవీ-కారవీ-పృథ్వీ-పృథుః-కాలా-ఉపకుఞ్చికా॥స్త్రీ॥౬-నల్లజీలకఱ్ఱ పేళ్లు.
ఆర్ద్రకం శృఙ్గబేరం (స్యా దథ)	ఆర్ద్రకమ్॥న॥శృఙ్గబేరం॥న॥ ౨-అల్లము పేళ్లు. Ginger.
చ్ఛత్రా వితున్నకమ్, కుస్తుమ్బురు చ ధాన్యాక (మథ) శుణ్ఠీ మహౌషధమ్. ౬౧౨.	ఛత్రా॥స్త్రీ॥-వితున్నకమ్ - కుస్తుమ్బురు-ధాన్యాకమ్॥న॥౪-కొతిమిరి పేళ్లు. కొత్తమల్లి.
(స్త్రీనపుంసకయోః) ర్విశ్వం నాగరం విశ్వభేషజమ్,	శుణ్ఠీ॥స్త్రీ॥-మహౌషధమ్॥న॥=విశ్వమ్ ॥పు॥-నాగరమ్-విశ్వభేషజమ్॥న॥ ౫-శొంటి పేళ్లు. Dried Ginger.
ఆరనాళక సౌవీర కుల్మాషాభిషుతాని చ. అవన్తిసోమ ధాన్యామ్ల కుఞ్జలాని చ కాఞ్జికే,	ఆరనాళకమ్-సౌవీరమ్ - కుల్మాషాభిషుతమ్-[ప] కుల్మాషమ్-అభిషుతమ్-అవన్తిసోమమ్-ధాన్యామ్లమ్-కుఞ్జలమ్-కాఞ్జికమ్ (పా) కాఞ్చికమ్ ॥న॥ ౭-కలిపేళ్లు, కడుగునీళ్లును. Gruel.
సహస్రవేధి జతుకం బాహ్లీకం హిఙ్గు రామఠమ్.	సహస్రవేధి-జతుకమ్-బాహ్లీకమ్ (పా) బాహ్లీకమ్-హిఙ్గు-రామఠమ్॥న॥౫-ఇంగువ పేళ్లు.
(తత్పత్రీ) కారవీ పృథ్వీ బాష్పికా కబరీపృథుః,	కారవీ - పృథ్వీ-బాష్పికా-కబరీ-పృథుః॥స్త్రీ॥ ౫-తత్పత్రీ=ఆయింగువమ్రాని పేళ్లు.
నిశాఖ్యా కాఞ్చనీ పీతా హరిద్రా వరవర్ణినీ.	నిశాఖ్యా-కాఞ్చనీ-పీతా-హరిద్రా-వరవర్ణినీ ॥స్త్రీ॥౫-పసుపు పేళ్లు. Turmeric.
(సాముద్రం యత్తు లవణ)మక్షీబం వశిరం (చ తత్),	అక్షీబమ్-వశిరమ్(పా)వసిరమ్॥న॥౨-సాముద్రమ్ = సముద్రమునఁబుట్టిన, యత్తులవణమ్=ఏయుప్పుగలదో, తత్=దాని పేళ్లు. Salt.
సైన్ధవోఽ (స్త్రీ) శీతశివం మాణిబన్ధం (చ సిన్ధుజే). ౬౧౩	సైన్ధవః॥పు॥-శీతశివమ్ (పా)సితసివమ్-మాణిబన్ధమ్ (పా) మాణిమన్థమ్ ॥న॥ 3-సిన్ధుజే = సైంధవలవణము పేళ్లు. Rock-Salt.
రౌమకే బస్తకం	రౌమకమ్-బస్తకమ్॥న॥ ౨ - సంభరిదేశమునందు రుమ యనుగనిలోఁ బుట్టినయుప్పు పేళ్లు.

చౌటుప్పని కొందఱందురు.

పాక్యం బిడంచ (కృతకే ద్వయమ్),
పాక్యమ్-బిడమ్ ॥న॥ ద్వయమ్=ఈ౨ను-కృతకే=అంటుప్పు పేళ్లు.

సౌవర్చలేఽక్షం రుచకే
సౌవర్చలమ్-అక్షమ్-రుచకమ్॥న॥ 3-సౌవర్చలవణ మనునుప్పు పేళ్లు. [వర్చలవణము పేరు.

తిలకం (తత్ర మేచకే)
తిలకమ్॥న॥౧- మేచకే=నల్లనైన, తత్ర=ఆసౌ

మత్స్యణ్డీ ఫాణితం(ఖణ్డవికారౌ)
మత్స్యణ్డీ (పా) మత్స్యణ్డీ॥స్త్రీ॥-ఫాణితమ్॥న॥ ఈ౨ను-ఖణ్డవికారౌ = శర్కరావికారములు. ఘుటికయగునట్లు కాఁచిన చెఱకుపాగు,మత్స్యణ్డి అర్ధపాకముగా కాఁచినపాగు ఫాణితము.

శర్కరా సితా,
శర్కరా-సితా॥స్త్రీ॥ ౨-పంచదార పేళ్లు.

కూర్చికా (క్షీరవికృతిస్స్యా) ద్రసాలా తు మార్జితా. ౬౨౦
కూర్చికా॥స్త్రీ॥౧-క్షీరవికృతిః = జున్ను పేరు.
సాలా-మార్జితా॥స్త్రీ॥౨-సిగరి పేళ్లు, దధిశర్కరా మరీచాదికృతమైన లేహ్యము పేళ్లనికొందఱు.

(స్యా) త్తేమనం తు నిష్ఠానం
తేమనమ్-నిష్ఠానమ్ ॥న॥ ౨-తేమనమనుపిండి వంట పేళ్లు. మజ్జిగచారు, ఊరుబిండి Sauce.

త్రిలిఙ్గా వాసితావధేః),
శూలాకృతశబ్దము మొదలు వాసితశబ్దము వఱకు ముందు చెప్పఁగలశబ్దములు॥త్రి॥.

శూలాకృతం భటిత్రం చ శూల్య
శూలాకృతమ్-భటిత్రమ్-శూల్యమ్॥త్రి॥ 3-కఱకుట్టు పేళ్లు. ఇనుపకత్తిని కుట్టి పక్వము చేయఁబడునది. [పిండి మొదలయినదాని పేళ్లు.

ముఖ్యం తు పైఠరమ్.
ఉఖ్యమ్-పైఠరమ్॥త్రి॥ ౨ - కుండలో వండిన

ప్రణీత ముపసమ్పన్నం
ప్రణీతమ్=ఉపసంపన్నమ్॥త్రి॥ ౨-పాకము చేతను రసము చేతను సమగ్రమైనశాకాదుల పేళ్లు.

ప్రశస్తం (స్యా త్సుసంస్కృతమ్),
ప్రశస్తమ్(పా) ప్రయస్తమ్ ॥త్రి॥ ౧-సుసంస్కృతమ్=ఇంగువ జీలకఱ్ఱ మొదలయినవి చేర్చి తిరగఁబోసినపదార్థము పేరు.

(స్యా)త్పిచ్ఛిలం తు విజిలం
పిచ్ఛిలమ్-విజిలమ్॥త్రి॥౨-జిడ్డుగలదాని పేళ్లు.

సంమృష్టం శోధితం (సమే). ౬౨౨
సంమృష్టమ్ - శోధితమ్॥త్రి॥ ౨-గాలించిన దాని పేళ్లు. రాళ్లులేక యేఱినది.

చిక్కణం మసృణం స్నిగ్ధం
చిక్కణమ్-మసృణమ్-స్నిగ్ధమ్॥త్రి॥ 3-మిసిమిగలదాని పేళ్లు. నిగ్గుగలది. దట్టమును [స్తువు పేళ్లు

(తుల్యే) భావిత వాసితే,
భావితమ్-వాసితమ్॥త్రి॥ ౨-వాసింపఁబడినవ

ఆపక్వం పౌళి రభ్యూషో
ఆపక్వమ్॥న॥ - పౌళిః - అభ్యూషః॥పు॥ 3-గుగ్గిళ్ల పేళ్లు.

లాజాః (పుంభూమ్ని చా) క్షతాః. ౬౨3
లాజాః॥౧- పేలాల పేరు. అక్షతాః॥ ౧-అక్షతల పేరు. ఈ౨ను ॥పు-బ॥ లాజశబ్దము ॥స్త్రీ ఏ॥ అక్షతశబ్దము ॥న-ఏ॥ ముం గలదు.

పృథుక (స్స్యా చ్చిపిటకో
పృథుకః - చిపిటకః [ప] చిపుటకః ॥పు॥ ౨-అడుకుల పేళ్లు

ధానా (భృష్టయవే స్త్రియామ్),
ధానాః॥స్త్రీ॥౧-భృష్టయవే=బొరుగు పేరు. [పేళ్లు.

పూపోఽపూపః పిష్టక (స్స్యా) త్కరమ్భో (దధిసక్తవః). ౬౨౪
పూపః-అపూపః - పిష్టకః॥పు॥ 3-పిండివంట
కరమ్భః ॥పు॥౧-దధిసక్తవః = పెరుఁగు గలిపిన వేఁపుడుపిండి పేరు. Cake.

భిస్సా (స్త్రీ) భక్త మన్ధో ఽన్న మోదనో ఽ(స్త్రీస) దీదివిః,
భిస్సా ॥స్త్రీ॥ - భక్తమ్-అన్ధః॥న॥ - అన్నమ్ ॥న॥-ఓదనః-దీదివిః॥పు॥౬-వంటకము పేళ్లు.

భిస్సటా దగ్ధికా
భిస్సటా-దగ్ధికా॥స్త్రీ॥౨ - మాఁడినవంటకము [పేళ్లు.

(సర్వరసాగ్రే) మణ్డ (మస్త్రియామ్).
మణ్డమ్॥పు॥౧-సర్వరసాగ్రే = నెయ్యినూనె మొదలైనయన్ని రసములపై తేట పేరు.

మాస రాచామ నిస్రావా (మణ్డే భక్తసముద్భవే),
మాసరః - ఆచామః-నిస్రావః॥పు॥ 3-భక్తసముద్భవే=అన్నము వండఁగా వార్చిన, మణ్డే = గంజి పేళ్లు. Rice gruel.

యవాగూ రుష్ణికా శ్రాణా విలేపీ తరళా (చ సా).
యవాగూః-ఉష్ణికా-శ్రాణా - విలేపీ-తరళా ॥స్త్రీ॥ ౫-కాఁపుడుగంజి పేళ్లు.

గవ్యం (త్రిషు గవాం
గవ్యమ్॥త్రి॥౧-గవామ్ = గోవులయొక్క,

సర్వం)

సర్వమ్=పాలు పెరుఁగు మొదలయినవానికిని, అవయవములకును పేరు.

గోవి ట్గోమయ (మ స్త్రియామ్),

గోవిట్ ॥ష్-స్త్రీ॥ - గోమయమ్॥న్న॥ ౨-ఆవు పేఁడ పేళ్లు. Cow-dung. [పేరు.

(తత్తు శుష్కం) కరీషో ఽ(స్త్రీ) దుగ్ధం క్షీరం పయ (స్సమమ్). ౬౨

కరీషః॥న్న॥౧-శుష్కంతత్=ఎండినయా పేఁడ

దుగ్ధమ్-క్షీరమ్ - పయః॥స్-న॥ ౩-పాలపేళ్లు. Milk.

పయస్య (మాజ్య దధ్యాది)

పయస్యమ్॥న॥౧ - ఆజ్యదధ్యాది = నెయ్యి పెరుఁగు వెన్న మొదలయినదాని పేరు.

ద్రప్సం దధి ఘనేతరత్,

ద్రప్సమ్॥న॥౧-పెరుఁగులోనడుగు పెరుఁగు, నడి పెరుఁగు, మీఁది పెరుఁగులకు ద్రవము,ఘనము, శరము అని పేళ్లు అందులో ఘనేతరత్ = ఘనముదక్క దక్కిన ద్రవము శరము అను పెరుఁగు ద్రప్స మనఁబడును.

ఘృత మాజ్యం హవి స్సర్పి

ఘృతమ్ - ఆజ్యమ్ - హవిః॥స్॥సర్పిః॥స్-న॥ ౪-నేతిపేళ్లు. Ghee.

ర్నవనీతం నవోద్ధృతమ్. ౬౩

నవనీతమ్-నవోద్ధృతమ్॥న॥౨-వెన్న పేళ్లు. Butter.

తత్తు హైయఙ్గవీనం (యత్ హ్యో గోదోహోద్భవం ఘృతమ్),

(హ్యో గోదోహోద్భవమ్) హ్యః = తొలు నాఁటి, గో=ఆవుయొక్క, దోహ=పాలవలన, ఉద్భవమ్=పుట్టిన,ఘృతం = నెయ్యిగాని వెన్నగాని, యత్=ఏదిగలదో, తత్=అది, హైయఙ్గవీనమ్॥న॥౧-హైయఙ్గవీన మనఁబడును.

దణ్డాహతం కాలశేయ మరిష్ట మపి గోరసః.

దణ్డాహతమ్ - కాలశేయమ్-అరిష్టమ్॥న॥-గోరసః॥పు॥౪-మజ్జిగమాత్రమునకు పేళ్లు.

తక్రం హ్యుదశ్విన్మథితం (పాదామ్బ్వర్ధామ్బు నిర్జలమ్),

తక్రమ్ ఉదశ్విత్-మథితమ్॥న॥-ఈ ౩ను-వరుసగా, పాదామ్బు=నాలుగవపాలునీళ్లుగలసినమజ్జిగకును, అర్ధామ్బు=సగమునీళ్లుగలసిన మజ్జిగకును, నిర్జలమ్ = నీరుగలియనిమజ్జిగకును పేళ్లు.

(మణ్డం దధిభవం) మస్తు

మస్తు॥న॥౧-దధిభవమ్ = పెరుఁగువలనఁబుట్టిన, మణ్డమ్=పరక పేరు. పెరుఁగుమీఁది తేట, మీఁగడ యని కొందఱు.

పీయూషో ఽ (భినవం పయః). ౬౪

పీయూషః॥పు॥౧-అభినవమ్ = నూతనమయిన, పయః=పాలు, అనఁగా ఈనినయేడుదినములలోని యావుపాల పేరు,జున్నుపాలు.[కలిపేళ్లు.

అశనాయా బుభుక్షా క్షు ద్గ్రాసస్తు కబళః (పుమాన్),

అశనాయా-బుభుక్షా - క్షుత్॥ధ్-స్త్రీ॥౩-ఆఁ
గ్రాసః-కబళః॥పు॥౨-కడిపేళ్లు. [యుటపేరు

సపీతిః (స్త్రీ తుల్యపానం)

సపీతిః॥స్త్రీ॥౧-తుల్యపానమ్=కూడిపానముచే

సగ్ధిః (స్త్రీ సహభోజనమ్). ౬౫

సగ్ధిః[పా]సజగ్ధిః॥స్త్రీ॥౧-సహభోజనమ్=పొత్తునఁగాని యొకబంతినిగాని కుడుచుటకు పేరు.

ఉదన్యా తు పిపాసా తృట్తర్షో

ఉదన్యా - పిపాసా-తృట్॥ష్-స్త్రీ॥తర్షః॥పు॥ ౪-దప్పి పేళ్లు. Thirst.

జగ్ధి స్తు భోజనమ్, జేమనం లేప ఆహారో నిఘసో న్యాద (ఇత్యపి).

జగ్ధిః॥స్త్రీ॥-భోజనమ్- జేమనమ్॥న॥- లేపః[పా] లేహః-ఆహారః - నిఘసః-న్యాదః ॥పు॥ ౭-భోజనము పేళ్లు. Meal. [తనివి పేళ్లు.

సౌహిత్యం తర్పణం తృప్తిః ఫేలా (భుక్తసముజ్ఝితమ్),

సౌహిత్యమ్ - తర్పణమ్॥న॥-తృప్తిః॥స్త్రీ॥ ౩-
ఫేలా ॥స్త్రీ॥౧-భుక్తసముజ్ఝితమ్=భోజనము వలనవిడువఁబడినది, భోజనము చేయఁగామిగిలినయెంగిలి. Remnants of a meal.

కామం ప్రకామం పర్యాప్తం నికామ మేష్టం యథేప్సితమ్. ౬౬

కామమ్-ప్రకామమ్ పర్యాప్తమ్ - నికామమ్-ఇష్టమ్-యథేప్సితమ్॥ ఈ ౬ను యథేష్టమైనదాని పేళ్లు. యథేప్సితమ్ ॥అ॥-కడమశబ్దములు తఱచు క్రియావిశేషణములుగనుక ॥న॥.

గోపే గోపాల గోసఙ్ఖ్య గోధు గాభీర వల్లవాః, (గోమహిష్యాదికం) పాదబన్ధనం

గోపః-గోపాలః-గోసఙ్ఖ్యః-గోధుక్॥హ్॥ ఆభీరః-వల్లవః॥పు॥౬-గొల్లవాని పేళ్లు. Shepherd.
పాదబన్ధనమ్॥ ౧-గోమహిష్యాదికమ్=ఆవులు ఎనుములు మొదలయినపసుల పేరు. ఇచట'యా

దవంధన’ మని పాఠము గలదు.

ద్వా గవీశ్వరే). గోమాన్ గోమీ

గోమాన్॥త్॥-గోమీ ॥న్-పు॥-ద్వౌ=ఈ౨ను, గవీశ్వరే=ఆవులకుఁ గర్తయైనవాని పేళ్లు.

గోకులం తు గోధనం (స్యా ద్గవాం వ్రజే),

గోకులమ్-గోధనమ్॥న॥౨-గవామ్ = ఆవుల యొక్క, వ్రజే=మంద పేళ్లు. **Cow-herd.**

(త్రి)ష్వాశితం గవీనం (త ద్గావో యత్రాఽశితాః పురా). ౬౩౭

ఆశితమ్-గవీనమ్ ॥త్రి॥ - పురా = మున్ను, గావః=ఆవులు, యత్ర=ఎచ్చట, ఆశితాః=మేపఁబడినవో, తత్=ఆచోటికి పేరు. “త్రిష్వాసితం గవీనంతద్గావోయత్రోషితాఃపురా” అనుపాఠమునందు ఆసితజ్గవీనమ్ ॥త్రి॥-పూర్వమావులున్న స్థలము పేళ్లు.

ఉక్షా భద్రో బలీవర్ద ఋషభో వృషభో వృషః, అనడ్వాన్ సౌరభేయో గౌ

ఉక్షా ॥న్॥-భద్రః-బలీవర్దః - ఋషభః-వృషభః-వృషః - అనడ్వాన్॥హ॥ - సౌరభేయః-గౌః ॥ఓ-పు॥ ౯-ఎద్దు పేళ్లు. **Bull.**

(రుక్ష్ణాం సంహతి) రౌక్షకమ్. ౬౩౮

ఔక్షకమ్॥న॥౧-ఉక్ష్ణామ్=ఎద్దులయొక్క, సంహతిః=సమూహాము పేరు. [పేళ్లు.

గవ్యాగోత్రా(గవాం)

గవ్యా-గోత్రా॥స్త్రీ॥ ౨-గవామ్=ఆవులగుంపు

(వత్సధేనోర్వ్వ) ర్వాత్సక ధైనుకే,

వాత్సకమ్॥న॥-ధైనుకమ్॥న॥-ఈ౨ను వరుసగా, వత్సధేన్వోః=దూడల సమూహామునకును, లేఁగటియావుల సమూహామునకు పేళ్లు.

(ఉక్షా మహా) న్మహోక్ష (స్స్యా)

మహోక్షః ॥పు॥ ౧-మహాన్ = గొప్పదైన, ఉక్షా=ఎద్దు పేరు. [పేళ్లు.

ద్వృద్ధోక్ష స్తు జరద్గవః.

వృద్ధోక్షః - జరద్గవః॥పు॥ ౨-ముదిసినయెద్దు

(ఉత్పన్న ఉక్షా) జాతోక్ష

జాతోక్షః॥పు॥౧-ఉత్పన్న ఉక్షా = మోయు వయస్సు గలిగి చిక్కిపోనికోడె పేరు.

(స్సద్యోజాత స్తు) తర్ణకః,

తర్ణకః॥పు॥౧-సద్యఃజాతః = అపుడుపుట్టినదూడ పేరు. [పేళ్లు. **Calf.**

శకృత్కరి స్తు వత్స

శకృత్కరిః-వత్సః॥పు॥౨-వ డాదిలోనిదూడ

(స్స్య) ద్దమ్య వత్సతరౌ (సమౌ). ౬౩౯

దమ్యః-వత్సరతః ॥పు॥౨-మోయనుదున్నను పనుపఱుపఁదగినవయస్సుగల కోడె పేళ్లు.

ఆర్షభ్య (ష్షణ్డతాయోగ్యః)

ఆర్షభ్యః॥పు॥ ౧-షణ్డతాయోగ్యః = ఆఁబోతగుటకుఁ దగినకోడె పేరు. **Steer.**

షణ్డో గోపతి రిట్చరః,

షణ్డః-గోపతిః- ఇట్చరః॥పు॥ 3-ఆబోఁతు పేళ్లు.

(స్కన్ధప్రదే శో౽స్య) వహః

వహః॥పు॥౧-అస్య=ఈయెద్దుయొక్క, స్కన్ధప్రదేశః=మూఁపు పేరు. [పేళ్లు.

సాస్నా తు గళకమ్బళః.

సాస్నా॥స్త్రీ॥-గళకమ్బళః ॥పు॥ ౨-గంగడోలు

(స్యా) న్నస్తితస్తు నస్యోతః

నస్తితః-నస్యోతః ॥పు॥ ౨ - ముక్కుత్రాడు గట్టిన యెద్దు పేళ్లు.

ప్రష్ఠవాడ్యుగపార్శ్వగః,

ప్రష్ఠవాట్ ॥హ॥-యుగపార్శ్వగః ॥పు॥౨-కాఁడి మోయు నెద్దులదాపున పనుపఱచుటకుఁ గట్టిన యెద్దు పేళ్లు.

(యుగాదీనాం తు వోఢారో) యుగ్య ప్రాసజ్య శాకటాః. ౬౪౦

యుగ్యః-ప్రాసజ్యః-శాకటః॥పు॥ - ఈ 3ను, యుగాదీనామ్= కాఁడి మొదలుగాఁగలవానియొక్క, వోఢారః=మోయునట్టి,అనఁగా వరుసగా కాఁడిమోయు నెద్దునకును రెండవ కాఁడిమోయు నెద్దునకును బండి సీడ్చు నెద్దునకును పేళ్లు.

(ఖన త్యనేన తద్వోఢాఽస్యేదం) హాలిక సైరికౌ,

హాలికః-సైరికః॥పు॥ ఈ ౨ ను, అనేన=ఈ నాఁగేటి చేత, యఃఖనతి=ఎవఁడుదున్నుచున్నాఁడో వానికిని, తద్వోఢాయః=దానిమోయువానికిని, అస్యఇదమ్=ఈనాఁగేటి సంబంధమయిన వానికిని పేళ్లు. **Plough-man.**

ధూర్వహే ధుర్యధౌరేయ ధురీణా స్స ధురంధరాః. ౬౪౧

ధూర్వహః-ధుర్యః-ధౌరేయః-ధురీణః-ధురంధరః॥పు॥౫-బండినాఁగేలు మొదలయినభారము వహించు ఎద్దు మొదలయినదాని పేళ్లు.

(ఉభా) వేకధురీ ణైకధురా వేకధురావహే,

ఏకధురీణః - ఏకధురః - ఏకధురావహః ॥పు॥ 3-బండినాఁగేలు మొదలయిన భారములలో నొక్కభారమునే మోయుదాని పేళ్లు.

(సతు) సర్వధురీణో (యో భద్రస్సర్వధురావహః). ౬౪౨

సర్వధురీణః ॥పు॥-సర్వధురావహః = బండి నాఁగేలు మొదలయినసకలభారమును, వహః= వహించు, భద్రః=వృషభము, యః = ఏదిగలదో, సః=ఆవృషభము పేరు. **Cattle.**

మాహేయీ సౌరభేయీ గౌ రుస్రా మాహా చ శృఙ్గిణీ, అర్జున్యఘ్న్యా రోహిణీ (స్యా)

మాహేయీ-సౌరభేయీ-గౌః॥ఓ॥ఉస్రా-మాహా-శృఙ్గిణీ-అర్జునీ-అఘ్న్యా - రోహిణీ॥సీ॥ ౯-ఆవు పేళ్లు. **Cow.**

(దుత్తమా గోషు) నైచికీ. ౬౪౩

నైచికీ॥సీ॥౧-గోషు=ఆవులలో, ఉత్తమా = ఉత్తమమయిన యావు పేరు.

(వర్ణాదిభేదా త్సంజ్ఞాస్స్యు శ్శబలీ ధవళాదయః),

వర్ణాదిభేదాత్ =వర్ణములు ప్రమాణములు ఆకారములు మొదలయినవానిభేదమువలన ఆవులకు, శబలీధవళాదయః = శబలీ ధవళా వామనికా వక్రశృఙ్గా ఇవి మొదలైన,సంజ్ఞాః= పేళ్లు, స్యుః=అగును.

ద్విహాయనీ ద్వివర్షా (గౌ)

ద్విహాయనీ-ద్వివర్షా॥సీ॥ ౨-రెండేండ్ల వయస్సుగల యావు పేళ్లు.

రేకాబ్దా త్వేకహాయనీ. ౬౪౪

ఏకాబ్దా-ఏకహాయనీ॥సీ॥౨-ఏఁడాదివయస్సుగల యావు పేళ్లు. [వయసుగల యావు పేళ్లు.

చతురబ్దా చతుర్హాయ

చతురబ్దా-చతుర్హాయణీ॥సీ॥౨ - నాలుగేండ్ల

(ణ్యేవం) త్ర్యబ్దా త్రిహాయణీ,

త్ర్యబ్దా-త్రిహాయణీ ॥సీ॥ ౨-మూడేండ్లవయసుగలయావు పేళ్లు.-ఈయర్ధశ్లోకము ప్రక్షిప్తము

వశా వన్ధ్యా౽

వశా-వన్ధ్యా॥సీ॥౨-గొడ్డుటావు పేళ్లు.

పతోకా తు స్రవద్గర్భా౽

అపతోకా-స్రవద్గర్భా ॥సీ॥ ౨-దైవికమున నీచుకొనిపోయినయావు పేళ్లు.

థ సన్ధినీ. ౬౪౫. (ఆక్రాన్తా వృషభేణా)

సన్ధినీ॥సీ॥(వెదయై) వృషభేణ = ఆఁబోతుచేత, ఆక్రాన్తా=వెంటాడఁబడినయావు పేరు.

థ వేహ ద్గర్భోపఘాతినీ,

వేహత్-గర్భోపఘాతినీ॥సీ॥౨-ఆఁబోతుబాఱఁగా నీచుకొన్నయావు పేళ్లు.

(కాల్యో)పసర్యా(ప్రజనే)

ఉపసర్యా ॥సీ॥౧-ప్రజనే = ప్రథమగర్భమునందు, కాల్యా = ప్రాప్తమయినఋతుకాలముగలిగినయావు పేరు.

ప్రష్ఠౌహీ (బాలగర్భిణీ). ౬౪౬

ప్రష్ఠౌహీ (పా) పష్ఠౌహీ॥సీ॥౧-బాలగర్భిణీ= బాల్యమునందే తొలిచూలుగలపడ్డ పేరు.

(స్యా)దచణ్డీ తు సుకరా

అచణ్డీ-సుకరా ॥సీ॥ ౨-సాధువైనయావు పేళ్లు.

బహుసూతిః పరేష్టుకా,

బహుసూతిః-పరేష్టుకా॥సీ॥ ౨-పెక్కుఈఁతలీనినయావు పేళ్లు. [వు పేళ్లు.

చిరసూతా బష్కయణీ

చిరసూతా-బష్కయణీ ॥సీ॥ ౨-తఱపియా

ధేను(స్స్యా)న్నవసూతికా. ౬౪౭

ధేనుః-నవసూతికా ॥సీ॥ ౨ - లేఁగటియావు పేళ్లు.

సువ్రతా సుఖసన్దోహ్యా

సువ్రతా - సుఖసన్దోహ్యా॥సీ॥ ౨-సులభముగాపితుకనిచ్చునావు పేళ్లు. [యావు పేళ్లు.

పీనోధ్నీ పీవరస్తనీ,

పీనోధ్నీ-పీవరస్తనీ॥సీ॥ ౨-పెద్ద పొదుగుగల

ద్రోణక్షీరా ద్రోణదుఘా

ద్రోణక్షీరా - ద్రోణదుఘా ॥సీ॥౨-ఇద్దుముపాలుపితికెడియావు పేళ్లు. [ఉన్న యావు పేరు.

ధేనుష్యా (బన్ధకే స్థితా).

ధేనుష్యా॥సీ॥ ౧-బన్ధకే=కుదువలో, స్థితా=

సమాంసమీనా (సా

సమాంసమీనా॥సీ॥ ౧-యైవ=ఏయావు, ప్ర

యైవ ప్రతివర్షం ప్రసూయతే),

తివర్షమ్=ప్రతిసంవత్సరమును, ప్రసూయతే = ఈనుచున్నదో, సా=ఆయావు పేరు.

ఊధ(స్తుక్లీబ)మాపీనం

ఊధః॥న॥-ఆపీనమ్॥న॥౨-పొదుగు పేళ్లు **Udder.**

(సమౌ) శివక కీలకౌ. ౬౪౮

శివకమ్-కీలకమ్ ॥పు॥ ౨-పసులఁగట్టుకొయ్యపేళ్లు. గూటము. [పేళ్లు. త్రాడు.

(నపుంసి) దామసన్దానం

దామ॥న-స్త్రీ॥ - సన్దానమ్ ॥న॥ ౨ - తలుగు

(పశురజ్జు స్తు)దామనీ,

దామనీ (పా) బన్ధనీ॥సీ॥౧-పశురజ్జుః = పశువులత్రాడు పేరు. పసులగట్టుదామెన.

వైశాఖ మన్థ మన్థాన మన్థానో మన్థదణ్డకే.

వైశాఖః-మన్థః-మన్థానః - మన్థాః ॥న॥ - మన్థదణ్డకః॥పు॥౪-కవ్వము పేళ్లు.

కుటరో దణ్డవిష్క

కుటరః (పా) కుఠరః-దణ్డవిష్కమ్భః॥పు॥౨-

మ్భా
మన్థనీ గర్గరీ (సమే),
ఉష్ట్రే క్రమేళక మ
య మహాఙ్గాః
కరభ (శ్శిశుః). ౬౫౧
(కరభాస్స్యు) శ్శృఙ్ఖ
లకా (దారవైః పాద
బన్ధనైః,)
అజా ఛాగీ
తుభ చ్ఛాగ బస్త
చ్ఛగలకా అజే. ౬౫౨.

తరికంబము పేళ్లు.

మన్థనీ-గర్గరీ॥స్త్రీ॥ ౨-పెరుగుద్రచ్చుకడవ పేళ్లు.

ఉష్ట్రః - క్రమేళకః-మయః - మహాఙ్గః ॥పు॥ ౪-ఒంటె పేళ్లు. **Camel.**

కరభః॥పు॥ ౧-శిశుః=ఒంటెపిల్ల పేరు.

దారవైః=మ్రానుతోఁజేసిన, పాదబన్ధనైః=కాళ్లబంధములతోఁగూడిన, కరభాః=ఒంటెపిల్లలు, శృఙ్ఖలకాః॥పు॥ - శృంఖలకములనఁబడును.

అజా-ఛాగీ॥స్త్రీ॥ ౨-మేఁకపేళ్లు. **She-goat.**

తుభః - ఛాగః-బస్తః - ఛగలకః-అజః ॥పు॥ ౫- మేఁకపోతుపేళ్లు. **He-goat.**

మేణ్ఢోరభ్రోరణోర్ణా
యు మేష వృష్ణయ ఏడ
కే, (ఉష్ట్రోరభ్రాజబృన్దే
స్యా) దౌష్ట్ర కౌరభ్ర
కాజకమ్. ౬౫౩

మేణ్ఢః - ఉరభ్రః-ఉరణః - ఊర్ణాయుః - మేషః-వృష్ణిః-ఏడకః॥పు॥ ౭-గొఱ్ఱెపేళ్లు. **Ram.**

ఔష్ట్రకమ్॥న॥-ఔరభ్రకమ్॥న॥-ఆజకమ్॥న॥-ఈ 3ను వరుసగా - ఉష్ట్రోరభ్రాజబృన్దే=ఒంటెలయొక్కయు గొఱ్ఱెలయొక్కయు మేఁకలయొక్కయు గుంపు పేళ్లు.

చక్రీవన్తస్తు బాలేయా
రాసభా గర్దభాః ఖరాః,
వైదేహక స్సార్థవా
హో నైగమో వాణి
జో వణిక్. ౬౫౪.పణ్యా
జీవో ఽప్యాపణికః క్ర
యవిక్రయిక శ్చ సః,
విక్రేతా (స్యా) ద్వి
క్రయికః
క్రాయకః క్రయిక(స్స
మౌ). వాణిజ్యం తు వ
ణిజ్యా (స్యా)

చక్రీవాన్॥త్॥-బాలేయః॥ రాసభః-గర్దభః-ఖరః॥పు॥౫-గాడిద పేళ్లు. **Ass.**

వైదేహకః-సార్థవాహః-నైగమః-వాణిజః - వణిక్ ॥జ్॥పణ్యాజీవః-ఆపణికః-క్రయవిక్రయికః ॥పు॥౮-వర్తకుని పేళ్లు. **Merchant.**

విక్రేతా॥ఋ॥-విక్రయికః॥పు॥౨-అమ్మెడువాని పేళ్లు. **Vendor.**

క్రాయకః-క్రయికః॥పు॥ ౨-కొనువాని పేళ్లు.

వాణిజ్యమ్॥న॥-వణిజ్యా॥స్త్రీ॥ ౨-వర్తకము పేళ్లు. బేరము. **Trade.**

న్మూల్యం వస్నో ఽప్య
వక్రయః,
నీవీ పరిపణం మూల
ధనం
లాభో (ఽధికం ఫల
మ్). ౬౫౫

మూల్యమ్॥న॥-వస్నః-అవక్రయః॥పు॥ 3-వెల పేళ్లు. **Price.**

నీవీ ॥స్త్రీ॥-పరిపణమ్ - మూలధనమ్ ॥న॥ 3-మొదలి సొమ్ము పేళ్లు. **Capital.**

లాభః॥పు॥౧-అధికమ్=అధికమయిన, ఫలమ్=ఫలము పేరు. బేరమాండఁగా మిగిలినసొమ్ము.

పరిదానం పరీవర్తో నై
మేయ నిమయా (వపి),
(పుమా) నుపనిధి
ర్న్యాసః
ప్రతిదానం (తదర్ప
ణమ్.) ౬౫౬

పరిదానమ్॥న॥-పరీవర్తః-నైమేయః-నిమయః ॥పు॥౪-ఒకసరకిచ్చి మఱియొకసరకు మార్చుకొనుట పేళ్లు. **Exchange.**

ఉపనిధిః-న్యాసః॥పు॥౨-దాచఁబెట్టుట పేళ్లు. **Deposit.**

ప్రతిదానమ్ ॥న॥౧-తదర్పణమ్=ఆదాచఁబెట్టిన వస్తువును తిరుగ నిచ్చుట పేరు.

(క్రయే ప్రసారితం)
క్రయ్యం క్రేయం క్రే
తవ్యమాత్రకే,) విక్రే
యం పణితవ్యం చ ప
ణ్యం (క్రయ్యాదయ
స్త్రిషు). ౬౫౭

క్రయ్యమ్॥ ౧-క్రయే=కొనుటకు, ప్రసారితమ్=పచరింపఁబడినవస్తువు పేరు, మళిగలోఁబెట్టినది. క్రేయమ్॥౧-క్రేతవ్యమాత్రకే = కొనుటకుఁ బచరింపఁబడనికొనఁదగినవస్తుమాత్రమునకు పేరు. విక్రేయమ్ - పణితవ్యమ్-పణ్యమ్॥3-అమ్మఁదగినవస్తువు పేళ్లు. క్రయ్యాదయః = క్రయ్యశబ్దము మొదలుగాఁగలయైదును॥త్రి॥

(క్లీబే) సత్యాపనం
సత్యంకార స్సత్యాకృ
తిః (స్త్రియామ్),

సత్యాపనమ్ ॥న॥- సత్యంకారః ॥పు॥-సత్యాకృతిః ॥స్త్రీ॥ 3 ఒకవస్తువునమ్మెదననిగానీ కొనెదననిగానీ సత్యముగా పెళ్లనాడుట పేళ్లు. సంచకారము.

విపణో విక్రయ
(స్సంఖ్యా స్సంఖ్యేయే
ష్వాదశ త్రిషు). ౬౫౮

విపణః-విక్రయః॥పు॥౨-అమ్ముట పేళ్లు. **Sale.**

సంఖ్యాః=ఏకశబ్దము మొదలయినసంఖ్యావాచకశబ్దములు, ఆదశ=అష్టాదశశబ్దమువఱకు, సంఖ్యేయేషు=లెక్కపెట్టఁదగిన వస్తువులయందవర్తించుసు అవియన్నియు॥త్రి॥ఉదాహరణము, ఏకఃపురుషః-ఏకాస్త్రీ - ఏకంకులమ్ - అష్టాదశ

పురుషాః-అష్టాదశ స్త్రియః - అష్టాదశకులాని మొదలైనవి.

(వింశత్యాద్యా స్సదైకత్వే సర్వా స్సంఖ్యేయసంఖ్యయోః),

వింశత్యాద్యాః=వింశతిశబ్దము మొదలైన, సర్వాః=తక్కినసంఖ్యావాచకశబ్దములన్నియు, సఙ్ఖ్యేయసఙ్ఖ్యయోః = లెక్కపెట్టఁదగినవస్తువునందును లెక్కయందును వర్తించును, సదా=ఎల్లప్పుడును,ఏకత్వే=ఏకవచనాన్తములై యుండును.ఉదాహరణము.వింశతిర్గావః,గవాంవింశతిః

(సంఖ్యార్థే ద్విబహుత్వే స్త)

ఆవింశత్యాదులు, సంఖ్యార్థేసతి=మఱియొకసంఖ్యావాచకార్థము లగుచుండఁగా,ద్విబహుత్వే=ద్వివచనము బహువచనములందు నగును. ఉ. గవాం ద్వే వింశతీ, గవాంత్రిస్రోవింశతయః

(స్తాసు చానవతేః స్త్రియః). ౬౬౦

తాసు=ఆవింశత్యాదులయందు, ఆనవతేః=నవతిశబ్దపర్యంతము, అనఁగా వింశతిత్రింశచ్చత్వారింశత్పఞ్చాశత్షష్టిసప్తత్యశీతినవతి శబ్దములు, స్త్రియః = స్త్రీలింగము లగును. వింశత్యా పురుషైః-వింశత్యాస్త్రీభిః - వింశత్యా బ్రాహ్మకులైః - అని యుదాహరణములు.

(పఙ్క్తేః శ్శత సహస్రాదిక్రమా ద్దశ గుణోత్తరమ్),

పఙ్క్తేః=పది మొదలుకొని పరార్థమువఱకు, దశగుణోత్తరమ్=పదింట గుణించిన లెక్కలు, క్రమాత్=వరుసగా,శతసహస్రాది=శతముసహస్రము మొదలైనసంఖ్యలౌను,పదిపదులుశతము పదిశతములు సహస్రమని యిట్లూహించునది.

పౌతవం ద్రువయంపాయ్య (మితి మానార్థకం త్రయమ్). ౬౬౧

పౌతవమ్(పా) యౌతవమ్-ద్రువయమ్-పాయ్యమ్(పా)-మాయ్యమ్ ॥న॥-ఇతి త్రయమ్=ఈ 3ను, మానార్థకమ్=మానశబ్దార్థముగలది మానమనఁగా తూఁచుటకును కొలుచుటకును,సాధనములైన తులాఙ్గులి ప్రస్థాదులకు సామాన్య నామము.

మానం తులాఙ్గులిప్రస్థైః

మానమ్=ఆమానము, తులాఙ్గులిప్రస్థైః=త్రాసు మొదలైనవానిచేతను, అంగుళము మొదలైనవానిచేతను,తూము మొదలైనవానిచేతనుమూడువిధములుగానుండును. దానికి క్రమముగా ఉన్మానము, ప్రమాణము, పరిమాణముఅని పేళ్లు.

(గుఞ్జాః పఞ్చాద్య) మాషకః,

ఆద్యమాషకః ॥పు॥ ౧-వెండిగాక తక్కిన, గుఞ్జాఃపఞ్చ = ఐదుగురిగింజలయెత్తుగలబంగారము మొదలైనదాని పేరు.

(తే షోడశాక్షః) కర్షోఽస్త్రీ)

అక్షః॥పు॥-కర్షః॥పు॥ ౨-షోడశ=పదాఱైన, తే=ఆయాద్యమాషకము ఎత్తుగలదాని పేళ్లు.

పలం (కర్షచతుష్టయమ్). ౬౬౨

పలమ్ ॥న॥ ౧-కర్షచతుష్టయమ్ = నాలుగు కర్షములయెత్తు గలదాని పేరు.

సువర్ణ బిస్తౌ (హేమ్నోఽక్షే)

సువర్ణః-బిస్తః(పా)విస్తః॥పు॥ ౨-హేమ్నః=బంగారముయొక్క,అక్షే=అక్షమెత్తు పేళ్లు.

కురుబిస్త స్తు తత్పలే,

కురుబిస్తః (పా) కురువిస్తః ॥పు॥౧-తత్పలే=ఆపలమెత్తుబంగారు పేరు.

తులా (స్త్రియాం పలశతం)

తులా ॥స్త్రీ॥ ౧-పలశతమ్ = నూఱుపలాల యెత్తుగలదాని పేరు.

భార (స్స్యాద్వింశతి స్తులాః). ౬౬౩

భారః [ప] భరః ॥పు॥ ౧-వింశతిః తులాః=ఇరువదితులములయెత్తుగలదాని పేరు.

ఆచితో (దశ భారాస్స్యు)

ఆచితః ॥పు॥ [ప] ॥న॥౧ - దశభారాః=పది భారువుల పేరు. [దగిన, భారః=బరువు పేరు.

(శ్శాకటో భార) ఆచితః,

ఆచితః ॥పు॥ ౧-శాకటః=బండి చేతమోయఁ

కార్షాపణః కార్షిక (స్స్యా)

కార్షాపణః కార్షికః॥పు॥ ౨-రెండుగురిగింజల యెత్తువెండి యొకమాషకము, పదాఱుమాషకము లొకకర్షము, అట్టికర్షమెత్తువెండిచేఁ జేయంబడినటంకము.

(తాంర్షికే తామ్రికే) పణః. ౬౬౪

పణః ॥పు॥ ౧-కార్షికే=కర్షమెత్తుగల, తామ్రికే=రాగిముద్ర పేరు.

(అస్త్రియాం) మాఢక ద్రోణౌ ఖారీ వాహో నికుఞ్చకః, కుడపః ప్రస్థ (ఇత్యాద్యాః పరిమాణార్థకాః పృథక్). ౬౬౫

ఆఢకః ||పు|| ౧-తూము. ద్రోణః ||పు|| ౧-నలుతుము. ఖారీ ||స్త్రీ||౧-పుట్టి వాహః||పు|| ౧-ఇరువదిపుట్లు. నికుఞ్చకః ||పు||౧ - సోల. కుడపః ||పు|| ౧ - మానిక. ప్రస్థః||పు|| ౧-కుంచము, ఇత్యాద్యాః=ఇవి మొదలైనవియు, ఆదిపదము చేత మానప్రవర్తికాదులును, పృథక్=వేర్వేఱుగా, పరిమాణార్థకాః=పరిమాణవాచకములు. ఈయాఢకాదు లాయాదేశములకుఁదగినట్టు సంజ్ఞలు గలిగియుండును.

(భాగ స్తురీయః) పాద (స్స్యాత్)

పాదః||పు||౧-తురీయః = (ఒకదానియందు) నాలవ, భాగః=భాగముపేరు. **Quarter.**

అంశభాగౌ తు వణ్టకః,

అంశః-భాగః వణ్టకః||పు|| ౩ పాలిపేళ్లు.

ద్రవ్యం విత్తం స్వాపతేయం రిక్థ మృక్థం ధనం వసు. ౬౬౬ హిరణ్యం ద్రవిణం ద్యుమ్న మర్థరై విభవా అపి,

ద్రవ్యమ్ - విత్తమ్ - స్వాపతేయమ్-రిక్థమ్-ఋక్థమ్ - ధనమ్ - వసు- హిరణ్యమ్-ద్రవిణమ్-ద్యుమ్నమ్ ||న||-అర్థః-రాః||పు||-విభవః ||పు|| ౧౩-ధనముపేళ్లు. **Wealth.**

(స్యా) త్కోశ శ్చ హిరణ్యం(చ హేమరూప్యే కృతాకృతే). ౬౬౭

కోశః(పా)కోషః||పు||-హిరణ్యమ్ ||న|| ౧-కృతాకృతే=కరఁగినదియు సొమ్ముగాఁ జేయఁబడినదియునగుకృతమును,గనియందుఁ బుట్టినపొడియగుఅకృతమునగు, హేమరూప్యే=బంగారునకును వెండికిని పేళ్లు.

(తాభ్యాం యదన్య త్త) త్కుప్యం

కుప్యమ్||న||౧-తాభ్యామ్ = ఆవెండిబంగారములకంటె, యత్ అన్యత్=ఇతరమయినరాగి కంచు మొదలయిన లోహము పేరు.

రూప్యం (తద్ద్వయ మాహతమ్),

రూప్యమ్||న|| ౧-ఆహతమ్=ముద్ర వేయఁబడిన, తద్ద్వయమ్=ఆవెండిబంగారముల పేరు.

గారుత్మతం మరకత మశ్మగర్భో హరిన్మణిః.

గారుత్మతమ్-మరకతమ్ ||న||-అశ్మగర్భః-హరిన్మణిః||పు||౪-పచ్చలపేళ్లు. **Emerald.**

శోణరత్నం లోహితకః పద్మరాగోఽథ మౌక్తికమ్, ముక్తాఽథ విద్రుమః(పుంసి)ప్రవాళం(పున్నపుంసకమ్).

శోణరత్నమ్||న||-లోహితః - పద్మరాగః||పు|| ౩ - కెంపులపేళ్లు. **Ruby.**

మౌక్తికమ్||న||-ముక్తా||స్త్రీ||౨ - ముత్తెముపేళ్లు.

విద్రుమః||పు||-ప్రవాళమ్||పు|| ౨-పగడముపేళ్లు. **Coral.**

రత్నం మణి (ర్ద్వయో రశ్మజాతౌ ముక్తాదికేఽపి చ),

రత్నమ్||న|| - మణిః || పు||-ఈ౨ను, అశ్మజాతౌ=శిలాజాతులయిన మరకతాదులకును, ముక్తాదికేఽపి చ=ముత్యమునకు పగడమునకును సామాన్యముగా పేళ్లు. **Gem.**

స్వర్ణం సువర్ణం కనకం హిరణ్యం హేమ హాటకమ్. తపనీయం శాతకుమ్భం గాఙ్గేయం భర్మ కర్బురమ్, చామీకరం జాతరూపం మహారజత కాఞ్చనే. రుక్మం కార్తస్వరం జామ్బూనద మష్టాపదోఽ (స్త్రియామ్),

స్వర్ణమ్-సువర్ణమ్-కనకమ్- హిరణ్యమ్-హేమ||న|| - హాటకమ్-తపనీయమ్ - శాతకుమ్భమ్-గాఙ్గేయమ్-భర్మ||న||-కర్బురమ్- చామీకరమ్-జాతరూపమ్ - మహారజతమ్-కాఞ్చనమ్-రుక్మమ్-కార్తస్వరమ్-జామ్బూనదమ్||న||- అష్టాపదః ||పు|| ౧౯ - బంగారుపేళ్లు. **Gold.**

(అలఙ్కార సువర్ణం య)చ్ఛృఙ్గీకనక (మిత్యదః). ౬౭౨

శృఙ్గీకనకమ్ ||న|| ౧-ఇతిఅదః = ఈశబ్దము, అలఙ్కారసువర్ణమ్=సొమ్ముగాఁ జేసినబంగారముపేరు. శృంగియని ప్రత్యేకనామము.

దుర్వర్ణం రజతం రూప్యం ఖర్జూరం శ్వేత (మిత్యపి),

దుర్వర్ణమ్-రజతమ్-రూప్యమ్- ఖర్జూరమ్ - శ్వేతమ్||న||౫ - వెండిపేళ్లు. **Silver.**

రీతిః (స్త్రియాం) మారకూటో (నస్త్రియామ్)

రీతిః||స్త్రీ||-ఆరకూటః||పు||౨-ఇత్తడిపేళ్లు. **Brass.**

(మథ) తామ్రకమ్ శుల్బం మ్లేచ్ఛముఖం ద్వ్యష్టవరిష్ఠోదుమ్బరాణి చ,

తామ్రకమ్ - శుల్బమ్ - మ్లేచ్ఛముఖమ్-ద్వ్యష్టమ్-వరిష్ఠమ్ - ఉదుమ్బరమ్[ప] ఔదుమ్బరమ్ ||న||౬-రాగిపేళ్లు. **Copper.**

లోహో౽ (స్త్రీ) శ
స్త్రకం తీక్ష్ణం పిణ్డం కా
లాయసాయసీ. ౬౭౪
అశ్మసారో౽
థ మణ్డూరం సింహాణ
(మపి తన్మలే),
(సర్వం చ తైజసం
లోహం
(వికార (స్త్వయసః)
కుశీ ౬౭౫
క్షారః కాచో౽
థ చపలో రసస్సూత
శ్చ పారదే,
గవలం (మాహిషం
శృఙ్గే)
మభ్రకం గిరిజామలే. ౬౭౬
స్రోతో౽ఞ్జనం తు సౌ
వీరం కాపోతాఞ్జనయా
మునే,
తుత్థాఞ్జనం శిఖిగ్రీ
వం వితున్నక మయూ
రకే. ౬౭౭. కర్పరీదార్వి
కా క్వాథోద్భవం తు
త్థం రసాఞ్జనమ్. రస
గర్భం తార్క్ష్యశైలం

లోహః॥పు॥-శస్త్రకమ్ - తీక్ష్ణమ్-పిణ్డమ్-కాలాయసమ్ - అయః॥న॥ - అశ్మసారః ॥పు॥ ౭-ఇనుము పేళ్లు. Iron.

మణ్డూరమ్ - సింహాణమ్ - [పా] శిఙ్ఘాణమ్ ॥న॥ ౨-ఆయినుపచిట్టెము పేళ్లు. Rust.

తైజసమ్=తేజోయుక్తములయిన, సర్వమ్ = సువర్ణరజతతామ్రరీతికాంస్యత్రపుసీసధీవరముల నునెనిమిదియు, లోహమ్॥న॥-లోహములు.

కుశీ॥స్త్రీ॥౧-అయసఃవికారః=ఇనుమునఁజేసిన వానికి నన్నిటికిని పేరు. కట్టుకే పేరనికొందఱు.

క్షారః-కాచః ॥పు॥ ౨-గాజు పేరు

చపలః-రసః-సూతః - పారదః [ప] పారతః ॥పు॥౪-పాదరసము పేళ్లు. Quick-silver.

గవలమ్॥న॥౧-మాహిషమ్=ఎనుముసంబంధమయిన, శృఙ్గమ్=కొమ్ము పేరు.

అభ్రకమ్-గిరిజమ్- అమలమ్॥న॥ ౩-అభ్రకము పేళ్లు."గిరిజామలమ్"అనియొక పేరనికొందఱు.

స్రోతోఞ్జనమ్-సౌవీరమ్- కాపోతాఞ్జనమ్-యామునమ్॥న॥౪-సౌవీరాంజనము పేళ్లు. Antimony.

తుత్థాఞ్జనమ్-శిఖిగ్రీవమ్-వితున్నకమ్- మయూరకమ్-కర్పరీ ॥స్త్రీ॥౫-తుత్థాంజనము పేళ్లు, మైలుతుత్తము. దార్వికా॥స్త్రీ॥ క్వాథోద్భవమ్-తుత్థమ్-రసాఞ్జనమ్-రసగర్భమ్ - తార్క్ష్యశైలమ్॥న॥౬-రసాఞ్జనము పేళ్లు. ఇచటతుత్థాంజనము మొదలుర మైలుతుత్తమునకును, కర్పరీదార్వికాశబ్దములు ౨వంటవలనఁబుట్టిన మైలుతుత్తమునకును, రసాఞ్జనము మొదలు ౩నురసాంజనము పేళ్లనికొందఱు

గన్ధాశ్మని తు గన్ధకః.
౬౭౮. సౌగన్ధిక శ్చ
చక్షుష్యా కులాల్యౌ
తు కుళుత్థికా,
రీతిపుష్పం పుష్పకే
తుః పౌష్పకం కుసు
మాఞ్జనమ్. ౬౭౯
పిఞ్జరమ్ పీతనం తాల
మాలం చ హరితాలకే,
గైరేయ మర్థ్యం గిరి
జ మశ్మజం చ శిలాజతు
బోల గన్ధరస ప్రాణ పి
ణ్డ గోపరసా (స్సమాః),
డిణ్డీరో౽బ్ధికఫః ఫేనః
సిన్దూరం నాగసమ్భవం.
నాగసీసక యోగేష్ట
వప్రాణి
త్రపు పిచ్చటమ్, రఙ్గ
వఙ్గే౽
ప్యథ పిచు స్తూలో౽
థ కమలోత్తరమ్.
(స్యా) త్కుసుమ్భం వ
హ్నిశిఖం మహారజన
(మిత్యపి),
మేషకమ్బళ ఊర్ణాయు
శ్శశోర్ణం (శశలోమ
ని). ౬౮౦

గన్ధాశ్మ॥న॥ - గన్ధకః (పా) గన్ధికః- సౌగన్ధికః ॥పు॥ ౩-గంధకము పేళ్లు. Sulphur.

చక్షుష్యా-కులాలీ - కుళుత్థికా॥స్త్రీ॥ ౩ - కుళుత్థాంజనము పేళ్లు.

రీతిపుష్పమ్॥న॥- పుష్పకేతుః ॥పు॥ - పౌష్పకమ్-(పా)పుష్పకమ్-కుసుమాఞ్జనమ్ ॥న॥ ౩-కుసుమాంజనము పేళ్లు.

పిఞ్జరమ్-పీతనమ్- తాలమ్-ఆలమ్- హరితాలకమ్॥న॥౫-హరిదళము పేళ్లు.

గైరేయమ్-అర్థ్యమ్ - గిరిజమ్ - అశ్మజమ్-శిలాజతు ॥న॥౫-సిలాజిత్తు పేళ్లు. Red-chalk.

బోలః - గన్ధరసః - ప్రాణః - పిణ్డః - గోపః (పా) గోసః - రసః (పా) శశః ॥పు॥౬- బోళము పేళ్లు. గోపరసమని యొక పేరుగా కొందఱు.

డిణ్డీరః (పా) భిణ్డీరః-అబ్ధికఫః-ఫేన.॥పు॥౩-సముద్రపునురుగు పేళ్లు. [ము పేళ్లు.

సిన్దూరమ్ - నాగసమ్భవమ్॥న॥౨ - సిందూర

నాగమ్-సీసకమ్ - యోగేష్టమ్-వప్రమ్॥న॥౪-సీసము పేళ్లు. Lead.

త్రపు-పిచ్చటమ్-రఙ్గమ్-వఙ్గమ్ ॥న॥౪-తగరము పేళ్లు. Tin. [ది పేళ్లు.

పిచుః-తూలః(పా)పిచుతూలః॥పు॥౨ - దూ

కమలోత్తరమ్-కుసుమ్భమ్ - వహ్నిశిఖమ్-మహారజనమ్॥న॥౪-కుసుమపువ్వు పేళ్లు.

[ద్రుకలచేత నేసినకంబళిపేళ్లు.

మేషకమ్బళః - ఊర్ణాయుః॥పు॥౨ గొఱ్ఱెవెం

శశోర్ణమ్॥న॥౧-శశలోమని = కుందేటివెంద్రుకపేరు. Rabbit's hair.

మధుక్షౌద్రం మాక్షికాది

మధు - క్షౌద్రమ్॥న॥ -ఈ౨ను, మాక్షికాది=మాక్షిక, భ్రామర, పౌత్తికములను 3 - తేనెలకును పేళ్లు. మధుశబ్దము క్షౌద్రాదులకు నాల్గింటికిని పేరని కొందఱు Honey. [పేళ్లు.

మధూచ్ఛిష్టంతు సిక్థకం,

మధూచ్ఛిష్టమ్ సిక్థకమ్॥న॥౨ - మైనము

మనశ్శిలా మనోగుప్తా మనోహ్వా నాగజిహ్వికా. ౬౮౪. నైపాలీ కునటీ గోళా

మనశ్శిలా-మనోగుప్తా - మనోహ్వా-నాగజిహ్వికా॥స్త్రీ॥౪-మణిశిలపేళ్లు. నైపాలీ-కునటీ-గోళా॥స్త్రీ॥నేపాళదేశమునందుఁ బుట్టినమణిశిలపేళ్లు మనశ్శిలాదులు 2 మణిశిలపేళ్లనికొందఱు.

యవక్షారో యవాగ్రజః, పాక్యో౽థ

యవక్షారః-యవాగ్రజః - పాక్యః॥పు॥3 - యవక్షారముపేళ్లు. Saltpetre.

సర్జికాక్షారః కాపోత స్సుఖవర్చకః, సౌవర్చలం (స్యా) ద్రుచకం

సర్జికాక్షారః-కాపోతః - సుఖవర్చకః॥పు॥-సౌవర్చలమ్ రుచకమ్॥న॥౫-సజ్జాకారముపేళ్లు.

త్వక్ క్షీరా వంశరోచనా,

త్వక్ క్షీరా(పా)త్వక్ క్షీరీ॥స్త్రీ॥ - త్వక్ క్షీరమ్॥న॥-వంశరోచనా॥స్త్రీ॥౨-తవక్షీరిపేళ్లు. [లపేళ్లు.

శిగ్రుజం శ్వేతమరిచం మోరటం (మూలమైక్షవమ్. ౬౮౬

శిగ్రుజమ్-శ్వేతమరిచమ్॥న॥౨ - మునగవిత్తు మోరటమ్॥న॥౧-చెఱకువేళ్లపేరు.

గ్రన్థికం పిప్పలీమూలం చటికాశిర(ఇత్యపి),

గ్రన్థికమ్ - పిప్పలీమూలమ్ - చటికాశిరః ॥స్-న॥-[ప] చటికా ॥స్త్రీ॥-శిరః (పా) సిరః ॥పు॥ 3-పిప్పలీమూలముపేళ్లు.

గోలోమీ భూతకేశో (నా)

గోలోమీ॥స్త్రీ॥భూతకేశః॥పు॥౨ - జటామాంసిపేళ్లు.భూతకేశమనుతృణముపేళ్లనికొందఱు.

పత్త్రాఙ్గం రక్తచన్దనమ్. ౬౮౭

పత్త్రాఙ్గమ్ - రక్తచన్దనమ్ ॥న॥౨-ఎఱ్ఱనిచందనముపేళ్లు. Red-wood.

త్రికటు త్ర్యూషణం వ్యోషం

త్రికటు-త్ర్యూషణమ్ (పా) త్ర్యుషణమ్ - వ్యోషమ్॥న॥3-సొంటి పిప్పలి మిరియాల కూటమిపేళ్లు.

త్రిఫలా (తు ఫలత్రికమ్),

త్రిఫలా ॥స్త్రీ॥ ౧-ఫలత్రికమ్ = కరకతాడి ఉసిరికలయొక్క మూఁటికూటమి పేరు.

ఇతి వైశ్యవర్గః.

వైశ్యులతోఁజేరిన పదసమూహాముముగిసెను.

శూద్రా శ్చావరవర్ణాశ్చ వృషలాశ్చ జఘన్యజాః. ౬౮౮

శూద్రః-అవరవర్ణః-వృషలః - జఘన్యః॥పు॥౪-శూద్రులపేళ్లు.

(ఆచణ్డాలాత్తు సంకీర్ణా అమ్బష్ఠకరణాదయః),

ఇది మొదలు చండాలశబ్దపర్యంతము ముందు చెప్పఁగల అంబష్ఠకరణాదిజాతులు సంకరజాతు లనంబడుదురు.

(శూద్రావిశో స్తు) కరణో

కరణః॥పు॥౧-శూద్రావిశోః = శూద్రస్త్రీకిని వైశ్యునికిని పుట్టినవాని పేరు.

౽మ్బష్ఠో (వైశ్యాద్విజన్మనోః). ౬౮౯

అమ్బష్ఠః॥పు॥౧-వైశ్యాద్విజన్మనోః = వైశ్యస్త్రీకిని బ్రాహ్మణునికిని పుట్టినవానిపేరు.

(శూద్రాక్షత్త్రియయోః) రుగ్రో

ఉగ్రః ॥పు॥ ౧ - శూద్రాక్షత్త్రియయోః= శూద్రస్త్రీకిని క్షత్త్రియునికిని పుట్టినవాని పేరు.

మాగధః (క్షత్త్రియావిశోః),

మాగధః॥పు॥౧-క్షత్త్రియావిశోః=క్షత్త్రియస్త్రీకిని వైశ్యునికిని పుట్టినవానిపేరు.

మాహిష్యో (౽ర్యాక్షత్త్రియయోః)

మాహిష్యః ॥పు॥౧-అర్యాక్షత్త్రియయోః= వైశ్యస్త్రీకిని క్షత్త్రియునికిని పుట్టినవానిపేరు.

క్షత్తా (౽ర్యాశూద్రయో స్సుతః). ౬౯౦

క్షత్తా॥ఋ-పు॥ ౧ - అర్యాశూద్రయోః = క్షత్త్రియస్త్రీకిని శూద్రునికిని పుట్టినవానిపేరు. ఇచట అర్యాశబ్దము క్షత్త్రియస్త్రీవాచకము.

(బ్రాహ్మణ్యాం క్షత్త్రియాత్) సూత

సూతః ॥పు॥ ౧-బ్రాహ్మణ్యామ్ = బ్రాహ్మణస్త్రీయందు, క్షత్త్రియాత్ = క్షత్త్రియునివలనఁ బుట్టినవానిపేరు. Charioteer.

(స్తస్యాం) వైదేహకో (విశః),

వైదేహకః॥పు॥౧-తస్యామ్ = ఆబ్రాహ్మణస్త్రీయందు, విశః=వైశ్యునివలనఁబుట్టినవానిపేరు. వైశ్యస్త్రీకిని శూద్రునికిని పుట్టినవాని పేరని కొందఱు.

రథ కార (స్తు మాహి
ష్యాత్కరణ్యాం యస్య
సమ్భవః). ౬౯౧

(స్యా)చ్చణ్డాల (స్తు జ
నితో బ్రాహ్మణ్యాం వృ
షలేన యః).

కారు శ్శిల్పీ

(సం హ తై స్తై ద్వ
యో,) శ్శ్రేణి (స్సజాతి
భిః). ౬౯౨

కులిక (స్స్యా) త్కుల
శ్రేష్ఠీ

మాలాకార స్తు మా
లికః,

కుమ్భకారః కులాల
(స్స్యా)

త్పలగణ్డ స్తు లేపకః.

తన్తువాయః కువిన్ద
(స్స్యా) త్తున్నవాయ
స్తు సౌచికః,

రఙ్గాజీవ శ్చిత్రకరః

శస్త్రమార్జో ఽసిధా
వకః. ౬౯౪

పాదూకృ చ్చర్మకార
స్స్యా

ద్వ్యోకారో లోహ
కారకః,

రథకారః॥పు॥౧-కరణ్యామ్=కరణస్త్రీయందు, మాహిష్యాత్ =మాహిష్యపురుషునివలన, యస్య=ఎవనికి, సమ్భవః=పుట్టుకకలదో వాని పేరు.

చణ్డాలః॥పు॥౧-యః = ఎవఁడు,బ్రాహ్మణ్యామ్=బ్రాహ్మణస్త్రీయందు, వృషలేన=శూద్రుని చేత, జనితః=పుట్టింపఁబడెనో వాని పేరు.

కారుః-శిల్పీ॥న్-పు॥౨-కంసాలవానికిని, సాలెవానికిని, మంగలవానికిని, చాకలవానికిని, ముచ్చివానికిని పేళ్లు. Artisan.

శ్రేణిః॥స్త్రీ॥౧-సజాతిభిః = సజాతీయులయిన, సంహతైః=కూడియున్న, తైః=ఆశిల్పులచేనైన సమూహము పేరు.

కులికః [పా] కులకః - కులశ్రేష్ఠీ॥న్-పు॥౨-శిల్పికులములోఁ బ్రధానమైనవాని పేళ్లు.

మాలాకారః-మాలికః ॥పు॥౨-పువ్వులుగట్టి యమ్మువాని పేళ్లు. Florist.

కుమ్భకారః - కులాలః ॥పు॥ ౨-కుమ్మరవాని పేళ్లు. Potter. [వాని పేళ్లు.

పలగణ్డః-లేపకః ॥పు॥ ౨-సున్నపుగార చేయు

తన్తువాయః-కువిన్దః॥పు॥౨-సాలెవాని పేళ్లు.

తున్నవాయః - సౌచికః॥పు॥ ౨-చిప్పెవాని పేళ్లు, కుట్రపువాఁడు Tailor. [వాని పేళ్లు.

రఙ్గాజీవః చిత్రకరః॥పు॥ ౨-చిత్తరువువ్రాయు

శస్త్రమార్జః - అసిధావకః ॥పు॥ ౨-ఆయుధములు చికిలిచేయువాని పేళ్లు. Armourer.

పాదూకృత్ (పా) పాదుకృత్ -చర్మకారః॥పు॥ ౨-గొడగరవాని పేళ్లుపాదరక్షలుగుట్టువాఁడు.

వ్యోకారః-లోహకారకః॥పు॥౨-కరమలవాని పేళ్లు.గనిలోనినుము దెచ్చిశుద్ధలోహము సేయు

నాడిన్ధమ స్స్వర్ణకారః
కలాదో రుక్మకారకే.

(స్స్యా) చ్ఛాఙ్ఖికః కా
మ్బవికః

శౌల్బిక స్తామ్రకుట్ట
కః,

తక్షా తు వర్ధకి స్త్వష్టా
రథకారశ్చ కాష్ఠతట్.

(గ్రామాధీనో) గ్రామ
తక్షః

కౌటతక్షో (ఽనధీన
కః),

క్షురీ ముణ్డీ దివాకీర్తిః
నాపి తాన్తావసాయినః.
౬౯౭

నిర్ణేజక (స్స్యా) ద్రజక

శౌణ్డికో మణ్డహారకః,

జాబాల (స్స్యా) దజా
జీవీ

దేవాజీవ స్తు దేవలః.
౬౯౮

(స్స్యా)న్మాయా శామ్బరీ

మాయాకార స్తు ప్రా
తిహారకః,

శైలాలిన స్తు శైలూ
షా జాయాజీవాః కృ
శాశ్వినః. ౬౯౯. భార
తా ఇత్యపి నటా

కోసలాది దేశప్రసిద్ధలోహకారజాతి పేళ్లనియు.

నాడిన్ధమః-స్వర్ణకారః-కలాదః - రుక్మకారకః ॥పు॥౪-అగసాలవాని పేళ్లు. Gold-smith.

శాఙ్ఖికః - కామ్బవికః ॥పు॥ ౨-శంఖముచేత కడియాలు మొదలైనవి చేసి యమ్మువాని పేళ్లు.

శౌల్బికః - తామ్రకుట్టకః ॥పు॥ ౨-రాగిపని చేయువాని పేళ్లు. Copper-smith.

తక్షా ॥న్॥ వర్ధకిః-త్వష్టా॥ఋ॥-రథకారః-కాష్ఠతట్ ॥ష్-పు॥౫-వడ్లవాని పేళ్లు. Carpenter.

గ్రామతక్షః॥పు॥౧-గ్రామాధీనః = గ్రామమునకు నధీనుఁడయిన కాణాచివడ్లవాని పేరు.

కౌటతక్షః॥పు॥ ౧-అనధీనకః=ఒకరికినధీనుఁడు గాక కూలికి పని చేయువడ్లవాని పేరు.

క్షురీ॥న్॥ముణ్డీ॥న్॥ - దివాకీర్తిః - నాపితః-అన్తావసాయీ॥న్-పు॥౫ మంగలవాని పేళ్లు.

నిర్ణేజకః-రజకః॥పు॥౨-చాఁకలవాని పేళ్లు.

శౌణ్డికః-మణ్డహారకః॥పు॥౨-కల్లమ్మువాని పేళ్లు.

జాబాలః-అజాజీవీ॥న్॥ [పా] అజాజీవః॥పు॥ ౨ మేఁకలను గాచువాని పేళ్లు. Goat-herd.

దేవాజీవః[పా]దేవాజీవీ॥న్॥-దేవలః॥పు॥౨-కూలికి దేవరను బూజించువాని పేళ్లు.

మాయా-శామ్బరీ॥స్త్రీ॥౨-ఇంద్రజాలము మొదలయినమాయ పేళ్లు. Jugglery.

మాయాకారః-ప్రాతిహారకః[పా]ప్రతిహారకః [ప ప్రతిహారికః॥పు॥౨-మాయ చేయువాని పేళ్లు

శైలాలీ ॥న్॥-శైలూషః - జాయాజీవః-కృశాశ్వీ॥న్॥-భారతః - నటః॥పు॥౬ - నట్టువవాని పేళ్లు. Dancer.

శ్చారణా స్తుకుశీలవాః,	చారణః-కుశీలవః॥పు॥ ౨-దిక్కులయందుసంచరించుబట్టువారికిఁగానీనట్టువారికిఁగానీ పేళ్లు.
మార్దఙ్గికా మౌరజికాః	మార్దఙ్గికః - మౌరజికః॥పు॥౨-మద్దెలగొట్టువాని పేళ్లు. **Drummer.**
పాణివాదా స్తు పాణిఘాః. ౨౦౦	పాణివాదః-పాణిఘః॥పు॥౨-చేతులతాళము గొట్టువారి పేళ్లు.
వేణుధ్మాః (స్సు) స్యు ర్వైణవికా	వేణుధ్మాః॥ఆ॥-వైణవికః ॥పు॥ ౨-పిల్లనగ్రోవి నూఁదువారి పేళ్లు. **Flute-player.**
వీణావాదా స్తు వైణికాః,	వీణావాదః-వైణికః ॥పు॥ ౨-వీణవాయించువారి పేళ్లు. [వాని పేళ్లు.
జీవాన్తక శ్శాకునికో (ద్వౌ) వాగురిక జాలికౌ. ౨౦౧	జీవాన్తకః-శాకునికః॥పు॥౨-పక్షులవేఁటాడు వాగురికః - జాలికః (పా) జాలకః ॥పు॥౨-వేఁటకాని పేళ్లు. **Hunter.**
వైతంసికః కౌటికశ్చ మాంసిక (శ్చ సమం త్రయమ్),	వైతంసికః - కౌటికః - మాంసికః ॥పు॥ ౩-మాంసము విక్రయించువాని పేళ్లు.
భృతకో భృతిభు క్కర్మకరో వైతనిక (శ్చసః)	భృతకః - భృతిభుక్ ॥జ్॥-కర్మకరః-వైతనికః ॥పు॥౪-కూలివాని పేళ్లు. **Hireling.**
వార్తావహో వైవధికో	వార్తావహః-వైవధికః॥పు॥౨-కావడిమోయు వాని పేళ్లు.
భారవాహ స్తుభారికః,	భారవాహః-భారికః॥పు॥ ౨-మోపుమోయు వాని పేళ్లు.
వివర్ణః పామరో నీచః ప్రాకృతశ్చ పృథగ్జనః. నిహీనో ఽపశదో జాల్మః క్షుల్లక శ్చేతర (శ్చసః),	వివర్ణః-పామరః-నీచః - ప్రాకృతః-పృథగ్జనః-నిహీనః - అపశదః (పా) అపసదః - జాల్మః - క్షుల్లకః [ప] ఖుల్లకః - ఇతరః ॥పు॥ ౧౦-అల్పుని పేళ్లు.
భృత్యే దాసేర దాసేయ దాస గోప్యక చేటకాః. ౨౦౪. నియోజ్య కింకర ప్రేష్య భుజిష్య పరిచారకాః,	భృత్యః - దాసేరః - దాసేయః - దాసః - గోప్యకః - చేటకః - నియోజ్యః - కింకరః - ప్రేష్యః-భుజిష్యః - పరిచారకః ॥పు॥ ౧౧-బంటు పేళ్లు, చాకిరివాఁడు. **Servant.**

పరాచిత పరిస్కన్ద పరజాత పరైధితాః. ౨౦౫	పరాచితః - పరిస్కన్దః-పరజాతః - పరైధితః ॥పు॥౪-పెంపుడుబంటు పేళ్లు.
మన్ద స్తున్ద పరిమృజ ఆలస్య శ్శీతకో ఽలసో ఽనుష్ణః,	మన్దః - తున్దపరిమృజః - ఆలస్యః - శీతకః - అలసః-అనుష్ణః॥పు॥౬-అలసుని పేళ్లు. **Lazy drone.**
దక్షేతు చతుర పేశల పటవ స్సూత్థాన ఉష్ణశ్చ. ౨౦౬	దక్షః - చతురః-పేశలః - పటుః-సూత్థానః-ఉష్ణః ॥పు॥౬ - నేర్పరి పేళ్లు.
చణ్డాల ప్లవ మాతఙ్గ దివాకీర్తి జనంగమాః, నిషాద శ్వపచా వన్తేవాసి చాణ్డాల పుల్కసాః. ౨౦౭	చణ్డాలః - ప్లవః - మాతఙ్గః - దివాకీర్తిః - జనంగమః - నిషాదః - శ్వపచః - అన్తేవాసీ ॥న్॥-చాణ్డాలః-పుల్కసః॥పు॥ ౧౦ - మాలవాని పేళ్లు.
(భేదాః) కిరాత శబర పులిన్దా (మ్లేచ్ఛజాతయః),	కిరాతః॥పు॥ ౧-నెమిలిపింఛము మొదలైనవి కట్టుకొను వాండ్ర పేరు. శబరః॥పు॥౧ ఆకులుగట్టుకొనువాండ్ర పేరు. పులిన్దః॥పు॥౧-తమభాషయేకాని యొకరిభాష నెఱుఁగనివాండ్ర పేరు. ఈ 3ను, భేదాః=చండాలభేదములైన, మ్లేచ్ఛజాతయః=మ్లేచ్ఛజాతులు. **Barbarians.**
వ్యాధో మృగవధాజీవో మృగయు ర్లుబ్ధక శ్చ సః. ౨౦౮	వ్యాధః - మృగవధాజీవః - మృగయుః - లుబ్ధకః॥పు॥౪-బోయవాని పేళ్లు. **Hunter.**
కౌలేయక స్సారమేయః కుక్కురో మృగదంశకః, శునకో భషక శ్శ్వా (స్యా)	కౌలేయకః - సారమేయః - కుక్కురః - మృగదంశకః - శునకః - భషకః - శ్వా ॥న్-పు॥ ౭-కుక్క పేళ్లు. **Dog.**
దలర్క (స్తు సయోగితః). ౨౦౯	అలర్కః ॥పు॥ ౧ - సయోగితః = ఔషధప్రయోగమువలన వెఱ్ఱిపట్టినకుక్క పేరు.

(శ్వా) విశ్వకద్రు (ర్మృగయాకుశల)

విశ్వకద్రుః ॥పు॥౧-మృగయాకుశలః = వేఁటయందు నేర్పుగల, శ్వా=కుక్క పేరు. Hound.

స్సరమా శునీ,

సరమా-శునీ॥స్త్రీ॥౨-ఆఁడుకుక్క పేళ్లు.

విట్చర (స్సూకరో గ్రామ్యో)

విట్చరః॥పు॥౧ - గ్రామ్యః సూకరః = ఊరఁబంది పేరు. Hog.

బర్కర (స్తరుణః పశుః). ౨౧౦

బర్కరః॥పు॥౧-తరుణః = ప్రాయపువయస్సుగల, పశుః=పశుమాత్రమునకు పేరు.

ఆచ్ఛోదనం మృగవ్యం (స్యా) దాఖేటో మృగయా (స్త్రియామ్),

ఆచ్ఛోదనమ్ - మృగవ్యమ్ ॥న॥ - ఆఖేటః ॥పు॥-మృగయా॥స్త్రీ॥౪- వేఁటపేళ్లు. Chase.

(దక్షిణారు ర్లుబ్ధయోగా) ద్దక్షిణేర్మా (కురఙ్గకః). ౨౧౧

దక్షిణేర్మా॥న్-పు॥౧-లుబ్ధయోగాత్ = వేఁటకాని బాణముతగులుటవలన, దక్షిణారుః=కుడిదిక్కునగాయముకల, కురఙ్గకః=మృగము పేరు.

చోరైకాగారిక స్తేన దస్యు తస్కర మోషకాః, ప్రతిరోధి పరాస్కన్ది పాటచ్చర మలిమ్లుచాః. ౨౧౨

చోరః (పా) చౌరః - ఐకాగారికః- స్తేనః- దస్యుః-తస్కరః - మోషకః - ప్రతిరోధీ ॥న్॥- పరాస్కన్దీ॥న్॥ - పాటచ్చరః - మలిమ్లుచః ॥పు॥ ౧౦-దొంగలపేళ్లు. Robber.

చౌరికా స్తైన్య చౌర్యే చ స్తేయం

చౌరికా ॥స్త్రీ॥-స్తైన్యమ్ చౌర్యమ్- స్తేయమ్ ॥న॥౪-దొంగతనముపేళ్లు. Theft.

లోప్త్రం (తుతద్ధనమ్),

లోప్త్రమ్ ॥న॥౧-తద్ధనమ్ = దొంగిలించినసొమ్ముపేరు.

వితంస (స్తూపకరణం బన్ధనే మృగపక్షిణామ్). ౨౧౩

వితంసః(పా) వీతంసః॥పు॥ ౧-మృగపక్షిణామ్= మృగములను పక్షులను, బన్ధనే=పట్టుటయందు, ఉపకరణమ్ = సాధనమైనయురులు మొదలైనదాని పేరు. Net; Chain.

ఉన్మాథః కూటయన్త్రం (స్యా)

ఉన్మాథః॥పు॥ - కూటయన్త్రమ్ ॥న॥౨-బోనుపేళ్లు. గాలమనికొందఱు Snare.

ద్వాగురా మృగబన్ధనీ,

వాగురా-మృగబన్ధనీ ॥స్త్రీ॥ ౨-మృగములనుబట్టు వలపేళ్లు.

శుల్బం వటారకః

శుల్బమ్(పా)శుమ్బమ్ ॥న॥ -వటారకః ॥పు॥-

స్త్రీతు రజ్జు స్త్రిషు వటీ గుణః. ౨౧౪

రజ్జుః॥స్త్రీ॥-వటీ॥త్రి॥ - గుణః ॥పు॥ ౫ - త్రాడుపేళ్లు. Rope.

ఉద్ఘాటనం ఘటీయన్త్రం (సలిలోద్వాహనం ప్రహేః),

ఉద్ఘాటనమ్ - ఘటీయన్త్రమ్॥న॥ - ఈ౨ను, ప్రహేః = నూతివలన, సలిలోద్వాహనమ్= నీళ్లెత్తు రాట్నముపేళ్లు.

(పుంసి) వేమా వాయదణ్డ

వేమా॥న్ - పు॥ [వ] ॥న॥-వాయదణ్డః॥పు॥ ౨-కోకలునేయు తాఁకుపలకపేళ్లు Loom.

స్సూత్రాణి(నరి)తన్తవః.

సూత్రమ్॥న॥-తన్తుః॥పు॥౨నూలిపేళ్లు. Thread.

వాణి ర్వ్యూతిః (స్త్రియాం తుల్యే)

వాణిః-వ్యూతిః॥స్త్రీ॥౨-నేయుటపేళ్లు. Weaving.

పుస్తం (లేప్యాదికర్మణి),

పుస్తమ్॥న॥ ౧-లేప్యాదికర్మణి = లెప్పపుపని మొదలయినదాని పేరు. సాలెవాఁడు పడుగు చేయుపని పేరని కొందఱు. Modelling.

పాఞ్చాలికా పుత్త్రికా (స్యా ద్వస్త్ర దన్తాదిభిః కృతా). ౨౧౫

పాఞ్చాలికా-పుత్త్రికా ॥స్త్రీ॥ ౨ - వస్త్రదన్తాదిభిః=వస్త్రదన్తకాష్ఠాదులచేత, కృతా=చేయఁబడిన బొమ్మపేళ్లు. Puppet.

పిటకః పేటకః

పిటకః పేటకః॥పు॥౨- పెట్టెపేళ్లు.

పేటా మఞ్జూషా౽

పేటా (పా) పేడా-మఞ్జూషా ॥స్త్రీ॥ ౨-మందసముపేళ్లు. ఈరను,పర్యాయములనికొందఱు.

థ విహఙ్గికా, భారయష్టి

విహఙ్గికా (పా) విహఙ్గమా - భారయష్టిః ॥స్త్రీ॥౨- కావడిబద్దపేళ్లు.

(స్తదాలమ్బి) శిక్యం కాచో౽

శిక్యమ్ ॥న॥ - కాచః॥పు॥ ౨ - తదాలమ్బి= ఆకావడిబద్దయందు వ్రేలు ఉట్టిపేళ్లు.

థ పాదుకా. ౨౧౬ పాదూ రుపానత్ (స్త్రీ)

పాదుకా-పాదూః - ఉపానత్ ॥హ-స్త్రీ॥ ౩- చెప్పులపేళ్లు. Shoe.

(సైవా) నుపదీనా౽ (పదాయతా),

అనుపదీనా ॥స్త్రీ॥ ౧-అపదాయతా = కాలికి కొద్దిదైన, సైవ=ఆచెప్పుపేరు. Boot.

నద్ధ్రీ వర్ధ్రీ వరత్రా (స్యా దశ్వాదే స్తాడ

నద్ధ్రీ - వర్ధ్రీ - వరత్రా॥స్త్రీ॥ ౩-వారుపేళ్లు.

కశా॥స్త్రీ॥౧-అశ్వాదేః=గుఱ్ఱము మొదలయిన

నీ) కశా. ౨౧౮

వానిని, తాడనీ=కొట్టుచబుకు పేరు. Whip.

చాణ్డాలికా తు కణ్డోలవీణా చణ్డాలవల్లకీ,

చాణ్డాలికా-కణ్డోలవీణా (ప) కటోలవీణా-చణ్డాలవల్లకీ॥సీ॥ ౩-మాలవానివీణె పేళ్లు.

నారాచీ (స్యా) దేషణికా

నారాచీ-ఏషణికా॥సీ॥౨-త్రాసు పేళ్లు. Scales, Balance. [సానయు.

శాణస్తు నికషః కషః

శాణః-నికషః - కషః॥పు॥ ౩-ఒరగల్లుపేళ్లు,

వ్రశ్చనః పత్త్ర పరశు

వ్రశ్చనః - పత్త్రపరశుః॥పు॥౨-చీర్ణము పేళ్లు, అగసాలవాని కోఅముట్టు. [కణికపేళ్లు.

రీషికా తూలికా (సమే),

ఈషికా-తూలికా॥సీ॥ ౨-చిత్తరువువ్రాయు

తైజసావర్తనీ మూషా

తైజసావర్తనీ - మూషా ॥సీ॥ ౨-బంగారు మొదలయినవి కరఁగుమూసపేళ్లు. Crucible.

భస్త్రాచర్మప్రసేవికా.

భస్త్రా-చర్మప్రసేవికా॥సీ॥౨-కొలిమితిత్తి పేళ్లు.

ఆస్ఫోటనీ వైధనికా

ఆస్ఫోటనీ (పా) లాస్ఫోటనీ - వైధనికా॥సీ॥ ౨-రత్నాదులు తొలులువేయు పిడిసాన పేళ్లు.

కృపాణీ కర్తరీ (సమే),

కృపాణీ-కర్తరీ॥సీ॥౨-కత్తెర పేళ్లు. Scissors.

వృక్షాదనో వృక్షభేదీ

వృక్షాదనః - వృక్షభేదీ॥న్-పు॥౨-మ్రాఁకుల నఱుకుగొడ్డలికత్తియులు మొదలయినవాని పేళ్లు.

టఙ్కః పాషాణదారణః. ౨౨౧

టఙ్కః-పాషాణదారణః ॥పు॥౨-ఱాయినఱుకెడు ఉలిపేళ్లు. Chisel.

క్రకచో (౽స్త్రీ) కరపత్త్రం

క్రకచః॥పు॥ - కరపత్త్రమ్॥న॥ ౨-అంపము పేళ్లు. Saw.

స్యా దారా చర్మభేదినీ.

ఆరా - చర్మభేదినీ॥సీ॥ ౨-ఆరె పేళ్లు. ఇచట 'క్రకచః కరపత్త్రం స్యా దారాచర్మప్రభేదికా' అనియుం బాఠము గలదు.

సూర్మి స్థూణా౽యః ప్రతిమా

సూర్మిః (పా) సూర్మీ - స్థూణా - అయః ప్రతిమా॥సీ॥ ౩-ఇనుపప్రతిమ పేళ్లు.

శిల్పం(కర్మకళాదికమ్). ౨౨౨

కళాదికమ్=వాత్స్యాయనుఁడుసెప్పిననృత్తగీతాదిబాహ్యక్రియలు-౬౪ను, ఆలింగనచుంబనాద్యాంతరక్రియలు - ౬౪ను కళలనఁబడును.

అవి మొదలైనకర్మ-అనఁగా స్వర్ణకారాదిక్రియలును, శిల్పమ్ ॥న॥-శిల్ప మనంబడును. Art.

ప్రతిమానం ప్రతిబిమ్బం ప్రతిమా ప్రతియాతనా ప్రతిచ్ఛాయా, ప్రతికృతి రర్చా (పుంసి) ప్రతినిధి

ప్రతిమానమ్- ప్రతిబిమ్బమ్॥న॥- ప్రతిమా - ప్రతియాతనా- ప్రతిచ్ఛాయా- ప్రతికృతిః-అర్చా ॥సీ॥ ప్రతినిధిః ॥పు॥౮-విష్ణువు మొదలయిన వారి మూర్తులకు సమముగా శిలాదులచేతఁ జేసిన ప్రతిమపేళ్లు. Image.

రుపమోపమానం (స్యాత్). ౨౨౩

ఉపమా॥సీ॥-ఉపమానమ్ ॥న॥-౨-సరిపోల్పఁబడు వస్తువుకును సరిపోల్చుటకును పేళ్లు.

(వాచ్యలిఙ్గా) స్సమస్తుల్య స్సదృక్ష స్సదృశ స్సదృక్, సాధారణ స్సమానశ్చ

సమః - తుల్యః - సదృక్షః - సదృశః-సదృక్ ॥శ్॥-సాధారణః - సమానః॥౩ - సమానవస్తువు పేళ్లు. ఇవి విశేష్యములయొక్క లింగముగలవి.

(స్యు రుత్తరపదే త్వమీ). ౨౨౪. నిభ సంకాశ నీకాశ ప్రతీకాశో పమాదయః,

నిభః-సంకాశః-నీకాశః - ప్రతీకాశః ॥పు॥ - ఉపమా॥సీ॥౫-ఆదిశబ్దముచేత కల్పభూత రూప శబ్దములును,అమీ=ఈరయు,ఉత్తరపదేస్యుః= సమాసమునందు తుదిపదములయి సమానవస్తువు పేళ్లవును. ఉదాహరణము—చన్ద్రనిభః, పద్మసంకాశః - మొదలయినవి.

కర్మణ్యా తు విధా భృత్యా భృతయో భర్మ వేతనమ్. భరణ్యం భరణం మూల్యం నిర్వేశః పణ (ఇత్యపి),

కర్మణ్యా-విధా-భృత్యా-భృతిః ॥సీ॥ భర్మ ॥న్॥-వేతనమ్-భరణ్యమ్-భరణమ్-మూల్యమ్ - ॥న॥-నిర్వేశః - పణః ॥పు॥ ౧౧ - కూలిపేళ్లు. Wages.

సురా హాలిప్రియా హాలా పరిస్రు ద్వరుణాత్మజా. గన్ధోత్తమా ప్రసన్నేరా కాదమ్బర్యః పరిస్రుతా, మది

సురా-హాలిప్రియా-హాలా-పరిస్రుత్ ॥త్॥ వరుణాత్మజా - గన్ధోత్తమా - ప్రసన్నా - ఇరా-కాదమ్బరి-పరిస్రుతా - మదిరా ॥సీ॥ - కశ్యమ్-మద్యమ్ ॥న॥ ౧౩-కల్లు పేళ్లు. Liquor.

రాకశ్య మద్యే చాప్యుపదంశ (స్తు భక్షణమ్) ౨౨౭

ఉపదంశః (పా) ఉపదంశః ॥పు॥ ౧-మద్యపానము సేయునపుడు నంజుకొనుమాంసము మొదలయినవాని పేరు. భోజనమునందునంజుకొను ఊరుగాయ మొదలయినదియు.

శుణ్డా పానం మదస్థానం

శుణ్డా॥స్త్రీ॥ పానమ్ - మదస్థానమ్॥న॥ ౩-కల్లు ద్రాగునింటి పేళ్లు.

మధువారా మధుక్రమాః,

మధువారః - మధుక్రమః ॥పు॥ ౨ - పెక్కుమార్లు కల్లు ద్రాగువరుస పేళ్లు.

మధ్వాసవో మాధవకో మధు మార్ద్వీక (మద్వయోః). ౨౨౮

మధ్వాసవః-మాధవకః ॥పు॥-మధు ॥న॥ ౩-ఇప్పపువ్వులకల్లు పేళ్లు. మార్ద్వీకమ్॥న॥౧-ద్రాక్షపండ్లకల్లు పేరు. ఇచట మాధ్వీక మనుపాఠమున నాలుగును ఇప్పపువ్వులకల్లు పేళ్లు.

మైరేయ మాసవ శ్శీధు

శుక్తమ్॥త్రి॥ఇది, అమ్ల=అమ్లవిశేషమునకును, పరుషే=నిష్ఠురమయినదానికిని పేరు. ఆమ్లవిశేషమనఁగా మంటికుండ మొదలయినదానియందు తేనె బెల్లము కలిపి ఈమూఁడునుకూర్చి ధాన్యరాశియందు మూఁడు రాత్రులు పెట్టినపులుసు.

శితీ (ధవళ మేచకౌ) ౨౩౯

శితిః॥త్రి॥ఇది, ధవళ=తెల్లనిదానికి, మేచకౌ=నల్లనిదానికిని పేరు. Black.

(సత్యే సాధౌ విద్యమానే ప్రశస్తేఽభ్యర్హితే చ) సత్,

సత్ ॥త్రి॥ఇది,సత్యే=సత్యమునకును, సాధౌ=సాధువునకును, విద్యమానే=కలిగియున్నదానికిని,ప్రశస్తే=శ్రేష్ఠమయినదానికిని, అభ్యర్హితే=పూజ్యమయినదానికిని పేరు.

పురస్కృతః (పూజితేఽరాత్యభియుక్తేఽగ్రతః కృతే). ౨౪౦

పురస్కృతః॥త్రి॥ఇది,పూజితే=పూజ్యునికిని, అరాతి=శత్రువుచేత, అభియుక్తే=ఆక్రమింపఁబడ్డవానికిని, అగ్రతః = ముందుగా, కృతే = చేయఁబడినదానికిని పేరు.

నివాతౌ (వాశ్రయావాతౌ శస్త్రాభేద్యం చ వర్మ యత్),

నివాతః॥త్రి॥ ఇది, ఆశ్రయ=ఉండుస్థలమునకును, అవాతౌ = గాలిలేనిచోటికిని, శస్త్ర=శస్త్రములచేత, అభేద్యమ్=భేదింపరాని, వర్మ=జోడునకును పేరు.

(జాతోన్నతప్రవృద్ధాస్స్యు)రుచ్ఛ్రితా

ఉచ్ఛ్రితః॥త్రి॥ఇది, జాత = పుట్టినదానికిని, ఉన్నత=పొడవైనవస్తువులకును, ప్రవృద్ధాః = బహుళమయినవానికిని పేరు.

ఉత్థితాస్త్వమీ.
౨౪౧. (వృద్ధిమత్ప్రోద్యతోత్పన్నా)

ఉత్థితః॥త్రి॥ ఇది, వృద్ధిమత్=వృద్ధిఁబొందిన దానికిని, ప్రోద్యత = ఉద్యోగముగలవానికిని, ఉత్పన్నాః=పుట్టినవానికిని పేరు.

ఆదృతౌ (సాదరార్చితౌ),

ఆదృతః॥త్రి॥ఇది, సాదర = ఆదరించువానికిని, అర్చితౌ=పూజింపఁబడినవానికిని పేరు.

ఇతి తాన్తాః.

త యనునక్షరము తుదను గలనానార్థక శబ్దములు ముగిసెను.

అర్థో (ఽభిధేయ రై వస్తు ప్రయోజన నివృత్తిషు). ౨౪౨

అర్థః॥పు॥ఇది, అభిధేయ=శబ్దమునకువాచ్యమయినదానికిని, రై = ధనమునకును, వస్తు=వస్తువునకును, ప్రయోజన = ప్రయోజనమునకును, నివృత్తిషు=నివర్తించుటకును పేరు.

(నిపానాఽగమయో)స్తీర్థ (మృషిజుష్టజలే గురౌ),

తీర్థమ్ ॥న॥ ఇది, నిపాన = నూతియొద్దినీళ్లతొట్టికిని, ఆగమయోః = శాస్త్రమునకును, ఋషిజుష్టజలే=ఋషులచేతసేవింపఁబడిన జలాశయమునకును, గురౌ=గురువునకును, రేవునకును పేరు. "నిదానాగమయోః" అని పాఠాంతరము.

సమర్థ (స్త్రిషు శక్తిష్ఠే

సమర్థః॥త్రి॥ఇది,శక్తిష్ఠే=మిక్కిలిశక్తిగలవాని

సంబద్ధార్థే హితేఽపి చ). ౨౪౩

కిని, సంబద్ధార్థే=అన్వయయోగ్యమైనయర్థము గలదానికిని, హితే=హితమైనదానికిని పేరు.

దశమీస్థౌ (క్షీణరాగ వృద్ధౌ)

దశమీస్థః॥పు॥ఇది, క్షీణరాగ=నష్టవీర్యునికిని, వృద్ధౌ=వృద్ధునికిని పేరు.[ముపలనపం_క్తికిని పేరు

వీథీ (పదవ్యపి),

వీథీ॥స్త్రీ॥ఇది, పదవీ=మార్గమునకును, అపిశబ్ద

(ఆస్థానీ యత్నయో రాస్థా

ఆస్థా॥స్త్రీ॥ ఇది, ఆస్థానీ = ఆస్థానమునకు, యత్నయోః=యత్నమునకును పేరు.

ప్రస్థోఽ (స్త్రీ సానుమానయోః). ౨౪౪

ప్రస్థః॥పు॥ఇది,సాను=కొండనెత్తమునకును, మానయోః=కుంచమునకును పేరు.

ఇతి థాన్తాః.

థ యనునక్షరము తుదను గలనానార్థక శబ్దములు ముగిసెను.

(అభిప్రాయవశౌ) ఛన్దౌ

ఛన్దః॥పు॥ఇది, అభిప్రాయ = అభిప్రాయమునకును, వశౌ=అధీనునికిని పేరు.

అబ్దౌ (జీమూత వత్సరౌ),

అబ్దః॥పు॥ఇది, జీమూత = మేఘమునకును, వత్సరౌ=సంవత్సరమునకును పేరు. [కును పేరు.

అపవాదౌ(తునిన్దాజ్ఞే)

అపవాదః॥పు॥ఇది,నిన్దా=నిందకును, ఆజ్ఞే=ఆజ్ఞ

దాయాదౌ (సుతబాన్ధవౌ). ౨౪౫

దాయాదః॥పు॥ఇది, సుత = కొడుకునకును, బాన్ధవౌ=జ్ఞాతికిని పేరు. **Kinsman.**

పాదా (రశ్మ్యఙ్ఘ్రితుర్యాంశాః)

పాదః॥పు॥ఇది, రశ్మి=కిరణమునకును, అఙ్ఘ్రి=కాలికిని, తుర్యాంశాః=నాలవపాలికిని పేరు.

(శ్చన్ద్రాగ్న్యర్కా) స్తమోనుదః,

తమోనుత్॥ద్-పు॥ఇది, చన్ద్ర=చంద్రునికిని, అగ్ని=అగ్నికిని, అర్కాః=సూర్యునికిని పేరు.

నిర్వాదో (జనవాదేఽపి)

నిర్వాదః॥పు॥ఇది,జనవాదే=నిందకును, అపిశబ్దమువలన నిశ్చితమయిన వాదమునకును, వాదులేకుండుటకును పేరు.

శాదో (జమ్బాల శష్పయోః). ౨౪౬

శాదః॥పు॥ఇది, జమ్బాల = అడుసునకును, శష్పయోః=లేతకసవునకును పేరు.

(సారావే రుదితే త్రాత) ర్యాక్రన్దో(దారుణే

ఆక్రన్దః॥పు॥ఇది, సారావే = ఆర్తధ్వనితోఁ గూడిన, రుదితే = రోదనమునకును, త్రాతరి=

రణే),

రక్షించువానికిని, దారుణే=భయంకరమయిన, రణే=యుద్ధమునకును పేరు.

(స్యా)త్ప్రసాదో (ఽనురోధేఽపి)

ప్రసాదః॥పు॥ఇది, అనురోధే = అనుసరించుటకును, అపిశబ్దమువలన నైర్మల్యమునకును, ప్రీతికిని, కావ్యగుణవిశేషమునకును పేరు.

సూద (స్స్యా ద్వ్యఞ్జనేఽపి చ). ౨౪౭

సూదః॥పు॥ఇది,వ్యఞ్జనే=పప్పు మొదలైనవ్యంజనములకును,అపిశబ్దము చేతవండెడువానికిని పేరు

(గోష్ఠాధ్యక్షేఽపి) గోవిన్దో

గోవిన్దః॥పు॥ ఇది, గోష్ఠాధ్యక్షే=ఆవులనేలువానికిని, అపిశబ్దమువలన విష్ణువునకును,బృహస్పతికిని పేరు.

(హర్షే) ఽప్యామోద వన్మదః,

ఆమోదః=మదః॥పు॥-ఈ౨ను,హర్షేఽపి=సంతోషమునకుపేళ్లు.అపిశబ్దమువలనఆమోదశబ్దము పరిమళమునకు,మదశబ్దముగర్వమునకును పేరు

(ప్రాధాన్యే రాజలిఙ్గేచ వృషాఙ్గే)కకుదో (ఽస్త్రియామ్). ౨౪౮

కకుదః॥పు॥(ప)కకుత్॥ద్-స్త్రీ॥ఇదిప్రాధాన్యే=ప్రధానమైనదానికిని, రాజలిఙ్గేచ= రాజచిహ్నమునకును,వృషాఙ్గే=ఎద్దుమూఁపురమునకును పేరు.

స్త్రీసంవి (జ్ఞానసంభాషా క్రియాకారాఽజి నామసు),

సంవిత్॥ద్-స్త్రీ॥ఇది,జ్ఞాన=జ్ఞానమునకును,సంభాషా=సంకేతమునకును (ప) సంభాషణమునకును,క్రియాకార=నిశ్చయమునకును,ఆజి=యుద్ధమునకును,నామసు=నామధేయమునకును పేరు.

(ధర్మే రహ) స్యుపనిష

ఉపనిషత్॥ద్-స్త్రీ॥ఇది, ధర్మే=ధర్మమునకును, రహసి=రహస్యమునకును పేరు.

(త్స్యాదృతౌ వత్సరే) శరత్. ౨౪౯

శరత్॥ద్-స్త్రీ॥ఇది, ఋతౌ=శరదృతువునకును, వత్సరే=సంవత్సరమునకును పేరు. **Year.**

పదం (వ్యవసిత త్రాణ స్థాన లక్ష్మాఙ్ఘ్రి వస్తుషు),

పదమ్॥న॥ఇది,వ్యవసిత=ఉద్యోగమునకును, త్రాణ=రక్షించుటకును, స్థాన=స్థానమునకును, లక్ష్మ = అడియాలమునకును, అఙ్ఘ్రి = అడుగునకును, వస్తుషు=వస్తువునకును పేరు.

గోష్పదం (సేవితే

గోష్పదమ్॥న॥ఇది, సేవితే = ఆవులు తిరుగు

మానే)

ప్రదేశమునకు, మానే=ఆవులగోరిజదిగఁబడిన గుంటకును పేరు.

(ప్రతిష్ఠాకృత్య) మాస్పదమ్. ౨౫౧

ఆస్పదమ్॥న॥ ఇది, ప్రతిష్ఠా=స్థానమునకును, కృత్యమ్=చేయఁదగినదానికిని పేరు.

(త్రిష్విష్ట మధురౌ) స్వాదూ

స్వాదు॥త్రి॥ఇది, ఇష్ట=ఇష్టమయినదానికిని, మధురౌ=మధురమయినదానికిని పేరు.

మృదూ (చాతీక్ష్ణ కోమలౌ)

మృదుః॥త్రి॥ ఇది, అతీక్ష్ణ = క్రూరముకాని దానికిని, కోమలౌ=మెత్తనిదానికిని పేరు.

(మూ ఢాల్పాపటు నిర్భాగ్యా) మన్దా (స్స్యు)

మన్దః॥త్రి॥ఇది, మూఢ=మూఢునికిని, అల్ప=అల్పమయినదానికిని, అపటు=సమర్థుఁడు కాని వానికిని, నిర్భాగ్యాః=నిర్భాగ్యునికిని పేరు.

(ద్వౌ తు) శారదౌ. (ప్రత్యగ్రాప్రతిభౌ)

శారదః॥త్రి॥ఇది,ప్రత్యగ్ర=నూతన మయిన వానికిని, అప్రతిభౌ = సమర్థుఁడుకానివానికిని పేరు.

(విద్వ త్సుప్రగల్భౌ) విశారదౌ,

విశారదః॥త్రి॥ఇది,విద్వత్=విద్వాంసునికిని, సుప్రగల్భౌ=ప్రౌఢునికిని పేరు.

ఇతి దాన్తాః.

ద యనునక్షరము తుదనుగలనానార్థక శబ్దములు ముగిసెను.

(వ్యామో వటశ్చ) న్యగ్రోధౌ

న్యగ్రోధః॥పు॥ ఇది, వ్యామః = బారకును, వటశ్చ=మఱ్ఱిచెట్టునకును పేరు. Banian Tree.

ఉత్సేధః (కాయఉన్నతిః). ౨౫౨

ఉత్సేధః॥పు॥ఇది, కాయే = శరీరమునకును, ఉన్నతిః=పొడవునకును పేరు.

(పర్యాహారశ్చ మార్గశ్చ) వివధౌ వీవధౌ చ తౌ.

వివధః-వీవధః॥పు॥ఈ౨ను, పర్యాహారశ్చ = వర్తకుఁడు దేశాంతరమునుండి తెచ్చి విక్రయ స్థానమందునిచిన వస్తువులకును (ప) కావడికిని, మార్గశ్చ=మార్గమునకును పేళ్లు.

పరిధి (ర్యజ్ఞియతరో శ్శాఖాయా ముపసూర్యకే). ౨౫౩

పరిధిః॥పు॥ఇది,యజ్ఞియతరోః=యజ్ఞార్హమైన మేడిచెట్టు మొదలైనదానియొక్క, శాఖాయామ్=కొమ్మకును,ఉపసూర్యకే=పరివేషమునకును పేరు

బన్ధకం వ్యసనం చే

ఆధిః॥పు॥ఇది, బన్ధకమ్=క్షేత్రాదులు కుదువ

తఃపీడాऽధిష్ఠాన) మాధయః,

పెట్టుటకును, వ్యసనమ్=జూదము మొదలయిన వ్యసనమునకును, చేతఃపీడా=మనోదుఃఖమునకును, అధిష్ఠానమ్=ఆశ్రయించుటకును పేరు.

(స్యు స్సమర్థన నీవాక నియమాశ్చ) సమాధయః. ౨౫౪

సమాధిః॥పు॥ఇది, సమర్థన = శంకాపరిహారమునకును, నీవాక=మాట్లాడకుండుటకును[ప] అగ్గువైనధాన్యములయందుజనులయాదరమునకును,నియమ=వ్రతోపవాసాదులకును [ప] అంగీకారమునకును, చకారమువలన చిత్తైకాగ్ర్యమునకును, ప్రకారమునకును పేరు.

(దోషోత్పాదే) ఽనుబన్ధ (స్స్యాత్ప్రకృత్యాదిషు నశ్వరే, ముఖ్యానుయాయిని శిశౌ.) ప్రకృత స్యానువర్తనే). ౨౫౫

అనుబన్ధః॥పు॥ఇది, దోషోత్పాదే=దోషోత్పాదమునకును, ప్రకృత్యాదిషు = ప్రకృతిప్రత్యయాదులయందు, నశ్వరే = నశించిపోవునక్షరమునకును, ముఖ్య=ముఖ్యులయినతండ్రి మొదలైనవారిని, అనుయాయిని=అనుసరించిపోవు,శిశౌ=శిశువునకును, ప్రకృతస్య అనువర్తనే=ప్రకృతమయినదియెడ తెగక యనువర్తించుటకును పేరు.ముఖ్యులయినవారికిని, అనుసరించినవారికిని, శిశువునకును పేరని కొందఱు.

విధు (ర్విష్ణౌ చన్ద్రమసి)

విధుః॥పు॥ఇది, విష్ణౌ=విష్ణువునకును, చన్ద్రమసి=చంద్రునికిని పేరు.

(పరిచ్ఛేదే బలే)ఽవధిః,

అవధిః॥పు॥ఇది,పరిచ్ఛేదే = మర్యాదకును, బలే= [బలమునకును పేరు.

విధి (ర్విధానే దైవేఽపి)

విధిః॥పు॥ఇది,విధానే=చేయుటకును,దైవే=దైవమునకును,అపిశబ్దమువలన బ్రహ్మదేవునికిని,ప్రకారమునకును,విధాయకవాక్యమునకును పేరు.

ప్రణిధిః (ప్రార్థనే చరే). ౨౫౬

ప్రణిధిః॥పు॥ఇది,ప్రార్థనే=ప్రార్థనకును, చరే=వేగులవానికిని పేరు. Spy.

బుద్ధవృద్ధౌ (పణ్డితేఽపి)

బుద్ధః॥పు॥-వృద్ధః॥త్రి॥ ఈ౨ను, పణ్డితే = విద్వాంసునికిని పేళ్లుఅపిశబ్దమువలనవరుసగాబుద్ధదేవునకును, ముసలివానికిని పేళ్లు Old-man.

స్కన్ధ (స్సముదయేఽపిచ),

స్కన్ధః॥పు॥ఇది, సముదయే = అధ్యాయాది సమూహమునకును,అపిశబ్దమువలన మూఁపునకును, చెట్టు మొదటికిని, బౌద్ధశాస్త్రోక్తమైనరూపవేదనా విజ్ఞాన సంజ్ఞాసంస్కారము లనుపంచస్కంధములకును పేరు.

(దేశే నదవిశేషేఽబ్ధౌ)సిన్ధు (ర్నా సరితిస్త్రియామ్) ౨౫౭

సిన్ధుః॥ఇది, దేశే=దేశవిశేషమునకును, నదవిశేషే=నదవిశేషమునకును, అబ్ధౌ = సముద్రమునకును పేరయినపుడు॥పు॥,సరితి=సామాన్యముగా నదికి పేరయినపుడు॥స్త్రీ॥.

విధా(విధౌ ప్రకారేచ)

విధా॥స్త్రీ॥[వ]॥పు॥ఇది, విధౌ=చేయుటకును, ప్రకారే = ప్రకారమునకును, చకారమువలన గజాన్నమునకును, కూలికిని పేరు.

సాధూ (రమ్యేఽపిచ త్రిషు),

సాధుః॥త్రి॥ఇది, రమ్యేఽపిచ=ఒప్పిదమయిన వస్తువునకును, అపిశబ్దమువలన సజ్జనునికిని పేరు.

వధూ (ర్జాయా) స్నుషా(స్త్రీ చ)

వధూః॥స్త్రీ॥ఇది, జాయా=పెండ్లామునకును, స్నుషా = కోడలికిని స్త్రీ=స్త్రీమాత్రమునకును, చకారమువలన స్పృక్కయను గంధద్రవ్యవిశేషమునకును పేరు.

సుధా(లేపోఽమృతం స్నుహీ). ౨౫౮

సుధా॥స్త్రీ॥ఇది, లేప=సున్నముపూయుటకును, అమృతమ్ = అమృతమునకును, స్నుహీ=జెముడుచెట్టునకును పేరు.

సన్ధా(ప్రతిజ్ఞా మర్యాదా)

సన్ధా॥స్త్రీ॥ఇది,ప్రతిజ్ఞా = ప్రతిజ్ఞకును, మర్యాదా=మర్యాదకును పేరు. Limit.

శ్రద్ధా (సమ్ప్రత్యయః స్పృహా),

శ్రద్ధా॥స్త్రీ॥ఇది,సమ్ప్రత్యయః=భక్త్యతిశయమునకును, స్పృహా=ఇచ్ఛకును పేరు.

మధు (మద్యే పుష్పరసే క్షౌద్రేఽప్య)

మధు॥ఇది,మద్యే=మద్యమునకును, పుష్పరసే=పూఁదేనెకును,క్షౌద్రే=తేనెకును పేరైనపుడు॥న॥ అపిశబ్దమువలన చైత్రమాసమునకును,మధువను రాక్షసునికిని, ఇప్పచెట్టునకును పేరైనపుడు॥పు॥

న్ధం (తమస్యపి). ౨౫౯

అన్ధమ్॥ఇది,తమసి=చీఁకటికి పేరైనపుడు॥న॥ అపిశబ్దమువలన గ్రుడ్డివానికిని పేరైనపుడు॥త్రి॥.

(అథ త్రిషు)

ముందుఁజెప్పఁగల థాంతశబ్దములు॥త్రి॥.

సమున్నద్ధౌ (పణ్డితంమన్యగర్వితౌ),

సమున్నద్ధః॥త్రి॥ ఇది, పణ్డితంమన్య = పండితుఁడుగాకయే తానుపండితుఁ డనుకొనువానికిని, గర్వితౌ=గర్వము గలవానికిని పేరు.

బ్రహ్మబన్ధు (రధిక్షేప్తే నిర్దేశే)

బ్రహ్మబన్ధుః ॥త్రి॥ ఇది, అధిక్షేప్తే=బ్రాహ్మణకర్మహీనుఁడైన బ్రాహ్మణునికిని, నిర్దేశే = ద్వేషముచేత పేర్కొనంబడినవానికిని పేరు

(ఽథావలమ్బితే. ౨౬౦ అవిదూరే) ఽప్యవష్టబ్ధః

అవష్టబ్ధః॥త్రి॥ఇది, అవలమ్బితే=అవలంబింపఁబడినవానికిని, అవిదూరే=దగ్గఱనున్న దానికిని, అపిశబ్దమువలన కట్టఁబడినదానికిని పేరు.

ప్రసిద్ధౌ (ఖ్యాత భూషితౌ),

ప్రసిద్ధః॥త్రి॥ఇది,ఖ్యాత=ఖ్యాతిగలవానికిని, భూషితౌ=అలంకరింపఁబడినదానికిని పేరు.

ఇతి థాన్తాః.

థ యనునక్షరము తుదను గలనానార్థకశబ్దములు ముగిసెను.

(సూర్యవహ్నీ) చిత్రభానూ

చిత్రభానుః॥పు॥ఇది, సూర్య=సూర్యునికిని, వహ్నీ=అగ్నికిని పేరు.

భానూ(రశ్మిదివాకరౌ).

భానుః॥పు॥ఇది,రశ్మి=కిరణములకును, దివాక [రౌ=సూర్యునికిని పేరు.

భూతాత్మానౌ(ధాతృదేహౌ)

భూతాత్మా॥న్-పు॥ఇది, ధాతృ=బ్రహ్మకును, దేహౌ=దేహమునకును పేరు.

(మూర్ఖనీచౌ) పృథగ్జనౌ,

పృథగ్జనః ॥పు॥ ఇది, మూర్ఖ=మూర్ఖునికిని, నీచౌ=హీనజాతివానికిని పేరు.

గ్రావాణౌ (శైలపాషాణౌ)

గ్రావా॥న్-పు॥ఇది, శైల=పర్వతమునకును, పాషాణౌ=రాతికిని పేరు.

పత్త్రిణౌ (శరపక్షిణౌ).

పత్త్రీ॥న్॥ఇది, శర = బాణమునకును, పక్షి [ణౌ=పక్షికిని పేరు.

(తరుశైలౌ) శిఖరిణౌ

శిఖరీ॥న్-పు॥ఇది, తరు = వృక్షమునకును,శైలౌ=పర్వతమునకును పేరు.

శిఖినౌ (వహ్నిబర్హిణౌ)

శిఖి॥న్-పు॥ఇది,వహ్ని = అగ్నికిని, బర్హిణౌ= [నెమిలికిని పేరు.

ప్రతియత్నౌ (ప్రభౌ లిప్సోపగ్రహౌ)

ప్రతియత్నః॥పు॥ఇది, లిప్సా=అభిలాషకును, ఉపగ్రహౌ = చెఱపట్టుటకును, స్వభావమునఁ గలిగియున్న వస్తువునకును, గుణోత్కర్ష చేయుటకును పేరు.

వథ సాదినౌ. (ద్వౌ సారథిహయారోహౌ)

సాదీ॥న్-పు॥ఇది, సారథి=సారథికిని, హయారోహౌ=గుఱ్ఱపు రౌతునకును పేరు.

వాజినోఽ (శ్వేషు పత్రిణః),

వాజీ ॥న్-పు॥ఇది, అశ్వ = గుఱ్ఱమునకును, ఇషు=బాణమునకును, పక్షిణః=పక్షికిని పేరు.

(కులేఽ)ప్యభిజనో (జన్మభూమా వప్య)

అభిజనః॥పు॥ఇది, కులే=కులమునకును, జన్మభూమౌ=జన్మభూమికిని,అపిశబ్దమువలనకీర్తికిని, కులాగతమయిన ధ్వజాదులకును పేరు.

థ హాయనాః ౨౬౪ (వర్షార్చి ర్వ్రీహి భేదాస్సు య)

హాయనః॥పు॥ఇది, వర్ష=సంవత్సరమునకును, అర్చిః=కిరణమునకును, వ్రీహిభేదాః = ధాన్యవిశేషమునకును పేరు.

(శ్చన్ద్రాగ్న్యర్కాః) విరోచనాః,

విరోచనః॥పు॥ఇది,చన్ద్ర=చంద్రునికిని, అగ్ని=అగ్నికిని, అర్కాః=సూర్యునికిని పేరు.

(కేశేఽపి) వృజినో

వృజినః॥ఇది, కేశే=వెండ్రుకలకు పేరైనపుడు ॥త్రి॥,అపిశబ్దమువలన పాపమునకు పేరైనపుడు ॥న॥, క్లేశమునకు పేరైనపుడు॥పు॥.

విశ్వకర్మా (ర్కసురశిల్పినోః). ౨౬౫

విశ్వకర్మా॥న్-పు॥ఇది, అర్క = సూర్యునికిని, సురశిల్పినోః=దేవశిల్పికిని పేరు.

ఆత్మా (యత్నో ధృతిర్బుద్ధి స్స్వభావో బ్రహ్మావర్ష్మ చ),

ఆత్మా॥న్-పు॥ఇది, యత్నః=యత్నమునకును,ధృతిః=ధైర్యమునకును, బుద్ధిః=బుద్ధికిని, స్వభావః=స్వభావమునకును,బ్రహ్మ=పరాత్మకును, వర్ష్మ చ=దేహమునకును, చకారమువలన జీవునికిని పేరు

శక్ర ఘాతుక మత్తేభ వర్షుకాబ్దా) ఘనాఘనాః. ౨౬౬

ఘనాఘనః॥ఇది,శక్ర=దేవేంద్రునికిని, ఘాతుక=చంపుస్వభావముగల,మత్తేభ=మదపుటేనుఁగునకును, వర్షుకాబ్దాః=వర్షించు మేఘమునకును పేరు.

అభిమానో (ఽర్థాది

అభిమానః॥పు॥ఇది, అర్థాది = ధనాదులచేత

దర్పేఽజ్ఞానే ప్రణయహింసయోః);

వచ్చిన, దర్పే=గర్వమునకును, అజ్ఞానే=అజ్ఞానమునకును,ప్రణయ=ప్రార్థనకును, హింసయోః=హింసకును పేరు.

ఘనో (మేఘే మూర్తిగుణే త్రిషు మూర్తే నిరన్తరే). ౨౬౭

ఘనః॥పు॥ఇది, మేఘ=మేఘమునకును,మూర్తిగుణే=కాఠిన్యమునకును పేరు. మూర్తే=కఠినమైనవస్తువునకును, నిరన్తరే=దట్టమైనవస్తువునకును పేరైనపుడు ॥త్రి॥ ఈఘనశబ్దము లోహముద్గర ముస్తాకాంస్యతాళాదులకును పేరు.

ఇన (స్సూర్యే ప్రభౌ)

ఇనః॥పు॥ఇది, సూర్యే=సూర్యునికిని, ప్రభౌ=ప్రభువునకును పేరు.

రాజా (మృగాఙ్కే క్షత్రియే నృపే),

రాజా॥న్-పు॥ఇది, మృగాఙ్కే=చంద్రునికిని, క్షత్రియే=క్షత్రియజాతివానికిని, నృపే=భూమి నేలువానికిని పేరు. ప్రభువునకునని కొందఱు.

వాణిన్యౌ (నర్తకీదూత్యౌ)

వాణినీ॥స్త్రీ॥ఇది, నర్తకీ=నాట్యమాడుస్త్రీకిని, దూత్యౌ = దూతికిని పేరు. ఇచట "మత్తావిదగ్ధేవాణిన్యౌ" అని పాఠము గలదు.

(స్రవన్త్యా మపి) వాహినీ. ౨౬౮

వాహినీ॥స్త్రీ॥ఇది, స్రవన్త్యామ్ = నదికిని, అపిశబ్దమువలన సేనావిశేషమునకును పేరు.

హ్రాదిన్యౌ (వజ్రతటితౌ)

హ్రాదినీ ॥స్త్రీ॥ ఇది, వజ్ర = వజ్రాయుధమునకును, తటితౌ=మెఱుపునకును పేరు

(వన్ధ్యాయామపి) కామినీ,

కామినీ॥స్త్రీ॥ఇది, వన్ధ్యాయామ్ = బదనికకును, అపిశబ్దమువలన విలాసిని యైనస్త్రీకిని పేరు.

(త్వగ్దేహయోరపి) తను

తనుః॥స్త్రీ॥ఇది,త్వక్=తోలునకును, దేహయోః=దేహమునకును పేరు, అపిశబ్దమువలన నల్పమైనదానికిని, సన్నమైనదానికిని పేరైనపుడు॥త్రి॥.

స్సూనాఽ (ధోజిహ్వికాఽపిచ). ౨౬౯

సూనా ॥స్త్రీ॥ఇది,అధోజిహ్వికాఽపిచ=కొండనాలుకకును, అపిశబ్దమువలన వధస్థానమునకును పేరు.

(క్రతు విస్తారయో ర

వితానమ్॥న॥ఇది,క్రతు=యజ్ఞమునకును,విస్తా

స్త్రీ) వితానం (త్రిషు తుచ్ఛకే, మన్దే)

రయోః=విస్తారమునకును పేరయినపుడు॥పు॥, తుచ్ఛకే=రిక్తయయినదానికిని, మన్దే=మందునికిని పేరయినపుడు॥త్రి॥.

ఉథ కేతనం (కృత్యే కేతా వుపనిమన్త్రణే). ౨౭౦

కేతనమ్ ॥న॥ ఇది, కృత్యే=చేయఁదగినదానికిని, కేతౌ = టెక్కెమునకును, ఉపనిమన్త్రణే= బ్రాహ్మణుల నిమంత్రణము చేయుటకును పేరు.

(వేదస్తత్త్వం తపో) బ్రహ్మ బ్రహ్మా(విప్రః ప్రజాపతిః),

బ్రహ్మ॥న॥ఇది, వేదః=వేదమునకును, తత్త్వమ్ =పరమాత్మకును, తపః = తపస్సునకును పేరయినపుడు॥న॥, విప్రః=బ్రాహ్మణునికిని, ప్రజాపతిః= బ్రహ్మదేవునికిని పేరైనపుడు॥పు॥.

(ఉత్సాదనేచ హింసాయాం సూచనే చాపి) గన్ధనమ్. ౨౭౧

గన్ధనమ్॥న॥ఇది,ఉత్సాదనేచ=నలుగు పెట్టుటకును, హింసాయామ్=హింసించుటకును, సూచనేచ = ఎఱిఁగించుటకును పేరు. 'ఉత్సాహనేచ హింసాయై'అనుపాఠమునఉత్సాహమునకును, హింసించుటకై కొండెము చెప్పుటకును, అపిశబ్దమువలన ప్రకాశమునకును పేరు.

ఆతఞ్చనం(ప్రతీవాపజవనాప్యాయనార్థకమ్),

ఆతఞ్చనమ్॥న॥ఇది,ప్రతీవాప=ప్రతీవాపమునకును,జవన=వేగమునకును, ఆప్యాయనార్థకమ్=తృప్తిచేయుటకును పేరు. ప్రతీవాపమనఁ గరఁగినబంగారు మొదలయినదానిని ద్రవ్యాంతరముతోఁ గూర్చి పొడిచేయుట, పాలు తోడు పెట్టుట యని కొందఱు.

వ్యఞ్జనం (లాఞ్ఛనే శ్మశ్రునిష్ఠానావయవే ష్వపి). ౨౭౨

వ్యఞ్జనమ్॥న॥ఇది, లాఞ్ఛనే=గుఱుతునకును, శ్మశ్రునిష్ఠానావయవేషు = గడ్డముమీసాలకును, తిమ్మనమునకును, స్త్రీపురుషులగుహ్యావయవములకును, అపిశబ్దమువలన కకారాది వర్ణములకును పేరు.

(స్యా)త్కౌలీనం (లోకవాదే యుద్ధే పశ్వహి

కౌలీనమ్॥న॥ఇది, లోకవాదే=లోకాపవాదమునకును, పశ్వహిపక్షిణామ్=పశుసర్పపక్షుల

పక్షిణామ్),

యొక్క, యుద్ధే=యుద్ధమునకును పేరు.

(స్యా)దుద్యానం (నిస్సరణే వనభేదే ప్రయోజనే). ౨౭౩

ఉద్యానమ్॥న॥ఇది,నిస్సరణే=గృహాదులనుండి వెడలుటకును, వనభేదే = శృంగారపుతోఁటకును, ప్రయోజనే=ప్రయోజనమునకును పేరు

(అవకాశే స్థితౌ) స్థానం

స్థానమ్॥న॥ ఇది, అవకాశే = తావునకును, స్థితౌ=ఉనికికిని పేరు.

(క్రీడాదా వపి) దేవనమ్,

దేవనమ్॥న॥ఇది,క్రీడాదౌ=క్రీడకును, ఆదిశబ్దమువలనవిజిగీషావ్యవహారద్యుతిస్తుతిమోదమదస్వప్న కాంతి గతులకును, అపిశబ్దమువలన విలాపమునకును, జూదమునకును పేరు.

ఉత్థానం (పౌరుషే తన్త్రే సన్నివిష్టోద్గమేఽపిచ). ౨౭౪

ఉత్థానమ్॥న॥ఇది, పౌరుషే=పురుషప్రమాణమునకును, తన్త్రే=సైన్యమునకును, సన్నివిష్టోద్గమే = కూర్చున్నవాఁడు లేచుటకును, అపిశబ్దమువలన మలోత్సర్గమునకును, హర్షమునకును, ఉద్యోగమునకును, సమాప్తికిని పేరు.

వ్యుత్థానం (ప్రతిరోధేచ విరోధాచరణే ఽపిచ),

వ్యుత్థానమ్॥ఇది, ప్రతిరోధేచ=అడ్డపెట్టుటకును, విరోధాచరణే=ప్రతికూలము చేయుటకును,అపిశబ్దమువలన సమాధిమానుటకును పేరు.

(మారణేమృతసంస్కారే గతౌ ద్రవ్యేఽర్థదాపనే. ౨౭౫. నిర్వర్తనోపకరణానువ్రజ్యాసుచ) సాధనమ్,

సాధనమ్ ॥న॥ఇది, మారణే = చంపుటకును, మృతసంస్కారే = మృతునిసంస్కరించుటకును [ప]వసనాభి మొదలైనదాని విషము పోఁగొట్టుటకును,గతౌ=గమనమునకును,ద్రవ్యే=ధనమునకును, అర్థదాపనే=అప్పుపుచ్చుకొన్నయర్థము నిప్పించుటకును, నిర్వర్తన = మగుడుటకును, ఉపకరణ=ఉపాయమునకును, అనువ్రజ్యాసు= వెంటఁబోవుటకును, చకారమువలన లింగమునకును, కరణమునకును, సైన్యమునకును, మేఢ్రమునకును పేరు.

నిర్యాతనం (వైరశుద్ధౌ దానే న్యాసార్పణే

నిర్యాతనమ్॥న॥ఇది, వైరశుద్ధౌ=పగసాధించుటకును,దానే=దానమునకును,న్యాసార్పణే=

ఽపి చ).	దాఁచఁబెట్టినది తిరుగనిచ్చుటకును, అపిశబ్దము వలన అప్పుదీయుటకును పేరు.
వ్యసనం (విపది భ్రంశే దోషే కామజకోపజే),	వ్యసనమ్॥న॥ఇది, విపది=ఆపదకును, భ్రంశే =పడుటకును, కామజకోపజే దోషే = కామ క్రోధములవలనఁబుట్టిన స్త్రీద్యూతాదిసప్తవ్యసన ములకును పేరు.
పక్ష్మా (క్షిలోమ్ని కిఞ్జల్కే తన్త్వాద్యంశేఽ ప్యణీయసి). ౨౭౭	పక్ష్మ॥న్-న॥ఇది, అక్షిలోమ్ని=ఱెప్పవెండ్రుకల కును,కిఞ్జల్కే=ఆకరుపువ్వులకును, తన్త్వాద్యంశే =సూక్ష్మమైన నూలు మొదలైనదానితునుకలకు ను, అపిశబ్దమువలనపక్షులతుప్పుడునకును పేరు.
(తిథిభేదే క్షణే పర్వ	పర్వ॥న్॥ఇది, తిథిభేదే=పున్నమ మొదలయిన పర్వతిథులకును, క్షణే = ఉత్సవమునకును పేరు. ఇదిగాక పున్నమపాడ్యమిసంధికిని, కణుపున కును ప్రస్తావమునకును పేరు.
వర్త్మ (నేత్రచ్ఛదేఽ ధ్వని),	వర్త్మ॥న్-న॥ ఇది, నేత్రచ్ఛదే = ఱెప్పకును, అధ్వని= తెరువునకును పేరు.
(అకార్యగుహ్యే) కౌపీనే	కౌపీనమ్॥న॥ఇది, అకార్య=చేయరానిపనికిని, గుహ్యే=గుహ్యమునకును [ప] గోఁచికిని పేరు.
మైథునం (సఙ్గతే రతౌ). ౨౭౮	మైథునమ్ ॥న॥ ఇది, సఙ్గతే = సంబంధమున కును, రతౌ=సురతమునకును పేరు.
ప్రధానం (పరమాత్మా చ)	ప్రధానమ్॥న॥ఇది, పరమాత్మా=పరమాత్మకు పేరు. చకారమువలన ప్రకృతికిని, ప్రధానికిని, ముఖ్యునికిని పేరు.
ప్రజ్ఞానం (బుద్ధిచిహ్నయోః),	ప్రజ్ఞానమ్ ॥న॥ ఇది, బుద్ధి = బుద్ధికిని, చిహ్నయోః=గుఱుతునకును పేరు.
ప్రసూనం (పుష్పఫలయోః)	ప్రసూనమ్ ॥న॥ ఇది, పుష్ప = పుష్పమున కును, ఫలయోః=ఫలమునకును పేరు.
ర్నిధనం (కులనాశయోః). ౨౭౯	నిధనమ్ ॥న॥ ఇది, కుల = కులమునకును, నాశయోః=నాశమునకును పేరు.

క్రన్దనే (రోదనాఽఽహ్వానే)	క్రన్దనమ్॥న॥ ఇది, రోదన = ఏడ్పునకును, ఆహ్వానే=పిలుచుటకును పేరు Calling.
వర్ష్మ (దేహప్రమాణయోః),	వర్ష్మ॥న్॥ ఇది, దేహ = దేహమునకును, ప్రమాణయోః=కొలఁతకును పేరు.
(గృహదేహత్విట్ప్రభావా) ధామాన్య (థ చతుష్పథే. ౨౮౦ సన్నివేశే చ) సంస్థానం	ధామ॥న్-న॥ఇది, గృహ=గృహమునకును, దేహ = దేహమునకును, త్విట్ = కాంతికిని, ప్రభావాః=ప్రభావమునకును పేరు. సంస్థానమ్॥న॥ఇది, చతుష్పథే=నాలుగు తెరువులుగూడినదిక్కునకును, సన్నివేశే=సన్నివేశ మునకును, చకారమువలన నాకృతికిని, మర ణమునకును పేరు. సన్నివేశమనఁగా అవయవ రచనావిశేషమని కొందఱు, ఊరుచుట్టునుండు బయలని కొందఱు.
లక్ష్మ (చిహ్నప్రధానయోః),	లక్ష్మ॥న్-న॥ ఇది, చిహ్న = గుఱుతునకును, ప్రధానయోః=ప్రధానమునకును పేరు.
ఆచ్ఛాదనే(సంపిధానమపవారణ మిత్యుభే).	ఆచ్ఛాదనమ్॥న॥ఇది, సంపిధానమ్ = వస్త్ర మునకును, అపవారణమ్=కప్పుటకును పేరు
ఆరాధనం(సాధనే స్యాదవాప్తౌ తోషణేఽపి చ),	ఆరాధనమ్॥న॥ఇది, సాధనే=సిద్ధించుటకును, అవాప్తౌ=ప్రాప్తికిని, తోషణే = సంతోషించుట కును పేరు.
అధిష్ఠానం (చక్రపురప్రభావాధ్యాసనేష్వపి). ౨౮౧	అధిష్ఠానమ్॥న॥ఇది,చక్ర=బండికంటికిని, పుర= పట్టణమునకును, ప్రభావ=ప్రభావమునకును, అధ్యాసనేష్వపి=ఆక్రమించుటకును పేరు.
రత్నం (స్వజాతిశ్రేష్ఠేఽపి)	రత్నమ్॥న॥ఇది,స్వజాతిశ్రేష్ఠే = స్వజాతిలో శ్రేష్ఠమైనదానికిని, అపిశబ్దమువలన వజ్రము మొదలైనమణులకును పేరు. [అడవికి పేరు.
వనే (సలిలకాననే),	వనమ్॥న॥ఇది, సలిల=ఉదకమునకును, కాననే=
తలినం (విరళే స్తోకే)	తలినమ్॥త్రి॥ఇది, విరళే = పలుచనిదానికిని, స్తోకే = ఇంచుకంతకును పేరు. విరళమనఁగా

నిర్మలమని కొందఱు.

(వాచ్యలిఙ్గా స్తథో త్తరే). ౨౮౩

ఉత్తరే=ముందుఁజెప్పఁగలనాంతశబ్దములు, తథా = ఆతలినశబ్దమువలె, వాచ్యలిఙ్గాః = విశేష్యలింగము గలవి.

సమానా (స్సత్సమైకే స్యుః)

సమానః॥త్రి॥ఇది, సత్ =సజ్జనునికిని, సమ = సదృశమైనదానికిని, ఏకే = ఒక్కటైన వస్తువు నకును పేరు. [కొండెగానికిని పేరు.

పిశునౌ(ఖలసూచకౌ),

పిశునః॥త్రి॥ఇది,ఖల=దుర్జనునికిని, సూచకౌ=

హీనన్యూనౌ (వూనగర్హ్యౌ)

హీనః-న్యూనః॥త్రి॥ఈ౨ను, ఊన = తక్కువైన దానికిని, గర్హ్యౌ=నిందింపఁబడినదానికిని పేరు.

(వేగిశూరౌ) తరస్వినౌ. ౨౮౪

తరస్వీ॥న్-త్రి ఇది, వేగ = వేగముకలవానికిని, శూరౌ=బలవంతునికిని పేరు.

అభిపన్నో (ఽపరాద్ధోఽరిగ్రస్త వ్యాపద్గతావపి),

అభిపన్నః॥త్రి॥ఇది, అపరాద్ధః=అపరాధము చేసినవానికి, అరిగ్రస్త = శత్రువులచేతఁబట్టుపడినవానికిని, వ్యాపద్గతావపి=ఆపదఁబొందిన వానికిని పేరు.

◆ ఇతి నాన్తాః. ◆

న యనునక్షరము తుదనుగల నానార్థక శబ్దములు ముగిసెను.

కలాపో(భూషణేబర్హే తూణీరే సంహతావపి) ౨౮౫

కలాపః॥పు॥ఇది,భూషణే = తొడవునకును, బర్హే=నెమిలిపురికిని, తూణీరే=అమ్ములపొదికిని, సంహతావపి=సమూహమునకును పేరు.

(పరిచ్ఛదే) పరీవాపః (పర్యుప్తౌ సలిలస్థితౌ).

పరీవాపః॥పు॥ఇది,పరిచ్ఛదే=గుడారము మొదలైనవానికిని, పర్యుప్తౌ=వెదపెట్టుటకును, సలిలస్థితౌ=నీళ్లునిలుచుటకు[ప]నీళ్లయునికిపట్టునకును పేరు. పరిచ్ఛదమనఁగా పరివారమనికొందఱు.

(గోధు గ్గోష్ఠపతీ) గోపౌ

గోపః॥పు॥ఇది, గోధుక్ =గొల్లవానికిని,గోష్ఠపతీ = ఆవుల నేలువానికిని, [ప] రాజునకును, అనేకగ్రామాధికారికిని పేరు.

(హరవిష్ణూ)వృషాకపీ. ౨౮౬

వృషాకపిః॥పు॥ఇది, హర=శివునికిని, విష్ణూ=విష్ణువునకును [ప] అగ్నికిని, ఇంద్రునికిని పేరు.

బాష్ప (ఊష్మాశ్రు)

బాష్పః॥పు॥ఇది, ఊష్మ = ఆవిరికిని, అశ్రు=కన్నీళ్లకును పేరు.

కశిపు (స్త్వన్న మాచ్ఛాదనం ద్వయమ్).

కశిపుః॥పు॥ఇది, అన్నమ్ = అన్నమునకును, ఆచ్ఛాదనమ్ = వస్త్రమునకును, ఈరెంటికిని ఏకోక్తిచేతఁగాని ప్రత్యేకముగాఁగాని పేరు.

తల్పం (శయ్యాట్ట దారేషు)

తల్పమ్॥న॥[ప]॥పు॥ఇది, శయ్యా = పాన్పునకును, అట్ట=అట్టళ్లకును, దారేషు=పెండ్లామునకును పేరు. Wife.

(స్తమ్బేఽపి) విటపో ఽ(స్త్రియామ్). ౨౮౭

విటపః॥పు॥ ఇది, స్తమ్బే = కసవుగంటకును, అపిశబ్దమువలన చిగురునకును, కొమ్మకును పేరు.

ప్రాప్తరూప సురూపాభిరూపా (బుధ మనోజ్ఞయోః, భేద్యలిఙ్గా అమీ

ప్రాప్తరూపః-సురూపః-అభిరూపః॥ ఈ౩ను, బుధ=విద్వాంసునికిని, మనోజ్ఞయోః = ఒప్పెడి వానికిని పేరు. ఇవి విశేష్యలింగములు.

(కూర్మీవీణాభేదేఽపి) కచ్ఛపీ. ౨౮౮

కచ్ఛపీ॥స్త్రీ॥ఇది, కూర్మీ = ఆఁడుతాఁబేటికిని, వీణాభేదే=సరస్వతివీణకును పేరు. Lute.

◆ ఇతి పాన్తాః. ◆

ప యనునక్షరము తుదను గలనానార్థక శబ్దములు ముగిసెను,

[(రవర్ణే పుంసి) రేఫ (స్స్యాత్ కుత్సితే వాచ్యలిఙ్గకః)]

రేఫః॥ఇది, రవర్ణే = రవర్ణమునకు పేరైనపుడు॥పు॥, కుత్సితే=కుత్సితునికి పేరైనపుడు ॥త్రి॥ అధికపాఠము.

◆ ఇతి ఫాన్తాః. ◆

ఫ యనునక్షరములు తుదనుగల నానార్థక శబ్దము ముగిసెను.

(అన్తరాభవసత్త్వేఽశ్వే) గన్ధర్వో దివ్యగాయనే),

గన్ధర్వః॥పు॥ఇది, అన్తరాభవసత్త్వే=అంతర పిశాచమునకును, అశ్వే = గుఱ్ఱమునకును, దివ్యగాయనే = దేవలోకమునందు పాడునట్టి విశ్వావసువు మొదలయినవారికిని పేరు.

కమ్బు (ర్నా వలయే శఙ్ఖే)

కమ్బుః॥తు॥ఇది,వలయే=కడియమునకును, శఙ్ఖే=శంఖమునకును పేరు.[కౌ=కొండెగానికిని పేరు.

ద్విజిహ్వౌ (సర్పసూ

ద్విజిహ్వః॥పు॥ఇది,సర్ప=సర్పమునకును,సూచ

చకౌ). పూర్వో (ఽన్య లిఙ్గః ప్రాగాహ పుంబహుత్వేఽపి పూర్వజాన్),

పూర్వః॥ఇది,ప్రాక్ = పూర్వదిక్కునను౦డు వస్తువునకును,పూర్వకాలమునందు౦డువస్తువునకును పేరు. అపుడు విశేష్యలింగము, పూర్వజాన్ ఆహ=పూర్వులైన పితృపితామహాదులకు పేరైనపుడు,పుంబహుత్వేఽపి=పుంలింగబహువచనములయందవర్తించును. గంధర్వద్విజిహ్వపూర్వశబ్దములు 'వబయోరభేద' యనుటచేత నీబాంతములయందుఁ జెప్పఁబడియెను.

ఇతి బాన్తాః.

బ యనునక్షరము తుదనుగల నానార్థక శబ్దములు ముగిసెను.

కుమ్భౌ (ఘటేభమూర్ధాంశౌ)

కుమ్భః॥పు॥ ఇది, ఘట = కడవకును, ఇభమూర్ధాంశే=ఏనుఁగుకుంభస్థలమునకును పేరు.

(డిమ్భౌతు శిశు బాలిశౌ). ౨౯౦

డిమ్భః ॥పు॥ ఇది, శిశు = శిశువునకును, బాలిశౌ=మూర్ఖునికిని పేరు.

స్తమ్భౌ (స్థూణా జడీభావౌ)

స్తమ్భః॥పు॥ఇది, స్థూణా = కంబమునకును, జడీభావే=మ్రాన్పడియుండుటకును పేరు.

శమ్భూ (బ్రహ్మత్రిలోచనౌ),

శమ్భుః ॥పు॥ ఇది, బ్రహ్మ = బ్రహ్మకును, త్రిలోచనౌ=శివునికిని పేరు.

(కుక్షి భ్రూణ ర్భకౌ) గర్భౌ

గర్భః॥పు॥ ఇది, కుక్షిభ్రూణ = కడుపులోని శిశువునకును, అర్భకౌ=బాలునికిని పేరు.

విస్రమ్భః (ప్రణయే ఽపి చ). ౨౯౧

విస్రమ్భః॥పు॥ ఇది, ప్రణయేచ=పరిచయమునకును,అపిశబ్దమువలన క్రీడాకలహమునకును, విశ్వాసమునకును, కలహించుటకును పేరు.

(స్యా ద్భేర్యాం)దుస్దుభిః (పుంసి స్యాదక్షే(దుస్దుభిః (స్త్రియామ్),

దున్దుభిః॥ఇది,భేర్యామ్=భేరికిపేరయినపుడు ॥పు॥,అక్షే=పాచికలయందు౦డు ఇత్తిగకుపేరైనపుడు॥స్త్రీ॥, అక్షమనఁగా పాచికలని కొందఱు.

(స్యా న్మహారజనే క్లీబం) కుసుమ్భం (కరకే పుమాన్). ౨౯౨

కుసుమ్భః॥ఇది, మహారజనే = కుసుమపువ్వునకు పేరయినపుడు ॥న॥, కరకే = కమండలమునకు పేరయినపుడు ॥పు॥.

(క్షత్రియేఽపిచ) నాభి (ర్న)

నాభిః॥ ఇది, క్షత్రియేచ = క్షత్రియునికిని, అపిశబ్దమువలన విజిగీషుఁడైన రాజునకును పేరైనపుడు ॥పు॥ బొడ్డునకు పేరైనపుడు ॥పు॥, బండికంటినడిమికిని, ప్రధానమునకును, కస్తూరికిని పేరైనపుడు॥స్త్రీ॥.

సురభి (ర్గవిచ స్త్రియామ్),

సురభిః॥ఇది, గవి = ఆవునకు పేరగునపుడు ॥స్త్రీ॥, చకారమువలన వసంతర్తువునకు పేరైనపుడు॥పు॥,గంధిపరిమళముగలదానికిని, మనోహరమైనదానికిని పేరైనపుడు ॥త్రి॥.

సభా (సంసది సభ్యేచ)

సభా॥స్త్రీ॥ ఇది, సంసది = ఆస్థానమునకును, సభ్యే=సజ్జనునికిని, చకారమువలన సమూహమునకును, శాలకును ద్యూతమునకును పేరు.

(త్రిష్వధ్యక్షేఽపి) వల్లభః ౨౯౩

వల్లభః॥త్రి॥ఇది, అధ్యక్షే = అధ్యక్షునికిని, అపిశబ్దమువలన ప్రియమైనదానికిని పేరు.

ఇతి భాన్తాః.

భ యనునక్షరము తుదనుగల నానార్థక శబ్దములు ముగిసెను.

(కిరణప్రగ్రహౌ) రశ్మీ

రశ్మిః॥పు॥ ఇది, కిరణ = కిరణమునకును, ప్రగ్రహౌ=పగ్గమునకును పేరు. [ప్పనును పేరు.

(కపిభేకౌ) ప్లవఙ్గమౌ,

ప్లవఙ్గమః॥పు॥ ఇది, కపి=కోఁతికిని, భేకౌ=క

(ఇచ్ఛా మనోభవౌ) కామౌ

కామః॥పు॥ఇది,ఇచ్ఛా=ఇచ్ఛకు,మనోభవౌ=మన్మథునికిని పేరు. మిక్కిలియనునర్థమున ॥న॥.

(శౌర్యోద్యోగౌ) పరాక్రమౌ ౨౯౪

పరాక్రమః॥పు॥ఇది, శౌర్య = భయహేతువు కలుగుచున్నప్పటికిని భయములేక యుండుటకును, ఉద్యోగౌ=చేయవలయుపనులం బ్రారంభించుటకును పేరు.

ధర్మాః (పుణ్య యమ న్యాయ స్వభా వాఽచార సోమపాః),

ధర్మః॥పు॥ఇది, పుణ్య=పుణ్యమునకును, యమ=యమునికిని, న్యాయ=నీతికిని, స్వభావ=స్వభావమునకునుఆచార=ఆచారమునకును,సోమపాః=సోమయాజికిని [ప] యజ్ఞమునకును పేరు.

(ఉపాయపూర్వ ఆరమ్భ ఉపధాచా) ఢ్యుపక్రమః. ౨౯౫

ఉపక్రమః॥పు॥ఇది, ఉపాయపూర్వఆరమ్భః=ఉపాయము నెఱఁగియారంభించుటకును, ఉపధా చ=అమాత్యాదులను పరీక్షించుటకును, అపిశబ్దమువలన నిది మొదలని చెప్పుటకును పేరు.

వణిక్పథః పురం వేదో నిగమో

నిగమః॥పు॥ఇది, వణిక్పథః=అంగడివీధికిని, పురమ్=పట్టణమునకును, వేదః=వేదమునకును పేరు.

(నాగరోవణిక్), నైగమౌ(ద్వౌ)

నైగమః ॥పు॥ ఇది, నాగరః = పట్టణమునందున్న వానికిని, వణిక్=వర్తకునికిని పేరు.

(బలే) రామో (నీల చారు సితే త్రిషు) ౨౯౬.

రామః॥ఇది, బలే = బలభద్రునికి పేరైనపుడు ॥పు॥, నీల=నల్లనిదానికిని, చారు=ఒప్పెడిదానికిని, సితే=తెల్లనిదానికిని పేరైనపుడు ॥త్రి॥.

(శబ్దాదిపూర్వో బృన్దేఽపి) గ్రామః

గ్రామః॥పు॥ ఇది, శబ్ద = శబ్దము, ఆది=మొదలైనశబ్దములు, పూర్వః=పూర్వమందుఁగల, సమూహమునకు పేరు. 'శబ్దగ్రామః-గుణగ్రామః' అని, అపిశబ్దమువలన ఊరికిని, సర్వసమూహమునకును పేరు

(క్రాన్తౌ చ) విక్రమః,

విక్రమః ॥పు॥ ఇది, క్రాన్తౌ=ఆక్రమించుటకును, చకారమువలనపరాక్రమమునకును పేరు.

స్తోమః (స్తోత్రేఽధ్వరే బృన్దే)

స్తోమః॥పు॥ ఇది, స్తోత్రే = స్తోత్రమునకును, అధ్వరే=యాగమునకును, బృన్దే = సమూహమునకును పేరు[అలసే=మందమైనదానికిని పేరు.

జిహ్మ(స్తు కుటిలేఽలసే).

జిహ్మః॥పు॥ ఇది, కుటిలే=వంకరయైనదానికిని,

గుల్మా(రుక్ స్తమ్బ సేనాశ్చ)

గుల్మః॥పు॥ఇది, రుక్=గుల్మరోగమునకును, స్తమ్బ=పొదకును, సేనాః = సేనావిశేషమునకును, చకారమువలన ఉక్కళము మొదలైన దానికిని పేరు.

జామిః స్వసృకులస్త్రియోః). ౨౯౭

[జామిః [పా] యామిః ॥సీ॥ ఇది, స్వసృ = తోడఁబుట్టినదానికిని, కులస్త్రియోః = కులస్త్రీకిని పేరు. జామి ॥అవ్య॥-అలస్యము పేరందురు.

(క్షితిక్షాన్త్యోః) క్షమా (యుక్తే) క్షమం(శక్తే హితే త్రిషు),

క్షమా॥ఇది, క్షితి=భూమికిని, క్షాన్త్యోః=ఓర్పునకును పేరయినపుడు॥సీ॥, యుక్తే=ఉచితమయినదానికి పేరయినపుడు॥న॥ [ప]అ॥, శక్తే=సమర్థునికిని, హితే = హితునికిని పేరయినపుడు॥త్రి॥

(త్రిషు)శ్యామా(హరిత్కృష్ణౌ) శ్యామా (స్యాచ్ఛారిబానిశా)

శ్యామః॥ఇది, హరిత్=పచ్చనిదానికిని, కృష్ణే=నల్లనిదానికిని పేరయినపుడు॥త్రి॥ శారిబా=సుగంధపాలకును, నిశా=రాత్రికిని పేరైనపుడు॥సీ॥

లలామం (పుచ్ఛ పుణ్డ్రాశ్వభూషా ప్రాధాన్య కేతుషు),

లలామమ్[ప] లలామ॥న్-న॥ఇది, పుచ్ఛ=తోఁకకును, పుణ్డ్ర=తిలకమునకును, అశ్వభూషా=గుఱ్ఱముయొక్క యాభరణమునకును, [ప]అశ్వ=గుఱ్ఱమునకును, భూషా=ఆభరణమునకును, ప్రాధాన్య=ప్రధానమైనదానికిని, కేతుషు=టెక్కెమునకును పేరు.

సూక్ష్మ (మధ్యాత్మమప్యా)

సూక్ష్మమ్॥త్రి॥ఇది, అధ్యాత్మ = పరమాత్మకును, అపిశబ్దమువలన స్వల్పమైనదానికిని పేరు.

(దౌ ప్రధానే) ప్రథమం (త్రిషు). ౨౯౯

ప్రథమమ్॥త్రి॥ఇది, ఆదౌ=మొదటిదానికిని, ప్రధానే=ముఖ్యమయినదానికిని పేరు.

వామౌ(వల్గు ప్రతీపౌ ద్వౌ)

వామః॥త్రి॥ఇది, వల్గు=మనోహరమయినదానికిని, ప్రతీపౌ=ప్రతికూలమయిన దానికిని పేరు.

అధమౌ (న్యూనకుత్సితౌ),

అధమః॥త్రి॥ఇది, న్యూన=కొదువయైనదానికిని, కుత్సితౌ=నిందింపఁబడినదానికిని పేరు.

(జీర్ణం చ పరిభుక్తం చ) యాతయామ (మిదం ద్వయమ్). ౩౦౦

యాతయామమ్॥త్రి॥ఇది, జీర్ణంచ = చివికినదానికిని, పరిభుక్తంచ = అనుభవింపఁబడినదానికిని పేరు.

ఇతి మాన్తాః

మ యనునక్షరము తుదనుగలనానార్థక శబ్దములు ముగిసెను.

(తురఙ్గ గరుడౌ) తార్క్ష్యౌ

తార్క్ష్యః ॥పు॥ ఇది, తురఙ్గ=గుఱ్ఱమునకును, గరుడౌ=గరుడునికిని పేరు.

(నిలయాపచయౌ (క్ష

క్షయః॥పు॥ ఇది, నిలయ = ఇంటికిని, అపచ

యా,

యా=నాశమునకును పేరు.

శ్వశుర్యో (దేవరస్యాలౌ)

శ్వశుర్యః॥పు॥ఇది, దేవర=మగనితోఁడఁబుట్టినవానికిని, స్యాలౌ=ఆలితోఁడఁబుట్టినవానికిని పేరు

భ్రాతృవ్యో (భ్రాతృజద్విషౌ) ౩౦౦

భ్రాతృవ్యః॥పు॥ఇది, భ్రాతృజ=తోఁడఁబుట్టినవానికొడుకునకును, ద్విషౌ=పగవానికిని పేరు.

పర్జన్యో (రసదబ్దేన్ద్రౌ)

పర్జన్యః॥పు॥ఇది, రసత్=ఉఱుముచున్న, అబ్ద=మేఘమునకును, ఇన్ద్రౌ=ఇంద్రునికిని పేరు.

(స్యా)దర్య(స్స్వామివైశ్యయోః),

అర్యః॥పు॥ ఇది, స్వామి=ప్రభువునకును, వైశ్యయోః=వైశ్యునికిని పేరు.

తిష్యః (పుష్యే కలియుగే)

తిష్యః॥పు॥ఇది, పుష్యే = పుష్యనక్షత్రమునకును, కలియుగే=కలియుగమునకును పేరు.

పర్యాయో (ఽవసరే క్రమే), ౩౦౧

పర్యాయః॥పు॥ఇది, అవసరే = అవసరమునకును, క్రమే=వరుసకును పేరు.

ప్రత్యయో (ఽధీనశపథ జ్ఞాన విశ్వాస హేతుషు, రన్ధ్రే శబ్దే)ఽ

ప్రత్యయః॥పు॥ ఇది, అధీన=అధీనమునకును, శపథ=శపథమునకును, జ్ఞాన=తెలివికిని, విశ్వాస=విశ్వాసమునకును, హేతుషు=హేతువునకును, రన్ధ్రే=అవకాశమునకును, శబ్దే=కృత్తద్ధితములు మొదలైన ప్రత్యయములకును పేరు.

థానుశయో (దీర్ఘ ద్వేషానుతాపయోః) ౩౦౩

అనుశయః॥పు॥ ఇది, దీర్ఘద్వేష=దీర్ఘద్వేషమునకు, అనుతాపయోః=పశ్చాత్తాపమునకును పేరు.

స్థూలోచ్చయ (స్త్వసాకల్యే గజానాం మధ్యమే గతే),

స్థూలోచ్చయః॥పు॥ ఇది, అసాకల్యే=సంపూర్ణము కాకుండుటకును, గజానామ్=ఏనుఁగులయొక్క, మధ్యమే=నడితరమయిన, గతే=(తీవ్రముగను మందముగాని) గమనములకును పేరు.

సమయాః (శ్శపథాఽచార కాల సిద్ధాన్తసంవిదః) ౩౦౪

సమయః॥పు॥ఇది, శపథ=శపథమునకును, ఆచార=ఆచారమునకును, కాల=కాలమునకును, సిద్ధాన్త=సిద్ధాంతమునకును, సంవిదః = సంవిత్తునకును పేరు, సంవిత్తనఁగా జ్ఞానము సంకేతము మొదలైనది.

(వ్యసనా న్యశుభం దైవం విపది) త్యనయా (స్త్రయః),

అనయః ॥పు॥ ఇది, వ్యసనాని = జూదము మొదలైన సప్తవ్యసనములకును, అశుభం దైవమ్=పూర్వమునం జేసిన యశుభకర్మమునకును, విపత్=ఆపదకును పేరు.

అత్యయో (ఽతిక్రమే కృచ్ఛ్రే దోషే దణ్డేఽప్య)

అత్యయః ॥పు॥ ఇది, అతిక్రమే=అతిక్రమించుటకును, కృచ్ఛ్రే=దుఃఖమునకును, దోషే=దోషమునకును, దణ్డే = దండమునకును, అపి శబ్దమువలన నాశమునకును పేరు.

(థాఽపది. ౩౦౫. యుద్ధాయత్యోః) స్సమ్పరాయః

సమ్పరాయః ॥పు॥ ఇది, ఆపది = ఆపదకును, యుద్ధ = యుద్ధమునకును, ఆయత్యోః=భవిష్యత్కాలమునకును పేరు.

పూజ్య స్తు (శ్వశురేఽపి చ),

పూజ్యః॥పు॥ ఇది, శ్వశురేచ=మామకును, అపిశబ్దమువలన పూజార్హునికిని పేరు.

(పశ్చాదవస్థాయి బలం సమవాయశ్చ) సన్నయాః. ౩౦౬

సన్నయః ॥పు॥ ఇది, పశ్చాత్ అవస్థాయి బలమ్ = సేనకువెనుకనుండు దుముదారిపౌఁజునకును, సమవాయః = సమూహమునకును, చకారమువలన సంబంధమునకును పేరు.

(సఙ్ఘాతే సన్నివేశే చ) సంస్త్యాయః

సంస్త్యాయః ॥పు॥ఇది, సఙ్ఘాతే = సమూహమునకును, సన్నివేశే=ఊరిచుట్టునుండు బయలునకును [ప] అవయవసంస్థానవిశేషమునకును, చకారమువలన గృహమునకును పేరు.

ప్రణయా (స్త్వమీ, విస్రమ్భ యాచ్ఞా ప్రేమాణో)

ప్రణయః ॥పు॥ ఇది, విస్రమ్భ=విస్రంభమునకును, యాచ్ఞా=అడుగుటకును, ప్రేమాణః=ప్రేమకును పేరు. విస్రంభమనఁగా విశ్వాసమని కొందఱు, పరిచయమని కొందఱు.

(విరోధేఽపి) సముచ్ఛ్రయః. ౩౦౭

సముచ్ఛ్రయః ॥పు॥ ఇది, విరోధే=వైరమునకును, అపిశబ్దమువలన పొడవునకును పేరు.

విషయో (యస్య యో జ్ఞాత స్తత్ర శబ్దాదికే

విషయః॥పు॥ఇది, యస్య = ఎవనిచేత, యః= ఏది, జ్ఞాతః=పరిచయము చేయఁబడునో, తత్ర=

ష్వపి),

దానికిని, శబ్దాదికేషు=శబ్దస్పర్శ రూపరసగంధములకును, అపిశబ్దమువలన దేశమునకును పేరు.

(నిర్యాసేఽపి) కషాయోఽ(స్త్రీ)

కషాయః ॥స్త్రీ॥ ఇది, నిర్యాసే = కషాయమునకును, అపిశబ్దమువలన ఒగరునకును, మైపూఁతకును, పరిమళించుదానికిని పేరు.

(సభాయాం చ) ప్రతిశ్రయః. ౩౦౮

ప్రతిశ్రయః ॥పు॥ ఇది, సభాయామ్ = సభకును, చకారమువలన నునికిపట్టునకును, గృహమునకును పేరు.

ప్రాయో (భూమ్న్యన్తగమనే)

ప్రాయః ॥పు॥ ఇది, భూమ్ని=బాహుళ్యమునకును, అన్తగమనే=మరణార్థమై యాహారము లేకయుండుటకును పేరు. ఇదిగాక సమాసమునం దుత్తరపదమయి సదృశార్థమగును.

మన్యు (ర్దైన్యే క్రతౌ క్రుధి),

మన్యుః॥పు॥ఇది, దైన్యే = దైన్యమునకును, క్రతౌ=యజ్ఞమునకును, క్రుధి=కోపమునకును పేరు.

(రహస్యోపస్థయో) ర్గుహ్యం

గుహ్యమ్॥ఇది, రహస్య=దాఁచఁదగినదానికి పేరైనపుడు॥త్రి॥ఉపస్థయోః=స్త్రీపురుషగుహ్యావయవములకు పేరైనపుడు ॥న॥, తాఁబేటికి॥పు॥

సత్యం (శపథతథ్యయోః). ౩౦౯

సత్యమ్॥ఇది, శపథ=ఆనకు పేరైనపుడు ॥న॥, తథ్యయోః = నిజమునకు పేరైనపుడు ॥త్రి॥, యుగభేదలోకభేదములకును పేరని కొందఱు.

వీర్యం (బలే ప్రభావే చ)

వీర్యమ్॥న॥ ఇది, బలే=సత్తువకును, ప్రభావే=ద్రవ్యశక్తికిని, చకారమువలన రేతస్సునకును, తేజస్సునకును పేరు.

ద్రవ్యం (భవ్యేగుణాశ్రయే),

ద్రవ్యమ్॥న॥ఇది, భవ్యే=మంచిపదార్థమునకును, గుణాశ్రయే=గుణాశ్రయమైన వస్తువునకును పేరు. భవ్యుఁడనఁగా భాగ్యసంపన్నుఁడనియు, యోగ్యుఁడనియు కొందఱు.

ధిష్ణ్యం (స్థానే గృహే భేఽగ్నౌ)

ధిష్ణ్యమ్॥ఇది, స్థానే=తావునకును, గృహే=ఇంటికిని, భే=నక్షత్రమునకును పేరయినపుడు ॥న॥, అగ్నౌ = అగ్నిపేరయినపుడు॥పు॥.

భాగ్యం (కర్మ శుభాశుభమ్). ౩౧౦

భాగ్యమ్॥న॥ఇది, శుభాశుభమ్=శుభమును అశుభమునైన, కర్మ=కర్మమునకును పేరు.

(కశేరుహేమ్నో) ర్గాఙ్గేయం

గాఙ్గేయమ్॥న॥ఇది, కశేరు = తామరకలువ మొదలయినదానిదుంపకును, హేమ్నః = బంగారమునకును పేరు.

విశల్యా (దన్తికాఽపిచ),

విశల్యా॥స్త్రీ॥ఇది, దన్తికాచ=దంతిచెట్టునకును, అపిశబ్దమువలన పాపరచెట్టునకును, తఱిగోట్టుచెట్టునకును, నాఁగేటిచాలికూరకును పేరు.

వృషాకపాయీ (శ్రీగౌర్యో)

వృషాకపాయీ ॥స్త్రీ॥ ఇది, శ్రీ = లక్ష్మికిని, గౌర్యోః=పార్వతికిని పేరు.

రభిఖ్యా (నామశోభయోః). ౩౧౧

అభిఖ్యా ॥స్త్రీ॥ ఇది, నామ=నామధేయమునకును, శోభయోః=కాంతికిని పేరు.

(ఆరమ్భో నిష్కృతిశ్శిక్షా పూజనం సంప్రధారణమ్, ఉపాయః కర్మ చేష్టాచ చికిత్సాచ నవ) క్రియాః. ౩౧౨

క్రియాః॥స్త్రీ॥ఇది, ఆరమ్భః=ఉద్యోగమునకును, నిష్కృతిః=ప్రాయశ్చిత్తమునకును, శిక్షా=శిక్షకును, పూజనమ్=పూజనమునకును, సంప్రధారణమ్=వ్యవహారమునందునిశ్చయమునుబుట్టించులిఖితసాక్ష్యాదులకును, ఉపాయః=ఉపాయమునకును, కర్మ=వ్యాపారమునకును, చేష్టా=బుద్ధిపూర్వకవ్యాపారమునకును, చికిత్సా=చికిత్సకును, నవ=ఈతొమ్మిదింటికిని, చకారమువలన ధాత్వర్థము మొదలయినదానికిని పేరు.

ఛాయా (సూర్యప్రియా కాన్తిః ప్రతిబిమ్బమనాతపః),

ఛాయా॥స్త్రీ॥ఇది, సూర్యప్రియా=సూర్యుని భార్యకును, కాన్తిః=కాంతికిని, ప్రతిబిమ్బమ్=ప్రతిబింబమునకును, అనాతపః=నీడకును పేరు.

కక్ష్యా (ప్రకోష్ఠే హర్మ్యాదేః కాఞ్చ్యాం మధ్యేభబన్ధనే). ౩౧౩

కక్ష్యా॥స్త్రీ॥ఇది, హర్మ్యాదేః=మేడలు మొదలైనరాజగృహములయొక్క, ప్రకోష్ఠే=అంతరువులకును, కాఞ్చ్యామ్=మొలనూలికిని, మధ్యేభబన్ధనే=ఏనుఁగునడుమునఁగట్టుమోకునకును పేరు.

కృత్యా(క్రియాదేవతయోః త్రిషు భేద్యే ధనాదిభిః),

కృత్యా॥ ఇది, క్రియా=చేయుటకును, దేవతయోః = దేవతావిశేషమునకును పేరయినపుడు ॥స్త్రీ॥,ధనాదిభిః=ధనాదులచేత, భేద్యే=లోఁబఱచుకొనందగిన పరరాష్ట్రరాజులు మొదలయిన వారికి పేరైనపుడు॥త్రి॥

జన్యం (స్యాజ్జనవాదేఽపి)

జన్యమ్॥ఇది,జనవాదే=లోకాపవాదమునకును, అపిశబ్దమువలన యుద్ధమునకును పేరైనపుడు ॥త్రి॥ పెండ్లికొడుకు చెలికాండ్రకును, పెండ్లికొమారితభృత్యాదులకును, తండ్రికిని పేరైనపుడు ॥పు॥

జఘన్యోఽ (న్త్యేఽధమేఽపి చ). ౩౧౪

జఘన్యః॥త్రి॥ఇది, అన్త్యే = వెనుకఁబుట్టినవానికిని,అధమే చ=అధమునికిని, అపిశబ్దమువలనతోఁక గోరిసె శిశ్నములకును పేరు.

(గర్హ్యాధీనౌ చ) వక్తవ్యో

వక్తవ్యః ॥త్రి॥ ఇది, గర్హ్యే=కుత్సితునికిని, అధీనే = చెప్పినట్టుచేయువానికిని, చకారమువలన పలుకందగిన శబ్దములకును పేరు.

కల్యో (సజ్జనిరామయౌ),

కల్యః॥త్రి॥ఇది, సజ్జ=సంపాదింపఁబడినదానికిని, నిరామయే=రోగములేనిదానికిని పేరు.

(ఆత్మవానపేతోఽర్థా) దర్థ్యో

అర్థ్యః॥త్రి॥ఇది, ఆత్మవాన్=ఎఱుకగలవానికిని, అర్థాత్=అర్థమువలన, అనపేతః=ఎడఁబాయనివానికిని పేరు.

పుణ్యం (తు చార్వపి). ౩౧౫

పుణ్యమ్॥న॥ఇది, చారు = ఒప్పెడిదానికిని, అపిశబ్దమువలన సుకృతమునకును పేరు.

రూప్యం(ప్రశస్తరూపేఽపి)

రూప్యమ్॥ఇది,ప్రశస్తరూపే=సౌందర్యముగలదానికిపేరయినపుడు॥త్రి॥,అపిశబ్దమువలనముద్రవేసినబంగారునకును,వెండికిని పేరైనపుడు॥న॥

వదాన్యో (వల్గువాగపి),

వదాన్యః॥త్రి॥ఇది, వల్గువాక్=లెస్సగామాటలాడువానికిని,అపిశబ్దమువలనదాతకును పేరు

(న్యాయ్యేఽపి) మధ్య

మధ్యః॥త్రి॥ఇది,న్యాయ్యే=ఉచితమైనదానికిపేరు అపిశబ్దమువలననడుమునకు పేరైనపుడు॥న॥

సౌమ్యం తు (సున్దరే సోమదైవతే). ౩౧౬

సౌమ్యమ్॥త్రి॥ ఇది, సున్దరే=ఒప్పెడుదానికిని, సోమదైవతే=సోముఁడుదేవతగాఁగలహవిస్సూక్తములకును పేరు.

ఇతి యాన్తాః.

య అనునక్షరము తుదనుగల నానార్థక శబ్దములు ముగిసెను.

(నివహావసరౌ) వారౌ

వారః॥పు॥ఇది, నివహ=సమూహమునకును, అవసరౌ=అవసరమునకును పేరు.

సంస్తరౌ (ప్రస్తరాధ్వరౌ),

సంస్తరః ॥పు॥ఇది, ప్రస్తర=దర్భాదులచేతఁ జేయఁబడినపాన్పునకును, అధ్వరౌ=యజ్ఞమునకును పేరు.

గురూ (గీష్పతిపిత్రాద్యౌ)

గురుః ॥పు॥ ఇది, గీష్పతి = బృహస్పతికిని, పిత్రాద్యౌ=తండ్రిమొదలయిన పూజ్యులకును, భారవస్తువునకును పేరు

ద్వాపరౌ (యుగసంశయౌ). ౩౧౭

ద్వాపరః ॥పు॥ ఇది, యుగ=మూఁడవయుగమునకును, సంశయౌ=సంశయమునకును పేరు.

ప్రకారౌ (భేదసాదృశ్యే)

ప్రకారః ॥పు॥ ఇది, భేద = భేదమునకును, సాదృశ్యే=పోలికకును పేరు.

ఆకారా (ఇఙ్గితాఽకృతీ),

ఆకారః॥పు॥ ఇది, ఇఙ్గిత=అభిప్రాయసూచకమయిన చేష్టకును, ఆకృతీ = అభిప్రాయసూచకమయిన ముఖరాగాదివికారమునకును పేరు.

కింశారూ (ధాన్యశూకేషూ)

కింశారుః॥పు॥ ఇది, ధాన్యశూక=వరిముంటికిని, ఇషూ=బాణమునకును పేరు.

మరూ (ధన్వధరాధరౌ). ౩౧౮

మరుః॥పు॥ఇది, ధన్వ=నిర్జలభూమికిని, ధరాధరౌ=పర్వతమునకును పేరు

అద్రయో (ద్రుమశైలార్కాః)

అద్రిః॥పు॥ఇది, ద్రుమ=వృక్షమునకును, శైల=పర్వతమునకును, అర్కాః=సూర్యునికిని పేరు.

(స్త్రీస్తనాబ్దౌ) పయోధరౌ,

పయోధరః ॥పు॥ ఇది, స్త్రీస్తన=స్త్రీస్తనమునకును, అబ్దౌ = మేఘమునకును పేరు.

(ధ్వాన్తారిదానవా

వృత్రః॥పు॥ఇది,ధ్వాన్త=చీఁకటికిని,అరి=శత్రు

వృత్రా

వునకును, దానవాః=వృత్రాసురునికిని పేరు.

(బలి హస్తాంశవః) కరాః. 3౧౯

కరః॥పు॥ఇది, బలి=అప్పనమునకును, హస్త=చేతికిని, అంశవః=కిరణమునకును పేరు.

ప్రదరా (భఙ్గనారీరుగ్బాణా)

ప్రదరః॥పు॥ఇది, భఙ్గ=విఱుచుటకును, నారీరుక్=స్త్రీలయొక్క రక్తస్రావవ్యాధికిని, బాణాః=అమ్మునకును పేరు.

అస్రాః (కచా అపి),

అస్రః[పా]ఆస్రః ॥పు॥ఇది, కచాః=వెండ్రుకలకు పేరు, అపిశబ్దమువలన నెత్తురునకును, కన్నీళ్లకును పేరయినపుడు॥న॥.

(అజాతశృఙ్గో గౌః కాలేఽప్యశ్మశ్రుర్నా చ) తూబరః. 3౨౦

తూబరః॥పు॥ఇది, కాలే=కాలమునందు, అజాతశృఙ్గః=కొమ్ములురాని, గౌః=ఎద్దునకును, అశ్మశ్రుః=గడ్డముమీసము రానిపురుషునికిని పేరు.

(స్వర్ణేఽపి) రాః

రాః॥ఐ-పు॥ఇది, స్వర్ణే=బంగారునకును, అపిశబ్దమువలన పదార్థమునకును పేరు.

పరికరః (పర్యఙ్కపరివారయోః),

పరికరః ॥పు॥ఇది, పర్యఙ్క=మంచమునకును, పరివారయోః=పరివారమునకును పేరు.

(ముక్తాశుద్ధౌ చ) తారః (స్యాత్)

తారః॥పు॥ఇది, ముక్తాశుద్ధౌ = ముత్యాలశుద్ధికి పేరు. చకారమువలన నక్షత్రమునకును, కనుగ్రుడ్డునకును పేరయినపుడు॥స్త్రీ॥, గొప్పధ్వనికిని పేరయినపుడు॥త్రి॥.

శారో (వాయౌ స తు త్రిషు. 3౨౧. కర్బురేఽ)

శారః॥ఇది, వాయౌ=వాయువునకు పేరయినపుడు॥పు॥, కర్బురే=నానావర్ణములుగలవానికి పేరయినపుడు॥త్రి॥.

(థ ప్రతిజ్ఞాఽజి సంవిదాపత్సు) సఙ్గరః,

సఙ్గరః॥పు॥ఇది, ప్రతిజ్ఞా=ప్రతిజ్ఞకును, ఆజి=యుద్ధమునకును, సంవిత్=క్రియానిశ్చయమునకును, ఆపత్సు=ఆపదకును పేరు.

(వేదభేదే గుప్తవాదే), మన్త్రో

మన్త్రః ॥పు॥ ఇది, వేదభేదే=గాయత్ర్యాదివేదమంత్రములకును, గుప్తవాదే = రహస్యాలోచనమునకును పేరు.

మిత్రో (రవావపి). 3౨౨

మిత్రః॥ఇది, రవౌ=సూర్యునికిని పేరైనపుడు॥పు॥ అపిశబ్దమువలన చెలికానికిని పేరైనపుడు॥న॥

(మఖేషు యూపఖణ్డేఽపి) స్వరు

స్వరుః॥పు॥ఇది, మఖ=యజ్ఞమునకును, ఇషు=బాణమునకును, యూపఖణ్డే=యూపస్తంభముయొక్క తునుకకును, అపిశబ్దమువలన వజ్రాయుధమునకును పేరు.

(ర్గుహ్యే) ప్యవస్కరః,

అవస్కరః॥పు॥ఇది, గుహ్యే=స్త్రీపురుషుల గుహ్యప్రదేశమునకును, అపిశబ్దమువలన మలమునకును, కడవయడుగుఅంట్లకును పేరు.

ఆడమ్బర (స్తూర్యరవే గజేన్ద్రాణాం చ గర్జితే). 3౨౩

ఆడమ్బరః॥పు॥ఇది, తూర్యరవే=వాద్యధ్వనికిని, గజేన్ద్రాణాం=ఏనుఁగులయొక్క, గర్జితే=గర్జించుటకును, చకారమువలన సంరంభమునకును పేరు.

అభిహారో (ఽభియోగే చ చౌర్యే సన్నహనేఽపి చ),

అభిహారః॥పు॥ఇది, అభియోగే=అపకారముచేయుటకొఱకు నెదిరించి యాక్రమించుటకును, చౌర్యే = దొంగిలించుటకును, సన్నహనే = ఆయత్తపడుటకును పేరు.

(స్యాజ్జఙ్గమే) పరీవారః (ఖడ్గకోశే పరిచ్ఛదే). 3౨౪

పరీవారః॥పు॥ ఇది, జఙ్గమే=తిరుగుప్రాణికిని, ఖడ్గకోశే = కత్తియొఱకును, పరిచ్ఛదే=పరిజనమునకును పేరు.

విష్టరో (విటపీదర్భముష్టిః పీఠాద్యమాసనమ్),

విష్టరః॥పు॥ఇది, విటపీ=వృక్షమునకును, దర్భముష్టిః=దర్భపిడికిలికిని, పీఠాద్యంఆసనమ్=పీటమొదలయినయాసనములకును పేరు.

(ద్వారి ద్వాఃస్థే) ప్రతీహారః (ప్రతిహార్యప్యనన్తరే). 3౨౫

ప్రతీహారః॥పు॥ఇది, ద్వారి=వాకిలికిని, ద్వాఃస్థే=వాకటికావలివానికిని పేరు అనన్తరే=వాకిటికావలివానికి, ప్రతిహారీ॥న్॥-అనురూపముసుగలదు. వాకిలిగాచుస్త్రీకి, ప్రతిహారీ॥స్త్రీ॥ అని పేరుగలదు.

(విపులే నకులే విష్ణౌ బభ్రు (స్స్యాత్పిఙ్గళే త్రిషు),

బభ్రుః॥ఇది, విపులే నకులే=గొప్పముంగిసకును, విష్ణౌ=విష్ణువునకును పేరయినపుడు॥పు॥, పిఙ్గళే=పచ్చనిదానికి పేరయినపుడు॥త్రి॥.

సారో (బలేస్థిరాంశే చ న్యాయ్యే క్లీబం వరే త్రిషు). 3౨౬

సారః॥ ఇది, బలే=సత్త్వమునకును, స్థిరాంశే=స్థిరాంశమునకును పేరైనపుడు॥పు॥, న్యాయ్యే=యుక్తమునకు పేరయినపుడు॥న॥, వరే=శ్రేష్ఠమునకు పేరయినపుడు ॥త్రి॥.

దురోదరో (ద్యూతకారే పణే ద్యూతే దురోదరమ్), (మహారణ్యే దుర్గపథే) కాన్తారం (పున్నపుంసకమ్). 3౨౭

దురోదరః॥ఇది, ద్యూతకారే=జూదమాడువానికి పేరయినపుడు॥పు॥, పణే=పందెమునకును, ద్యూతే=జూదమునకును పేరైనపుడు॥న॥ కాన్తారమ్॥పు్న॥ఇది, మహారణ్యే=దొడ్డయడవికిని, దుర్గపథే = పోవశక్యముకాని త్రోవకును పేరు.

మత్సరో (ఽన్యశుభద్వేషే తద్వత్కృపణయోః త్రిషు), (దేవాద్వృతే) వర (శ్శ్రేష్ఠే త్రిషు క్లీబ మనాక్ప్రియే). 3౨౮

మత్సరః॥ఇది, అన్యశుభద్వేషే=పరులమేలు చూడఁజాలమికి పేరయినపుడు॥పు॥, మత్సరము గలవానికిని, కృపణునికిని పేరయినపుడు ॥త్రి॥. వరః॥ఇది, దేవాత్ వృతే=దేవతలవలనఁబొందఁబడిన యభీష్టమునకు పేరయినపుడు ॥పు॥, శ్రేష్ఠే = శ్రేష్ఠవస్తువునకు పేరయినపుడు॥త్రి॥, మనాక్ప్రియే = ఇంచుకంత ప్రియమయినదానికి పేరైనపుడు॥న॥అపు డవ్యయమని కొందఱు.

(వంశాఙ్కురే) కరీరో (ఽస్త్రీ తరుభేదే ఘటే చ నా), (నాచమూజఘనే హస్తసూత్రే) ప్రతిసరో (ఽస్త్రియామ్). 3౨౯

కరీరః॥ఇది, వంశాఙ్కురే = వెదురుకొమ్మకు పేరయినపుడు॥పు్న॥, తరుభేదే=వెణుతురుచెట్టునకును, ఘటే=కడవకును పేరయినపుడు ॥పు॥.

ప్రతిసరః॥ఇది, చమూజఘనే=సేనవెనుకదిక్కునకు పేరైనపుడు॥పు॥ హస్తసూత్రే=పెండ్లిలోఁగట్టుకంకణపుదారమునకు పేరయినపుడు ॥పు్న॥.

(యమానిలేన్ద్రచన్ద్రార్క విష్ణుసింహాంశువాజిషు, శుకాహికపిభేకేషు) హరి (ర్నా కపిలే త్రిషు). 3౩౦

హరిః ॥ఇది, యమ=యమునికిని, అనిల=వాయువునకును, ఇన్ద్ర=ఇంద్రునికిని, చన్ద్ర=చంద్రునికిని, అర్క=సూర్యునికిని, విష్ణు=విష్ణువునకును, సింహ=సింహమునకును, అంశు=కిరణమునకును, వాజిషు=గుఱ్ఱమునకును, శుక=చిలుకకును, అహి = పామునకును, కపి = కోఁతికిని, భేకేషు=కప్పకును పేరయినపుడు ॥పు॥, కపిలే=బంగారుచాయ గలదానికి పేరైనపుడు ॥త్రి॥.

శర్కరా (కర్పరాంశే ఽపి)

శర్కరా ॥స్త్రీ॥ ఇది, కర్పరాంశే = పెంచునకును, అపిశబ్దమువలన మొరపనేలకును, పంచదారకును పేరు.

యాత్రా (స్యాద్యాపనే గతౌ),

యాత్రా॥స్త్రీ॥ ఇది, యాపనే=భోజనము మొదలైనవర్తనలకును, గతౌ=గమనమునకును పేరు.

ఇరా (భూవాక్సురాఽప్సు స్యా)

ఇరా॥స్త్రీ॥ఇది, భూ = భూమికిని, వాక్ = వాక్కునకును, సురా=మద్యమునకును, అప్సు=నీళ్లకును పేరు.

త్తన్ద్రీ (నిద్రాప్రమీలయోః). 3౩౧

తన్ద్రీ॥[పా॥]తన్ద్రా॥స్త్రీ॥ ఇది, నిద్రా=నిద్రకును, ప్రమీలయోః=ఒడలెఱుంగకుండుటకును పేరు.

ధాత్రీ (స్యాదుపమాతాఽపి క్షితిరప్యామలక్యపి),

ధాత్రీ॥స్త్రీ॥ఇది, ఉపమాతా=దాదికిని, క్షితిః=భూమికిని, ఆమలకీ = ఉసిరికచెట్టునకును పేరు.

క్షుద్రా(వ్యఙ్గా నటీవేశ్యా సరఘా కణ్టకారికా. 3౩౨. త్రిషు క్రూరేఽధమే ఽల్పే ఽపి) క్షుద్రం

క్షుద్రా॥ఇది, వ్యఙ్గా=అంగహీనురాలికిని, నటీ=నాట్యమాడుస్త్రీకిని, వేశ్యా = వేశ్యకును, సరఘా=తేనెటీఁగకును, కణ్టకారికా=వాఁకుడుచెట్టునకును పేరైనపుడు॥స్త్రీ॥, క్రూరే=క్రూరునికిని, అధమే=అధమునికిని, అల్పే = కొంచెమైనదానికిని, అపిశబ్దమువలన కృపణునికిని పేరు.

మాత్రా (పరిచ్ఛదే, అల్పేచ పరిమాణేచ) మాత్రం (కార్త్స్న్యేఽవధారణే). 333

మాత్రా॥ఇది, పరిచ్ఛదే=పరివారమునకును, అల్పే=కొంచెమునకును, పరిమాణే=కొలఁదికిని, చకారమువలన నక్షత్రావయవమునకును పేరైనపుడు॥స్త్రీ॥, కార్త్స్న్యే = సకలమునకు, అవధారణే=నిశ్చయమునకును పేరయినపుడు॥న॥.

(ఆలేఖ్యాశ్చర్యయోః) శ్చిత్రం

చిత్రమ్॥న॥ ఇది, ఆలేఖ్య=చిత్తరువునకును, ఆశ్చర్యయోః=అద్భుతమునకును పేరు.

కళత్రం (శ్రోణిభార్య

కళత్రమ్॥న॥ఇది, శ్రోణి = పిఱుందునకును,

యోః), (యోగ్యభాజనయోః) పాత్రం

భార్యయోః= పెండ్లమునకును పేరు.

పాత్రమ్॥న॥ ఇది, యోగ్య= యోగ్యునికిని, భాజనయోః=భోజనపాత్రమునకును పేరు. ఇది గాక నద్యాదుల రెండుదరులనడిమికిని పేరు.

పత్త్రం (వాహనపక్షయోః). ౩౩౪

పత్త్రమ్॥న॥ ఇది, వాహన = వాహనమునకును, పక్షయోః=ఱెక్కకును పేరు.

(నిదేశ గ్రన్థయో) శ్శాస్త్రం

శాస్త్రమ్॥న॥ఇది, నిదేశ = ఆజ్ఞకును, గ్రన్థయోః=వ్యాకరణాదిగ్రంథములకును పేరు.

శస్త్ర (మాయుధలోహయోః),

శస్త్రమ్॥న॥ఇది, ఆయుధ=ఆయుధమునకును, లోహయోః=లోహమునకును పేరు.

(స్యాజ్జటాంశుకయో) ర్నేత్రం

నేత్రమ్॥న॥ఇది, జటా = చెట్టువేరునకును, అంశుకయోః = వెలిపట్టు చీరకును పేరు. ఇది గాక కవ్వపుత్రాటికిని, కంటికిని పేరు.

క్షేత్రం (పత్నీ శరీరయోః). ౩౩౫

క్షేత్రమ్॥న॥ఇది, పత్నీ = పెండ్లమునకును, శరీరయోః = దేహమునకును పేరు. ఇదిగాక మడికిని, సిద్ధస్థానమునకును పేరు.

(ముఖాగ్రే క్రోడహలయోః) పోత్రం

పోత్రమ్॥న॥ఇది,క్రోడహలయోః ముఖాగ్రే= పందిమూతికిని నాఁగేటికొనకును పేరు.

గోత్రం (తు నామ్ని చ),

గోత్రమ్॥ ఇది, నామ్ని = నామధేయమునకును, చకారమువలన కులమునకును, బలమునకును పేరైనపుడు ॥న॥, పర్వతమునకు పేరైనపుడు ॥పు॥, భూమికిని, గోసమూహమునకు పేరైనపుడు ॥సీ॥.

సత్త్ర (మాచ్ఛాదనే యజ్ఞే సదా దానే వనే ఽపి చ). ౩౩౬

సత్త్రమ్॥న॥ఇది, ఆచ్ఛాదనే = గృహమునకును, యజ్ఞే = యజ్ఞవిశేషమునకును, సదా దానే=ఎడతెగనియీవికిని, వనేచ = వనమునకును, అపిశబ్దమువలన డంభమునకును పేరు.

అజిరం (విషయే కాయేఽప్య)

అజిరమ్॥న॥ఇది, విషయే=శబ్దాదివిషయములకును, కాయే = శరీరమునకును, అపిశబ్దము

వలన ముంగిలికిని పేరు.

మ్బరం (వ్యోమ్ని వాససి,)

అమ్బరమ్॥న॥ఇది, వ్యోమ్ని = ఆకాశమునకును, వాససి=వస్త్రమునకును పేరు.

చక్రం (రాష్ట్రేఽప్య)

చక్రమ్॥ఇది, రాష్ట్రే= దేశమునకును, అపిశబ్దమువలనసైన్యమునకును, బండికంటికిని,గ్రామసమూహమునకును, కుమ్మరసానకును, ఆయుధవిశేషమునకును పేరైనపుడు॥న॥,చక్రవాకపక్షికిని, సమూహమునకును పేరయినపుడు ॥పు॥.

క్షరం (తు మోక్షేఽపి)

అక్షరమ్॥న॥ఇది,మోక్షే=మోక్షమునకును, అపిశబ్దమువలన అకారాదివర్ణములకును, పరబ్రహ్మకును పేరు. [వలన పాఁకును పేరు.

క్షీర (మప్సు చ) ౩౩౭

క్షీరమ్॥న॥ఇది, అప్సు=నీళ్లకును, చకారము

(స్వర్ణేఽపి) భూరి

భూరి॥ఇది, స్వర్ణే=బంగారమునకు పేరయినపుడు॥న॥,బహుళమునకు పేరైనపుడు॥త్రి॥.

చన్ద్రౌ (ద్వౌ)

చన్ద్రమ్॥ ఇది, బంగారమునకు పేరయినపుడు ॥న॥ [ప] ॥పు॥,అపిశబ్దమువలన చంద్రునికిని, కర్పూరమునకును, కాంపిల్య మనుగంధద్రవ్యమునకును పేరయినపుడు ॥పు॥.

(ద్వారమాత్రేఽపి) గోపురమ్,

గోపురమ్॥న॥ ఇది, ద్వారమాత్రే = వాకిలిమాత్రమునకును, అపిశబ్దమువలన పట్టణపువాకిటికిని, తుంగగడ్డలకును పేరు.

(గుహాదమ్భా)గహ్వరే ద్వే

గహ్వరమ్ ॥న॥ ఇది, గుహా = గుహకును, దమ్భా=కపటమునకును పేరు.

(రహోఽన్తిక) ముపహ్వరే. ౩౩౮

ఉపహ్వరమ్॥న॥ఇది, రహః = ఏకాంతమునకును, అన్తికమ్ = సమీపమునకును పేరు.

(పురోఽధిక ముప) ర్యగ్రా

అగ్రమ్॥ఇది, పురః=ముందరికిని, అధికమ్= అధికమునకును, ఉపరి=మీఁదికిని పేరు ఇదిగాక ప్రధానునికి పేరయినపుడు ॥త్రి॥, గ్రాసచతుష్టయప్రమాణమయిన భిక్షకు పేరయినపుడు ॥న॥.

(న్యాగారే నగరే) పురమ్, మన్దిరం చా

పురమ్ - మన్దిరమ్ ॥న॥-ఈ రెండును, అగారే = ఇంటికిని పట్టణమునకును పేరు.

థ రాష్ట్రో (ఽస్త్రీ విషయేస్యాదుపద్రవే).

రాష్ట్రః॥పు॥ఇది, విషయే = దేశమునకును, ఉపద్రవే=ఉపద్రవమునకును పేరు.

దరో (ఽస్త్రియాం భయే శ్వభ్రే)

దరః ॥పు॥ ఇది, భయే = భయమునకును, శ్వభ్రే=గుంటకును పేరు. ఇదిగాక యించుకంతయనుసర్థమునందు॥అ॥.

వజ్రో (ఽస్త్రీహీరకే పవౌ),

వజ్రః॥పు॥ఇది, హీరకే=వజ్రమనురత్నమునకును, పవౌ=వజ్రాయుధమునకును పేరు.

తన్త్రం (ప్రధానే సిద్ధాన్తే సూత్రవాయే పరిచ్ఛదే). 3౪౦

తన్త్రమ్॥న॥ఇది, ప్రధానే = ప్రధానునికిని, సిద్ధాన్తే=సిద్ధాన్తమునకును,సూత్రవాయే=నూలిపడుగునకును,పరిచ్ఛదే=పరివారమునకును పేరు.

ఔశీర(శ్చామరేదణ్డే) ఉప్యౌశీరం (శయనాసనే),

ఔశీరః॥ ఇది, చామరే=చామరమునకును, దణ్డే = యష్టికిని, చామరదండమునకును పేరైనపుడు ॥పు॥, శయనే=శయనమునకును, ఆసనే=పీఠమునకును పేరైనపుడు॥న॥, శయనమనఁగా నిద్రయనికొందఱు. అపిశబ్దమువలన వట్టివేళ్లసంబంధమైనదానికి పేరైనపుడు॥త్రి॥.

పుష్కరం (కరిహస్తాగ్రే వాద్యభాణ్డముఖే జలే. 3౪౧. వ్యోమ్ని ఖడ్గఫలే పద్మే తీర్థౌషధి విశేషయోః),

పుష్కరమ్॥న॥ఇది, కరిహస్తాగ్రే = ఏనుఁగు తొండముకొనకును,వాద్యభాణ్డముఖే=మద్దెల మొదలైన వాద్యములముఖమునకును, జలే=నీళ్లకును, వ్యోమ్ని = ఆకాశమునకును, ఖడ్గఫలే=కత్తివాదరకును, పద్మే=కమలమునకును, తీర్థే=తీర్థవిశేషమునకును, ఓషధివిశేషయోః = ఓషధివిశేషమునకును పేరు.

అన్తర (మవకాశావధి పరిధానాన్తర్ధి భేద తాదర్థ్యే. 3౪౨ ఛిద్రాఽఽత్మీయ వినా బహి

అన్తరమ్॥న॥ఇది, అవకాశే=ఎడమునకును, అవధి=మర్యాదకును, పరిధానే=కట్టుకోకకును, అన్తర్ధి=వ్యవధానమునకును, భేదే=విశేషమునకును, తాదర్థ్యే=దానికొఱకిదియను నర్థమునకును, ఛిద్రే = రంధ్రమునకును, ఆత్మీయే=తనసంబంధమైనదానికిని, వినా = అదివెలిగాననువినార్థమునకును, బహిః=వెలుపలికిని, అవసరే=అవసరమునకును, మధ్యే = మధ్యప్రదేశమునకును, అన్తరాత్మని = పరమాత్మకును, చకారమువలన, అన్యమైనదానికిని పేరు.

రవసర మధ్యేఽన్తరాత్మనిచ),

(ముస్తేఽపి) పిఠరం

పిఠరమ్॥న॥ఇది,ముస్తే=తుంగగడ్డలకును,అపిశబ్దమువలన కుండకును, కవ్వపుకోలకును పేరు.

(రాజకశేరుణ్యపి) నాగరమ్. 3౪3

నాగరమ్॥న॥ఇది,రాజకశేరుణి=భద్రముస్తలకును[ప] తామరదుంపకును, అపిశబ్దమువలన సొంటికిని పేరు. నగరసంబంధమయినదానికి పేరయినపుడు ॥త్రి॥.

శార్వరం త్వన్ధతమసే ఘాతుకే భేద్యలిఙ్గకమ్),

శార్వరమ్॥ ఇది, అన్ధతమసే = ఘనమయిన చీఁకటికి పేరయినపుడు॥న॥, ఘాతుకే = చంపుస్వభావముగలదానికి పేరయినపుడు ॥త్రి॥.

గౌరో ఽ (రుణే సితే పీతే)

గౌరః॥త్రి॥ఇది, అరుణే = ఎఱుపువస్తువునకును, సితే=తెలుపువస్తువునకును, పీతే=పచ్చనివస్తువునకును పేరు.

(వ్రణకార్యప్య) రుష్కరః. 3౪౪

అరుష్కరః ॥త్రి॥ ఇది, వ్రణకారి = వ్రణముసు చేయుదాని పేరు. అపిశబ్దమువలన జీడిచెట్టునకు పేరయినపుడు ॥పు॥.

జఠరః(కఠినేఽపి స్యా)

టీ. ఓమ్-ఏవమ్-పరమమ్ ॥అ॥ ఈ 3ను, మతే=అంగీకరించుటయందు వర్తించును, ॥ఉ॥ ఓమిత్యుక్తవతోఽథశార్ఙ్గిణఇతి; ఏవంయదాత్థభగవన్; తతః పరమ మిత్యుక్త్వా.

సమన్తతస్తు పరిత స్సర్వతో విష్వ (గిత్యపి.) ౪౨౪

టీ. సమన్తతః-పరితః-సర్వతః-విష్వక్ ॥అ॥ ఈ౪ను, ఇత్యపి అన్నందున సమన్తాత్ - అనునదియు, అంతటను, అనునర్థమునందు వర్తించును,

ఉ॥ సమన్తతోవర్షతిమేఘసఙ్ఘః; ఆయాన్తిపరతఃశ్రియః; త్వంసర్వతోగామిచసాధకంచ; విష్వక్తటేషు పతతి స్ఫుట మన్తరిక్షమ్.

మూ. (అకామానుమతౌ) కామ

టీ. కామమ్ ॥అ॥ ౧, అకామ=మనసురాక, అనుమతౌ = అంగీకరించుటయందు వర్తించును, ॥ఉ॥ కామంనృపాస్సన్తుసహస్రశోఽన్యే. కొందఱు 'ఆకామానుమతౌ' అనుపాఠము నంగీకరించి మిక్కిలి యంగీకరించుటయందు వర్తించు ననిరి.

(మసూయో పగమేఽ)స్తుచ,

టీ. అస్తు - చకారమువలన - భవతు ॥అ॥ ఈ౨ను, అసూయా = ఓర్వమిచేత, ఉపగమే = పొందుటయందు, అనఁగాఁ గోపముచే నంగీకరించుటయందు వర్తించును, ॥ఉ॥ ధావన్నేవదశాననఃప్రహరతే మత్ప్రేయసీ మస్తువా; భవతి భవత్వసుహృజ్జన స్సకామః.

ననుచ (స్స్యాద్విరోధోక్తౌ)

టీ. ననుచ ॥అ॥ ౧, విరోధ=ఒకఁడు పలికినందుకువిరుద్ధముగా, ఉక్తౌ= పలుకుటయందు వర్తించును,॥ఉ॥ ననుచాత్ర తుగాగమః కథం భవతి.

కచ్చి (త్కామప్రవేదనే). ౪౨౫

టీ. కచ్చిత్ ॥అ॥ ౧, కామ = ఇష్టార్థమును, ప్రవేదనే = తెలియఁజేయుట యందు, అనఁగా నిష్టార్థప్రశ్నయందు వర్తించును, ॥ఉ॥ కచ్చిజ్జీవతి మేమాతా.

మూ. నిష్షమం దుష్షమం (గర్హ్యే)

టీ. నిష్షమమ్-దుష్షమమ్ ॥అ॥ ఈ౨ను, గర్హ్యే = నిందింపఁదగినదానియందు వర్తించును, ॥ఉ॥ నిష్షమంవక్తిమూర్ఖః; దుష్షమంవర్తతేవధూః.

యథా స్వంతు యథాయథమ్,

టీ. యథాస్వమ్-యథాయథమ్ ॥అ॥ ఈ౨ను, తమతమవస్తువులను నర్థమునందును తామతామనునర్థమునందును వర్తించును, ॥ఉ॥ యథాస్వమాశ్రమైశ్చక్రే; యథాయథంపలాయన్తః.

మృషా మిథ్యా (చ వితథే)

టీ. మృషా - మిథ్యా ॥అ॥ ఈ౨ను, వితథే = అసత్యమునందు వర్తించును; ॥ఉ॥ ఉచ్చాప్రియసౌన్దర్యగుణామృషోద్యాః; మిథ్యావాదిని దూతి

బాన్ధవజనస్యాజ్ఞాతపీడాగమే

యథార్థం తు యథాతథమ్. ౪౨౮

టీ. యథార్థమ్ = యథాతథమ్ ॥అ॥ ఈ ౨ను, సత్యమునందు వర్తించును, ॥ఉ॥ యథార్థముక్తవాన్నాన్యత్; గురుర్వ్యక్తియథాతథమ్.

మూ. (స్యు) రేవం తు పునర్వై వే (త్యవధారణవాచకాః),

టీ. ఏవం-తు-పునః-వా-ఏవ॥ ఈ ౫ను, అవధారణవాచకాః = ఇదియ యనునియమార్థమునందు వర్తించును, ॥ఉ॥ ఏవమేతద్యథా ప్రాహవిష్ణుస్తు జగతాంపతిః; రావణంతు దురాత్మానమ్? భవభిద్రాఘవః పునః, వ్యాసో వాసర్వధర్మజ్ఞః త్వమేవసాక్షాత్కరణీయఇత్యతః, ఇచట "స్యురేవంతు పునర్వైవే త్యవధారణవాచకాః" అనుపాఠము గలదు.

ప్రా (గతీ తార్థకం)

టీ. ప్రాక్ ॥అ॥ ౧-అతీత=జరిగినకార్యముయొక్క అర్థకమ్=అర్థము గలది అనఁగా పోయినకాలమునందు వర్తించును, ॥ఉ॥ ప్రవేదిరే ప్రాక్తనజన్మవిద్యాః.

నూన మవశ్యం నిశ్చయే ద్వయమ్. ౪౨౯

టీ. నూనమ్-అవశ్యమ్ ॥అ॥ ద్వయమ్=ఈ రెండును, నిశ్చయే=నిశ్చయార్థమునందు వర్తించును, ॥ఉ॥ నూనంహన్తాస్మి రావణమ్; అవశ్యం యాతారశ్చిరతరముషిత్వాపి విషయాః.

మూ. సంవ(ద్వర్షే)

టీ. సంవత్ ॥అ॥ ౧-వర్షే=సంవత్సరమందు వర్తించును, ॥ఉ॥ రామః పఞ్చదశేసంవదయోధ్యాం ప్రవివేశహ.

(ఽవరేత్వ)ర్వాక్

టీ. అర్వాక్ ॥అ॥ ౧,అవరే=మేరగాఁజెప్పఁబడ్డువునకుఁ గ్రిందటిదైన కాలమునందును, దేశమునందు వర్తించును, ॥ఉ॥ యామాదర్వాఙ్న భుఞ్జీత, గ్రామాదర్వాఙ్నదీ.

ఆమేవం

టీ. ఆమ్ - ఏవమ్ ॥అ॥ ఈ ౨ను, ఒకఁడుచెప్పినదాని నంగీకరించుట యందు వర్తించును, ॥ఉ॥ ఆంకరోమితవప్రియమ్ ఏవం కుర్మః.

స్వయ (మాత్మనా),

॥ఉ॥ స్వయంకృతప్రసాదస్య.

(అల్పే)నీచైః-

టీ. నీచైః ॥అ॥ ౧, అల్పే=కొంచెమందు వర్తించును, ॥ఉ॥ తథాపి నీచై ర్వినయాదదృశ్యత.

(ర్మహ)త్యుచ్చైః-

టీ. ఉచ్చైః॥అ॥ ౧,మహతి=అధికమందు వర్తించును, ॥ఉ॥ శృఙ్గముచ్చైర్గిరే రిదమ్.

ప్రాయో (భూమ్న్య)-

టీ. ప్రాయః॥అ॥ ౧, భూమ్ని = తఱచుగా ననునర్థమునందు వర్తించును, ॥ఉ॥ ప్రాయో నవవధూః కాన్తమ్.

(ద్రుతే)శనైః.

టీ. శనైః ॥అ॥౧, అద్రుతే=మెల్లగా ననునర్థమునందు వర్తించును, ॥ఉ॥ ఆలిఙ్గతి శనై శ్శనైః.

మూ. సనా (నిత్యే)-

టీ. సనా॥అ॥ ౧, నిత్యే=నిత్యమునందు వర్తించును, ॥ఉ॥ సనాతనః.

బహి (ర్బాహ్యే)-

టీ. బహిః॥అ॥ ౧, బాహ్యే=వెలుపలననునర్థమునందు వర్తించును, ॥ఉ॥ దాసీకుమ్భం బహిర్గ్రామాత్.

స్మా(తీతే)-

టీ. స్మ॥అ॥ ౧, అతీతే = కడచెననునర్థమునందు వర్తించును, ॥ఉ॥ సేవతే స్మ శయనం పరాఙ్ముఖీ

ఽస్త(మదర్శనే),

టీ. అస్తమ్॥అ॥ ౧, అదర్శనే = కానరాకుండుటయందు వర్తించును, ॥ఉ॥ అస్తంగతో రావణః, అస్తంగతో భాస్కర ఇతి.

అస్తి(సత్త్వే)-

టీ. అస్తి॥అ॥ ౧, సత్త్వే=కలదనుటయందు వర్తించును. ॥ఉ॥ అస్తి క్షీరాగాః.

(రుషోక్తా) వు-

టీ. ఉ ॥అ॥ ౧, రుషా=కోపముచేత, ఉక్తౌ = పలుకుటయందు వర్తిం

చును ॥ఉ॥ ఉ ఆగత శ్శత్రుః 'రుషోక్త్యా హుమ్' అని పాఠము గలదు, ॥౧॥ వృద్ధాస్తేన విచారణీయచరితా స్తిష్ఠన్తు హుం వర్తతామ్.

ఊం(ప్రశ్నే౽)-

టీ. ఊమ్॥అ॥ ౧, ప్రశ్నయందువర్తించును, ॥ఉ॥ ఆగతశ్శత్రు రూమ్.

(నునయే) త్వయి.

టీ. అయి॥అ॥ ౧, అనునయే=ఊఱడించుటయందు వర్తించును, ॥ఉ॥ అయి ముగ్ధే.

మూ. (తర్కే) ను (స్యా)-

టీ. ను॥ఉ॥ ౧, తర్కే=ఊహయందువర్తించును, ॥ఉ॥ అస్తశైలగహనం ను వివస్వా నావివేశ జలధిం ను మహీం ను 'తర్కేతుస్యాత్' అనుపాఠమునందు, స్యాత్ - అనునది యూహయందు వర్తించునని యర్థము, ॥ఉ॥ స్యాత్కిఞ్చిన్నోపపద్యతే.

దుషా(రాత్రేరవసానే).

టీ. ఉషా॥అ॥౧, రాత్రేః=రాత్రియొక్క, అవసానే = అంతమునందు, అనఁగాఁ బ్రాతఃకాలమునందు వర్తించును, ॥ఉ॥ ఉషాజనాః ప్రబుధ్యన్తే ఉషాతనో వాయురుపైతి మన్దమ్.

నమో(నతౌ),

టీ. నమః॥అ॥౧, నతౌ=నమస్కారమునందు వర్తించును, ॥ఉ॥ నమో విష్ణవే.

(పునరర్థే౽)జ్గ-

టీ. అజ్గ॥అ॥౧, పునః=మఱియునను, అర్థే=అర్థమునందు వర్తించును, ॥ఉ॥మూర్ఖస్తు నావమన్తవ్యః, కి మజ్గ విద్వాన్.

(నిన్దాయాం) దుష్ఠు-

టీ దుష్ఠు॥అ॥ ౧, నిన్దాయామ్=చెడ్డదియనునర్థమునందు వర్తించును, ॥ఉ॥ దుష్ఠువృత్తిర్దుర్జనస్స్యాత్.

సుష్ఠు (ప్రశంసనే). ౪౩౦

టీ. సుష్ఠు॥అ॥ ౧, ప్రశంసనే = మంచి దనుటయందు వర్తించును, ॥ఉ॥ సుష్ఠు భుక్తం మయా గృహే.

మూ. [ఆమా(౽నుగుణ్యే)

టీ. ఆమ ॥అ॥ ౧, ఆనుగుణ్యే=అనుకూలార్థమునందు వర్తించును. ॥ఉ॥ఆమవర్తతే.

(స్మరణే౽) యే-

టీ. అయే ॥అ॥ ౧, స్మరణే = స్మరణమునందు వర్తించును, ॥ఉ॥ అయే పూర్వం కృతం మయా.

ఫ (డ్విఘ్ననిరాకృతౌ).

టీ. ఫట్ ॥అ॥౧,విఘ్న = విఘ్నముయొక్క, నిరాకృతౌ=పోఁగొట్టుట యందు వర్తించును, ॥ఉ॥ అస్త్రాయ ఫట్.

(అజ్గీకృతౌ స్యా) దథకిం-

టీ. అథకిమ్॥అ॥ ౧, అజ్గీకృతౌ=అంగీకారమునందు, స్యాత్ = వర్తించును, ॥ఉ॥ దేవదత్త కిం భోక్ష్యసి? అథకిమ్.

(హీనసంబోధనేతు) రే¦. ౪౩౧

టీ. రే॥అ॥౧, హీన=హీనునియొక్క, సంబోధనే = పిలుచుటయందు వర్తించును, ॥ఉ॥ రేరేపాప మమాన్తికాదపసర. "ఆమానుగుణ్యే" అన్నది మొదలిదివఱకుఁ బ్రక్షిప్తమని కొందఱు.

మూ. సాయం (సాయే)-

టీ సాయమ్॥అ॥ ౧; సాయే=సాయంకాలమునందు వర్తించును,॥ఉ॥ సాయంతనమల్లికాసు.

ప్రగే ప్రాతః(ప్రభాతే)-

టీ. ప్రగే.ప్రాతః॥అ॥ ఈ౨ను, ప్రభాతే=ప్రాతఃకాలమునందు వర్తించును,॥ఉ॥ప్రగే నృపాణా మథ తోరణాద్బహిః; ప్రాతస్సన్ధ్యాముపాసీత.

నికషా(౽న్తికే),

టీ. నికషా ॥అ॥ ౧, అన్తికే = సమీపమునందు వర్తించును, ॥ఉ॥ విలజ్ఘ్య లజ్కాం నికషా హనిష్యతి.

పరుత్పరార్యైషమో(౽బ్దే పూర్వే పూర్వతరే యతి). ౪౩౨

టీ. పరుత్-పరారి-ఐషమః ॥అ॥-ఈ౩ను వరుసగా, పూర్వేఅబ్దే=పోయిన యేఁటియందును, పూర్వతరేఅబ్దే=అంతకుమున్నేఁటియందును, యతి= నడచుచున్న యేఁటియందును వర్తించును, ॥ఉ॥ పరారి సఞ్చితం విత్తం పరున్నష్టమభోగతః, ఐషమ శ్చీయతే యత్నా త్తతః కింవా భవిష్యతి,

మూ. అద్య (త్రాహ్ని)-

టీ. అద్య ॥అ॥ ౧, అత్ర అహ్ని = నడచుచున్న పగటియందు వర్తించును, ॥ఉ॥ నరలోకేఽద్య దుర్లభః.

(థ పూర్వేఽహ్నిత్యాదౌ) **పూర్వోత్తరాపరాత్,**

తథాఽధరాన్యాన్యతరేతరాత్పూర్వేద్యురాదయః. ౪౩౩

టీ. **పూర్వోత్తరాపరాత్**-అధరాన్యాన్యతరేతరాత్=పూర్వ ఉత్తర **అపర అధర అన్య** అన్యతర ఇతర అనుశబ్దములవలనఁబుట్టిన, పూర్వేద్యురాదయః=**పూర్వేద్యుః**, ఉత్తరేద్యుః, అపరేద్యుః, అధరేద్యుః, అన్యేద్యుః, **అన్యతరేద్యుః**, ఇతరేద్యుః అనునవ్యయములు, తొలునాఁడు, **మఱునాఁడు, మఱునాఁటిక్రిందటిదినము**, మఱియొక్కనాఁడు, రెండు **దినములలో** నొకనాఁడు, మఱియొకనాఁడు అనునర్థములయందు వర్తించును, **॥ఉ॥** నిమన్త్రయత పూర్వేద్యుః, నాన్దీముఖాదుత్తరేద్యుర్వివాహః **పరికీర్తితః; ఆగతాన్యపరేద్యుస్తాన్;** అధరేద్యుస్సమాగతాః; **అన్యేద్యు**రాత్మానుచరస్య భావమ్; పఞ్చమీషష్ఠ్యోరన్యతరేద్యుః పితరం ద్రక్ష్యసి; కష్టదినాదితరేద్యుః ప్రియో ద్రష్టవ్యః.

మూ. ఉభయద్యుశ్చోభయేద్యుః-

టీ. **ఉభయద్యుః-ఉభయేద్యుః** ॥అ॥ ఈ౨ను రెండుదినములను నర్థమునందు వర్తించును, ॥ఉ॥ ఉభయద్యురుత్సవః; ఉభయేద్యురుత్సవః.

(పరేత్వహ్ని) పరేద్యవి,

టీ. పరేద్యవి ॥అ॥ ౧, పరేత్వహ్ని = మఱునాఁటియందు వర్తించును, ॥ఉ॥ ద్రష్టాఽస్మి పరేద్యవి సఖాయమ్.

హ్యో (గతేఽ)-

టీ. హ్యః ॥అ॥ ౧, గతే=పోయిన, అహ్ని=దినమందు అనఁగా నిన్న యను**నర్థము**నందు వర్తించును, ॥ఉ॥ హ్యస్సర్వమభవత్కార్యమ్.

(నాగతేఽహ్ని) శ్వః-

టీ. శ్వః ॥అ॥ ౧, అనాగతే = రానట్టి; అహ్ని = దినమందు అనఁగా **ఱేపనునర్థము**నందు వర్తించును, ॥ఉ॥ శ్వః కార్యమద్య కుర్వీత.

పరశ్వ (స్తత్పరేఽహని). ౪౩౪

టీ. పరశ్వః ॥అ॥ ౧, తత్పరే = ఆపతలి, అహని = దినమందు అనఁగా

నెల్లుండియనునర్థమందు వర్తించును, ॥ఉ॥ పరశ్వో వా భవిష్యతి.

మూ. తదా తదానీం-

టీ. తదా-తదానీమ్ ॥అ॥ ఈ౨ను, అప్పుడనునర్థమునందు వర్తించును. ॥ఉ॥ తదాచతుష్మతాం ప్రీతిః; యదాస్యాత్ప్రియయాసఙ్గః తదానీమేవ మేసుఖమ్.

యుగపదేకదా-

టీ. యుగపత్-ఏకదా ॥అ॥ ఈ౨ను, ఒక్కకాలమందనునర్థమందు వర్తించును, **॥ఉ॥** యుగపద్వ్యాప్నశేదిశః; ఏకదామిళితాద్విజాః

సర్వదా సదా,

టీ. సర్వదా-సదా ॥అ॥ ఈ౨ను, ఎల్లపుడనునర్థమందు వర్తించును, ॥ఉ॥ సర్వదా సర్వదోఽసీతి; యాచతే యాచకస్సదా.

ఏతర్హి సమ్ప్రతీదానీ మధునా సామ్ప్రతం (తథా). ౪౩౫

టీ. ఏతర్హి - సమ్ప్రతి-ఇదానీమ్-అధునా - సామ్ప్రతమ్ ॥అ॥ ఈ౫ను, ఇప్పుడనునర్థమునందు వర్తించును, ॥ఉ॥ భవన్తమేతర్హి మనస్విగర్హితే; సమ్ప్రత్యసామ్ప్రతం వక్తుమ్; ఇదానీమస్మి సంవృత్తః; బలావలేపాదధునాఽపి **పూర్వవత్**; కోన్వస్మిన్ సామ్ప్రతం లోకే.

మూ. (దిగ్దేశకాలే పూర్వాదౌ) ప్రాగుదక్ప్రత్యగాదయః,

టీ. ప్రాగుదక్ప్రత్యగాదయః = ప్రాగుదక్ప్రత్యగాద్యవ్యయములు, **పూర్వాదౌ**=పూర్వాదులయిన, దిగ్దేశకాలే = దిగ్దేశకాలములయందు వర్తించును. ప్రాక్ ॥అ॥-ఇది, పూర్వదిక్కునకును, పూర్వదేశమునకును, పూర్వకాలమునకును పేరు. ॥ఉ॥ ప్రాఙ్ముఖోఽన్నానిభుఞ్జీత; ప్రాగ్భాగతః పతదిహేదముపత్యకాసు; ప్రాక్సృష్టేః కేవలాత్మనే. ఉదక్ ॥అ॥ - ఇది, ఉత్తరదిక్కునకును, ఉత్తరదేశమునకును పేరు. ప్రత్యక్ ॥అ॥ - ఇది, పడమటిదిక్కునకును, పడమటిదేశమునకు పేరు.

ఇత్యవ్యయవర్గః = అవ్యయములయొక్క పదసమూహము ముగిసెను.

గ్రంథకర్త తాను గ్రంథాదియందుఁ జేసిన "సంపూర్ణ ముచ్యతే వర్గై ర్నామలిఙ్గానుశాసనమ్" అనుప్రతిజ్ఞ చొప్పున లింగములతోడ **నామములకనుశాసనముకొఱకు వర్గాంతరమును బ్రారంభించుచున్నాఁడు.**

మూ. సలిఙ్గశాస్త్రైస్సన్నాదికృత్తద్ధితసమాసజైః. ౪౩౬
అనుక్తం సఙ్గ్రహే లిఙ్గం సంకీర్ణవదిహోన్నయేత్,

టీ. ఇహసఙ్గ్రహే=ఈలింగాది సంగ్రహవర్గమందును, సలిఙ్గశాస్త్రైః=పాణిని వరరుచి మొదలైనవారిచేతఁజెప్పఁబడిన లింగలక్షణములుగల, 'స్త్రియామీదూద్విరామైకాచ్' అనునది మొదలైన వాక్యములతోఁగూడినట్టి, సన్నాదికృత్తద్ధితసమాసజైః = సనాద్యంతధాతువులమీఁద అప్రత్యయము మొదలైన కృత్ప్రత్యయములవలన కేవలధాతువుల మీఁదికృత్ప్రత్యయములవలనను తద్ధితప్రత్యయములవలనను సమాసములవలనను బుట్టిన వాక్యములచేతను, అనఁగా 'స్త్రీభావాదావనిక్తిన్' మొదలయినకృత్ప్రత్యయములతోఁగూడిన వాక్యములచేతను, 'తల్బహ్వద్దేయేనికడ్యచ్ త్రా' ఇవి మొదలయిన తద్ధితప్రత్యయములతోఁగూడిన వాక్యములచేతను, 'అదన్తైర్ద్విగురేకార్థః' ఇవి మొదలయినసమాసములతోఁ గూడినవాక్యములచేతను అనియర్థము. అనుక్తమ్ = పూర్వవర్గములయందు సంపూర్ణముగాఁజెప్పఁబడని, లిఙ్గమ్=స్త్రీలింగపుంలింగనపుంసకలింగములను, ఉన్నయేత్ = తెలిసికోవలయును. మఱియు దృష్టాంతముచేతను లింగము నెఱుఁగునుపాయమును జెప్పుచున్నాఁడు. సంకీర్ణవత్ = సంకీర్ణవర్గమందువలెఁ బ్రకృతిప్రత్యయార్థాదులచేతను లింగమును తెలిసికొనవలెను.

అవ॥ ఈవర్గమందుఁ జెప్పునట్టిలింగలక్షణములకుఁ బూర్వవర్గములయందుఁ జెప్పినవిశేషవిధులతో విరోధమువచ్చినప్పు డేలక్షణము ప్రవర్తించు ననుసందేహమును పరిహరించుచున్నాఁడు:—

లిఙ్గశేషవిధిర్వ్యాపీ విశేషైర్యద్యబాధితః. ౪౩౭

టీ. లిఙ్గశేషవిధిః='ఈవర్గమందుఁ జెప్పఁబడు సామాన్యమయిన లింగలక్షణము, విశేషైః = ఈశాస్త్రమున నక్కడక్కడఁ జెప్పఁబడిన విశేషవిధులచేత, అబాధితోయది = బాధింపఁబడనిదైన, వ్యాపీ=తాను ప్రవర్తించునదియగును. అనఁగా నీవర్గమందుఁజెప్పులింగలక్షణము పూర్వవర్గములయందుఁజెప్పినవిశేషవిధిని విడిచిపెట్టి కడమదిక్కున నేప్రవర్తించునని తాత్పర్యము. అదియెట్లన, నీవర్గమందు స్వర్గపర్యాయములు పుంలింగములౌనుఅనువిధి 'ద్యోదివౌద్వేస్త్రియామ్'అనువిశేషవిధిచోటప్రవర్తింపదు.

మూ. స్త్రియాం-

టీ. 'స్త్రియాం' అనుపదము 'పుంస్త్వేసభేదానుచరాః' అను పుంలింగాధికారపర్యంత మనువర్తించి వచ్చును, కావున నదివఱకుఁ జెప్పు శబ్దములు స్త్రీలింగములు.

ఈదూద్విరామైకాచ్-

టీ. ఏకాచ్ = ఒకయచ్చుకలిగిన, ఈదూద్విరామా = ఈకారాంత ఊకారాంతశబ్దములు ॥సీ॥, ॥ఉ॥ శ్రీః; ధీః; భూః; భ్రూః;.

సయోనిప్రాణి నామచ,

టీ. యోనికలిగినప్రాణులకుఁ బేరయినశబ్దమును స్త్రీలింగమునందు వర్తించును, ॥ఉ॥ మాతా; యోషిత్; సురభిః; కరేణుః.

నామ విద్యున్నిశా వల్లీ వీణా దిగ్భూ నదీ హ్రియామ్. ౪౩౮

టీ. విద్యుత్ = మెఱపు, నిశా = రాత్రి, వల్లీ = తీఁగె, వీణా=వీణె, దిక్ =దిక్కు, భూ=భూమి, నదీ=నది, హ్రీ=సిగ్గు॥ ఈ ౮ వస్తువులయొక్క, నామ = పేళ్లు, విశేషవిధి=బాధలేనివి ॥సీ॥, ఇచట వీణాపర్యాయములకును హ్రీపర్యాయములకును, 'జ్యాబూజన్తమ్ - ఈదూద్విరామైకాచ్' అనువిధులచేత స్త్రీలింగము సిద్ధించినను విస్పష్టముగాఁ జెప్పినాఁడు. కొందఱు 'వాణీదిగ్భూనదీధియామ్' అని పాఠముగలదనిరి. మొదటిపక్షమునందు హ్రీపర్యాయములయిన మందాక్షవ్రీడశబ్దములు విశేషవిధిబాధ కలవి గనుక నక్కడ నీవిధి లేదు.

మూ. అదన్తైర్ద్విగురేకార్థో-

టీ. అదన్తైః = అకారాంతములయిన యుత్తరపదములతోఁ గూడుకొనియున్న, ఏకార్థోద్విగుః=సమాహారమునందలిద్విగుసమాసము ॥సీ॥, ద్విగుసమాస మన సంఖ్యాపూర్వపదమైన సమాసము, ॥ఉ॥ పఞ్చానాం మూలానాం సమాహారః; పఞ్చమూలీ; త్రిలోకీ.

నస పాత్రయుగాదిభిః,

టీ. పాత్రయుగాదిభిః = ఉత్తరపదములయిన పాత్రయుగాది శబ్దములతోఁ గూడియున్న, సః=ఆద్విగుసమాసము, న=స్త్రీలింగముకాదు, ॥ఉ॥ పఞ్చపాత్రమ్; చతుర్యుగమ్; త్రిభువనమ్.

తల్-

టీ. భావార్థమునందును సమూహార్థమునందును స్వార్థమునందును

విధింపఁబడిన తల్ ప్రత్యయమంతముగాఁగలశబ్దములు॥సీ॥, ॥ఉ॥భావార్థమున, పురుషస్యభావః, పురుషతా; అశ్వతా; సమూహార్థమున, గ్రామాణాం సమూహః; గ్రామతా; జనతా; బన్ధుతా; సహాయతా; స్వార్థమున, దేవ ఏవ, దేవతా.

బృన్దే యేని కడ్యచ్ త్రా-

టీ. బృన్దే=సమూహార్థమునందు విధింపఁబడిన య, ఇని, కడ్యచ్ [పా] కట్యచ్, త్ర, అను ప్రత్యయములంతముగాఁగలశబ్దములు ॥సీ॥, ॥ఉ॥ యప్రత్యయాంతమునకు, పాశానాంసమూహఃపాశ్యా; ఈలాగేఇని ప్రత్యయాంతమునకు ఖలినీ, కడ్యచ్ ప్రత్యయాంతమునకు, రథకడ్యా [పా] రథకట్యా, త్రప్రత్యయాంతమునకు గోత్రా.

వైర మైథుని కాది వున్. ౨౩౯

టీ. వైర=విరోధమునందును, మైథునిక = వివాహమునందును, ఆది శబ్దము చేత వీప్సయందును దండమునందును దానమునందును విధింపఁబడినవున్ అను ప్రత్యయమంతముగాఁగలశబ్దములు ॥సీ॥,॥ఉ॥విరోధమున, అశ్వమహిషయోర్విరోధః ఆశ్వమహిషికా; కాకోలూకికా; వివాహమునఅత్రిభరద్వాజయోర్వివాహః అత్రిభరద్వాజికా; వసిష్ఠకుశికికా; వీప్సయందు, ద్వౌద్వౌపాదౌదదాతిద్విపదికాందదాతి; ద్విశతికాం దదాతి; దండమునందు, ద్వౌపాదౌదణ్డితః ద్విపదికాందణ్డితః ద్విశతికాం దణ్డితః; దానమునందు, ద్వౌపాదౌవ్యవసృజతిద్విపదికాంవ్యవసృజతి; ద్విశతికాంవ్యవసృజతి; వున్ ప్రత్యయము వుఞ్ ప్రత్యయమునకు నుపలక్షణముగనుక వుఞ్ ప్రత్యయాంతములును కొన్నియెడల స్త్రీలింగములౌను, ॥ఉ॥ శిష్యోపాధ్యాయయోర్భావః శైష్యోపాధ్యాయికా; ఇత్యాదులు.

మూ. స్త్రీభావాదావని క్తిన్ణ్వుల్ ణ్వుచ్ క్యబ్యుజ జే ఇఞ్ని శాః,

టీ. స్త్రీభావాదౌ=స్త్ర్యధికారమందలి భావాద్యర్థములయందు విధింపఁబడిన అని-క్తిన్-ణ్వుల్ - ణచ్-ణ్వుచ్-క్యప్-యుచ్-అజ్-అ-ఇఞ్-ని-శ అను ప్రత్యయములంతముగాఁ గలశబ్దములు॥సీ॥, ॥ఉ॥ఆజననిః;ఆకరణిః; ఇచట నాక్రోశమునం దనిప్రత్యయము,కృతిః;భృతిః;ఇచట భావార్థమునందు క్తిన్ ప్రత్యయము, ప్రవాహికా; ప్రచ్ఛర్దికా;ఇచటరోగాఖ్యయందు ణ్వుల్;కారికా;జీవికా;ఇచట ధాత్వర్థమునందు ణ్వుల్, వ్యావక్రోశీ;

ఒకరినొకరు తిట్టుకొనుట, వ్యాత్యుక్షీ, ఒకరిపైనొకరు నీళ్లుచల్లుకొనుట, ఇచట కర్మవ్యతిహారమునందు ణచ్, భవతఃశాయికా, భవతఃఆసికా; ఇచట పర్యాయార్థమునందు ణ్వుచ్, భవానర్హతి ఇక్షుభక్షికామ్; పయఃపాయికామ్; ఇచట అర్హార్థమునందు ణ్వుచ్, ఇక్షుభక్షికాం మేధారయసి; ఓదనభక్షికామ్; ఇచట ఋణార్థమునందు ణ్వుచ్, ఇక్షుభక్షికా మే ఉదపాది ఓదనభక్షికా; ఇచట నుత్పత్తియందలి ణ్వుచ్, ప్రజ్యా; ఇజ్యా; ఇచట భావార్థమునందలి క్యప్, సమజ్యా; నిషద్యా; ఇచట సంజ్ఞయందలి క్యప్, మణ్డనా; ఆసనా; ఇచట భావార్థమునందలి యుచ్, పచా; ఛిదా; మృజా; ఇచట భావార్థమునందలి అజ్, చికీర్షా; జిహీర్షా; ఇచట సన్ ప్రత్యయముమీఁద భావార్థమునందు అప్రత్యయము, కాంకారిమకార్షీః; ఇమాంకారిమకార్షమ్; ఇచట ప్రశ్నాఖ్యానములయందు ఇఞ్, జ్యానిః; గ్లానిః; ఇచట భావార్థమునందు నిప్రత్యయము, శప్రత్యయాంతమునకు, క్రియా; ఇచ్ఛా; ఇత్యాదులు.

ఉణాదిషు నిరూరీశ్చ

టీ. ఉణాదులయందలి నిః ఊః-ఈః అను నీమూఁడు ప్రత్యయములు నంతముగాఁగలశబ్దములు స్త్రీలింగమునందు వర్తించును, నిప్రత్యయమునకు, ॥ఉ॥ శ్రేణిః; శ్రోణిః; ఊప్రత్యయమునకు, ఖర్జూః; ఖణ్డూః; చమూః; ఈప్రత్యయమునకు, తన్త్రీః; లక్ష్మీః; ఇత్యాదులు, అగ్నివహ్నియోని పార్ష్ణి శబ్దములు నిప్రత్యయాంతములయినను పుంలింగములను విశేషవిధియున్నది.

జ్యాబూజన్తం చలం స్థిరమ్. ౨౪౦

టీ. జీ-అనఁగా, జీప్-జీష్-జీన్, అను ప్రత్యయములు, ఆప్-అనఁగా, టాప్-డాప్-చాప్, అను ప్రత్యయములు. ఈయాఱును, ఊజ్ అను ప్రత్యయమును నంతముగాఁగల శబ్దములు, చలమ్=విశేష్యనిఘ్నములు అయినవియు, స్థిరమ్=నియతలింగము లయినవియు ॥సీ॥, విశేష్యనిఘ్నములయిన జ్యంతములకు, ॥ఉ॥ పుంసః ఇయమ్ పౌంస్నీ; ఉపగోరియమ్ ఔపగవీ; నియతలింగములయిన జ్యంతములకు, కరిణీ; కర్త్రీ; ఇచట జీప్, దాక్షాయణీ; గౌరీ; ఇచట జీష్, శార్ఙ్గరవీ; బైదీ; ఇచట జీన్,అజా; ఏడకా; రమా; ఇచట టాప్, సురాజా బహుసీమా; ఇచట డాప్,

కారీషగన్ధ్యా; వారాహ్యా; ఇచట చాప్, రమ్భోరూః; కరభోరూః; ఇచట ఊఙ్, ఇత్యాదులు.

మూ. తత్క్రీడాయాం ప్రహరణం చే న్మౌష్టా పాల్లవా ణ దిక్,

టీ. తత్ = ఆముష్టిపల్లవాదులు, క్రీడాయామ్ = ఈక్రీడయందు, ప్రహరణంచేత్ = ఆయుధమాయెనేని, ఆయర్థమునందు విధింపఁబడిన ణప్రత్యయాంతశబ్దములు స్త్రీలింగమునందు వర్తించును, ॥ఉ॥ ముష్టిః ప్రహరణమస్యాం క్రీడాయామ్; మౌష్టా. ఈలాగున పాల్లవా. ణదిక్ అన్నందున దాండాదులును తెలియవలెను.

మూ. ఘఞో ఞః సా క్రియాఽస్యాం చే ద్దాణ్డపాతా హి ఫాల్గునీ.
శ్యైనంపాతా హి మృగయా తైలంపాతా స్వధేతి దిక్,

టీ. సా క్రియా = ఆదండపాతాదిక్రియ, అస్యాం చేత్ = ఈఫాల్గున్యాదులయందు కలిగినయెడ, ఆయర్థమునందు, ఘఞః = ఘఞంతముమీఁద విధింపఁబడిన, ఞః = ఞప్రత్యయాంతము ॥స్త్రీ॥, ॥ఉ॥ దణ్డపాతోఽస్యాం ఫాల్గున్యామితి దాణ్డపాతా ఫాల్గునీ; శ్యేనపాతోఽస్యాం మృగయాయామితి శ్యైనంపాతా మృగయా; తిలపాతోఽస్యాం స్వధాయామితి తైలంపాతా స్వధా; దిక్ఛబ్దమువలన మౌసలపాతాదులు నీలాగున తెలియవలెను.

స్త్రీస్యా త్కాచి మృణాల్యాది ర్వివక్షాఽపచయే యది. ౨౨౧

టీ. అల్పార్థమునందు వివక్షకలిగినయెడమృణాలీశబ్దము మొదలైన కొన్నిశబ్దములు స్త్రీలింగములౌను. ॥ఉ॥ అల్పంమృణాళమ్ మృణాళీ; అల్పోఘటః ఘటీ, ఇట్లే, శస్త్రీ; విషాణీ, పీఠీ, ఖర్జూరీ; అనునివి మొదలయినవి తెలియవలెను కొన్ని యన్నందున అల్పోవృక్షః వృక్షకః; ఇత్యాదులు స్త్రీలింగములుకావు ఇచటఁ గొందఱు స్త్రీత్వమని చెప్పి స్త్రీత్వవివక్షయందు మృణాల్యాదిశబ్దములు స్త్రీలింగము లందురు.

ఈప్రకారముగా లక్షణముచేత లింగనిర్ణయమునుజెప్పి యిఁకను కకారాంతాదిక్రమమున లింగనిర్ణయమును జెప్పుచున్నాఁడు.

మూ. లఙ్కా శేఫాలికా టీకా ధాతకీ పఞ్జికాఽఽఢకీ,
సిధ్రకా శారికా హిక్కా ప్రాచి కోల్కా పిపీలికా. ౨౨౩
తిన్దుకీ కణికా భఙ్గీ సురఙ్గా సూచి మాచయః,
పిచ్ఛా వితణ్డా కాకిణ్య శ్చూర్ణి శ్శాణీ ద్రుణీ దరత్. ౨౨౪
సాతిః కన్థా కథాఽఽసన్దీ నాభీ రాజసభాఽపి చ,
ఝల్లరీ చర్చరీ పారీ హోరా లట్వా చ సిధ్మలా. ౨౨౫
లాక్షా లిక్షా చ గణ్డూషా గృధ్రసీ చమసీ మసీ,

టీ. లంకాశబ్దము మొదలు మసీశబ్దపర్యంతము ౨౩ శబ్దములు స్త్రీలింగములు. ఈశబ్దములకర్థము, లఙ్కా=రావణపట్టణము, శేఫాలికా=వావిలి, టీకా=వ్యాఖ్యానగ్రంథము, ధాతకీ = ఆరెమ్రాను, పఞ్జికా = వ్యాఖ్యానగ్రంథవిశేషము, ఆఢకీ=తువరిమన్ను, సిధ్రకా=బిల్లుమ్రాను, శారికా=గోరువంకపిట్ట, హిక్కా=వెక్కిళ్లు, ప్రాచికా = అడవియీఁగ, ఉల్కా=కొఱవి, పిపీలికా=చీమ, తిన్దుకీ=తుమ్మికిచెట్టు, కణికా=పరిమాణవిశేషము, వ్రీహిభేదమును, గోదుమపిండియనికొందఱు. భఙ్గీ=రచనాప్రకారము, సురఙ్గా=కన్నము, సూచిః=సూది, మాచిః = దేశవిశేషము, వీచియనికొందఱు. పిచ్ఛా=గంజియు, బూరుగబంకయు, వితణ్డా=స్వపక్షస్థాపనములేనివాదము, కాకిణీ=కర్షమెత్తులో నాలవపాలు, పలములో నాలవపాలనికొందఱు. చూర్ణిః=భాష్యము, శాణీ = సాన, ద్రుణీ=చెవిఁదూఱుపాము, తాఁబేలనికొందఱు, దరత్ = విషముపుట్టుదేశము, చఱియయనికొందఱు, సాతిః = దానము, తీవ్రవేదనయనికొందఱు. కన్థా=బొంత, కథా=చరిత్ర, ఆసన్దీ=పెండ్లిపీఁట, శవవాహనమని కొందఱు. నాభిః=బొడ్డు, రాజసభా = రాజుకొలువుకూటము, ఝల్లరీ=వాద్యవిశేషము, చర్చరీ = నృత్తవిశేషము, పారీ = పాలుపిదుకుకుండ, పెరుఁగుచిలుకుకుండయని కొందఱు, హోరా = లగ్నాంశము, లట్వా = ఊరఁబిచ్చుక, సిధ్మలా=పూతిమత్స్యక్షోదము, సిబ్బెముగలదియు, లాక్షా = లత్తుక; లిక్షా=పేను, గణ్డూషా = పుక్కిలించుట, గృధ్రసీ=రొండిలోనివాతవ్యాధి, చమసీ=సోమపానపాత్రము, మసీ=మసి.

ఇతి స్త్రీలింగశేషః.

పుంస్త్వే

టీ. ముందు నపుంసకే అనువఱకుఁ జెప్పఁబడుశబ్దములు పుంలింగమందు వర్తించుననుట.

సభేదానుచరా స్సపర్యాయా స్సురాసురాః. ౨౨౬

టీ. సపర్యాయాః = అమర నిర్జరాది పర్యాయములతోడను దైత్య

దైతేయాదిపర్యాయములతోడను కూడుకొనియున్న, సురాసురాః = సురశబ్దమును అసురశబ్దమును, సభేదానుచరాః=తమతమలోవిశేషములయిన యింద్రాగ్న్యాదిదేవతలపేళ్లతోను నముచిశంబరరావణాది రాక్షసులపేళ్లతోను తమతమయనుచరులయిన హాహా హూహూ మాతర పింగళాదులపేళ్లతోను చండముండ ప్రహస్తాదులపేళ్లతోను పుంలింగములౌను. ఈశబ్దములలో విశేషవిధిగలశబ్దములం దీవిధి ప్రవర్తింపదు.

మూ. స్వర్గ యాగాద్రి మేఘాబ్ధి ద్రు కాలాసి శరారయః,
కర గణ్డోష్ఠ దోర్దన్త కణ్ఠ కేశ నఖ స్తనాః. ౨౨౭

టీ. స్వర్గ=స్వర్గము, యాగ = యజ్ఞము, అద్రి=పర్వతము, మేఘ = మేఘము, అబ్ధి=సముద్రము, ద్రు=వృక్షము, కాల=కాలము, అసి = ఖడ్గము, శర=బాణము, అరి=శత్రువు, కర=హస్తమును, అప్పనమును, కిరణమును, గణ్డ=కపోలము, ఓష్ఠ=అధరము, దోః=బాహువు, దన్త = దంతములు, కణ్ఠ=కంఠము, కేశ = కేశములు, నఖ = గోళ్లు, స్తన=స్తనములు, ఈ ౨౨ - వస్తువుల పేళ్లుసంభవించిన దిక్కున వీనివిశేషముల పేళ్లును ॥పు॥ వీనిలో దేనికి విశేషవిధి యున్నదో యక్కడ నీవిధి ప్రవర్తింపదు. అది యేలాగన, స్వర్గవాచకములయిన, ద్యోదివ్ శబ్దములును, వృక్షవిశేషవాచకములయిన హరిచందనశింశుపాశబ్దములును, కాలవిశేషవాచకములయిన తిథిప్రతిపదాదులును, బాణవాచకమయిన ఇషుశబ్దమును, కిరణవాచకములయిన దీధిత్యాదులును, ఓష్ఠవాచకములయిన దశనవాసశ్శబ్దములును, బాహువాచకములయినభుజబాహువులును, దంతవిశేషవాచకములయిన దంష్ట్రాశీర్విషాణశబ్దములును, కేశవిశేషవాచకములయిన జటాసటాశబ్దములును, నఖవాచకములయిన నఖనఖరశబ్దములును విశేషవిధిగలిగియున్నవి గనుక నక్కడ నీవిధి ప్రవర్తింపదు.

మూ. అహ్నాహాన్తాః.

టీ. అహ్నాంతములైన పూర్వాహ్ణాపరాహ్ణాదిశబ్దములును, అహాంతములైన ద్వ్యహత్ర్యహాదిశబ్దములును ॥పు॥, అత్యహ్నో భోజనమ్-నిరహ్నో వేళా; అనుదిక్కుల నన్యపదార్థము నపుంసకమయిన స్త్రీలింగమయినను అహ్నాంతశబ్దములు పుంలింగములే యని కొందఱు.

క్ష్వేళభేదా

టీ. విషవిశేషవాచకములయిన సౌరాష్ట్రికశౌక్లికేయాదిశబ్దములు ॥పు॥, కాకోల కాలకూటాదిశబ్దములకు విశేషవిధి యున్నందున నచ్చట నీవిధి ప్రవర్తింపదు.

రాత్రాన్తాః ప్రాగసఙ్ఖ్యకాః,

టీ. ప్రాగసఙ్ఖ్యకాః = సంఖ్యాపూర్వపదములుగాని, రాత్రాన్తాః = రాత్రాంతములయిన పూర్వరాత్ర అపరరాత్ర అర్ధరాత్రాదిశబ్దములు,॥పు॥ రాత్రాంతమయినను సమాహారమునందు 'అహోరాత్రమ్'అని కలదు. అతిరాత్రః అనుదిక్కున నన్యపదార్థముభిన్నలింగమయినను॥పు॥, అనికొందఱు,సఙ్ఖ్యాపూర్వపదమైనపుడు, గణరాత్రమ్-పఞ్చరాత్రమ్ - అని ॥న॥

శ్రీవేష్టా (ద్యాశ్చ) నిర్యాసా

టీ. శ్రీవేష్ట-శ్రీవాస - సరళద్రవ-అనునవి మొదలైనవి, నిర్యాసాః= మ్రానిబంకపేళ్లు ॥పు॥.

అసన్నన్తా అబాధితాః. ౨౨౮

టీ అబాధితాః = విశేషవిధులచేత బాధింపఁబడని, అసన్నన్తాః=అఙ్గిరస్ పురోధస్ మొదలయినయసంతములును, సుపర్వన్ ప్లీహన్ మొదలయిన యన్నంతములును॥పు॥, అబాధితాః-అన్నందున 'యశస్ పయస్ నామన్' అనుదిక్కుల నీవిధి ప్రవర్తింపదు.

మూ. కశేరు జతు వస్తూని హిత్వా తు రు విరామకాః,

టీ కశేరు జతువస్తూని=కశేరు జతు వస్తుఅనుశబ్దములును, హిత్వా= విడిచి, తురువిరామకాః=తు అనువర్ణము నంతముగాఁగల హేతుసేతు మొదలైనశబ్దములును, రు అనువర్ణము నంతముగాఁగల చరు గురు మొదలైనశబ్దములును ॥పు॥, కశేరుజతువస్తుశబ్దములు॥న॥, ఇది యుపలక్షణముగనుక దారుశ్మశ్రు కుస్తుమ్బురు మస్తు శబ్దములును ॥న॥.

కషణభమరోపాన్తాయద్యదన్తా అమీ అథ. ౨౨౯

మూ. పథనయసటోపాన్తా

టీ క-ష-ణ-భ-మ-ర-ప-థ-న-య-స-ట-ఈ ౧౨ - వర్ణములు నుపాంతములుగాను అకారమంతముగానుగలిగినశబ్దములు॥పు॥వరుసగా, ॥ఉ॥ అర్కః ; స్ఫటికః ; వృషః ; నికషః ; గణః ; గుణః ; కుమ్భః ; కలభః ;

వ్యామః; గ్రామః; హారః; సారః; ధూపః; సూపః; అర్థః; శపథః; స్తనః; జనః; కులాయః; తన్తువాయః; రసః; దాసః; ఘటః; పటః; ఇత్యాదులు.

గోత్రాఖ్యాశ్చరణాహ్వయాః,

టీ. గార్గ్యః - వాసిష్ఠః-అనునవి మొదలయిన గోత్రాపత్యమును జెప్పు పేళ్లును శఠః-బహ్వృచః - ఛన్దోగః-అనునవి మొదలయిన వేదశాఖాధ్యేతల పేళ్లును ॥పు॥.

నామ్న్యకర్తరి భావే చ ఘఞజబ్నఙ్ణఘాథుచః. ౨౫౦

టీ. నామ్ని = సంజ్ఞయందును, అకర్తరి=కర్తృవ్యతిరిక్తకారకము నందును, భావేచ=ధాత్వర్థమాత్రమునందును; యథాసంభవముగావిధింపఁబడినఘఞ్ అచ్ అప్ నఙ్ ణ ఘ అథుచ్ అను నీయేడుప్రత్యయములంతముగాఁ గలశబ్దములు విశేషవిధిలేనిచోట ॥పు॥ సంజ్ఞయందు ఘఞునకు ॥ఉ॥ పాదః; రోగః; వేశః; కర్తృవ్యతిరిక్తకారకమునందు ఘఞునకు ప్రక్రియత ఇతి ప్రాకారః; ప్రసీదన్త్యస్మిన్నితిప్రాసాదః, రజ్యతే అనేనేతి రాగః; భావార్థమునందు ఘఞునకు త్యాగః; భోగః; అచ్ప్రత్యయమునకు నయః; జయః; చయః; అప్ప్రత్యయమునకు కరః; గరః; లవః; నఙ్ప్రత్యయమునకు యజ్ఞః; యత్నః; ణప్రత్యయమునకు న్యాదః; ఘప్రత్యయమునకు ఉరశ్ఛదః; దన్తచ్ఛదః; అథుచ్ప్రత్యయమునకు వమథుః, వేపథుః, ఇత్యాదులు.

మూ. ల్యుః కర్తరి

టీ కర్తరి = కర్త్రర్థమునందు విధింపఁబడిన, ల్యుః=ల్యుప్రత్యయాంతములైన, నన్దనః-రమణః-దహనః - అనునవి మొదలయినశబ్దములు ॥పు॥.

మని జ్భావే

టీ. భావే=భావార్థమునందు విధింపఁబడిన, ఇమనిచ్=ఇమనిచ్ప్రత్యయాంతములయినప్రథిమన్-గరిమన్-అనునవి మొదలయినశబ్దములు ॥పు॥

కో ఘోః కిః ప్రాది తోఽన్యతః

టీ. కిః=భావార్థమునందు విధింపఁబడిన కిప్రత్యయాంతములయిన, ప్రస్థః - విఘ్నః-ఆఖూత్థః - శ్వేనోత్థః-అనునవి మొదలయినశబ్దములును, ప్రాదితః=ప్ర-పరా అను నవి మొదలయిన యుపసర్గలకంటె, అన్యతః=వేఱయినసుబంతమునుకర్మపదముగాఁగల, ఘోః=ఘుసంజ్ఞికధాతువుమీద

నధికరణార్థమునందు విధింపఁబడిన, కిః = కిప్రత్యయాంతములయిన అమ్బుధిః-ఇషుధిః-అనునవి మొదలయిన శబ్దములు ॥పు॥.

ద్వన్ద్వేఽశ్వబడబా వశ్వబడబా న సమాహృతే. ౨౫౧

టీ. సమాహారవ్యతిరిక్తమయినఅశ్వబడబా అనుద్వంద్వసమాసరూపమయినశబ్దము॥పు॥,ఇచట "పూర్వవదశ్వబడబౌ" అనుసూత్రమునందు ద్వివచనము వివక్షితము గాదని తెలియఁజేయుటకై అశ్వబడబాః అని బహువచనమును ప్రయోగించినాఁడు- సమాహారమునందు॥న॥.

మూ. కాన్త సూర్యేన్దుపర్యాయపూర్వోఽయః పూర్వకోఽపి చ,

టీ. సూర్యపర్యాయశబ్దములును చంద్రపర్యాయశబ్దములును అయశ్శబ్దమును పూర్వములుగాఁగల కాంతశబ్దము ॥పు॥, ॥ఉ॥ సూర్యకాన్తః; రవికాన్తః; ఇన్దుకాన్తః; చన్ద్రకాన్తః; అయస్కాన్తః; అపిచ అన్నందున లోహకాన్తశబ్దమును ॥పు॥ అని కొందఱు.

మూ. వటక శ్చానువాకశ్చ రల్లకశ్చ కుడఙ్గకః ౨౫౨
పుఙ్ఖో న్యూఙ్ఖ స్సముద్గశ్చ విటపట్ట ధటాః ఖటః,
కోట్టాఽరఘట్ట హట్టాశ్చ పిణ్డ గోణ్డ పిచణ్డవత్. ౨౫౩
గడుః కరణ్డో లగుడో వరణ్డ శ్చ కిణో ఘుణః,
దృతి సీమన్త హరితో రోమన్థోద్గీథ బుద్బుదాః. ౨౫౪
కాసమర్దోఽర్బుదః కున్దః ఫేన స్తూపౌ సయూపకౌ,
ఆతపః క్షత్త్రియే నాభిః కణయ క్షుర కేదరాః. ౨౫౫
పూర క్షురప్ర చుక్రాశ్చ గోల హిఙ్గుల పుద్గలాః,
వేతాళ మల్ల భల్లాశ్చ పురోడాశోఽపి పట్టిసః. ౨౫౬
కుల్మాషో రభస శ్చైవ నకటాహః పతద్గ్రహః,

టీ. వటకశబ్దము మొదలుకొని పతద్గ్రహశబ్దపర్యంతములయిన శబ్దములన్నియు॥పు॥, ఈశబ్దములలోఁ గొన్నిటికి నర్థము; కుడఙ్గకః=పొద, న్యూఙ్ఖః=ఎడతెగకయుచ్చరించినయాఱుఓంకారములు, ధటః=తక్కెడ, ఖటః=తృణవిశేషము, కోట్టః=దుర్గవిశేషము, ఆరఘట్టః=దొడ్డబావి, హట్టః=అంగడివీథి, గోణ్డః=దేశవిశేషము, వరణ్డః = ముఖరోగము, దృతిః=తోలుతిత్తి,ఉద్గీథః=సామవేదప్రణవము, కాసమర్దః=కసింద, స్తూపః = మ

న్ను మొదలయినవానిదిన్నె, కణయః=ఆయుధవిశేషము, కేదరః=వృక్షవిశేషము, పశువిశేషమును, పూరః=ప్రవాహము, క్షురప్రః=శరవిశేషము, చక్రః=పుల్లప్రబ్బలి, గోళః=వర్తులాకారమైన మృత్పిండము మొదలగునవి, ఇంద్రియాధారావయవవిశేషమును, విధవాపుత్త్రుఁడును, హిఙ్గుళః=ఇంగిలీకము, పుద్గలః=జీవుఁడు, పరమాణువును, కుల్మాషః=అర్ధపక్వములైన ముద్గగోధుమాదులు, కుల్మాసః అని కొందఱు, రభసః = త్వర, కటాహః=బహుద్రవ్యాధారమైనమృణ్మయాది భాండవిశేషము, పతద్గ్రహః=తమ్మపడిగ, తక్కినవానియర్థంబు లూహ్యంబులు.

ఇతి పుల్లిఙ్గశేషః.

నపుంసకేన్యత్

టీ. అన్యత్ నపుంసకే = స్త్రీలింగపుంలింగములకంటె వేఱయిన ముందుచెప్పు శబ్దరూపమంతయు నపుంసకముగ వర్తించును. తృతీయేఽన్యచ్చ అనుపాఠమున నిదియ యర్థము.

ఖారణ్య పర్ణశ్వభ్ర హిమోదకమ్. ౨౫౭

మూ. శీతోష్ణ మాంస రుధిర ముఖాక్షి ద్రవిణం బలమ్,
ఫల హేమ శుల్బ లోహ సుఖ దుఃఖ శుభాశుభమ్. ౨౫౮
జలపుష్పాణి లవణం వ్యఞ్జనా న్యనులేపనమ్,

టీ. ఖ=ఆకాశమును, ఇంద్రియమును, ఈయాకాశాది వస్తువులపేళ్లును సంభవించినదిక్కున వీనివిశేషములపేళ్లును విశేషవిధిబాధితములు కానివి॥న॥

మూ. (భయామృత శకృ ద్వస్త్ర చాపాభరణ లాఞ్ఛనమ్. ౨౫౯
దార్వోషధ మృధాపత్య హ్రద యోదరకాకుదమ్,
పత్త్ర నాజిర శృఙ్గార్మ ద్వార బర్హోడు మానసమ్. ౨౬౦
ధ్వాన్తం చా

టీ. ఈశ్లోకము లధికములని కొందఱు చెప్పిరి. ఇందు కర్థము భయము మొదలైన ౨౩ వస్తువులపేళ్లు విశేషవిధిచే బాధింపఁబడనివి॥న॥.

వ్యక్తలిఙ్గస్య భణితౌ యత్ప్రయుజ్యతే),

టీ. అవ్యక్తలిఙ్గస్య=స్త్రీయనిగాని పురుషుఁడనిగాని యెఱుఁగఁబడని వస్తువుయొక్క, భణితౌ = చెప్పుటయందు, యత్ప్రయుజ్యతే=ఏశబ్దము

ప్రయోగింపఁబడుచున్నదో యది ॥న॥, ఇందుకు "స్త్రీవా పుమాన్వా కిం తస్య జాతం తద్బ్రూహి పణ్డిత" అని ॥ఉ॥

కోట్యా శ్శతాదిసఙ్ఖ్యాఽన్యా

టీ. కోట్యాః = కోటిశబ్దముకంటె, అన్యా = వేఱైన, శతాదిసఙ్ఖ్యా = శతసహస్రాది సంఖ్యావాచకములు ॥న॥, కోటిశబ్దము ॥సీ॥

వా లక్షా నియుతం చ తత్.

టీ. లక్షా = లక్షశబ్దము, వా = వికల్పముగా॥న॥, పక్షమునందు॥సీ॥, తత్=ఆలక్షయే, నియుతమ్=నియుత మనిపించుకొనును.

మూ. ద్వ్యచ్క మసిసుసన్నన్తం

టీ. ద్వ్యచ్కమ్ = రెండచ్చులుగలిగిన, అసిసుసన్నన్తమ్=అస్-ఇస్-ఉస్-అన్-అనునివి యంతములుగాఁగల శబ్దములు॥న॥, ॥ఉ॥ అసంతమునకు, యశః; పయః; ఇసంతమునకు, సర్పిః; హవిః; ఉసంతమునకు, వపుః; ధనుః; అన్నంతమునకు, నామ; రోమ; ఇత్యాదులు.

య దనాన్త మకర్తరి,

టీ. అకర్తరి = కర్త్రర్థవ్యతిరిక్తములయిన కరణాధికరణ భావాద్యర్థములయందు విధింపఁబడిన ల్యుట్ప్రత్యయము మొదలయిన ప్రత్యయములకు నాదేశమగు. అనాన్తంయత్=అన అనునది యంతముగాఁగలశబ్దములు॥న॥, కరణార్థమునందు, సాధ్యతేఽనేనేతిసాధనమ్, అధికరణార్థమునందు, అధిక్రియతే అస్మిన్నితి అధికరణమ్; భావార్థమునందు, పచనమ్ ఇత్యాదులు.

త్రాన్తం సలోపధం శిష్టం

టీ. త్రాన్తమ్ = త్ర అనునక్షరము అంతముగాఁగల పత్త్రగాత్రకళత్రాదిశబ్దములును, సలోపధమ్ = లకారోపధములైన కుల ఫల జలాది శబ్దములును, శిష్టమ్=విశేషవిధిబాధితములుగానివి॥న॥, కొందఱు సలోపధ మనుదానికి సకారోపధములును లకారోపధములును నని యర్థము చెప్పి యవస బిసాదులును॥న॥, అందురు. కొందఱు 'త్రాన్తంసనోపధం' అని పాఠముచెప్పి కేవలత్రాంతములైన పాత్రకళత్రాదులును సకారోపధములై త్రాంతములైన వస్త్రశస్త్రాదులును నకారోపధము లై త్రాంతములైన అస్త్రతన్త్రాదులును ॥న॥, అందురు.

రాత్రం ప్రాక్సఙ్ఖ్యయాఽన్వితమ్.

టీ. సఙ్ఖ్యయా ప్రాక్=సంఖ్యావాచకమయిన పూర్వపదముతో, అన్వితమ్=కూడిన, రాత్రమ్ = రాత్రశబ్దము ॥న॥, ॥ఉ॥ గణరాత్రమ్, త్రిరాత్రమ్, ఇత్యాదులు.

మూ. పాత్రాద్యదన్తై రేకార్థో ద్విగు ర్లక్ష్యానుసారతః,

టీ పాత్రాద్యదన్తైః=పాత్రశబ్దము మొదలుగాఁగల అకారాంతములయిన యుత్తరపదములతోఁ గూడినదై, ఏకార్థః = సమాహారార్థమునందు వర్తించిన, ద్విగుః=ద్విగుసమాసము, లక్ష్యానుసారతః = ప్రయోగానుసారమువలన ॥న॥, ॥ఉ॥ పఞ్చపాత్రమ్; త్రిభువనమ్; చతుర్యుగమ్; ఇత్యాదులు.

ద్వన్ద్వైకత్వావ్యయీభావౌ

టీ. ద్వన్ద్వైకత్వ = సమాహారార్థమునందు వర్తించిన ద్వంద్వసమాసమును, అవ్యయీభావౌ=అవ్యయీభావసమాసమును ॥న॥, ॥ఉ॥ సమాహారద్వంద్వమునకు పాణిపాదమ్; అశ్వబలీవర్దమ్; అవ్యయీభావమునకు ఉపకుమ్భమ్; యథావిధి.

పథ స్సఙ్ఖ్యాఽవ్యయా త్పరః. ౪౬౩

టీ సఙ్ఖ్యా=సంఖ్యను జెప్పుశబ్దములు, అవ్యయాత్=అవ్యయపదములు వీనికంటెఁ, పరః = పరమై కృతసమాసాంతమయిన, పథః = పథశబ్దము విశేషవిధిబాధితముగానిది॥న॥, ॥ఉ॥ సంఖ్యాపూర్వకమునకు త్రిపథమ్; చతుష్పథమ్; అవ్యయపూర్వకమునకు విపథమ్; దుష్పథమ్.

మూ. షష్ఠ్యా శ్ఛాయా బహూనాంచే ద్విచ్ఛాయం

టీ. షష్ఠ్యాః అనునీపదము 'కన్థోశీనరనామసు' అనుపర్యంతమనువర్తించును. షష్ఠ్యాః=షష్ఠ్యంతముకంటెఁ బరమైన, ఛాయా=ఛాయాశబ్దమంతముగాఁగలతత్పురుషసమాసము, బహూనాంచేత్ = ఆఛాయ బహువస్తువుల సంబంధిన్యైన ॥న॥, విచ్ఛాయమ్ - అనునది యుదాహరణము, వీనామ్=పక్షిణాం, ఛాయా విచ్ఛాయమ్; అని విగ్రహము.

సంహతౌ సభా,

శాలార్థాపి పరా రాజా మనుష్యార్థా దరాజకాత్ ౪౬౪

మూ. దాసీసభం నృపసభం రక్షస్సభ మిమా దిశః,

టీ. షష్ఠ్యంతముకంటెఁ బరమయిన, సంహతౌ = సమూహార్థమునందు వర్తించిన, సభా = సభాశబ్దమంతముగాఁగల తత్పురుషసమాసము॥న॥, షష్ఠ్యంతములయి, అరాజకాత్ = రాజశబ్దవ్యతిరిక్తములైన, రాజామనుష్యార్థాత్ = రాజపర్యాయములకంటెను, రక్షః = పిశాచాదివాచకములకంటెను, పరా=పరమై, శాలార్థాఽపి=శాలార్థకమునైన, సభా=సభాశబ్దమంతముగాఁగల తత్పురుషసమాసమును ॥న॥, దాసీసభ మనునది మొదలు ౩ను, క్రమముగా నుదాహరణములు. ఇమాదిశః అన్నందున నీలాగే యుదాహరణాంతరములు తెలియవలెను.

ఉపజ్ఞోపక్రమాన్తశ్చ తదాదిత్వప్రకాశనే. ౪౬౫

మూ. కోపజ్ఞ కోపక్రమాఽది

టీ. ఉపజ్ఞోపక్రమాన్తః=ఒకరుచెప్పకయే తనచేత నెఱుఁగఁబడినవస్తువు ఉపజ్ఞా అనఁబడును ఒకరుచెప్పకయే తనచేత నారంభింపఁబడిన వస్తువు ఉపక్రమః అనఁబడును. ఇట్టియుపజ్ఞోపక్రమశబ్దము లంతములుగాఁగల షష్ఠీతత్పురుషసమాసములు, తదాదిత్వప్రకాశనే=ఆయుపజ్ఞోపక్రమములను మొదలుతోఁచునపుడు॥న॥,॥ఉ॥కోపజ్ఞమ్; కోపక్రమమ్; ఇచట కస్య ఉపజ్ఞా; కోపజ్ఞమ్; కస్యఉపక్రమః; కోపక్రమమ్; అని విగ్రహములు. ఇందుకు క అనఁగా బ్రహ్మ అతనిచేత నొకరుచెప్పకయే మొదట నెఱుఁగఁబడినదియనియు, నతనిచేత నొకరుచెప్పకయే మొదట నారంభింపఁబడినది యనియు నర్థము. ఆరెంటికిని వరుసగా వేదమును సర్గమును విశేష్యములు. ఆదిశబ్దముచేత 'ప్రాచేతసోపజ్ఞం రామాయణమ్' ఇత్యాదులు.

కన్థోశీనరనామసు,

టీ. ఉశీనర=ఉశీనరదేశమునందలి,నామసు=సంజ్ఞవిషయమయినపుడు, కన్థా = కంథాశబ్దమంతముగాఁగల షష్ఠీతత్పురుషసమాసము ॥న॥, సౌశమీనాంకన్థా; సౌశమికన్థమ్;ఆహ్వరకన్థమ ఇత్యాదులుదాహరణములు.

భావే నణకచిద్భ్యోఽన్యే సమూహే భావకర్మణోః. ౪౬౬

మూ. అదన్తప్రత్యయాః.

టీ. నణకచిద్భ్యః=నప్రత్యయణప్రత్యయకప్రత్యయ చకారేత్ప్రత్యయములకంటె, అన్యే=ఇతరములైన, భావే=ధాత్వర్థమునందు విధింపఁ

బడినకృత్ప్రత్యయములును, సమూహే=సమూహార్థమునందును, భావకర్మణోః = భావకర్మార్థములయందును విధింపఁబడిన, అదన్తప్రత్యయాః= అకారాంతతద్ధితప్రత్యయములును నంతములుగాఁగలశబ్దములు॥న॥, ॥ఉ॥ కృత్ప్రత్యయములకు భావార్థమునందు వక్తవ్యమ్; ఇచట తవ్యప్రత్యయము. చేయమ్; ఇచట యత్; బ్రహ్మభూయమ్;ఇచట క్యప్;సాంరావిణం వర్తతే; ఇచట ఇసుణ్; అకారాంతతద్ధితములకు సమూహార్థమునందు భిక్షూణాం సమూహో భైక్షమ్; గార్భిణమ్; యావతమ్; ఇచట అణ్; భావకర్మార్థములయందు శుక్లస్యభావః కర్మవా శౌక్ల్యమ్; బ్రాహ్మణ్యమ్; ఇచట ష్యఞ్. యత్నః, నాద్యః, ఆఖూత్థః, జయః॥ఇవి మొదలయిన నణకచిత్ప్రత్యయాంతములు ॥పు॥.

పుణ్యసుదినాభ్యాం త్వహః పరః,

టీ. పుణ్యసుదినాభ్యామ్ = పుణ్యసుదినశబ్దములకంటెఁ, పరః = పరమైయుండుకృతసమాసాంతమైన, అహః = అహశ్శబ్దము ॥న॥, ॥ఉ॥ పుణ్యాహమ్; సుదినాహమ్; ఇచట సుదినశబ్దము శోభనమాత్రవాచకము.

క్రియాఽవ్యయానాం భేదకా న్యేకత్వే

టీ. క్రియాఽవ్యయానామ్ = క్రియలకును అవ్యయములకును, భేదకాని=విశేషణములయినశబ్దములు॥న॥,అవి ఏకత్వేఽపి అన్నందున నేకవచనాంతములును, ॥ఉ॥ క్రియావిశేషణములకు మన్దం పచతి; మృదు పచతి; అవ్యయవిశేషణములకు శ్వశ్శోభనమ్; శ్వోరమణీయమ్.

ఇఁకను గొన్ని నపుంసకములను స్వరూపముచేఁ జెప్పుచున్నాఁడు.

ఉక్థం తోటకే. ౪౬౭

మూ. చోచం బర్హం గృహస్థూణం తిరీటం మర్మ యోజనమ్,
రాజసూయం వాజపేయం గద్య పద్యే కవేః కృతౌ. ౪౬౮
మాణిక్య భాష్య సిన్దూర చీర చీవర పఞ్జరమ్,
లోకాయతం హరీతాలం విదలం స్థాల బాహ్లికమ్. ౪౬౯

టీ. ఉక్థశబ్దము మొదలు బాహ్లికశబ్దపర్యంతమైన శబ్దములు॥న॥, వీనిలోఁ గొన్నిటికర్థములు, ఉక్థమ్=సామవిశేషము, తోటకమ్=వృత్తవిశేషము, తిరీటమ్=చుట్టుట, లోకాయతమ్ = చార్వాకశాస్త్రము, విద

ళమ్ = దాడిమవిత్తులు, పెసలు మొదలైనవానిబేడలని కొందఱు. స్థాలమ్=భోజనపాత్రము.

ఇతి నపుంసకలిఙ్గశేషః.

మూ. పున్నపుంసకయోః శేషో

టీ. ఇది స్త్రీపుంసాధికారమువలె ననువర్తించును, శేషః=పున్నపుంసకవివరణములయందుఁ జెప్పఁబడు అర్ధర్చాదిశబ్దములు ॥పున॥.

ఽర్ధర్చ పిణ్యాక కణ్టకాః,
మోదక స్తణ్డక ష్టఙ్క శ్శాటకః ఖర్వటోఽర్బుదః. ౪౭౦

మూ. పాతకోద్యోగచరక తమాలామలకా నడః,
కుష్ఠం ముణ్డం శీధు పుస్తం క్ష్వేడితం క్షేమకుట్టిమమ్. ౪౭౧
సఙ్గమం శతమా నార్మ శమ్బ లావ్యయ తాణ్డవమ్,
కవికం కన్దకార్పాసం పారావారం యుగన్ధరమ్. ౪౭౨
పూయం ప్రగ్రీవ పాత్రీవే యూషం చమస చిక్కసే,

టీ. ఇందులోఁ గొన్నిటికర్థము, తణ్డకః=భూషణము [పా] దణ్డకః, శాటకః=అల్పవస్త్రము, ఖర్వటః=గ్రామశతమధ్యమునందుండు ప్రధానగ్రామము [ప] ఉపగ్రామము [ప] కంటకావృతగ్రామము, [పా] కర్పటః= చిన్నపంచ, చరకః=వైద్యగ్రంథము, పుస్తమ్ = పూయుట మొదలయిన క్రియ, పుస్తకమును [పా] బుస్తమ్ = మాంసవిశేషము, శతమానమ్= పలిమెఁడు వెండి, తూమెఁడు ధాన్యము మొదలయినవి యని కొందఱు, అర్మ=నేత్రరోగము, నకారాంతము, ఆకారాంతమనికొందఱు, శమ్బలమ్=సంబళము, అవ్యయమ్=అవ్యయశబ్దములు, కవికమ్ [పా] కవియమ్ [పా]కవీయమ్=కళ్లెము, యుగన్ధరమ్=రథమునొగలు, పర్వతవిశేషమని కొందఱు, పూయమ్=చీము, ప్రగ్రీవమ్=కిటికి, మదనచేతులనికొందఱు, పాత్రీవమ్ = యజ్ఞోపకరణము, యూషమ్ = పెసలుమొదలయిన దానికట్టు, చమసమ్=యజ్ఞపాత్రము, చిక్కసమ్=యవాదులపిష్టము.

అర్ధర్చాదౌ ఘృతాదీనాం పుంస్త్వం యద్వైదికం ధ్రువమ్.

మూ. తన్నోక్త మిహ లోకేఽపి తచ్చేద స్త్యస్తు శేషవత్,

టీ. అర్ధర్చాదౌ = అర్ధర్చాది గణమునందు, ఘృతాదీనామ్=ఘృతక్షీరాది శబ్దములకు,యత్ పుంస్త్వమ్=ఏపుంలింగము చెప్పఁబడెనో అది,

ధ్రువమ్=నిశ్చయముగా, వైదికమ్=వేదసిద్ధము, తత్ = కనుక, ఇహ= ఇక్కడ, నోక్తమ్=చెప్పఁబడలేదు. లోకేఽపి=లోకమునందును, తత్= ఆపుంలింగప్రయోగము, అస్తిచేత్=కలిగినయెడ, శేషపదస్తు=శేషము వలెకానీ. అక్కడ 'శేషంతు జ్ఞేయం శిష్టప్రయోగతః'అని ముందుచెప్పుచున్నాఁడు. అక్కడ శేషమనఁగా నీశాస్త్రమునందుఁ దాను జెప్పని నామలింగనిర్ణయములు ఏలాగున శిష్టప్రయోగమువలనఁ దెలియఁ దగినవో యాలాగున నిక్కడను తెలియవలె నని యర్థము.

ఇతి పున్నపుంసకలిఙ్గశేషః.

స్త్రీపుంసయోః

టీ. ఇది స్త్రీనపుంసకాధికారముపఱ కనువర్తించును.

అపత్యాన్తాః

టీ. అపత్య = అపత్యార్థమునందు విధింపఁబడిన, అణ్ ఇఞ్ యఞ్ మొదలయినప్రత్యయములు, అన్తాః=అంతముగాఁగలశబ్దములు॥పు॥స్త్రీ॥ఉ॥ ఔపగవః; ఔపగవీ; దాక్షిః; దాక్షీ, గార్గ్యః; గార్గీ.

ద్వి చతు ష్షట్ప దోరగాః. ౪౭౪

మూ. జాతిభేదాః

టీ. ద్విచతుష్షట్పద = ద్విచతుష్షట్పదజాతులఁ జెప్పుశబ్దములును, ఉరగాః=సర్పవాచకశబ్దములును ॥పు॥, ॥ఉ॥ ద్విపదజాతికి పురుషః;పురుషీ; కుక్కుటః; కుక్కుటీ; చతుష్పదజాతికిమృగః; మృగీ; షట్పదజాతికి భ్రమరః; భ్రమరీ; సర్పవాచకములకు ఉరగః; ఉరగీ; ద్విపదజాతు లుపలక్షణము కనుక మత్స్యః; మత్సీ;ఇత్యాదులును॥స్త్రీ॥.

పుమాఖ్యాశ్చ స్త్రీయోగై స్సహ

టీ. పుమాఖ్యాః=పురుషవాచకములయిన ప్రష్ఠగోపాలగణకాదిశబ్దములు, స్త్రీయోగైస్సహ=పురుషసంబంధమువలన స్త్రీలను జెప్పు ప్రష్ఠీ గోపాలీ గణకీ ఇత్యాదిశబ్దములతోఁడ ॥పు॥ ఇచట మఱియొకవ్యాఖ్యానము, స్త్రీ=స్త్రీవ్యక్తి, యోగైః=పురుషసంబంధములచేత, పుమాఖ్యాః= ప్రష్ఠగోపాలాదిపురుషనామములనుపొందునని, ఈ రెండు వ్యాఖ్యానములయందును ప్రష్ఠగోపాలాదిప్రాతిపదికములు పురుషులను స్త్రీలను జెప్పి

ద్విలింగము లౌ ననుట; రెండవవ్యాఖ్యానమందు, 'సహ' అనుపదము ముందటి మల్లకపదముతోఁ జేరుచున్నది.

మల్లకః,

ఘూని ర్వరాటక స్స్వాతి ర్వర్ణకో ఝాటలో మనుః. ౪౭౫

మూ. మూషా సృపాటీ కర్కన్ధూ ర్యష్టి శ్శాటిః కటీ కుటీ,

టీ. మల్లశబ్దము మొదలు కుటీశబ్దపర్యంతములయిన శబ్దములు॥పు॥, ఇందులోఁ గొన్నిటికి నర్థము, మల్లకః=ప్రమిద. వర్ణకః=నీలిమొదలయిన వన్నెలు, [పా] వల్లకః=వీణె, ఝాటలః=మొక్కపుచెట్టు, ఇయంమనుః= మనువుపెండ్లాము [పా] ఇయంమునిః = తపస్విని, సృపాటీ = పరిమాణవిశేషము, నదీవిశేషమును, కుటీ=గుడిసె.

ఇతి స్త్రీపుంలిఙ్గశేషః.

స్త్రీనపుంసకయోః

టీ. ఈపదము త్రిలింగాధికారముపఱ కనువర్తించును

భావక్రియయో ష్ష్యఞ్ క్వచిచ్చ వుఞ్.

మూ. ఔచిత్య మౌచితీ మైత్ర్యం మైత్రీ వుఞ్ ప్రాగుదాహృతః,

టీ. భావక్రియయోః = భావార్థకర్మార్థములయందు విధింపఁబడిన, ష్యఞ్=ష్యఞ్ప్రత్యయాంతములును, వుఞ్=వుఞ్ప్రత్యయాంతములును, క్వచిత్ = ఒకానొకచోటను ॥స్త్రీ॥, ష్యఞ్ప్రత్యయాంతమునకు ఉదాహరణములు, ఔచిత్యమ్; ఔచితీ; మైత్ర్యమ్; మైత్రీ; అని. ఇది దిక్ప్రదర్శనముకనుక, వైదగ్ధ్యమ్; వైదగ్ధీ; ఆనుపూర్వ్యమ్; ఆనుపూర్వీ; ఇవి మొదలయినవి తెలియవలెను. క్వచిచ్చ అన్నందున బ్రాహ్మణ్యమ్, దార్ఢ్యమ్; శౌక్ల్యమ్; మొదలయినవి నపుంసకములేను, వుఞ్=వుఞ్ప్రత్యయాంతములు, ప్రాక్ = మునుపే, అనఁగా మనుష్యవర్గాదులయందు, ఉదాహృతః=చెప్పఁబడియున్నవి. అదిగొట్లన, చౌరికా ఆహోపురుషికా వార్ధకమ్ అని క్వచిచ్చ అన్నందున వుఞ్ప్రత్యయాంతములు కొన్ని స్త్రీలింగములే కొన్ని నపుంసకలింగములే కొన్ని రెండులింగములును కాఁబట్టి ప్రయోగములవలన తెలిసికొనఁదగినది.

షష్ఠ్యన్తప్రాక్పదా స్సేనా ఛాయా శాలా సురా నిశా. ౪౭౬

మూ. స్యు ర్వా నృసేనం శ్వనిశం గోశాల మితరే చ దిక్,

టీ. షష్ఠ్యంతపూర్వపదముగాఁ గలసేనా ఛాయాశాలా సురా నిశా శబ్దములు॥స్యు॥స్యుః = ఔను, నృసేనమిత్యాదు లుదాహరణములు. ఇతరేచ అన్నందున - వృక్షచ్ఛాయమ్-యవసురమ్-అనునవియుం దెలియవలెను. ఇచట వా అన్నందున నృసేనా-వృక్షచ్ఛాయా-గోశాలా-యవసురా-శ్వనిశా-అని స్త్రీలింగోదాహరణములును తెలియవలెను. శ్వనిశ మనఁగా కృష్ణచతుర్దశి.

ఆబన్నన్తోత్తరపదో ద్విగు శ్చాపుంసినశ్చ లుప్. ౪౭౮

మూ. త్రిఖట్వం చ త్రిఖట్వీ చ త్రితక్షం చ త్రితక్ష్యపి,

టీ. ఆబన్నన్తం=ఆబంతమును అన్నంతమును, ఉత్తరపదః=ఉత్తరపదముగాఁ గల, ద్విగుశ్చ = ద్విగుసమాసము. అపుంసినశ్చలుప్=అనఁగా అన్నంత నకారములను లోపమువచ్చు నని యర్థము, ॥ఉ॥ త్రిఖట్వమ్; త్రిఖట్వీ మొదలైనవి.

ఇతి స్త్రీనపుంసకశేషః.

త్రిషు పాత్రీ పుటీ వేటీ వాటీ కువలదాడిమా. ౪౭౯

టీ. పాత్రీశబ్దము మొదలాఁగుశబ్దములు మూఁడులింగములయందు వర్తించును.

ఇతి త్రిలింగశేషః.

పరలిఙ్గం స్వప్రధానే ద్వన్ద్వే తత్పురుషేఽపి చ,

టీ. స్వప్రధానే ద్వన్ద్వే=ఇతరేతరయోగద్వంద్వమునందును, తత్పురుషేఽపిచ = తత్పురుషసమాసమునందును, పరలిఙ్గమ్ = పరపదముయొక్కలింగమువచ్చును, ఇతరేతరయోగద్వంద్వమునకు ॥ఉ॥కుక్కుటమయూర్యౌ; మయూరీకుక్కుటౌ; తత్పురుషమునకు అర్ధపిప్పలీ; కరకిసలయమ్

ఇతి పరవల్లిఙ్గశేషః.

అర్థాన్తాః ప్రాద్యలం ప్రాప్తాఽపన్నపూర్వాఃపరోపగాః. ౪౮౦

టీ. అర్థాన్తాః=అర్థశబ్దమంతముగాఁగల సమాసములును, ప్రాద్యలం ప్రాప్తాఽపన్నపూర్వాః = ప్రాద్యుపసర్గలును అలంశబ్దమును ప్రాప్తశబ్ద

మును ఆపన్నశబ్దమును పూర్వముగాఁ గలసమాసములును, తత్పురుషములయినను, పరోపగాః = విశేష్యలింగముగలవి, అర్థాంతములకు॥ఉ॥ బ్రాహ్మణా (యూయమ్; బ్రాహ్మణార్థ స్సూపః; బ్రాహ్మణార్థా యవాగూః. బ్రాహ్మణార్థంపయః; ప్రాదులకు ॥ఉ॥అతిక్రాన్తః ఖట్వామ్ అతిఖట్వః పురుషః; అతిఖట్వాస్త్రీ; అతిఖట్వంకులమ్; ఇత్యాదులు అలంపూర్వమునకు ॥ఉ॥ అలంజీవికాయై అలంజీవికః; అలంజీవికా; అలంజీవికమ్; ఈలాగున ప్రాప్తజీవికః; ఆపన్నజీవికః; అనునవియు.

మూ. తద్ధితార్థే ద్విగు

టీ. తద్ధితార్థే=తద్ధితార్థమునందు విధింపఁబడిన, ద్విగుః=ద్విగుసమాసము, విశేష్యలింగముగలది, ॥ఉ॥ పఞ్చసు కపాలేషు సంస్కృతః పఞ్చకపాలః పురోడాశః; పఞ్చకపాలా యవాగూః; పఞ్చకపాలం హవిః.

స్సఙ్ఖ్యా సర్వనామ తదన్తకాః,

టీ. సఙ్ఖ్యా=సంఖ్యావాచకశబ్దములును, సర్వనామ=సర్వనామశబ్దములును, తదన్తకాః=అవి యంతముగాఁగలశబ్దములును విశేషవిధిలేనివి విశేష్యలింగముగలవి, సంఖ్యావాచకములకు ॥ఉ॥ ఏకః పురుషః; ఏకా స్త్రీ; ఏకంకులమ్; ఇత్యాదులు. సర్వనామములకు॥ఉ॥సర్వః; సర్వా; సర్వమ్; ఇత్యాదులు. సంఖ్యాంతములకు ॥ఉ॥ పరమైకః; పరమైకా; పరమైకమ్; ఇత్యాదులు. సర్వనామాంతములకు ॥ఉ॥ పరమసర్వః; పరమసర్వా, పరమసర్వమ్; ఇత్యాదులు.

బహువ్రీహి రదిఙ్నామ్నా మున్నేయం త దుదాహృతమ్.

టీ. అదిఙ్నామ్నామ్=దిగ్వాచకశబ్దములకంటె వేఱయినశబ్దములకు వచ్చిన, బహువ్రీహిః=బహువ్రీహిసమాసము విశేష్యలింగము గలది యౌను, తదుదాహృతమ్=దానికి నుదాహరణము, ఉన్నేయమ్=ఊహింపఁదగినది, ఎట్లనఁగా చిత్రా పటా యస్య చిత్రపటః పురుషః చిత్రపటాస్త్రీ; చిత్రపటం కులమ్; ఇత్యాదులు.

మూ. గుణద్రవ్య క్రియా యోగోపాధయః పరగామినః,

టీ. గుణ=గుణమును, ద్రవ్య=ద్రవ్యమును, క్రియా=క్రియయును, యోగోపాధయః=ప్రవృత్తినిమిత్తముగాఁగల శబ్దములు, పరగామినః=

విశేష్య లింగముగలవి, గుణోపాధులకు, ॥ఉ॥ శుక్లాశాటీః; శుక్లఃపటః; శుక్లంవస్త్రమ్; ద్రవ్యోపాధులకు, ॥ఉ॥ దణ్డీపురుషః; దణ్డినీస్త్రీ; దణ్డికులమ్; క్రియోపాధులకు, ॥ఉ॥ పాచకః పురుషః; పాచికాస్త్రీ; పాచకం కులమ్; ఇత్యాదులు.

కృతః కర్త ర్యసంజ్ఞాయాం

టీ. అసంజ్ఞాయామ్=సంజ్ఞావ్యతిరిక్తమయిన, కర్తరి=కర్త్రర్థమునందు విధింపఁబడిన, కృతః=కృత్ప్రత్యయాంత శబ్దములు విశేష్యలింగములు గలవి, ॥ఉ॥ కర్తా; కర్త్రీ; కర్తృ; కుమ్భకారః; కుమ్భకారీ; కుమ్భకారమ్; ఇత్యాదులు; సంజ్ఞయందు, సింహః; వ్యాఘ్రః అని ॥పు॥.

కృత్యాః కర్తరి కర్మణి. ౮౧౨

టీ. కర్తరి=కర్త్రర్థమునందును, కర్మణి=కర్మార్థమునందును విధింపఁబడిన, కృత్యాః=కృత్యప్రత్యయము లంతముగాఁగలశబ్దములు విశేష్యలింగములు గలవి, ॥ఉ॥ కర్త్రర్థమునందు, భవ్యస్తరుః ; భవ్యాలతా; భవ్యం ఫలమ్; కర్మార్థమునందు, వక్తవ్యః; వక్తవ్యా; వక్తవ్యమ్; భావార్థమునందు స్థాతవ్యమ్; అని ॥న॥.

మూ. అణాద్యన్తాస్తేన రక్తాద్యర్థే నానార్థభేదకాః,

టీ. తేనరక్తాద్యర్థే = దానిచేత నిది చాయవేయఁబడినది అనునిది మొదలైనయర్థములయందు విధింపఁబడిన, అణాద్యన్తాః=అణ్ప్రత్యయము మొదలైన తద్ధితప్రత్యయము లంతముగాఁ గలశబ్దములు, నానార్థభేదకాః=నానార్థములను విశేషణములై విశేష్యలింగముగల వౌను, ॥ఉ॥ కుసుమ్భేనరక్తః కౌసుమ్భః పటః; కౌసుమ్భీ శాటీః; కౌసుమ్భం వస్త్రమ్; ఇన్ద్రోదేవతాఽస్య ఐన్ద్రః పురోడాశః; ఐన్ద్రీఋక్; ఐన్ద్రం హవిః; కొందఱు "నానార్థభేదకాః" అనునది ప్రత్యేకముచేసి నానార్థవాచకములైన శబ్దములు విశేష్యలింగములుగల వౌనని యర్థముచెప్పి యందుకు నుదాహరణములు, శివోరుద్రః-శివాగౌరీ-శివంభద్రమ్ అనిచెప్పుదురు.

ఇతి వాచ్యలిఙ్గశేషః.

షట్సంజ్ఞకాస్త్రిషు సమా యుష్మ దస్మత్తి ఙవ్యయమ్. ౮౧౩

టీ. షట్సంజ్ఞకాః = షట్సంజ్ఞశబ్దములును, యుష్మత్ = యుష్మచ్ఛబ్దమును, అస్మత్=అస్మచ్ఛబ్దము, తిఙ్=తిఙంతములును, అవ్యయమ్=అవ్యయమును, త్రిషుసమాః = మూఁడులింగములయందు నేకరూపములై యుండును, షట్సంజ్ఞకములనఁగా షకారాంత నకారాంత సంఖ్యావాచకములును, కతిశబ్దమును, షకారాంతసంఖ్యకు, ॥ఉ॥ షడిమే; షడిమాః, షడిమాని, నకారాన్తసంఖ్యకు, పఞ్చప్రాణాః; పఞ్చస్త్రియః; పఞ్చఇన్ద్రియాణి, కతిశబ్దమునకు, కతిపురుషాః; కతిస్త్రియః; కతికులాని; యుష్మచ్ఛబ్దమునకు, త్వంపుమాన్; త్వంస్త్రీ; త్వంనపుంసకమ్; అస్మచ్ఛబ్దమునకు, అహంపుమాన్; అహంస్త్రీ; అహం నపుంసకమ్; తిఙన్తమునకు, పచతిపుమాన్; పచతిస్త్రీ; పచతి నపుంసకమ్; అవ్యయమునకు, ఉచ్చైర్గిరిః; ఉచ్చైశ్శాలా; ఉచ్చైర్గృహమ్.

ఇ త్యలిఙ్గప్రకరణమ్.

మూ. పరం విరోధే

టీ. విరోధే=విరోధమనఁగానన్యత్రచరితార్థములైన రెండులక్షణము లొకయుదాహరణమందు ప్రాప్తించుట. అట్టివిరోధ మీలింగాదిసంగ్రహవర్గమందుఁజెప్పినలక్షణములకు సంభవించినదిక్కున, పరమ్=పరమైన లక్షణముచేత విధింపఁబడులింగమే నిర్ణయింపఁదగినది. అది యెట్లన, అసుపర్యాయములు పుంలింగములని పుంలింగశేషమునందుఁ జెప్పిన లక్షణము రాక్షసాదిశబ్దములయందుఁ జరితార్థము, అసంతములు నపుంసకములని నపుంసకలింగశేషమందుఁ జెప్పినలక్షణము యశశ్శబ్దాదులయందుఁ జరితార్థము. ఈరెండులక్షణములును రక్షశ్శబ్దమందు ప్రాప్తములాయెఁగనుక నిచట పరమైన 'ద్వ్యచ్కమసిసుసన్నంత' మను లక్షణముచే విధింపఁబడిన నపుంసకలింగమే నిర్ణయింపఁదగినది ఈలాగున నక్కడక్కడ నూహించునది.

శేషం తు జ్ఞేయం శిష్టప్రయోగతః,

టీ. శేషమ్ = ఈశాస్త్రమునందుఁ జెప్పఁబడనినామములును లింగములును, శిష్టప్రయోగతః=మహాకవిప్రయోగములవలన, జ్ఞేయమ్=తెలియఁదగినది.

ఇతి లిఙ్గాదిసంగ్రహవర్గః.

మూ॥ ఇత్యమరసింహకృతౌ నామలిఙ్గానుశాసనే,
తృతీయకాణ్డ స్సామాన్య స్సాఙ్గ ఏవ సమర్థితః.
ఇతి నామలిఙ్గానుశాసనమ్ సమ్పూర్ణమ్.

టీ. ఇతి= ఈపూర్వోక్తమైన, **నామలిఙ్గానుశాసనే** = నామలింగానుశాసనమను, అమరసింహకృతౌ-అమరసింహ = అమరసింహునియొక్క, కృతౌ = గ్రంథమునందు, తృతీయః = మూఁడవదయిన, **సామాన్యకాణ్డః** = సామాన్యకాండము, సాఙ్గఏవ = సమగ్రముగానే, **సమర్థితః**= నెఱవేర్పఁబడినది.

నామలింగానుశాసనము, తృతీయకాండము

సర్వము సంపూర్ణము.

శ్రీః.

శ్రీరస్తు.

అమరకోశ

శబ్దానుక్రమణిక.

ఘ

చ

చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1935.

END OF TITLE